Vol. VII

No. 4

15th July, 1987.

(Wednesday)

24th Ashadha, 1909 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Point of Information | |
| re: Absence of Press in the Gallery | .. 133 |
| Anouncement | |
| re: Postponement of the Business of the House | .. 137 |
| Papers laid on the Table. | .. 138 |
| Annual Financial Statement (Budget) for 1987-88 (General Discussion) | .. 138 |
| Announcement | |
| re: Time for receipt of cut motions to Demands for the year 1987-88. | .. 179 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1988

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Pannel of Chairmen : | .. Sri M. Rajaiah. |
| | .. Sri P. Chandra Sekhar. |
| | .. Smt. A. Bhanumathi. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri Azmera Govind Naik |
| | .. Sri Md. Jani. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Joint Secretaries : | .. Sri A.V.G. Krishna Murthy. |
| | .. Sri C. Venkatesan. |
| Deputy Secrataries: | .. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. Sri P. Satyanarayana Sastry. |
| | .. Sri P.V.K.L.N.V. Raghava Sarma. |
| | .. Sri K. R. Gopal. |
| | .. Sri T. Muralidhara Rao. |
| | .. Sri V. V. Bhaskara Rao. |
| | .. Sri S. Suryanarayana Murthy. |
| | .. Sri B. K. Rama Rao. |
| | .. Smt. S.G. Sumitra Bai. |
| | .. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Fourth Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 15th July, 1987.

The House met at Half-past Eight of the Clock

( Mr. Speaker in the Chair. )

### Point of Information

### re : Absence of Press in the Gallery

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— ఎడ్జర్న్ మెంటు మోషను ఇచ్చాను. శ్రీనివాసరావు గారు గురించి ఇచ్చాను.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—పత్రికల వారు వచ్చి కూర్చో కుండా మనం యిక్కడ ప్రొసీడింగ్స్ జరుపుకుని ఏమి లాభం.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—ఇది ఏమి ప్రజాస్వామ్యము?

Mr. Speaker :—Adjournment motions are taken only after question-hour.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట్) :—పోలీసు వ్యవహారంలాగ ఉంది. ముందు ప్రెస్ వారిని తీసుకుని వచ్చి కూర్చోబెడితే బాగుంటుంది. ప్రెస్ వారు వచ్చేటట్లు చూడండి. ఈ మోషను గురించి తరువాత చూడవచ్చును.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు) :—నిన్న నేను యిక్కడలేని మాట నిజమే. అందరికి తెలిసిన మాట నిజమే, కాని ప్రతి నిముషము జరుగుతున్న విషయాలు నేను గమనించుతూనే ఉన్నాను. నాకు ఈ విషయం తెలిసిన మరుక్షణమే జుడిషియల్ ఎంక్వైరీ వేయండి, న్యాయబద్ధమైన ..........

(Interruptions)

Mr. Speaker :—The Leader of the House is on his legs.

న్యాయ విచారణలో అన్ని విషయాలు తెలిసి ఉంటాయి, ఏ విషయాన్ని మభ్య

---

* An asterisk before the name indicates confirmation by the Member

పెట్టడం గాని, ఎవరిని ఆదుకోవడం గాని జరగగనేది సుస్పష్టము. శిక్షార్హుల మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవనీయులైన సభ్యులు ఈ విషయంలో అనుమానించవలసిన అవసరం లేదు. నిష్పాక్షికంగా ఎంక్వైరీ జరుగుతుంది కాబట్టి మీ ద్వారా ప్రెస్ వారిని యిచ్చటకు వచ్చి వారి కర్తవ్యతలను నిర్వర్తించవలసిందిగా కోరుతున్నాను ఈ విషయాన్ని వారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :— లెజిస్లేచరు, జుడిషియరీ, ఎక్జిక్యూటివ్ ఏవిధంగా ముఖ్యమో, ప్రెస్ కు కూడా అంత ఇంపార్టెన్స్ ఉంది. మనం యిక్కడ మాట్లాడుకునే విషయాలు బయట ప్రజలు చూస్తూ ఉంటారు. మనం యిక్కడ ఏమేమి డిస్కస్ చేసామనేది తెలియచేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రెస్ లేకుండా యిక్కడ ప్రొసీడింగ్స్ కంటిన్యూ చేయటం అనేది నిరర్థకమవుతుంది అని నేను మనవి చేస్తున్నాను నా సూచన ఏమిటంటే హౌస్ ను కొద్దిసేపు హౌస్ ను ఎడ్జర్న్ చేసి ముఖ్యమంత్రిగారు, తమరు ప్రెస్ వారిని పిలిపించి వారితో మాట్లాడితే ఈ సమస్య సాల్వ్ కావచ్చు, పోలీసు వారు కొద్దిగా ఎక్సెస్ గా పోయినారు. ముఖ్యమంత్రిగారు జుడిషియరీ ఎంక్వైరీ వేశారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు సమస్య కార్యుని ఈ ప్రాబ్లము సాల్వ్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker :—Now immediately the Chief Minister has ordered judicial enquiry. I sympathise with the press person. And the lathi-charge, I condemn it.

(Interruptions)

Now, whenever press wants to boycott are we to adjourn the House? Let us decide that point. I must get the co-operation of the Members to run the House. Unless I get the co-operation from Members, I cannot run the Assembly Now we are having Budget Session which is very important.

శ్రీ యం. బాగారెడ్డి :—అయిదు నిముషాలు ఎడ్జర్న్ చేస్తే చాలు....

Mr. Speaker :—All right, I will adjourn the House for five minutes. But what is it that you are going to get?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :—ముందు సస్పెన్షన్ ఆఫీసరును సస్పెండు చేయండి. జుడిషియరీ ఎంక్వైరీ రిపోర్టు రావాలంటే దానికి అయిదారు నెలలు పడుతుంది.

శ్రీ యన్.టి. రామారావు :—సమావేశము ముగిసే లోపల దీనిని నిర్ధారణ చేయమని చెప్పడం జరిగింది. ఒకవేళ అయితే దోషులో వారిని తేల్చడం జరుగుతుంది. మనమే నిర్ణయం తీసుకోకుండా—జుడిషియల్ ఎంక్వైరీలో వారి అభిప్రాయము యివ్వనివ్వండి. తు.చ. తప్పకుండా ప్రభుత్వము దానిని అమలు చేస్తుందని వెనుకకు పోయేది లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):—గవర్న్మెంటుకు ప్రజలకు. అసెంబ్లీకి ప్రజలకు మధ్యన వారధిలాగ ప్రెస్ వ్యవహరిస్తుంది. ఇది ఏదో మామూలు సంఘటన మాత్రమే కాబట్టి ఎడ్జర్న్మెంటు చేయాలా అని స్పీకరు గారు అంటున్నారు......

Mr. Speaker :—Whenever the Press boycotts the assembly, are we to adjourn the House?

శ్రీ సి. నర్సిరెడ్డి :—తమరు అన్నట్లుగానే ఎడ్జర్న్మెంటు అవసరం ఉన్నదా అన్నారా? ఇక్కడ ఏమి జరిగిందో బయట ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది కదా. మనం యిక్కడ మాట్లాడుకోవడంలో అభ్యంతరం లేదు. మన మధ్యన వారధిలాగ ఉండే ప్రెస్ లేకుండా మనం యిక్కడ ప్రొసీడింగ్స్ జరుపుకోవడం న్యాయమా?

Mr. Speaker :—I agree with you. There are no two opinions.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అందుకని ఇప్పుడైనా 10 నిముషాలు ఎడ్జర్న్ చేసి ప్రెస్ వారిని పిలిపించి మీరు, ముఖ్యమంత్రిగారు వారితో మాట్లాడి ఒక సమంజసమైన నిర్ణయానికి వస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు:—జరిగిన సంఘటన చట్ట పరిధిలోనే జరిగి 8-
వుంటుంది. హెల్మెట్ పెట్టుకోకుండా వుండడం వల్ల...............

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) :—ఏమిటండి? హెల్మెట్ పెట్టుకోకపోతే కొట్టమని చెబుతారా?

(ఇంటరప్షన్స్)

Sri N. T. Rama Rao :—Anybody must were it. We do not know what has happened. He has been taken into custody and let us wait and see. Let us see the report.

(ఇంటరప్షన్స్)

Sri D. K. Samara Simha Reddy :—You cannot take him into custody.

Sri N. T. Rama Rao :—Let us know the facts. Let the report come. If there is prima facie case.... He has no right to violate the rule.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—అయితే పోలీసులను ........ ముఖ్యమంత్రి గారు ప్రొవోక్ చేస్తున్నారు.

*** Expunged as ordered by the Chair.

Sri N. T. Rama Rao:—I am very sorry, they are abusing me.

Mr. Speaker:—All those remarks are expunged which are derogatory to the House.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, తమరు లా బాగా తెలిసినవారు. నాకు కూడా ఇంతో అంతో తెలుసు. ఎవరయినా రూల్సుకు విరుద్ధంగా బిహేవ్ చేస్తే there is a set procedure. ఎవరయినా తప్పు చేసే, పోలీసులు ఫయిన్ వేయవచ్చు. లేదా ప్రాసిక్యూట్ చేయవచ్చు కాని తీసుకొనిపోయి కొట్టి, ఇన్సల్ట్ చేసి, అబ్యూజ్ చేస్తే అది చట్ట విరుద్ధమవుతుంది. ఆ విధంగా లా లో ప్రొవిజన్ కూడా వుంది. క్రిమినల్ కియర్ గా......

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :— ఇందులో రెండు ముఖ్యమైన ఇష్యూస్ వున్నాయి. (1) మేము కోరింది ఏమంటే, ప్రెస్ లేకుండా సమావేశము జరిగితే అది మంచిది కాదు. ముందు ప్రెస్‌ను పిలిపించండి. సమస్య యొక్క మంచి చెడ్డలను విచారించవచ్చు. రెండవది-- ప్రెస్ బాయికాట్ చేసినపుడల్లా హౌస్‌ను అడ్జర్న్ చేయాలా అన్న పాయింట్ వచ్చినప్పుడు అది సమయం, సందర్భాన్ని బట్టి వుంటుంది. ఈ సందర్భములో అయితే ప్రెస్ వారు లేకుండా, హౌస్‌ను నడిపిస్తే రాష్ట్ర ప్రజలకు, మనకు మర్యాద అనిపించదు. ఏ విధంగానైనా, వారు వచ్చేట్లు చూడాలి. వారు వచ్చువరకు హౌస్‌ను అడ్జర్న్ చేయాలి. గౌరవ ముఖ్య మంత్రిగారు అనవసరంగా ఆక్షేపించినట్లు చెప్పారు. జూడిషియల్ ఎంక్వయిరీ వేశామని అన్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేసే ముందు, నేరస్తులైన అధికారులను సస్పెండ్ చేసి తరువాత వారిమీద విచారణ చేయాలి. సస్పెండ్ చేయకుండా విచారణ జరపవచ్చని ఏ రూలులో కూడా లేదు. సస్పెండ్ చేయకుండా విచారణ జరపడం ఒక నేరమయితే, చట్టాన్ని ధిక్కరించి వ్యవహరించిన పోలీసుల వ్యవహారము అంతకన్నా ఆక్షేపణీయమైంది. అది సత్యమైంది కాదు. పోలీసులను సమర్థించుకొంటూ చెప్పడం అది తీవ్రమయిన ఆక్షేపణ అవుతుంది. ఆ మాటను ఉపసంహరించుకోవాలి. జుడీషియల్ ఎంక్వయిరీని వేస్తారో, హౌస్ కమిటీని వేస్తారో. సస్పెండ్ చేసి ప్రాసిక్యూట్ చేస్తారో, అది తరువాత చేయవచ్చు గాని, ముందు, ఇపుడు ప్రెస్ వారు వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

Sri N.T. Rama Rao :—Nobody has seen what has happened. We are discussing only on what we have heard. On that I want to know the correct information. Let the Judicial Enquiry be over and let us see its opinion.

మిస్టర్ స్పీకర్ :—ప్రెస్ లేకుండా నడిపించుకోవాలా అన్నది....

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— ముఖ్యమంత్రిగారు జరిగిన సంఘటనపై జుడీషియల్ ఎంక్వయిరీ వేశామని అన్నారు. సంతోషం. అందులో మినహాయింపు ఏమీ లేదు. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి హౌస్‌కు

తెలియజేసేది ఏమంటే పోలీసుల ప్రవర్తన రోజు రోజుకు మితిమీరి పోతున్నది. దురుసుతనం ఎక్కువయింది. ఇటీవలి వార్తా పత్రికలే చెబుతున్నాయి. మొన్ననే మన సెక్రటేరియట్ ముందు ఒకరు స్కూటర్ మీద వెళ్ళుతూ వుంటే పోలీసు అతన్ని లాఠీతో కొడితే అది వెనకసీటులో కూర్చున్న ఆడమనిషికి తగిలింది. చట్ట ప్రకారం ఆ విధంగా కొట్టవచ్చా? చట్ట ప్రకారం అతను తప్పు చేస్తే శిక్ష వేయవచ్చు. అంతేగాని కొట్టడం చట్ట విరుద్ధం అవుతుంది. కొట్టే హక్కు ఎస్.ఐ. కి లేదు అందువల్ల ఇది సీరియస్ నేరం. కఠినంగా చూడాలి దీన్ని. ఎక్కడ చూచినా లాకప్ మరణాలు, లాఠీ చార్జీలు జరుగుచున్న సంఘటనలు చూస్తున్నాము. దానికి అడ్డు లేదు. ప్రెస్ ప్రభుత్వానికి, ప్రజలకు వారధి లాంటిది. ఈ సంఘటనకు గురయిన అతను గౌరవ పెద్ద మనిషి. జానారెడ్డిగారు సూచించినట్లుగా ప్రెసును ముందు ఆహ్వానించాలని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్) :— ఈ సమస్య చిన్నదే కావచ్చు. ఇందులో రెండు విషయాలు నిమిడి వున్నాయి. అయితే దీనికి · · · ·

Mr. Speaker :—I am adjourning the House for ten minutes.

(The House then adjourned at 8-48 a.m.)

(The House re-assembled at 10-25 a.m.)

10-25 a.m.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker:—With the Co-operation of the Government as well as treasury benches, Leaders of the Opposition, the Opposition Members, the problem has been solved. I think the Government is in a mood to transfer the Sub-Inspector of Police.

Sri D. K. Samarasimha Reddy:—Let the Government make that statement.

Mr. Speaker:—I am announcing that. That is all.

## ANNOUNCEMENT :

re : Postponement of Business of the House.

Mr. Speaker :—The questions posted for today will be taken up on 20th July, 1987. The Short Notice Questions, Calling Attentions and Matters under Rule 304 will be taken up tomorrow.

The papers to be laid on the Table of the House are deemed to have been laid on the Table of the House.

Now, Sri Y. S. Rajasekhara Reddy, will initiate discussion on Budget.

## PAPERS LAID ON THE TABLE

re : 10th Annual Report of the A. P. State Seeds Corporation Limited, for the year 1985-86.

Copy of the 10th Annual Report of the Andhra Pradesh State Seeds Corporation Limited for the year 1985-86 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619-A (3) of the Indian Companies Act, 1956.

re : Annual Accounts of the A. P. State Road Transport Corporation for 1984-85.

Copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for 1984-85 and Audit Report thereon, as required under Section 33 (4) of the Road Transport Corporation's Act, 1950.

re : 9th Annual Report of the A. P. Forest Development Corporation Limited for the year 1983-84.

Copy of the 9th Annual Report on the working of the Andhra Pradesh Forest Development Corporation Limited for the Financial Year 1983-84 in pursuance of Section 619-A of the Indian Companies Act, 1956.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1987-88
(General Discussion)

Mr. Speaker:—Sri Y. S. Rajasekhara Reddy to initiate the discussion.

డాక్టర్. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :—అధ్యక్షా, 1987-88వ సంవత్సరానికి ఫిబ్రవరి మాసములో హౌస్‌కి ఇచ్చిన వోట్ ఆన్ ఎకౌంట్ . . . . .

శ్రీ సి. నర్సిరెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ : జనరల్ బడ్జెట్ డిస్కషన్ పైన ఇనిషియేట్ చేసేప్పుడు సి. ఎం. గారు మొదటిరోజు కూడా లేకపోతే ఎట్లా సరిపోతుంది? ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ. అపోజిషన్ లీడర్సు ప్రారంభించేప్పుడు కూడా సి.ఎం. లేకపోతే ఎట్లా?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి) :—సి. ఎం. గారు అవసరం లేదు. ఫైనాన్సు మినిస్టరుగారు ఉంటే చాలు.

మిస్టర్ స్పీకర్ :—ఫైనాన్సు మినిష్టరుగారు ఇక్కడ ఉన్నారు. సి.ఎం.గారు వస్తారు. మీరు ప్రొసీడ్ అవండి.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—1987-88వ సంవత్సరానికి గౌరవ నీయులు ఫైనాన్సు మినిష్టరుగారు 262 కోట్ల 76 లక్షల రూపాయల లోటు బడ్జెట్ ఈరోజు ప్రవేశ పెట్టడం జరిగింది. అధ్యక్షా, వోట్ ఆన్ ఎక్కౌంట్‌లో గత ఫిబ్రవరి నెలలో ఇచ్చిన బడ్జెట్‌లో 187 కోట్ల 2 లక్షల రూపాయలు రెవెన్యూ సర్ప్లస్ చూపించారు. ఇప్పుడేమో రివైజ్డ్ ఎస్టిమేట్లలో మటుకు రూ. 12 కోట్ల 81 లక్షలు డిఫిసెట్ చూపిస్తూ మొత్తము మీద లోటు రూ. 262 కోట్ల 76 లక్షలు అంటున్నారు. అధ్యక్షా, కేవలం లోటు బడ్జెట్ అయినంత మాత్రాన అది ఏదో దివాళాకోరు బడ్జెట్ అని చెప్పి నేను ఏమీ అనడం లేదు. కాని బడ్జెట్ ప్రైయారిటీస్ ఏమిటి? కేవలం 3, 4 మాసాలలోనే రూ. 187 కోట్ల రెవిన్యూ సర్ప్లస్ ఏమి అయిపోయింది? ఎందుకు ఈ లోటు వచ్చింది అనేది దయచేసి ఆలోచించుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఆర్థిక శాఖ మంత్రిగారికి ఉందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా బడ్జెట్‌లో మాట్లాడుతూ చాల చోట్ల జీరో బేస్‌డ్ బడ్జెట్—దీనికి కొత్త పేరు ఏదో పెట్టారు.—పునరారంభ విత్త విధానము అన్నారు. పునరారంభ విత్త విధానము ద్వారా స్టేటు యొక్క ఫైనాన్సు చాలా సమర్థవంతంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. అధ్యక్షా, ఈ పునరారంభ విత్త విధానం అంటే నాకు తెలిసినంతవరకు ప్రతి ముఖ్యమైన పథకాన్ని ప్రత్యేకంగా ఇవాల్యువేట్ చెయ్యడం స్క్రూటినైజ్ చేయడం సాంఘిక ఆర్థిక మేళ్లు ఫలానా పథకం వల్ల తగు విధంగా ప్రజలకు చేరుతున్నాయా లేదా అని ఆలోచించడం ఎక్కడైతే ఏ పథకం వల్ల మేలు జరగడంలేదో దానిని అటువంటి పథకాన్ని అవసరమైతే ఆపివేయడం మరి దాని వల్ల మిగిలిన డబ్బును అవసరమైన మేరకు ఇతర పథకాలకు మళ్ళించి అయినా లేక కొత్త పథకాలు తీసుకుని అయినా కూడా ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని సమర్థవంతంగా చేయడం అనేది ఈ పునరారంభ ఆర్థిక విధానం. నాకు తెలిసినంతవరకు. అధ్యక్షా, బాగానే ఉంది. వారు అనుకున్న మేరకు పనులు జరుగుతూ ఉంటే చేసు ఉంటే చాల చక్కగా చాల సంతోషంగా ఉంటుంది మాకు అందరికి, కాని దురదృష్టవశాత్తు ఈ పునరారంభ ఆర్థిక విధానం ఏ విధంగా మేలు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో జరిగింది అని దయచేసి ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈ గడిచిన రెండు సంవత్సరాలలో ఈ విధానం వారికి అవసరం ఉన్నచోట ఉన్నట్టుండి ఎవరికీ చెప్పా పెట్టకుండా కొన్ని స్కీములను పూర్తిగా కొట్టి వేయడానికి పనికి వస్తోంది; చాల మటుకు అని నేను అనుకుంటాను. రెండు మూడు సంవత్సరాల క్రితము మిడ్ డే మీల్స్ స్కీము అన్న స్కీము ఒకటి ఉంది. అది ఉన్నట్టుండి తీసి వేశారు. ఆన్ ఏ ఫైన్ మార్నింగు. ఎందుకు తీసి వేశారు ఏమిటి అనేది ప్రభుత్వ పాలసీ కూడా ఒక నిర్ణయం తీసుకున్నట్టు నాకు ఏమీ తెలియదు. పేపరు ద్వారా చూశాము. పేపరు ముందు దీనిని గురించి ప్రకటించిన తరువాతనే ప్రభుత్వం నుంచి ఒక ప్రకటన వచ్చింది. సర్పంచులు సరిగా మెయిన్‌టెయిన్ చేయడం లేదని మొత్తం స్కీము ఎత్తి వేశారు. మరి అటువంటి

పునరారంభ విత్త విధానం ఈ బడ్జెట్‌లో ఇప్పుడు ఈ ఇచ్చిన స్కీములను అన్ని స్కీములను కట్ చేయడం కోసమే వాడుకుంటాము అని నేను అనుకుంటున్నాను; ఈ లోటు చూసిన తరువాత. ప్రభుత్వము వారు అన్నారు. ఆర్థిక మంత్రి అన్నారు. దాదాపు ఈ 262 కోట్ల 76 లక్షల డెఫిసెట్ ఎప్పుడు వచ్చిందండి. రూ 210 కోట్లు ఎడిషనల్ టాక్సు ఏప్రిల్ నుంచి వేసిన తరువాత ఈ 210 కోట్ల రూపాయలలో కనీసం 20 కోట్ల రూపాయలు ఎంట్రీ టాక్సు 65 కోట్ల రూపాయలు సేల్సు టాక్సు, పెట్రోలు డీసెలు పైన హైక్ ఇంకో 20 కోట్ల రూపాయలు టెక్స్‌టైల్ ఎక్సయిజు డ్యూటీ వల్ల మరో 20 కోట్ల రూపాయలు ప్రొఫెషనల్ టాక్సు పెంచడంవల్ల. ఇంతకుముందు ఎప్పుడూ లేనంతగా ఉన్నది ప్రొఫెషన్ టాక్సు, రూ. 28 కోట్లు మార్కెటింగు సెస్ 100 పర్సెంటు పెంచడంవల్ల ఇంకో 20 కోట్లు రిజిస్ట్రేషన్ ఫీజు పెంచడంవల్ల ఈ 210 కోట్ల రూపాయలు కనీసం అధికంగా పన్నులు వేసిన తరువాత కూడా 263 కోట్ల రూపాయలు డెఫిసెట్ బడ్జెట్ ఇస్తున్నారు. ఈ వాణిజ్య ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వానికి యీ పెంచిన పన్నులవల్ల
0–35 a.m. సేల్స్‌టాక్సు ఆదాయం 60 కోట్ల రూపాయలు అంటున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 20 కోట్ల రూపాయలు పెంచినట్లు చెబుతున్నది. ఆర్థిక శాఖా మంత్రిగారు ఏమైనా పన్నులు పెంచాలని అనుకున్నపుడు కొన్ని నారమ్స్, రెగ్యులేషన్స్ పాటించాలనేది ఆలోచన చేస్తున్నారా? లేదా? 1982 సంవత్సరం వరకు యీ సేల్సుటేక్సు విషయంలో ఒక ఎడ్వయిజరీ కమిటీ ఉంది. ఇంతకు ముందు ఆ 1986 సంవత్సరంలో ఆగస్టు 25 తేదీన చీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్సు జరిగింది. There was a conference of Chief Ministers at New Delhi. It was chaired by the then Prime Minister, Smt. Indira Gandhi. The Finance Minister was also present. The unanimous decision of the Conference was not to enhance Ganeral Sales Tax unilaterally. మరి అటువంటి డిసిషన్‌ను ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో తీసుకున్న తరువాత మన రాష్ట్రంలో యీ సేల్సుటాక్సు 4 శాతం నుంచి 5 శాతం కు పెంచినది. పోనీ పెంచిన దానివల్ల రాష్ట్రానికి ఏమైనా మేలు జరిగిందా అంటే ఏమీ లేదు. మన రాష్ట్రానికి రావలసిన వ్యాపారం అంతా కూడా చాలావరకు యితర రాష్ట్రాలకు పోయింది. మన రాష్ట్రంలో ఒక జీపును కాని, కారును కాని కొనాలంటే సేల్సు టాక్సు ఎక్కువ పడుతున్నది కాబట్టి యీ వెహికిల్స్‌ను డైరెక్టుగా బొంబాయి వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇందులో జీపుకు 2, 3 వేలు లాభమని చెప్పి సేల్సుటాక్సు లేకుండా బయట రాష్ట్రాలనుంచి జీపులు కొంటున్నారు. అందువల్ల 4 నుంచి 5 శాతం సేల్సు టాక్సు పెంచడంవల్ల మన రాష్ట్ర వ్యాపారం పెరిగిందా? గడిచిన సంవత్సరంలో ఒకసారి కేంద్రప్రభుత్వం వారు పెట్రోలుపైన, డీసిల్ పైన లీటరుకు 50 60 పైసలు టాక్సు పెంచినపుడు ముఖ్యమంత్రిగారు అన్నమాటలు యిక్కడ అందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వం యీ ఎక్సయిజ్ డ్యూటీని పెంచిందని ముఖ్యమంత్రిగారే తమ కారు వాడుకునే పరిస్థితిలో లేమని సెక్రెటేరియట్‌కు ఆటో రిక్షాలో పోవాలని

అనుకున్నారు, ఆబిడ్స్‌లో తన యింటిముందు ఆటోలు ఉన్నా వాటిని పిలవలేదు. అపుడు ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగా ఉన్న జానారెడ్డిగారికి ఫోనుచేసి తాను సెక్రటేరియట్‌కు పోవడానికి ఆటో రిక్షా కావాలని అడిగారు. అపుడు జానారెడ్డిగారు వచ్చి ముఖ్యమంత్రిగారు ఏమిటి ఆటో రిక్షాలో పోవడం ఏమిటని అడిగితే పెట్రోలు రేటు డీసిల్ రేటు పెరిగింది కాబట్టి అని అన్నమీదట, జానారెడ్డిగారు మారుతీకారు వాడండి అని సలహా యిచ్చారు. ఆ విధంగా మారుతీకారుమీద ముఖ్యమంత్రిగారు సెక్రటేరియట్‌కు వెళ్లే సమయంలో టి.వి.లోనూ ప్రెస్‌లోనూ ఆ విధంగా ప్రచారానికి గాను ఆ విధానం అవలంబించారు తప్ప తరువాత సెక్రటేరియట్‌కు ముఖ్యమంత్రిగారు మారుతీ కారుమీద ఎన్ని రోజులు పోయారో తెలియదు? తరువాత ఏమి కార్లు ఉపయోగించారో తెలియదు. ఆ రోజున పెట్రోలుమీద పన్ను పెరిగిందని బాధపడిన ముఖ్యమంత్రిగారు యిప్పుడు పెంచిన యీ ఎక్సైజ్ పన్నుల వల్ల పెట్రోలు పైన వేసిన సుంకాల వల్ల ఆయన సైకిలుమీదనే రావలసి ఉంటుంది. కాబట్టి యివన్నీ ఏదో ఎలక్షన్ కోసం చేసిన స్టంట్ లాగా కనిపిస్తున్నది. ఆటో చార్జీలు హైదరాబాదులో 8 రూపాయలు అయ్యే దూరానికి మద్రాసులో అయితే 5 రూపాయలు మాత్రం అవుతాయి. ఇటువంటి పరిస్థితులలో యీ రాష్ట్రానికి ఫండ్స్ మొబిలైజ్ చేయాలంటే సగటు మనిషి మీద ఆదాయం పడి అతను దెబ్బతింటున్నాడనేది చూడకుండా టాక్సులు వేస్తున్నారు. తరువాత యీ మోటర్ వెహికిల్స్‌మీద 10 సంవత్సరాలకు ఒకసారి పన్ను వేస్తున్నారు. దానివల్ల యీ సంవత్సరానికి 50 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న మాట నిజమే. కాని వచ్చే సంవత్సరం వచ్చే ఆదాయం నిల్‌గా ఉంటుంది. వచ్చే సంవత్సరం కొత్తగా మోటారు వెహికిల్స్ కొన్నవారు తప్ప మిగతా వారు పన్ను కట్టరు. అంటే వచ్చే సంవత్సరం యీ వెహికల్స్ మీద వచ్చే పన్ను కూడా రాదు. ఆ విధంగా లోటు బడ్జెట్‌ను యింకా పెంచాలని ఆలోచన చేస్తున్నారా? లేక తరువాత ఏమైనా యింకా కొత్త పన్నులు వేయాలని అనుకుంటున్నారా? ఇదంతా చూస్తూ ఉంటే యీ రాష్ట్రప్రభుత్వం బంగారు గుడ్లు కొరకు బాతును కోసినట్లు పేద ప్రజల నుంచి పన్ను వసూలు చేస్తున్నది. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలోని 1400 కె.జీల బంగారాన్ని అమ్మివేసి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేయమన్నది. ఆర్.టి.సి. ప్రయాణీకుల బస్సు చార్జీల రేట్లు పెంచారు, ఎలక్ట్రిసిటీ సప్లయి రేట్లు పెంచారు. ఈ విధంగా 200 కోట్ల రూపాయల పన్నులు వేయడం జరిగింది. ఈ ప్రభుత్వం చేసే ఆర్టిఫిషియల్ యాక్షన్స్ మూలంగా ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తున్నదో ముఖ్యమంత్రిగారు తెలుసుకున్నారా? తరువాత ఈ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి రిజర్వేషన్స్‌ను పెంచారు. ఆ నిర్ణయం తీసుకోవడానికి ముఖ్యమంత్రిగారు 24 గంటల కాలం మాత్రమే తీసుకున్నారు. తరువాత ఆ రిజర్వేషన్సు నిర్ణయం వ్యతిరేకిస్తూ యీ రాష్ట్రంలో ఎంత అలజడి వచ్చిందో అందరికీ తెలుసు. ఎంత పారిశ్రామిక మేన్ అవర్స్ నష్టం అయినాయో అందరికి తెలుసు? ఎందుకు ఇటు

వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు? తరువాత యీ పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గించినపుడు ఉద్యోగులు క్రింది నుంచి పై కోర్టుల వరకూ పోయిన తరువాత రిటైరైన ఉద్యోగులను తిరిగి వేసుకోకుండా వారికి జీతాలు యిచ్చినందువల్ల యీ ప్రభుత్వానికి 200 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. ఇదంతా ఎవరబ్బ సొమ్ము? ముఖ్యమంత్రిగారైతే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నాది అని అనుకోవచ్చును. కాని ఆ ఖజానా డబ్బు శ్రమ జీవులు కష్టించి ఆర్జించుకున్న డబ్బు. కాబట్టి ఆ డబ్బును సక్రమమైన విధంగా ఈ ప్రభుత్వం వాడుకోవాలా? వద్దా? ఈయన గారు అధికారంలోకి వస్తూనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎన్నో కార్పొరేషన్లలో కాంగ్రెసువారు చైర్మన్లుగాను, ఇతర పదవులలోను ఉండి పందికొక్కుల్లా మేస్తున్నారు అని కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను మూసివేసారు. దానికి సంబంధించిన కేసులు హైకోర్టులోనూ, సుప్రీం కోర్టులోనూ పెండింగులో ఉన్నాయి. ఆ కార్పొరేషన్ ఉద్యోగులకు సంవత్సరానికి 6 కోట్ల రూపాయల చొప్పున గత 5 సంవత్సరాలుగా కనీసం 30 కోట్ల రూపాయలను చెల్లించారు. ఏ పనీ చేయకుండా ఆ కార్పొరేషన్ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న విషయం వాస్తవమా కాదా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి సంబంధించిన కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హయాములో నక్కలు, పందికొక్కులు మేయడానికి పెట్టుకొన్నారని చెప్పి ఇప్పుడు మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పేరిట కేవలం ఒక్క డిపార్టుమెంటుకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో ఎంతవరకు న్యాయం ఉందో, నీతి ఉందో ఆలోచించండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆర్డరు ఇచ్చింది సుప్రీంకోర్టు ఆర్డరు ప్రకారమే చెల్లించడం జరుగుతోంది.

శ్రీ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : — ఆ మాట ఇంతకుముందే నేను చెప్పాను. ఈ విషయం సుప్రీంకోర్టులోనూ, హైకోర్టులోనూ నలుగుతోంది కాబట్టి ఆ డిసిషన్ తీసుకోకముందే ఈ కార్పొరేషన్ అవసరమా కాదా అనేది ఆలోచించవలసివుండింది. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అనవసరమని తీసివేసి మళ్ళీ ఇంకో డిపార్టుమెంటుకు ఇంకో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇప్పుడు ఒక డిపార్టుమెంటుకు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తున్నాము కాబట్టి ఇంతకు ముందు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దుచేయాలని తీసుకొన్న నిర్ణయం తప్పని నిర్ణయం తీసుకొని ఉంటే సుప్రీంకోర్టులో కేసు ఆటోమేటిక్‌గా పోయేది కదా? ఇక వెలుగు వారుణవాహిని అనే కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ రాష్ట్రంలోని పేద ప్రజలకు కల్తీలేని సారా అట. కల్లులో క్లోరల్ హైడ్రేటు కలిపి కల్తీ చేస్తారు కాని సారాలో ఏమి కల్తీ చేస్తారు? అసలు త్రాగడమే తప్పు. వీలైనంతవరకు మద్యపాన నిషేధాన్ని అమలుచేయడానికి ప్రయత్నం చేయవలసిన పరిస్థితి ఉంటే రైతు కూలీలకుగాని, పారిశ్రామిక రంగంలో వున్న కూలీలకు గాని స్వచ్ఛమైన సారా త్రాగడానికి అవకాశం కల్పిస్తారట. 100 పర్సెంట్

అల్కహాల్ ఏమిటో నాకు తెలియదు. మంచి సారా త్రాగడానికని తెలుగు వారుణీ వాహిని కార్యక్రమం పెట్టి దానికి 34 కోట్ల రూపాయలు ఖర్చుచేసారు. దీనికి బడ్జెట్ ప్రొవిజన్ ఎక్కడ ఉంది ? ఏ సంవత్సరంలో బడ్జెట్ ప్రొవైడ్ చేసారు ? ఇక అంతకన్నా అన్యాయమైన పథకం ఇంకొకటి. తెలుగు వెలుగుల మూర్తి నిక్షిప్త కళాప్రాంగణం అట. ఇదేమిటో ముందు నాకు అర్థం కాలేదు. ఇదేమిటయ్యా అంటే రామారావుగారి నిత్య మంగళ విగ్రహాలలాంటి స్వరూపాలను — శ్రీకృష్ణదేవరాయలు, వీర బ్రహ్మం— ఈ విధమైన 18, 20 అవతారాలు అక్కడ చూసుకొనడానికి ట్యాంక్ బండ్ ను వెడల్పుచేసి ఈ విగ్రహాలను ప్రతిష్టించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి 9 కోట్ల రూపాయలు ఖర్చుచేసారు. ట్రాఫిక్ పెరిగిపోయింది కాబట్టి రోడ్డు వెడల్పు చేయడానికి డబ్బు ఖర్చుపెట్టారంటే అర్థం చేసుకోవచ్చు. కాని వారి మంగళ స్వరూపాలను నిలవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు 9 కోట్ల రూపాయలు. ఇంకో విషయం ఏమిటంటే ఈ పనులను కేవలం 15 పర్సెంటు ఎక్సెస్ తో నామినేషన్ల ద్వారా ఇవ్వడం జరిగింది. వరదలు, ఉప్పెనలవంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తేనో, గోదావరి ఆనకట్ట తెగిపోయి ప్రమాదం వస్తేనో తొందరగా పనులను పూర్తిచేయడానికి తొందరగా పనులు చేయగలిగేవారికి 15, 20 పర్సెంట్ ఎక్సెస్ తో నామినేషన్ పై ఇస్తారు కాని ఈపనికి నామినేషన్ పైఇవ్వడం సక్రమమైన పద్ధతా లేక వారికి కావలసిన వారికి మేలుచేయడానికి ఇచ్చారో దయచేసి ఆలోచించండి. నిన్న, మొన్న మంత్రుల, ఎం. ఎల్. ఏ. ల జీతాలు పెంచారు. ఏమిటిది? శాసన సభ్యులలో కొంత అసంతృప్తి వచ్చింది, కొందరు మంత్రులను తీసివేయడం వల్ల అసంతృప్తి పెరుగుతోంది అనుకొన్నప్పుడు ఎం ఎల్.ఏ. ల జీతాలు పెంచండి. అన్నిటికంటే నీచాతి నీచంగా కనపడేది ఒకటుంది. మా అందరికీ బాధ వేసింది—రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని అతి నీచంగా చిత్రీకరిస్తున్నారే అని. మలేషియానుంచో, సింగపూర్ నుంచో ఉరాంగ్ టాంగ్ అనబడే రెండు కోతులు నెహ్రూ జూలాజికల్ పార్క్ కు వచ్చాయి. క్యూరేటర్ గారు ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి ఈ విషయం చెపితే ప్రజలకు తెలిసేది. కాని వీరు చేసింది ఏమిటి అంటే ఈ ఉరాంగ్ టాంగ్ కోతులను తెలుగు ప్రజలకు పరిచయం చేయడానికి రామారావుగారి నిత్య మంగళ స్వరూపం ఒక ప్రక్క— ముఖ్యంగా ప్రెస్ లో ఎట్లా వచ్చింది అంటే పై రెండు జంతువులు తెలుగు జాతికి అర్పితం అని వ్రాసారు.

(ఇంటరప్షన్స్)

గౌరవ సభ్యుడు:— రామారావుగారిని వ్యక్తిగతంగా విమర్శించకూడదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి:— ఈ అడ్వర్ టైజ్ మెంట్ ఎట్లా వచ్చింది అంటే ఒక ప్రక్కేమో ముఖ్యమంత్రిగారి నిత్య మంగళ స్వరూపం, దాని ప్రక్కనే కోతి స్వరూపం. దానిక్రింది—అంటే దానికి సరిసమానంగా వ్రాత పై రెండు జంతువులను తెలుగు జాతికి అంకితం అని. కాని ఇది పూర్తిగావాళ్ళ తప్పుకూడా కాదు. ఉరాంగ్ టాంగ్ కోతిని ఒకదానిని మైన వేసారు, ఇంకొకటి

జాటంలో వేసారు. ఫుల్ పేజీ అయినందువల్ల పేజీ త్రిప్పి చూస్తే ఇందు క్రింద వున్న కోతి కనపడుతుంది. కాబట్టి మా అందరికీ అనిపించింది పై రెండు జంతువులు అంటే ఒక ప్రక్క ముఖ్యమంత్రిగారు, ఒక ప్రక్క ఉరాంగ్ టాంగ్ కోతులు కనపడుతున్నాయి. దయచేసి అలాంటి పొరపాట్లు చేయవద్దని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

నిజంగా తెలుగుదేశం సభ్యులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. కనీసం నెక్స్ట్ రొటేషన్‌లో అయినా మంత్రులు కావాలని కష్టాలుపడుతున్నారు. బుచ్చయ్యచౌదరిగారూ, ఇప్పుడు మినిష్టరుకాలేదా? అవ్వరులెండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):— రాజశేఖరరెడ్డిగారు పోయిన పదవిని ఎట్లా కాపాడుకోవాలా అని చూస్తున్నారు. వారుచేసే అరాచకాలను గురించి ఇక్కడ చెప్పే హక్కు మాకు ఉంది. మేము చెపుతాం. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రిగారి గురించి సరైన వ్యాఖ్య చేయలేకపోతున్నారు. మంత్రిగా చేసాడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా చేసాడు, వారు గౌరవప్రదంగా మాట్లాడవలసిన అవసరం ఉందని తమద్వారా మనవిచేస్తున్నాను.

Sri K. Vidyadhar Rao (Chintalapudi):— Sir, I request that the remarks made against the C.M. may be expunged.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి:— ఇక ఇప్పుడు ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంటుకు అయ్యే మొత్తం ఖర్చు ఎంతో తెలుసా? కాంగ్రెస్ పార్టీవారు అధికారంలో ఉండగా 1982 వరకు 60, 65, 70 లక్షల రూపాయలఖర్చు ఉంటే ఈరోజు ఇన్‌ఫర్మేషన్ డైరెక్టర్ స్వంత ఎసెస్‌మెంటు ప్రకారం గవర్నమెంటు మరియు క్వాసీ-గవర్నమెంటు సంస్థలయొక్క అడ్వర్‌టైజ్‌మెంటు కాస్ట్ 30 కోట్ల రూపాయలా? డైరెక్టరుగా ప్రభుత్వమో, రామారావుగారో సై అంటే సై అనే సైదులుగారు ఉన్నారు అక్కడ. వారి నోటినుంచి ఇంకో విషయం బయటపడకుండానే ఏ విధంగా ప్రభుత్వం ఇమేజ్‌ను బూస్ట్ చేయడమా, ఏ రకంగా పెంచడమా అని తప్ప వేరే లేకుండాపోతుంది.

Mr. Speaker.— Instead of referring the name of the C.M., you say 'the Governmen''.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి:— 'తెలుగు సమాచారం' విషయానికి వస్తే అది తెలుగుదేశం పార్టీ సమాచారమో ఏమిటో అర్థం కాకుండా ఉంది. ఈ విధమైన తెలుగు సమాచారం ముందుకు వస్తుంటే, నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వపు ఖజానా ఏమి అయిపోతుంది? ఈ రాష్ట్రప్రభుత్వపు ఖజానా— ప్రతి ఒక పైస కూడా దమ్మిడీ కూడా సగటు మనిషి, రైతు కూలీ వద్ద మనకు వారి స్వేద బిందువుల వల్ల వచ్చే ప్రతి పైసా అన్నారు.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, ఈ సగటు మనిషి స్వేద బిందువు వల్ల వచ్చిన ప్రతి దమ్మిడీ నేను ఖచ్చితంగా చూసుకుంటాను, దీనికి మంచి ధర్మకర్తగా ఉంటాను అన్నారు.

ముఖ్యమంత్రిగారు. నేను అంటున్నాను, ఈ ముఖ్యమంత్రి గుడిని గుడిలో లింగాన్ని మింగే పూజారని. ఏమిటి అర్థమా ? ఒక మహానుభావుడు అన్నారు– Every Statesman thinks of next generation but every politician thinks of next election, గడచిన మూడు, నాలుగు మాసాలుగా ఈ రాష్ట్రం ఫేస్ చేసిన పవర్ కట్ విషయం చూస్తే మీకు అర్థం అవుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం మరి స్టేట్స్ మెన్ లాగా వ్యవరిస్తుందో లేక పొలిటిషియన్ గా వ్యవరిస్తుందో అర్థం కావడం లేదు. నవంబరు మాసంలో 1986 సంవత్సరంలోనే నిశ్చితంగా చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులు అయ్యా, ఈ సంవత్సరం రిజర్వాయరు కెపాసిటీ పూర్తిగా నిండలేదు అన్నారు. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు లో కేవలం 10–15 శాతం కోత విధిస్తే జూన్, జులై వరకు సరిపోతుందన్నారు. కాబట్టి నవంబరు డిసెంబరులో కోత విధిస్తామంటే ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులల్లోనూ కోత విధించడానికి వీలు లేదన్నది. మండలాల ఎలక్షన్స్ వస్తున్నాయి, జిల్లాపరిషత్ ఎన్నికలు, మునిసిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయి మార్చి నెల 17 తేదీవరకు ఒక్క చోట కూడా పవర్ కట్ విధించడానికి వీలులేదన్నారు. మార్చి '8న ఒకేసారి 80 నుండి 100 శాతం వరకు సంపూర్ణమైన పవర్ కోత ముందుగా అన్ అఫిషియల్ గా డిక్లేర్ చేయడం జరిగింది. తరువాత 20 రోజులకు అఫిషియల్ గా డిక్లేర్ చేయడం జరిగింది. దీని వల్ల ఎంత మంది సన్నకారు రైతులకు, చిన్నకారు రైతులకు వారి పొలాలలో పూర్తిగా పైరులు కాలేక ఎన్ని లక్షల, కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇప్పుడు అయినా ఆలోచించారా ?....

(ఇంటరప్షన్)

నేనూ ఒక రైతును... మార్చి 18 నుంచి ఏప్రిల్ 15 వరకు ఎక్కువగా పవర్ కోత విధించడం జరిగింది. నా సంగతి చెప్పుతాను. ఈ ప్రభుత్వం యొక్క పవరును నమ్ముకోలేక నా భూమిలో జనరేటరు వేసుకున్న పరిస్థితి ఏర్పడింది. ఎవరు చెప్పారు పవరు కోత లేదని. ఈ రోజుకు కూడా జనరేటర్లు నా తోటలో, నా భూమిలో ఉన్నాయి. పవర్ కోత డెఫినెట్ గా ఉంది.

(ఇంటరప్షన్)

ఈ పవర్ కోత వల్ల ఈ రోజు వరకూ మేజర్ ఇండస్ట్రీస్ కు, సిమెంటు ఇండస్ట్రీస్ కు పవర్ లేదు. ఈ సిమెంటు ఇండస్ట్రీస్ లో నాలుగు మాసాలలో 30–35 శాతం వరకు కోత ఉంది. దీని వల్ల రాష్ట్రప్రభుత్వానికి ఎక్సైజు డ్యూటీలు, సేల్స్ టాక్సులు వల్ల కొన్ని కోట్ల రూపాయల ఆదాయం పోయింది. దీనికి కారణం కేవలం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయము. వారు నవంబరు మాసంలో 10–15 శాతం కోత విధించి ఉంటే ఈ పరిస్థితి ఈ రాష్ట్రప్రభుత్వానికి వచ్చేది కాదు. ఇంత నష్టం వచ్చేది కాదు అని నేను మనవి చేస్తున్నాను. ఈ విధమైన పరిస్థితి ఉంటే, పవర్ నష్టయి స్టేట్ లో డెఫిసిట్ గా ఉంటే, పైగా టారిఫ్ పెరిగింది. ఇండస్ట్రీస్ కు ఏవిధమైన ఇన్ సెంటివ్స్ లేవు. ఇంటువంటి పరిస్థితులలో కొత్తగా రాష్ట్రంలో ఇండస్ట్రీస్ రావడానికి అవకాశాలున్నాయా? దయచేసి ఆలోచించండని మనవి చేస్తున్నాను. ఇండస్ట్రీస్ సిక్ అయిపోతున్నాయి. 11-00 a.m.

ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఉన్న ఇండస్ట్రియలిస్టు కూడా ఇంకో రాష్ట్రంలో అనగా పవర్ సప్లయి బాగా ఉన్న చోట, పవర్ చీఫ్‌గా ఉన్న చోట ఒరిస్సా, గుజరాత్ వంటి రాష్ట్రాలలో పెట్టడానికి ఆలోచిస్తారు తప్ప ఈ రాష్ట్రంలో పెట్టారు. ఏ ఒక్కరు కూడా ముందుకు రావడం లేదు. 1-1-1983న కేవలం వారం రోజుల ముందు ఈ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు 16 లక్షల 57 వేల మంది అన్ ఎంప్లాయిస్ ఉన్నారు. ఈ రాష్ట్రలోమహా ప్రభో, 24 ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలున్నాయి. రిజిస్టరు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 1-1-87 నాటికి 26లక్షల 18 వేలు అయింది. అంటే కనీసం 8 లక్షలపైన నిరుద్యోగులు ఈ రాష్ట్రంలో పెరిగారు. 1982 సంవత్సరంలో తాను రామారావుగారు అధికారంలోకి రాక ముందు ఎక్కడో నల్లగొండలో ఎన్నికల సందర్భంలో–జానారెడ్డిగారికి కూడా తెలుసు, 14 సంవత్సరాల పిల్లవాన్ని చూసి అయ్యా, ఈ కాంగ్రెసు ప్రభుత్వంలో నీకు ఉద్యోగం లేదు. నేను అధికారంలోకి వస్తే ఉద్యోగం ఇస్తాను అన్నారు. 14 సంవత్సరాల చిన్న పిల్లవాడి సంగతి ఎవరికి ఎరుక కాని 30 సంవత్సరాలు 35 సంవత్సరాలు 40 సంవత్సరాలు అయిపోయినా ఉద్యోగాలు రాని పరిస్థితి ఉంది. ఇంకా ఈ రాష్ట్రప్రభుత్వం డబ్బు సంపాదించుకోవడానికి నానాపాట్లు పడుతున్నది. తొక్కరాని, నానా మార్గాలను తొక్కుతున్నది. 1986-87 సంవత్సరంలో 14 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం కొత్తగా ఇండస్ట్రీస్ పెట్టుకునేవారికి సబ్సిడీగా ఇస్తే దాన్ని డైవర్టు చేసి పబ్లిక్ డిపాజిట్ ఎకౌంటులో పెట్టి దానిపై 99 శాతం లోను తీసుకుంటున్న విషయం వాస్తవం కాదా ? న్యాయంగా ఆ డబ్బు ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను పెట్టుకునే వారికి ఈ సబ్సిడీ ఉచితంగా ఇచ్చి ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. జనతా సారీస్‌కు, జనతా క్లాత్‌కు రూ. ఏడున్నర కోట్ల సబ్సిడీ ఇస్తే అది కూడా పబ్లిక్ డిపాజిట్ ఎకౌంటులో పెట్టి దానిపై కూడా లోన్ తీసుకున్న విషయం అవునా కాదా ?

1-05 a. m.

అధ్యక్షా, ఈ విధంగా కేంద్రప్రభుత్వంనుండి వచ్చిన డబ్బును, ఏ స్కీముకు అయితే ఆ డబ్బు కేటాయించబడుతుందో అదే స్కీముకు సద్వినియోగం చేయాలని, లేకపోతే అది తప్పు అవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రిటెన్ యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చినప్పటికి– యన్. ఆర్. ఇ. పి., ఆర్ యల్ ఇ. పి. మొదలయిన ప్రోగ్రామ్స్ విషయంలో– మరలా అదే పని చేశారు. అదే పనిని యిండివిడ్యువల్ చేస్తే చీటింగ్ లేదా ఫ్రాడ్ అని అంటాము. మరి రాష్ట్ర ప్రభుత్వం చేస్తే ఏమి అనాలి ?

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్థులకు 3 యిన్‌స్టాల్‌మెంట్సు డి. ఏ. రిలీజ్ చేయవలసివస్తే రూ. 120 కోట్లు కావలసి వుండగా కేవలం 50 శాతం అంటే రూ. 60 కోట్లు రిలీజ్ చేసి, మిగతా రూ. 60 కోట్లను పబ్లిక్ డిపాజిట్ ఎకౌంట్‌లో వేయడం జరిగింది. పబ్లిక్ డిపాజిట్ ఎక్కౌంట్‌లో వేయడం అంటే ఒక చేతితో యిచ్చినట్లే యిచ్చి, యిచ్చామని అనిపించుకొని, మరొక చేతితో తీసుకోవడం

అన్నమాట. ఇన్ని పనులు చేసినప్పటికీ కూడా గత నెలలో, జూన్ మాసానికి గాను ఉద్యోగస్థులకు జీతాలను యివ్వడానికి ఈ రాష్ట్రప్రభుత్వం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వద్ద రూ. 16 కోట్లు అప్పు తీసుకొని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు యిచ్చిన విషయం వాస్తవం అవునా, కాదా అని అడుగుతున్నాను. రాష్ట్రప్రభుత్వ ఖజానాలో డబ్బులేకపోవచ్చు ఇలాంటి విషయం ఎప్పుడూ విని వుండము. దేశం మొత్తం మీద ఏ రాష్ట్రప్రభుత్వం అయినా కో-ఆపరేటివ్ యిన్స్టిట్యూషన్స్‌కు డబ్బు యిస్తుందే తప్ప, వారి నుండి డబ్బు తీసుకోదు. కో-ఆపరేటివ్ యిన్స్టిట్యూట్స్ దగ్గర డబ్బు తీసుకున్న ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానిదే. మాటమాటకూ, కేంద్రప్రభుత్వం విదేశాల నుండి అప్పులు తీసుకుంటోందనీ, దివాలా తీస్తోందని అంటున్నారు అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి, యురోపియన్ ఎకనమిక్ మార్కెట్ నుండి అప్పులు చేస్తోంది. ప్రపంచ బ్యాంకు వారు మన ఆర్థిక పరిస్థితిని గడచిన కొన్ని సంవత్సరాలుగా అధ్యయనం చేసి, ఈ దేశ ఆర్థిక పరిస్థితి బాగా వుందని, అవసరమైన మేరకు ఏ మార్కెట్‌లో అయినా 4 లేక 5 శాతం వడ్డీకి రుణాలు తీసుకు వచ్చి, యింకా ఎక్కువ డెవలప్ మెంటల్ ప్రోగ్రామ్స్ చేయండని వారు అంటే...

(ఇంటరప్షన్స్)

(స్విస్ బ్యాంక్ అంటూ అధికారపార్టీ సభ్యుల నుండి కేకలు)

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, వారికి అసలు స్విస్ బ్యాంక్ గురించి తెలుసా?

(ఇంటరప్షన్స్)

పరిస్థితులు అలా వుండగా, కేంద్ర ప్రభుత్వం మాకు డబ్బు యివ్వడం లేదు. మమ్మల్ని సవతి తల్లిప్రేమతో చూస్తున్నది. మేము సవతి కొడుకులము అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎక్కడ నుండి అయినా అతి తక్కువ వడ్డీకి రుణాలు తెస్తే, ప్రతి రోజూ, ఇంటా బయటా, మిద్దెలు, మేడలు ఎక్కి కేంద్రం విదేశాల నుండి డబ్బు తీసుకొని దివాలా తీస్తున్నదని, తమకు డబ్బు యివ్వడం లేదనీ ఈ ప్రభుత్వం అంటోంది. అధ్యక్షా, నేను ఒక విషయం అడుగుతున్నాను. గత నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అప్పులు చేసిందో దయచేసి ఆలోచించండని అడుగుతున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొత్తం అప్పు 2,356 కోట్ల రూపాయలు వుండగా ఇప్పుడు అది రూ. 4,165 కోట్లు అయింది. అంటే రూ. 1800 కోట్ల రూపాయలకు రుణ భారం పెరిగింది. 1984-85లో రూ. 420 కోట్లు, 1985-86లో రూ. 500 కోట్లు, 1986-87లో రూ. 458 కోట్లు రుణం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా బయట నుండి తెచ్చిన అప్పులు మరియు కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన

డబ్బు లేక, అంతకుమించి ఏ సంవత్సరమైన మన రాష్ట్ర ప్లాన్ ఎక్కువ వుంచారా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికి ప్రణాళికను డెవలప్ చేయాలంటే అప్పులు అయినా చేయాలి, లేదా కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బు రావాలి. ఈ రెండు మార్గాల ద్వారా వచ్చిన డబ్బుగాచే ఏ ఒక్క సంవత్సరమైనా ఈ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు ఎక్కువగా వుంచారా అని అడుగుతున్నాను. ఎక్కువ డబ్బు కావాలంటే ఏ తిరుపతి దేవస్థానాన్నో కొల్లకొట్టవలసి వుంటుంది. మీ బడ్జెట్‌ను చూస్తే చాలా బాధ వేస్తుంది. చాలా చోట్ల, మేము ఫలానా స్కీమ్ తయారు చేశాము. దాని కోసం కేంద్ర ప్రభుత్వాన్ని డబ్బు అడిగాము. మీడియం ఇరిగేషన్ స్కీమ్స్ టేకప్ చేయడానికి యూరోప్ ఎకనమిక్ మార్కెట్ వారిని అడిగాము. నెదర్‌ల్యాండ్స్ వారిని, ప్రపంచ బ్యాంకు వారిని అడిగాము' అంటూ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నాకు ఒక సామెత జ్ఞాపకం వస్తోంది. వెనుకటికి ఒక చేత గాని పెళ్ళాము, మొగుడితో 'తెచ్చి పెడితే వండి పెడతా. చచ్చిపోతే ముండమోస్తా' అని అన్నదట. అంతకుమించి ఏమి చేయలేదా? రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రూ. 4,000 కోట్లు సక్రమంగా వాడకుండా, వారు యిస్తే చేస్తాము వీరు యిస్తే చేస్తాము అనడం ఏమిటి? కనీసం నుంచి నీకు కావాలన్నా ఎవరో సహాయం చేయాలి. పరిస్థితులు యిలా వున్నాయి. కేంద్ర ప్రభుత్వం మీకు యిస్తున్న డబ్బును బట్టి చూస్తే, సవతి తల్లి ప్రేమ ఎక్కడ వుందో చూపించండి. ప్లానింగ్ కమిషన్ యొక్క గైడ్‌లైన్స్ ప్రకారం యివ్వవలసిన షేర్‌ను కేంద్రం ఖచ్చితంగా యిస్తున్నదా అనే విషయం దయచేసి ఆలోచించవలసిన అవసరం వున్నది. గడచిన 4 సంవత్సరాలలో కేంద్రం నుండి స్టేట్ షేర్ క్రింద వస్తున్న సెంట్రల్ ట్యాక్సెస్ మరియు గ్రాంట్ యిన్ ఎయిడ్ లెక్క వేసుకుంటే 1983-84 సంవత్సరంలో రూ. 678 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుండి ట్యాక్స్‌లలో షేర్‌కు గాను వచ్చింది. 1984-85లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద రూ. 745 కోట్లు, 1985-86లో రూ. 944 కోట్లు, 1987-88కి గాను రూ. 1142 కోట్లు వచ్చాయి. మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రెవిన్యూలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బు 33.7 శాతం వుంది. మీరు ఖర్చు చేసే ప్రతి రూపాయలోను 33.7 శాతం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బు అనే విషయం దయచేసి జ్ఞాపకం వుంచుకోండి. ఏ ఇతర రాష్ట్రం కంటే కూడా ఈ రాష్ట్రానికి తక్కువ రావడంలేదనే విషయం జ్ఞాపకం వుంచుకోండి. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, బి.హెచ్.యి.యల్. మొదలయిన డైరెక్టు ప్రాజెక్టుల కోసం ప్రతి సంవత్సరం రూ. 1500 కోట్లు ఖర్చు చేస్తున్నది. అటువంటప్పుడు మాటిమాటికీ, ఇంటా బయటా కేంద్రం అన్యాయం చేస్తున్నదని ఎందుకు అంటున్నారు. 'ఊరంతటిదీ ఒకదారి అయితే ఉలిపికట్టెది యింకొకదారి' అన్నట్లు వుంటుంది యిలా అనడం. ప్లానింగ్ కమిషన్ ప్రతి సంవత్సరం అధికారులను, ముఖ్యమంత్రిగారిని పిలిపించి ప్రయారిటీ బేసిస్‌లో ప్రతి సంవత్సరం ఏ శాఖకు ఎంత ఖర్చు చేయవలసిందీ చెప్పించి, నిర్ణయిస్తుంది. రాష్ట్రాల అభివృద్ధి మీద నే దేశ అభివృద్ధి ఆధారపడి

ష్టంటుంది. స్టేటు ప్లాన్‌లోని పేజ్ నంబర్ 35 లోని ప్లానింగ్ కమిషన్ యొక్క ప్రయారిటీస్ అనే అంశాన్ని దయచేసి ఒక్కసారి రిఫర్ చేయండి. నేను కొన్ని ముఖ్యమైన అంశాలను మాత్రం రిఫర్ చేస్తాను. ప్లానింగ్ కమిషన్ వారు యిరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్‌కి 28.62 శాతం, ఎనర్జీకి 21,27 శాతం, ఇండస్ట్రీస్‌కు 6.01 శాతం, ఖర్చు పెట్టాలని చెప్పగా 1986-87 కు గాను యిరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్‌కు 26.51 శాతం ఖర్చు చేయడం జరిగింది. అంటే ప్లానింగ్ కమిషన్ వారు చెప్పిన దానికంటే 2 శాతం కంటే ఎక్కువ తగ్గించి ఖర్చు చేయడం జరిగింది. ఎనర్జీకి 17.22 శాతం ఖర్చు చేయడం జరిగింది. అంటే 4 శాతం కంటే ఎక్కువ తగ్గించి ఖర్చు చేయడం జరిగింది.

మరి ఇండస్ట్రీస్‌కి బడ్జెట్ అయితే 4 శాతం పెట్టారు, కాని ఏదో పొరపాటుగా 7 శాతం ఖర్చు చేశారు. ఈ సంవత్సరం ఏమో ఇరిగేషన్‌లో 11-15 a. m.
కొంత మేరకే జరిగింది, కొంత ఎక్కువ కేటాయించడం జరిగింది. కాని ఇరిగేషన్‌కు ఇంత ఎక్కువ ప్రయారిటీ ఇవ్వాలని చెప్పి తెలుసుకోడానికి మూడున్నర, నాలుగు సంవత్సరాలు పడితే ఈ మూడున్నర, నాలుగు సంవత్సరాలు తమరికి ఎక్కువ చేయాలని ప్లానింగ్ కమిషన్ చెప్పినా తెలియలేదు. ఈరోజు మూడున్నర, నాలుగు సంవత్సరాల ట్రయిల్స్ తరువాత తెలిసింది. గడచిన మూడు, నాలుగు సంవత్సరాలు ఎనర్జీ కోసం బడ్జెట్ కేటాయింపులు తక్కువ చేయడం వల్ల పవర్ డెఫిసిట్ అన్న మాట రాని స్టేట్‌కు ఈరోజు అటువంటి కళంకాన్ని తెచ్చారు. ఇండస్ట్రీస్ పరిస్థితికి వస్తే గడచిన నాలుగు సంవత్సరాలుగా ఎ.పి.ఐ.డి.సి.కి ఇచ్చే ఎలోకేషన్ కేవలం రు. 5 కోట్లు. ప్రతి సంవత్సరం రు. 5 కోట్లు స్టాండర్డుగా ఇవ్వడమే జరుగుతోంది కాని అంతకంటే ఏ సంవత్సరము ఎక్కువ కావడం లేదు. ఇరిగేషన్‌కు ప్రయారిటీస్ తీసుకుంటూ బడ్జెట్‌లో "కృష్ణా వాటర్ టు కె.సి. కెనాల్-త్వరలో పూర్తి చేస్తామని" అన్నారు. మిట్టకందాల డీప్ కట్ పూర్తి అయిపోతోంది. రాయలసీమ ప్రజల యొక్క చిరకాల వాంఛ నెరవేరబోతోంది అని అన్నారు. మంత్రిగారికి బాగా తెలుసు. మిట్టకందాల డీప్ కట్ నుంచి నీరు రావాలని అంటే పోతిరెడ్డిపాడు వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి వచ్చే నీరు శ్రీశైలం ఫ్లడ్స్‌లో ఉన్నప్పుడే వస్తుంది. 930 మీటర్స్ కంటె లెవెల్ పైన ఉన్నప్పుడే అక్కడి నుంచి వస్తుంది. సంవత్సరానికి 30-45 రోజులకు నీళ్లు వస్తాయి. ఆ 30-45 రోజులలో పైర్లు పండించుకొనే దానికి కనీసం అలయనూరు బాలన్సింగ్ రిజర్వాయర్ కట్టడానికి ఏమైనా కార్యక్రమం తీసుకున్నారా? దాని పరిస్థితి ఏమిటి? వంశధారకు బాగా కేటాయించాము అన్నారు. ఇంతవరకు ఒరిస్సాకు సంబంధించిన కాంట్రవర్సీని తెంచుకోగలిగారా? మీరు ఊరికే డబ్బులు కేటాయించి ఖర్చు కాలేదని చెప్పుకోడానికి తప్ప వేరే దేనికి ఇది ఉపయోగపడడం లేదని అంటున్నాను. మళ్లీ జీరో బేస్‌డ్ బడ్జెట్, జీరో బేస్‌డ్ బడ్జెట్ అని అంటారు. నాగార్జున సాగర్ గడచిన 20, 25 సంవత్సరాలుగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టు. ఇప్పటికైనా కనీసం దానిని పూర్తి చేసి దాని

మేళ్ళను సంపూర్ణముగా తీసుకురావడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు ? కేవలం దానికి రూ. 15 కోట్లు, రూ. 20 కోట్లు మటుకే దానికి ఇస్తున్నారు. అలాగే పోచంపాడు, దీని పరిస్థితి ఏమిటి ? సెకండ్ స్టేజ్‌కి గడచిన సంవత్సరాల్లో ఆయన ఫౌండేషన్ వేశారు. మరి దాని పరిస్థితి ఏమిటి ఎస్.ఆర్.బి.సి. రైట్ కెనాల్ పరిస్థితి ఏమిటి ? దానిలో ఫారెస్టు క్లియరెన్సుల అడ్డం కాని, ఇంకోటి కాని లేదు. వరల్డు బ్యాంక్ ఎయిడ్ వస్తే ఇస్తారుట. మీరు ఖర్చు పెడితే ఆ ఎయిడ్ నుంచి రీఇంబర్స్‌మెంట్ తీసుకోవచ్చు కదా ! ఆ కార్యక్రమం ఎందుకు చేయరు ? మరి ఇటువంటి కార్యక్రమాలు అన్నీ ఉండగా డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌కి ఇరిగేషన్ కోసం అయితే, అసలు కరువులు, వర్షములు సరిగా పడకపోవడం వల్ల గడచిన నాలుగు సంవత్సరాల నుంచి చెపుతూ ఉంటే మేము యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ హెల్ప్ కోసం వ్రాశాము, వారి దగ్గర నుంచి డబ్బు వస్తే మొత్తం మీకే ఏర్పాటు చేశాను అన్నారు. ఎవరిని మోసం చేయడానికి ఇది ? మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కి నెదర్‌లాండ్ హెల్ప్ అట. ఏమీ చేయలేకపోయినా ఈ ప్రభుత్వానికి కనీసం మంచి నీళ్ళు ఇచ్చే శక్తి కూడా లేకుండా పోతోంది. తమంతట తమరే సెవెంత్ ప్లాన్ డిస్కషన్స్‌కి పోయినప్పుడు అన్నారు—1988-89 సంవత్సరానికల్లా మేము ప్రతి గ్రామానికి మంచి నీరు ఇవ్వాలి అంటే రూ. 400 కోట్లు అవసరం అన్నారు. ఈ రూ. 400 కోట్లకు గడచిన సంవత్సరం రూ. 17 కోట్లు పెట్టారు, ఈ సంవత్సరం రూ. 30 కోట్లు పెట్టారు అంటే 1988-89 సంవత్సరానికి ప్రతి గ్రామానికి మంచినీరు ఇచ్చే కార్యక్రమం మీరు చేయగలరా ? చేయగలమనే చిత్తశుద్ధి ఉండే మాట్లాడుతున్నారా, లేకపోతే ఏదో మసిపూసి మారేడుకాయ చేసిపోదాము అనుకుంటున్నారా ? సిటీ వాటర్ సప్లయికి వస్తే, దీనికి సంబంధించి కాంట్రవర్సీ వస్తే ప్రజాభిప్రాయం అడుగుతాము అంటారు. ప్రజలందరిని అడుగుతారా ? ఏ ప్రజలను అడుగుతారు ? ఆరు కోట్ల ప్రజలను అడుగుతారా, లేకపోతే సిటీకి సంబంధించిన ప్రజలనే అడుగుతారా ? ఏమైనా రిఫరాండమ్ కండక్ట్ చేస్తారా ? ఏమిటి మీ ఆలోచన ? ఏదో ఒక విధంగా ఇష్యూ వచ్చినప్పుడు ఆ ఇష్యూను డైవర్ట్ చేసి నీళ్ళు కార్చే విధానం తప్ప ఏదైనా ఆలోచన ఉందా మీకు ? ఇంకో ముఖ్యమైన పాయింట్ ఉంది. శ్రీశైలంలో ఒక అండర్‌గ్రౌండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టు పెడతాము అంటున్నారు. ఇప్పుడు ఉన్న సర్‌ఫేస్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్లాంట్‌కే నీరు లేకుండా ఉంటే అండర్‌గ్రౌండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ అవసరం ఏమిటి ? నాకయితే అర్థం కావడం లేదు— నా అజ్ఞానం అపారం అనుకోండి. అలాగే ముద్దనూరు దగ్గర థర్మల్ ప్లాంట్ తెస్తాము అన్నారు. ముద్దనూరు థర్మల్ ప్లాంట్ పెడుతున్నాము, పెడుతున్నాము అని వోట్ ఆన్ ఎకౌంట్‌లో అన్నారు. అంతకుముందు సంవత్సరం అన్నారు, ఇప్పుడూ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోసం పంపించాము అన్నారు. కోల్ లింకేజ్ కమిటీలో కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వ

ఆధ్వర్యములోని సింగరేణి కోలరీస్‌ని, అయ్యా, మీ ప్రభుత్వం ముద్దనూరులో ఇంకో థర్మల్ ప్రాజెక్టు పెడతామని అంటోంది, దానికి కావలసిన అడిషనల్ కోల్ ఉత్పత్తి చేయగలరా, మీరు ఉత్పత్తి చేస్తాము అంటే దానికి కావలసిన అడిషనల్ పెట్టుబడి ఎంతో అది మేము కేంద్ర ప్రభుత్వం నుంచి ఇస్తాము దయచేసి చెప్పండి, ఇంకో నాలుగైదు సంవత్సరాలలో దానికి అవసరమైన ఒక మిలియన్, రెండు మిలియన్ టన్నుల కోల్ మీరు ఇవ్వగలరా అని సింగరేణి కోలరీస్ మేనేజ్‌మెంట్ వారిని అడిగితే వారు మేము ఇవ్వలేమని చెప్పి అంటే నిజముగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముద్దనూరు కోల్ బేస్‌డ్ థర్మల్ ప్లాంట్ పెట్టడానికి చిత్తశుద్ధి ఉందా అని నేను అడుగుతున్నాను. ఇండస్ట్రీస్ విషయంలో మంగళగిరి టైర్స్ ఫ్యాక్టరీని జాతికి అంకితం చేస్తున్నానని ముఖ్యమంత్రిగారు రెండు సంవత్సరాల క్రితమే అన్నారు అనుకుంటాను. మరి అది గాలిలో ఉందా, భూమి మీద ఉందా—నాకు అయితే కనపడడం లేదు—ఆకాశములో ఉందా? సర్ సిల్క్ ఫ్యాక్టరీ విషయానికి వస్తే పోయిన సంవత్సరం మే డే సెలబ్రేషన్స్‌కి గవర్నమెంట్ ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్‌లో మే ఒకటవ తేదీలోగా సర్ సిల్క్ ఫ్యాక్టరీని పునరారంభం చేస్తున్నాము అన్నారు. అది ఏమయింది? ప్రభుత్వం టేకోవర్ చేసింది ఈ సర్ సిల్క్ ఫ్యాక్టరీని. ప్రభుత్వానికి సంబంధించిన మేనేజింగ్ డైరెక్టర్ అప్పాయింట్ అయ్యాడు. ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసర్‌ని మేనేజింగ్ డైరక్టర్‌గా వేయబడ్డాడు. ఈ అప్పాయింట్‌మెంట్ జరిగి కూడా సంవత్సరం పైన అయింది. అయితే ఇంతవరకు కూడా దానిని తెరిచే కార్యక్రమం ఏ కొంత కూడా చేయలేకపోయింది ఈ ప్రభుత్వం. ఏమిటి పరిస్థితి అని అడుగుతున్నాను.

సభ్యులు కొందరు ఎ. పి. కార్బయిడ్స్ గురించి మాట్లాడారు. ఎ. పి. కార్బయిడ్స్‌లో అవకతవకలు జరిగాయా? ఎ.పి. కార్బయిడ్స్ విషయములో Honourable Speaker was kind enough to appoint a House Committee and to the best of my knowledge the Committee recommended to make necessary efforts to start this unit. ఈ హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చి ఆరు మాసాలు అయింది. ఏమయిపోయిందని నేను అడుగుతున్నాను? మేము ఏమైనా అధికార దుర్వినియోగం చేశామని హౌస్ కమిటీ రిపోర్టులో వచ్చిందా? ఎక్కడా అది కనపడడంలేదు. మాపైన ఏమైనా కోపం ఉంటే ఉండవచ్చు. అక్కడ పనిచేస్తున్న మామూలు సగటు కార్మికుల మీద మీకు ఎందుకు కోపం? సి.పి.ఎమ్. వారు కూడా రిప్రజెంట్ చేశారు చాలా సార్లు. ఏదో ఒక విధంగా ఆ ఫ్యాక్టరీని తెరిపించే కార్యక్రమం చేయండని అన్నారు. వెయ్యి మంది కార్మికుల ఉసురు మీకు తగులుతుంది. కనీసం మీరు ఇప్పటికైనా ఆ కార్యక్రమం ఎందుకు చేయడంలేదని అడుగుతున్నాను. ఈరోజు Financial institutions are ready to help that unit. They are ready to give a package deal; but the State Government is not reciprocating. I am squarely charging this Government that you are not doing your bit to start this unit. మీరు కేవలం పొలిటికల్

మోటివేషన్స్‌వల్ల ఆ యూనిట్ పూర్తిగా నిర్వీర్యం కావాలని, ఆ యూనిట్ లిక్విడేట్ కావాలనే ఉద్దేశముతో మీరు ఉన్నారు తప్ప వేరేమీ కాదు. మీకు నాపైన కోపం ఉంటే నన్ను బయటకు పొమ్మని చెప్పండి, నేను పోవడానికి సిద్ధముగా ఉన్నాను. నా కుటుంబ సభ్యులు ఎవరిమీదైనా ఉంటే బయటకు పొమ్మని చెప్పడానికి నేను సిద్ధముగా ఉన్నాను. ఈ యూనిట్‌ను ఎందుకు ఈ నాశనం చేస్తారు? అదేవిధంగా డి.బి.ఆర్. మిల్స్, చల్లపల్లి షుగర్స్ పరిస్థితి ఏమిటి? హిందూపూర్ కోఆపరేటివ్ షుగర్స్ సంగతేమిటి? స్వయంగా హిందూపూర్ ముఖ్యమంత్రిగారి స్వంత నియోజకవర్గం అది. దాని సంగతేమిటి? ఏలూరు, గుంటూరు జ్యూట్ మిల్స్ సంగతేమిటి? హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ సంగతేమిటి?

టెక్స్‌టైల్ టాస్క్ ఫోర్స్ వేశారు. మనకంటే ఎక్కువ ఉన్న నాలుగు రాష్ట్రాలను చెప్పారే కాని ఎక్కువ ఉన్నవాటిని గురించి చెప్పడంలేదు. ఇంతకు ముందు హెచ్.టి. సర్వీస్‌ని ఎల్.టి. సర్వీస్‌లోకి తీసుకోవాలి అన్నారు. ఈ రకంగా కన్వర్ట్ చేయాలంటే సపరేట్ ఫీడర్ యూనిట్‌లో ఒక్కొక్క యూనిట్‌కి ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టడానికి ఖర్చు రూ. 2 లక్షల వరకూ అవుతుంది. ఇక ప్రతి నెలా రూ. 6 వేల నుంచి రూ. 8 వే. వరకూ బిల్లు వస్తుంది. ఇటువంటి పరిస్థితులలో 50 నుంచి 75 వరకు హెచ్.టి. ఉన్న చిన్న చిన్న యూనిట్స్, చిన్న చిన్న ఆయిల్ ఎక్స్‌ట్రాక్టర్స్, చిన్న చిన్న కాటన్ మిల్స్ దెబ్బతినే అవకాశం ఉంది. దాదాపు [illegible] వేల వరకూ ఉన్న మిల్స్‌లో కనీసం మూడు వేల మిల్స్ సిక్ కాగలిగే ప్రమాదం ఉంది. పనివాళ్ళ ఎంప్లాయ్‌మెంట్ విషయంలో ఎంత నష్టపోతామో అనేది ఆలోచించారా? దీని పునరాలోచించవలసిన అవసరం ఉంది.

ఎడ్యుకేషన్: ప్రభుత్వం ఏదైనా ఒకసారి ఒక జీ.వో. ఇస్తే అది తప్పకుండా అమలులో వస్తుందనే అందరము అనుకొంటాము. ఏదో ముఖ్యమంత్రిగారో, మంత్రిగారో నోటి మాట ఇచ్చారు. కాని దురదృష్టవశాత్తు అమలు పరచడం జరుగుతోంది. స్పష్టంగా, 1985 వ సంవత్సరంలో గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కి సంబంధించి ఒక జీ.వో. వచ్చింది. ఐదు సంవత్సరాలు పూర్తయి, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ ఉన్న కాలేజీలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తామని రూల్స్ ఫ్రేం చేశారు. అటువంటి రూల్స్‌ని పాటించిన కాలేజీలకు ఎయిడ్ ఇస్తామన్నారు. 1985 సెప్టెంబరు నుండి 1987 సెప్టెంబరు కూడా రాబోతోంది. అయినప్పటికి రూల్స్ పాటించిన కాలేజీలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వడంలేదు. ఇది ప్రభుత్వం దివాలాకోరుతనం కాదా? ఎక్కడ వీలుంటే అక్కడ డబ్బు మిగుల్చుకోవాలన్నదే తప్ప మరొకటి కాదు "ఆరోగ్యకరమైన ప్రజాస్వామిక సామ్యవాదం" అన్నారు. మామూలు ప్రజాస్వామిక సామ్యవాదం కూడా కాదు. ఆరోగ్యకరమైనది జవహర్‌లాల్ నెహ్రూ ఈ దేశానికి ఇచ్చిన సిద్ధాంతమే తమది కూడా అంటున్నారు సంతోషం మాకభ్యంతరం లేదు.

అసలు ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? సామ్యవాదం అంటే ఏమిటి? ఆలోచించాలి. సామ్యవాదం అంటే అందరికీ దారిద్ర్యం పంచడం కాదు. ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయండి. సగటు మనిషి కొనుగోలు శక్తిని పెంచండి. వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచండి. దారిద్ర్యం అందరికి పంచాలనే ఆలోచన మంచిది కాదు. "సర్వే ఆఫ్ ఎకనామిక్ ట్రెండ్స్ అండ్ స్టేట్ ప్లాన్." పేజి 21 చూడండి. ఆ ప్రకారంగా మన స్టేట్ నెట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ ఎంత ఏ విధంగా తగ్గుతోందనే విషయానికి వస్తే 1970–71 ధరల ప్రకారంగా, 1981–1982వ సంవత్సరంలో ఆల్ ఇండియా ఏవరేజి తీసుకొంటే మన రాష్ట్రం 7.2%లో ఉంది. అంటే మొత్తం దేశంలో 100 రకాలు ప్రొడ్యూస్ చేస్తే, రు. 100 విలువ గల దానిలో 1970–71 ధరల ప్రకారం మన రాష్ట్ర కంట్రిబ్యూషన్ 7.2 అన్న మాట. 1981–82వ సంవత్సరంలో 7.8 శాతం. 1982–83లో 7.7 శాతం, 1983–84 సంవత్సరం నుంచి ఈ శాతం వరుసగా తగ్గుతూ వస్తున్నది. 1985–86 సంవత్సరంలో 7.2 శాతానికి దిగింది. కరెంట్ ప్రైసెస్ ప్రకారంగా 1981–82వ సంవత్సరంలో 7.5 శాతం ఉంటే, 1984–85కి 6.6 శాతం, 1985–86కి 6.5 శాతానికి వచ్చింది. ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ఈ రాష్ట్రం ముందుకి పోతోందా, వెనక్కి పోతోందా అనేది దయచేసి ఆలోచించాలి.

ప్లాన్ బడ్జెట్ విషయానికి వస్తే 1985–86వ సంవత్సరంలో బాగా చెప్పుకొన్నారు. ప్లానింగ్ కమిషన్ ఒప్పుకొన్న దానికన్నా ఎక్కువగా తీసుకొన్నామన్నారు. రు. 1044 కోట్లు ప్లాన్ చేసామన్నారు. తమరు ఇచ్చిన లెక్కల ప్రకారమే అమలు కావడం లేదు; కేవలం రు. 944.2 కోట్లు అమలు అయింది. 11–30 a.m. 1986–87వ సంవత్సరంలో రు. 1328 కోట్లు ఖర్చు చేస్తాము ప్లాన్‌లో అని చెప్పారు. జీరో బేస్డ్ బడ్జెట్ వల్లనో, చాలా ఎవల్యూయేషన్స్ చేయడం వలనో ఏ సంవత్సరంలో ఏ ఖర్చు చేశారో రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇచ్చారే కానీ యాక్చువల్ ఎక్స్‌పెండిచర్ ఇంతవరకూ ఇవ్వలేదు 1986–87 సంవత్సరంలో రు. 1328 కోట్ల ప్లాన్‌కి ఖర్చు కాలేదు. కనీసం రు 150 కోట్లయినా తక్కువయి ఉండచ్చు. కాదేమో చెప్పమనండి. రెవెన్యూ ఆదాయంలో రు. 150 కోట్ల మేరకు తగ్గిందన్నారు. ఎక్కడో ఒక చోట ఆ ఖర్చు తగ్గాలి కదా? నాన్ ప్లాన్‌లో తగ్గుతోందా? 1984వ సంవత్సరం నుండి ఒక క్రొత్త విధానం వచ్చింది. నాదెండ్ల భాస్కరరావుగారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటి నుంచీ వచ్చింది. ఎక్స్‌పెండిచర్ స్క్వీజ్ అట. గవర్నమెంట్ అధికారులు కేవలం జీతాలు మాత్రం తీసుకొని, తిని, నిద్రపొండి అంటున్నారు. నాన్‌ప్లాన్ మీద ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా కోత వేస్తున్నారు. ఈ సంవత్సరం రు. 1540 కోట్లు ప్లాన్ అన్నారు. చాలా గొప్పలు చెప్పుకొన్నారు. నిజంగా చేయగలరా? రు. 260 కోట్లు డెఫిసిట్ ఏ విధంగా భర్తీ చేస్తారు? మళ్ళీ టాక్స్‌లు వేస్తారా? బెటర్ టాక్సేస్ కలెక్షన్, బై సేవింగ్ ఇన్ నాన్ ప్లాన్ అన్నారు. నిజంగా ఇవన్నీ జరుగుతాయా? రాష్ట్రంలో ఎక్కడయినా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్

ఎప్పుడయినా, ఏ సంవత్సరంలో అయినా తగ్గిందా ? కేంద్రంలో కానీ ఏ రాష్ట్రంలో కానీ తగ్గిందా ? తగ్గుతుందని ఎట్లా అనుకొంటారు ? నాన్ ప్లాన్‌లో అదా చేస్తామంటారు. ఎట్లా ? అది చేయకపోతే, ఏ స్కీము మీద కోత పెడతారు ? పోచంపాడు, నాగార్జునసాగర్; శ్రీశైలం, వంశధార స్కీముల మీద కోత పెడతారా ? వృద్ధాప్య పింఛను పథకంలో తగ్గిస్తారా ? స్కాలర్ షిప్స్‌లో కోత పెడతారా ? ఇళ్లు కట్టించే దాంట్లో కోత విధిస్తారా ? ఎక్కడ తగ్గిస్తారు ? కోత లేకుండా డెఫిసిట్ ఎట్లా భర్తీ చేస్తారు. మాటలు చెప్పడం కాదు నిజంగా ఎట్లా చేయగలరు ? ఎక్స్‌పెండిచర్ స్క్వీజ్ : 1983-84, 1984-85 సంవత్సరాలలో చివరి మూడు నెలలలో ఇచ్చేవారు. కానీ ఈ సంవత్సరంలో ఏప్రెల్ మాసం నుంచే ఈ ఆదేశాలు ఇస్తున్నారు. ఓరల్‌గా సెక్రెటరీస్‌కి రహస్యంగా ఆదేశాలిస్తున్నారు. ఇది అబద్ధమేమో చెప్పమనండి. ఈ బడ్జెటును చూస్తుంటే నాకు కొన్ని మరీ అన్యాయమైన పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ బడ్జెట్‌ను ప్రెజెంట్ చేయడానికి ఈ హౌస్‌ని చాల కేర్‌లెస్ అండ్ కాజువల్‌గా తీసుకొన్నట్లు కన్పిస్తోంది. ఎక్స్‌ప్లనేటరీ మెమోరాండం పేజీ 97లో జనరల్ ఎడ్యుకేషన్ అనే పద్దు వుంది. ఆ పద్దులో మొత్తము సెకండరీ ఎడ్యుకేషన్. యూనివర్శిటీ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ అని అంతా కలిపి జనరల్ 779 కోట్ల రూపాయలు ఖర్చు చూపించారు. 779 కోట్లలో సెకండరీ ఎడ్యుకేషన్‌లో బాగా క్లియర్‌గా యిచ్చారు. ఇవస్పెక్షన్ ఏమిటి? టెక్స్ట్ బుక్స్ కోసము. స్కాలర్ షిప్స్ కోసము ఏమిటి? యూనివర్శిటీ ఎడ్యుకేషన్‌లో టెక్స్ట్ బుక్స్, డెవలప్ మెంట్, స్కాలర్ షిప్స్ అని రకరకాల ఐటమ్స్ ఖర్చులు యిచ్చారు. జనరల్ ఎడ్యుకేషన్‌కి వచ్చేసరికి అదర్ ఎక్స్‌పెండిచర్ అని రు. 779 కోట్లలో 140 కోట్లు చూపించారు. ఏమిటి ఈ అదర్ ఎక్స్‌పెండిచర్? ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? 1985-86లో అదర్ ఎక్స్‌పెండిచర్ కేవలం రు. 87 లక్షలుంటే 1987-88లో ఈ అదర్ ఎక్స్‌పెండిచర్ రు. 140 కోట్లు ఎందుకు అయింది ? Why this casual way of presenting this Budget? For other expenditure. in para 496, it is stated: "Expenditure on Jawahar Balbhavwan, Registrar of Publications and Pre-vocational Training Centres, Grants given to Science Academy, Financial assistance to Sanskrit Pandits,,—Contribution to National Foundation for Teachers Welfare and Miscellaneous Grants is devited to this head." What is this casual way of presenting this Budget ? మిస్‌లేనియస్ గ్రాంట్ల క్రింద రు. 140 కోట్లు ఇప్పుడు ఖర్చు పెడుతున్నారు. ఏమిటిది? కాజువల్ పద్ధతిలో బడ్జెట్‌ను ప్రెజెంట్ చేసే పద్ధతి ఏమిటిది? ఏ స్కీముకు ఎంతెంత ఖర్చు పెడుతున్నాము? ఒక స్కీమును స్టార్ట్ చేస్తామంటే ఫలానా స్కీము స్టార్ట్ చేస్తున్నామని చెప్పాలి. దీనిలో గ్రామీణ క్రాంతి పథం గురించి మెన్షన్ చేసినట్లు లేదు. పోయిన బడ్జెటులో కూడా చెప్పినట్లు లేదు. ఉన్నట్లుండి ఒక ఫైన్ మోర్నింగ్‌న ముఖ్యమంత్రిగారికో, రెవెన్యూమంత్రిగారికో గ్రామీణ క్రాంతి పథం పెట్టాలనే ఆలోచన వచ్చి వుంటుంది. కాంగ్రెస్

ప్రభుత్వాలు ఎన్. ఆర్. ఇ. పి, డి. ఆర్. డి. ఎ., ఐ. ఆర్. డి. పి. అని కేంద్రమునుంచి 50 శాతము వస్తూ వుంటే రాష్ట్ర ప్రభుత్వము 50 శాతం ఖర్చు భరిస్తున్నది. ఆర్. ఎల్. ఇ. జి. పి. క్రింద మొత్తం కేంద్రమే భరిస్తున్నది. వీటి వల్ల గ్రామాలలో పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం యినీషియేటివ్ తీసుకొని ఒక్క పని తీసుకోనడం లేదని ప్రతిపక్షాలు చెప్పు పడుతున్నాయి. వారి తరపు నుంచి కూడా ఒక పథకం తీసుకోవాలనుకొని రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం పెడుతుంది. 50 శాతం గ్రామస్తులను పెట్టుకోండని గ్రామీణ క్రాంతి పథం క్రింద 100 కోట్లు ఖర్చుపెడదామనుకొన్నారు. గ్రామీణ క్రాంతి పథం క్రింద జరిగిన ఖర్చులు యిచ్చారు. ఈ ఖర్చు అయిన డబ్బు సద్వినియోగమయినట్లు తెలుసా? దాన్ని గురించి కొంతయినా ఇవాల్యుయేట్ చేశారా? జీరో బడ్జెట్ ప్రకారం చూశారా? నాకు స్వయంగా తెలిసినంతవరకు రాయచోటి నియోజకవర్గములో గ్రామీణ క్రాంతి పథకం క్రింద కనీసం ఒక కోటి రూపాయలు పనులకు యివ్వబడింది. 50 లక్షల ప్రజలు రు. 50 లక్షలు ప్రభుత్వం భరిస్తే ఒక గంపెడు మన్ను కూడా వేయలేదు. అక్కడ జరిగిన పనులను చూడడానికి విజిలెన్స్ అధికారులు అక్కడకు పోతే అక్కడున్న సూపర్‌వైజర్స్ అసిస్టెంటు ఇంజనీర్స్ చూపించలేకపోయారు. వారికి బ్లడ్ ప్రెషర్ వచ్చి క్రింద పడ్డారు. దాని తరువాత విజిలెన్స్ ఆఫీసర్లను గెస్టుహౌస్‌లో పట్టుకొని 60 వేలు యిచ్చి సర్దుబాటు చేసి పంపించారు. ఈ గ్రామీణ క్రాంతి పథం క్రింద అన్యాయం అయిపోయింది. ప్రభుత్వం డబ్బు దుర్వినియోగం అయిపోతోంది. వారి పార్టీకి సంబంధించిన ఎక్కువ మందిని తీసుకోనడం జరిగింది అనేది గమనించండి. ప్రజాస్వామ్య సోషలిజం. ప్రజాస్వామ్యమంటే వారి నిర్వచనం ఏమిటో మాకు అర్థముకావడము లేదు. ప్రజాస్వామ్యమంటే వంశపారంపర్య పరిపాలనా? గౌరవ ముఖ్యమంత్రిగారి అల్లుళ్ళు, కుమారులు అధికారం చేయాలనా? మాతో 1983 జనవరి 8వ తేదీ వరకు మంత్రిగా వున్న వారి చిన్న అల్లుడు చంద్రబాబునాయుడుగారు ఈరోజున డీఫాక్టో ముఖ్యమంత్రి కాదనగలరా? వారి సుపుత్రుడు బాలయ్యగారు నాకు రాజకీయ వారసుడని ఈ ముఖ్యమంత్రిగారు మదనపల్లి సమావేశములో అనౌన్స్ చేశారు. ఈ బడ్జెట్‌లో బాలకృష్ణగారి యువరాజ పట్టాభిషేకానికి డబ్బు కేటాయించబడలేదు. మరల అప్రోప్రియేషన్ బిల్లు లోనో, సప్లిమెంటరీ బడ్జెట్‌లోనో బాలకృష్ణగారి యువరాజ పట్టాభిషేకానికి కొంత డబ్బు కేటాయించండని కోరుతున్నాను. 4 రోజుల క్రితం పెద్దఅల్లుడుగారు మంత్రి అయినారు. రామారావుగారు అధికారంలోకి రాకపూర్వము కాంగ్రెస్ పార్టీ గురించి వంశపారంపర్య పాలన అన్నారు. కుక్కలు, నక్కలు, పందికొక్కులు అన్నారు. నిన్న జరిగిన కాబినెట్ ఎక్స్‌పెన్షన్ గురించి ఆలోచించండి. గడచిన 8,4 సంవత్సరాలుగా వారిలో ఫాసిస్టు టెండెన్సీస్ వున్నవి. వున్నవి అని ప్రతిపక్ష పార్టీలు అన్నాయి. మేము కూడా అన్నాము కాని మొన్న కాబినెట్ ఎక్స్‌పెన్షన్ చూస్తే రామారావుగారు రియల్ ఫాసిస్టు అనే దానిలో ఏ ఒక్కరికి అనుమానం లేదు. హోమ్ మినిస్టరు కోడెల శివప్రసాదరావుగారు శేచవరంలో 45 కొంపలను కాల్పించారు. ఇంకా 80 గడ్డివాములను తగుల

పెట్టిస్తే దానికి ప్రతిఫలంగా ఈ రాష్ట్రానికి హోమ్‌మంత్రిగా నేయమించారు? మొత్తం దేశములో ఏ రాష్ట్రములో అయినా క్రిమినల్ కేసులలో ఇన్‌వాల్వ్ అయి వున్నవారికి హోమ్ మంత్రి చేయడమనే ఆనవాయితీ వుందా? నిన్న, మొన్న డక్కన్ క్రానికల్‌లో వచ్చింది. "Sinister, the name is Minister" అన్నారు. శివారెడ్డిగారికి హైదరాబాదులో బాంబులు వేసినందుకు, పుష్పరాజ్ గారికి తహశీల్దారును కొట్టినందుకు మంత్రులను చేశారు. పుష్పరాజ్‌గారిని చిన్న మంత్రి చేశారు. కొండి వారిని కేబినెట్ మంత్రి చేయవలసింది. ముఖ్యమంత్రిగారు ఒకటి అన్నారు. రొటేషన్ మంత్రులు అన్నారు. అదేమిటో నూకర్థం కాలేదు. 6 నెలలకొకసారి మంత్రులను మారుస్తారా? 30 మందిని సంవత్సరానికొకసారి మారుస్తారా? ఆ విధంగా మార్చాలనే ఉద్దేశ్యము ఉంటే ఇంతకుముందున్న మిగతా మంత్రులను ఎందుకు తీసివేయలేదు? గాలి ముద్దు కృష్ణమ నాయుడుగారిని ఎందుకు తీసుకొన్నారు? రొటేషన్ అనే పద్ధతి ఇంతకు ముందు కాలంలో ఎప్పుడైనా జరిగిందా?

మిస్టర్ స్పీకర్ :—బడ్జెటు మీద మాట్లాడండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—ఈ కాబినెట్ ఎక్స్‌పెన్సెస్ బడ్జెటు క్రింద రాదా? ఈ బడ్జెటులో ఖర్చు అవుతుంది కదా. వారిచ్చిన బడ్జెటు కంటె ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుంది.

Mr. Speaker :—Mr. Rajasekhara Reddy, you are going on making personal allegations. Please confine to your subject.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—దీనివల్ల అదనంగా ఖర్చు బడ్జెటులో వస్తుంది. ఇంతకు ముందు ఎమ్. ఎల్. ఎ ఏడుకొండలు అను ఒక సినిమా వచ్చింది దానిలో ఈ విధంగా రొటేషన్ పద్ధతి ఏర్పాటు చేసుకొన్నారు.

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి (ఆర్మూరు) :—రాజశేఖర రెడ్డిగారు ఇప్పుడు ఏదో త్రాగి మాట్లాడుతున్నారు..

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—అధ్యక్షా, నేను ఇప్పుడు త్రాగింది మంచినీరు. మంత్రి కాని పోయినందుకు తమరు మహిపాల్ రెడ్డిగారికి పది ఏమిటో కూడా తెలియడం లేదు. బడ్జెటు మేడెన్ స్పీచ్ చేసేటప్పుడు మంచినీరు త్రాగే అవకాశం వుంది. రొటేషన్ పద్ధతి విషయానికి వస్తే ఇప్పుడు వేసుకున్న మంత్రులను ఈ సంవత్సరం తీసేస్తారా, వచ్చే సంవత్సరం తీసేస్తారా? నేను సినిమాలు చూసి చాలా నాలుగు సంవత్సరాలైంది. ఎమ్. ఎల్. ఎ. ఏడుకొండలు అనే సినిమా వచ్చింది. బహుశా ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకొనే ఆ సినిమా అప్పుడు తీశారేమో.

(ఇంటరప్షన్స్)

ఈ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం ఎంత ఎక్కువగా అవుతున్నదో ఆలోచించండి. మొత్తం అధికార వ్యవస్థ పొలిటికలైజ్ అయింది. ఐ. ఏ. ఎస్.

అంటే మాకు తెలిసినంతవరకూ ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అని అర్థం కాని ఈ ప్రభుత్వంలో ఐ. ఏ. ఎస్. అంటే ఐ ఎగ్రి సర్వీస్ అని అర్థంగా కన్పిస్తున్నది. అలాగే ఐ. పి. ఎస్. అంటే ఇండియన్ పోలీస్ సర్వీస్ అని అర్థం అయితే ఈ ప్రభుత్వంలో ఐపోస్ట్రేట్ సర్ అని అర్థంగా కన్పిస్తున్నది. ఈ ప్రభుత్వంలో ఐ. ఏ. ఎస్. ఐ. పి. ఎస్. వారు శ్రీకాకుళం జిల్లా లోని మన్యప్రాంతాలు చూస్తున్నారు తప్ప ఎక్కడా మర్యాద కన్పించడం లేదు. డి. జి. పి లెవెల్ లో వున్న వ్యక్తి ఎలా వుండాలి. వారి కంటే సీనియర్స్ గా వున్న పదెనిమిది మందిని ఓవర్ లుక్ చేసి వీరిని డి. జి. పి. గా ఎపాయింట్ చేయడం జరిగింది. అటువంటి అధికారిని గుప్పెట్లో పెట్టుకొని....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—When you talk about the Budget; I never said anything. Please confine to your subject. Do not name them.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—నేను డి. జి. పి. అన్నాను. కాని పేరు చెప్పలేదు.

Mr. Speaker :—My only suggestion would be that .. Dont bring the names here, generalising the discussion as to what the D. G. P., said etc., Such things should not be brought here.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— కోపరేటివ్ ఎన్నికలలో అధికార దుర్వినియోగం ఎంత ఎక్కువగా జరిగిందో వేరే చెప్పనక్కరలేదు. ఫోటోలతో ఐడెంటిటి కార్డ్ సిస్టమ్ పెట్టారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి బోగస్ ఫోటో అయిన ఐడెంటిటి కార్డు ఇవ్వడం, కాంగ్రెసు వారికి కాని, ఇతర ప్రతిపక్షాలకు చెందిన వారికి కాని నిజంగా మెంబర్ అయినా ఇవ్వకపోవడం పోలింగ్ బూత్ కు రానివ్వకపోవడం జరిగింది. విపరీతమైన చిత్రవిచిత్రాలు జరిగాయి. కాంగ్రెసుపార్టీకి చెందినవారి నామినేషన్స్ వేరే దొంగ సంతకాలు పెట్టి విత్ డ్రా చేయించడం జరిగింది. అడిగితే కోర్టుకు వెళ్ళండి అన్నారు. ఇలా అన్యాయాలు చేసేబదులు వారికి కావలసినవారినే నామినేట్ చేసుకొనేపద్ధతి పెడితే బాగుండేది కదా. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఈమధ్య నాకు ఎన్. టి. రామారావుగారి అలవాటు వచ్చింది, పేపర్లు చదవడంలేదు. కోపరేటివ్ ఎన్నికల సందర్భంలో నా జిల్లాలో అయిదు మంది ప్రాణాలు కోల్పోయారు. అయిదు మంది తెలుగుదేశంపార్టీకి చెందినవారే చనిపోయారు. తెలుగుదేశం పార్టీ వారు బాంబులు తయారుచేస్తే పొరబాటున అవి ప్రేలి రెండుచోట్ల ఇద్దరిద్దరు చొప్పున నలుగురు చనిపోయారు. బద్వేల్ నియోజకవర్గంలో బ్యాలెట్ పెట్టెను ఎత్తుకపోవడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు కాల్పులు జరిపితే ఒక వ్యక్తి చనిపోయారు. కాని ఎన్నికలు సమగ్రవంతంగా నిర్వహించామని బడ్జెటులో చెప్పారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రామ్‌జన్మలాని గురించి రాజీవ్

గాంధిగారిని ప్రతిరోజూ ప్రశ్నలు వేస్తుంటే వాటికి ఎందుకు సమాధానాలు చెప్పరు అని అడిగారు.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:— That is not appropriate here.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:— మా లీడర్ రాజశేఖరరెడ్డిగారు అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయాలు అడిగితే నన్ను అడగటానికి బాగారెడ్డి ఎవరు అని అన్నారు. Is it not a fascist tendency? Is not a fascist approach? పిలేక్ ఆఫీసర్స్ లో అర్హులైనవారికి ఉద్యోగాలు ఇవ్వండి అని సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఇస్తే ఆరు నెలలు అయినా ఇంతవరకూ ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. ఎప్పుడైనా, ఎక్కడైనా తప్పనిసరిగా విచారణ జరపవలసివస్తే ఆస్థాన విద్వాంసుల మాదిరి ఆస్థాన జడ్జీలుగావున్న చల్లా కొండయ్య లాంటి వారిని తప్ప హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ను అడిగి ఎవరినైనా పంపించండి అని కోరారా అని అడుగుతున్నాను. తమకు ఇష్టమైనవారిని వేయడం ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను. ఇది ఫాసిస్టు ప్రభుత్వం లేక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వ్యవహారమా అని అడుగుతున్నాను. నేను ప్రపంచంలో అతి పెద్ద లెఫ్టిస్టును అని అన్నారు. ప్రజ దానికి ఎదంచేయు చూపిస్తారు కాబట్టి పెద్ద లెఫ్టిస్టు అనుకుంటున్నారా? బంజారా హోటల్ లో మాట్లాడుతూ నేను అమెరికన్ పాలసీని విశ్వసించేవాడిని అని చెప్పినందుకు లెఫ్టిస్టు అనుకుంటున్నారా? కనీసం 200 కోట్ల రూపాయలను కొడుకులకు, అల్లుళ్ళకు పంచారు కాబట్టి ఆశ్రమాలు, స్టూడియోలు, సినిమాహాల్స్ పంచారు కాబట్టి....

(ఇంటరప్షన్స్)

11-55 a. m. 300 కోట్ల రూపాయలు—

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వానికి సంబంధించిన షేర్లు ఇస్తే—

(ఇంటరప్షన్స్)

నన్ను అతి చిన్న అయినటువంటి నరేన్ కు ఇచ్చారు కాబట్టి లెఫ్టిస్టా?

(ఇంటరప్షన్స్)

రాష్ట్ర ప్రభుత్వ కుల పాలను కొల్లగొడుతున్నారు. వర్గద్వేషము విపరీతంగా పెరిగిపోతున్నది. హరిజనులు, వెనుకబడినవారు అంటే, మిగిలిన కులాలవారు అంటే యీ రాష్ట్ర ప్రభుత్వంలో వున్నవారికి సంపూర్ణ వ్యతిరేకత—

(ఇంటరప్షన్స్)

జహీరాబాదులో అంబేద్కర్ స్టాట్యూను తెలుగు దేశమువారు పగలగొడితే—

(Interruptions)

కనీసం 80 పర్సెంటు వెకన్సీస్ అన్ ఫిల్డ్ గా వుంచారు. అక్కడ జహీరాబాదులో అంబేద్కర్ విగ్రహాన్ని తెలుగు దేశమువారు పగలగొడితే కాంగ్రెస్ వారి మీద

కేసు పెడితే ఎక్కడి న్యాయము? ఈ తెలుగు దేశము అధికారములోకి వచ్చినప్పటి నుండి పదిరికుప్పం, కారంచేడు, బండారుపల్లెలాంటి చోట్ల..

(ఇంటరప్షన్సు)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, మీరు అతి విలువ అయిన సమయాన్ని బడ్జెటు స్పీచ్ కొరకు ఎలాట్ చేశారు. గౌరవ సభ్యులు సరైన పంథాలో బడ్జెటుపైన కనస్ట్రక్టివ్ గా మాట్లాడుతూ సలహాలు యిస్తే స్వీకరించడానికి సిద్ధమే. కాని యిప్పటివరకు, మేము శాసనసభకు వచ్చిన తర్వాత ఎప్పుడు కూడ లేనంత సమయాన్ని వారికి కేటాయిస్తే దీనిని పబ్లిక్ డయాస్ గా చేసి- బయట మాట్లాడుకుంటే అభ్యంతరం లేదు - ముఖ్యమంత్రిగారి మీద ఆరోపణలు చేస్తూ మాట్లాడుతూ వుంటే, మీరు ఎలా చేస్తే, మేము కూడ వ్యక్తిగత దూషణలకు దిగితే వారు పిచ్చి ఆసుపత్రిలో చేరే పరిస్థితి ఏర్పడుతుంది. మీరు కంట్రోలు చేసె అవకాశం వుందా లేదా?

Mr. Speaker :—I have already told him.

డా వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— రెండు రూపాయలకు కిలో బియ్యం యిస్తామన్నారు. కోటి కుటుంబాలకు యిస్తామన్నారు, మాకు అభ్యంతరం లేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం యివ్వడం వల్ల నిజంగా పేద వర్గాల వారికి ప్రయోజనం కలుగుతుంది. కాని ఒక చేతితో యిచ్చి మరొక చేతితో లాక్కోవడం అవుతున్నది. రూ. 700 కోట్ల ఆదాయం వారి నుండి సంపాదిస్తున్నారు. వారి నుండే డబ్బు తీసుకొని వారికి యిస్తున్నారు. అంతకంటే వేరే ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితులలో యీ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగారు హార్యానాకు పోయి యీ రాష్ట్రము ఒక స్వర్గంగా వుందని అక్కడి వారు అనుకుంటున్నారు అంటే నిజంగా స్వర్గమా, కాదు. చిన్నది అయినా కూడ హార్యానా చాలా డెవలప్ అయింది. త్రిశంకు స్వర్గమా, మామూలు స్వర్గమా, వారు ఏమి అనుకున్నారో నాకు అర్థం కావడం లేదు ఈ రాష్ట్రానికి 1988 లో ఏలినాటి శని పట్టింది. 7 సంవత్సరాలు వుంటుంది. 1990 సంవత్సరము వరకు యీ రాష్ట్రములో రామారావు గారి పరిపాలన వుంటుంది. ఏలినాటి శని తగ్గడానికి గ్రహ శాంతి ఏదైనా చేసి తక్కువ అపకారం యీ రాష్ట్రానికి కలగ జేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య :— 1988 వ సంవత్సరములో రాజ్యాంగబద్ధంగా ఆంధ్ర ప్రజలు రామారావు గారిని ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్రానికి శని పట్టిందనడం ఎంతవరకు భావ్యం? ప్రజాస్వామ్యాన్ని వారు ఎంత గౌరవిస్తున్నారో చూడండి.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, 1987-88 బడ్జెటుకు 12-
సంబంధించి ఆర్థిక మంత్రిగారు చేసిన ప్రసంగములోని వివరాల్లోకి పోను. కొన్ని ముఖ్యమైనటువంటి అంశాల మీద మా అభిప్రాయాలను యీ సాధారణ చర్చ సందర్భములో వెల్లడిస్తాను. పునరారంభ విత్త విధానము అంటే జీరో బేస్డ్

బడ్జెటు అని చెప్పారు. మీరు బడ్జెటులో చూపించిన లోటు 262.76 కోట్లు ఇది సంవత్సరాంతానికి యింకా పెరిగే అవకాశం వుంది. గత సంవత్సరాలలో వచ్చిన అనుభవం చెబుతోంది. ఈ లోటు బడ్జెటును ఏ విధంగా పూడ్చబోతున్నారు? ఆ లోటును పూడ్చడానికి మంత్రాలు, మాయలు వుండవు, అదనంగా పన్నులు అయినా వేయాలి, లేకపోతే బడ్జెటులో చూపించినటువంటి కొన్ని పద్దులను అయినా ఎత్తివేయాలి. ఈ శాసనసభ ఆమోదం యిచ్చినటువంటి బడ్జెటులో వున్నటువంటి అనేక పద్దులను చిత్తం వచ్చినట్లు ఎప్పటికప్పుడు మార్చడానికి మంత్రివర్గానికి అవకాశం కల్పిస్తుంది యీ జీరో బేస్డ్ బడ్జెటు అని నేను అభిప్రాయ పడుతున్నాను ఇది, కోటానుకోట్ల ప్రజలు ఎన్నుకున్న శాసనసభకు గల చట్టబద్ధమైనటువంటి హక్కులను ఒక విధంగా భంగపరచడం అని అభిప్రాయపడుతున్నాను. రెండవది, బడ్జెటులో చేసిన కేటాయింపులను జాగ్రత్తగా పరిశీలిస్తే, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ కు 100 కోట్లను కేటాయించారు. ఆ 100 కోట్లలో ఆచరణలో 15 కోట్లకు మించి ఖర్చు అయ్యే అవకాశం లేదు. 85 కోట్లను యంత్రాల కొనుగోలుకు కేటాయించారు. అంతేగాదు, ఇది పరిశీలిస్తే, 15 కోట్లకు మించి ఒక రూపాయ కూడ యితరత్రా ఖర్చు పెట్టడానికి అనేది తప్పుతున్నది. అంటే దీని అర్థం, విదేశాల నుండి యంత్రాలు రావాలి. విదేశాల నుండి రావాలంటే మారక ద్రవ్యం, కేంద్ర ప్రభుత్వ అనుమతి కావాలి అవి అన్ని వచ్చేసరికి యీ సంవత్సరం అయిపోతుంది. ఈ సంవత్సరములో కాదు. అంటే రు. 85 కోట్లు సున్నకు సున్న హాశికి హాశి అవుతుంది. అందువల్ల యీ రకమైనటువంటి కేటాయింపులు చూపించి, యిరిగేషనుకు యింత దానికి యింత దీనికి యింత అని చెప్పడం ద్వారా ఏమీ ప్రయోజనం జరగదు. నాకు అర్థం కావడం లేదు. పునరారంభ పథకం విధానం ద్వారా అభివృద్ధి కల్పిస్తుందేమో అనుకుంటే అభివృద్ధి కల్పించడం లేదు. మేము చాలా విప్లవాత్మకమైన విధానాలు
12.05 p. m. అవలంభిస్తున్నాము, పేద ప్రజలకు సంబంధించి అనేక చర్యలు తీసుకొంటున్నామని మన రాష్ట్ర ప్రభుత్వ వారు చెబుతున్నారు, చాలా సంతోషం. మన దేశం వ్యవసాయిక దేశం అని అందరూ అంగీకరించారు. సిద్ధాంత రీత్యా ప్రణాళికా రచయితలు అంగీకరించారు. ఈ దేశంలో భూస్వామ్య విధాన రద్దు చేయకుండా, విప్లవాత్మకమైన భూసంస్కరణలు లేకుండా సమస్యలు పరిష్కారం కావు. వ్యవసాయక ఉత్పత్తులు కాని పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాల ఉత్పత్తి కాని సాధ్యం అయ్యేవి కావని, అలాగే పేదరికాన్ని పారద్రోలడం సాధ్యం కాదని అందరూ ఒప్పుకున్నవారే కాని ఆచరణలో అమలుచేసే పద్ధతి చూస్తే ఏమీ కనిపించడం లేదు 1959వ సంవత్సరంనుంచి కాంగ్రెస్ వారు భూములు పంచుతాము, భూములు పంచుతాము అని చెప్పడం ప్రారంభించారు. 1969లో 20 ఎకరాలు ఆ పైన ఉన్నవారి లెక్కలు చెప్పాలని అన్నారు 1972లో 10 ఎకరాలు ఆ పైన ఉన్న వారి లెక్కలు చెప్పాలని లెక్కలు అడుగుతూ వచ్చారు. పన్నులు వేయడానికి లెక్కలు ఉన్నటువంటి ప్రభుత్వాలకు పంచడానికి ఎవరి దగ్గర ఎంతెంత భూమి ఉందో తెలియదా ? తెలుసు. అయినా సుదీర్ఘకాలం పంచకుండా కాటాకు బుట్టలో

మంచినీళ్లు ఇచ్చిన చందంగా పేరు తయారుచేసిన చట్టాలద్వారా పేదవానికి ఒక్క సెంటు భూమి రాకుండా, పెద్దవారికి ఒక్క సెంటు భూమి పోకుండా చూడగలిగారు. 3 వేలు, 5 వేలు ఎకరాలు పట్టే కమతలతో చట్టాలు తయారు చేయగలిగారు. చాలా రోజులు అట్లాగే నడపగలిగారు. చివరకు 1972లో మన రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి మిగులుతుందని చెబితే అందులో వీరికి దొరికింది 4 లక్షల 36 వేల ఎకరాలు మెట్ట భూమి, 26 వేల ఎకరాల మాగాణి భూమి. ఇందులో 60 వేల ఎకరాలు అసలు పనికిరాని భూమి అయితే వీరు పంచింది ఒక లక్ష ఎకరాల చిల్లర. ఇటువంటి పరిస్థితులలో మన కన్నా చిన్న రాష్ట్రం, మనకన్నా తక్కువ వ్యవసాయి భూములు ఉండి, మనంత జనాభా ఉన్న బెంగాల్ రాష్ట్రంలో సుమారు 10 లక్షల ఎకరాల భూమి కాంగ్రెస్ వారుతయారు చేసిన చట్టాలద్వారా పంపిణీ చేయడానికి దొరకగా ఈ రాష్ట్రంలో ఆ భూమి దొరకలేదనిఅంటె చట్టంలో ఉన్న లోపమే కాకుండాచట్టం అమలుచేయడంలో నిజాయితీ లేకపోవడం, భూస్వామ్యవర్గ యొక్క పక్షపాతం ముఖ్యమైన కారణంగానే ఈ భూములు పేదలకు దొరకలేదు. గత 4 సంవత్సరాలలో ఈ పరిస్థితిలో వచ్చిన మార్పు లేదని మనవిచేస్తున్నాను. ఈ 4 సంవత్సరాలలో లేకపోగా గత రెండు సంవత్సరాలలో ఒకటి రెండు సందర్భాలలో ముఖ్యమంత్రిగారు స్వయంగా భూసంస్కరణల చట్టానికి ఏవైతే ప్రధానమైన లోపాలు ఉన్నాయో, దొంగతనంగా తప్పించుకోవడానికి ఏవైతే అవకాశాలు ఉన్నాయో వాటన్నింటినీ సరి చేయబోతున్నాము, అందుకు మీ సూచనలు చేయాలని అన్ని పార్టీలవారిని పిలిచారు. ఈ సమావేశాలన్నింటిలో ఒక సమావేశం కన్నా మరొక సమావేశంలో చాలా గట్టి భాషలో చాలా పట్టుదలగా రేపే జరిగేడట్లుగా మాకందరికీ చెప్పారు. కాని ఇంతవరకు ఆ చట్టానికి సవరణ తీసుకొని రాలేదు. హృదయాలలో ఉన్నటువంటి ఉద్దేశాలను బైటకు తీయడానికి ఇంతవరకు ఎక్స్-రేలు రాలేదని తమకు తెలుసు. కాళ్లు విరిగితే, చేతులు విరిగితే ఎక్స్-రే తీయగలుగుతుంది కాని ఉద్దేశాలను బైటకు తీసే ఎక్స్-రేలు రాలేదు. అందువల్ల భూసంస్కరణల చట్టానికి అవసరమైన సవరణలు చేసి పేదలకు భూమి దొరికేట్లు చేసే ఉద్దేశం లేదని గత రెండు సంవత్సరాలుగా జరిగిన సంఘటనలే ఉదాహరణలని తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను. చాలా హాస్యాస్పదంగా ఉంది. గత సంవత్సరం భూసంస్కరణలలో మిగిలిన భూములు పంచడానికి ఒక లక్ష్యం పెట్టుకొంటున్నారు. గత సంవత్సరం 24 వేల ఎకరాలు పంచడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సంవత్సరం 10 వేల ఎకరాలు పంచడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే సంవత్సరం 5 వేలకు, తరువాత సున్నకు వస్తుంది ఈ లక్ష్యం. దేనినిబట్టి ఈ లక్ష్యం? మన లక్ష్యం ఏమిటి? దాచుకున్న భూమిని లాగడం లక్ష్యమా, మిగిలిన భూమిని పంచడం లక్ష్యమా లేకపోతే 10 వేలు, 5 వేలు, 3 వేలు ఎకరాలు అక్కడక్కడ తీసి పంచడం లక్ష్యమా? దీనికి ప్రధానమైన వైఖరి పేద ప్రజలకు భూమిని ఇచ్చేవైపుగా నడవడం లేదని మనవిచేస్తున్నాను. ఈ మధ్య ఎండోమెంట్సు బిల్లు చర్చకు వచ్చినప్పుడు మేము

ఒక విషయం చెప్పాము. అది అధ్యక్షులవారు కూడా వినే ఉంటారు. ఇది పేద సాగుదార్లను భూమినుంచి వెళ్లగొట్టడానికి పనికి వస్తుంది, బినామీ కౌలుదారి పేరు ఉంది, ఆచరణలో సాగు చేస్తున్నటువంటి వందలాది పేదలు, ఒకటి, రెండు ఎకరాలు కూడా లేనటువంటి కష్టజీవులు చాలామంది ఉన్నారు. వారిని తొలగించి వేలం వేయడానికి పనికి వస్తుంది, కష్టజీవులకు వ్యతిరేకమైన బిల్లు అని మేము చెప్పాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 5 ఎకరాల లోపల ఉన్నవారికి ఎగ్జంప్షను ఉంది.

శ్రీ పి. వెంకటపతి :— ఆ విషయం మాకు కూడా కొద్దిగా తెలుసు. 5 ఎకరాల మెట్ట 2 1/2 ఎకరాల మాగాణికి ఎగ్జంప్షను ఉన్న మాట నిజం. 5 ఎకరాల మాగాణిగా 10 ఎకరాల మెట్టగా మార్చాలని మేము కోరుతున్న మాట నిజం. మీరు అమలుచేసే పద్ధతి ప్రకారం ఆ 2 1/2 ఎకరాల మాగాణి 5 ఎకరాల మెట్ట ఉన్నవారు దానిమీద ఉండడం లేదు. ఈనాడు గుంటూరు జిల్లాలో వేలాదిమంది కౌలుదార్లను 15, 16 తేదీలలో దేవాదాయ భూముల నుంచి బైటకు మెడపట్టి గెంటివేయడానికి వేలం పాటలు పెట్టుటకు నిర్ణయించారు. వారందరు బీద సాగుదారులు. వారి పేర్లు అక్కడ లేవు. ఇక్కడ ముఖ్యమంత్రిగారి నివాసంలోను సమావేశం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. వాస్తవ కౌలుదార్లు ఎవరో సర్వే పూర్తి చేసిన తరువాత మాత్రం ఈ చట్టాన్ని అమలు చేయడమనేది జరుగుతుంది. ముందు అటువంటి లిస్టు తయారుచేసిన తరువాత అమలు చేస్తామని చెప్పారు. కాని ఈనాడు ఏమి జరుగుతున్నది? ఆ లిస్టు తయారు అయినాయా? తయారు కాలేదు. వాస్తవ కౌలుదార్లు ఎవరో తెలుసుకోనడానికి వెళ్ళారా? వెళ్లలేదు. ఈనాడు అనేక గ్రామాలకు సంబంధించి తొలగింపుకు గురిఅయిన కౌలుదార్ల జాబితాలు నా దగ్గర ఉన్నాయి. ఇప్పుడు అధికారులు ఏమి చెబుతున్నారు? కౌలుదార్ల వేలం వేయబోతున్నాము కాని పొలం వేలం వేయడం లేదని చెబుతున్నారు. పెద్ద అన్యాయం జరుగబోతున్నది. అధ్యక్షా, ఈ విషయంలో అవసరమైతే తమరు జోక్యం చేసుకోవాలి. ఈ కౌలువేలం పెట్టి భూమి మీద ఉన్నటువంటివారిని తొలగించబోతున్నారు. ఈ భూమి మీద ఉన్నటువంటివాని పేరు రికార్డులో లేదు. రికార్డులో ఉండడం కోసమే వాస్తవ కౌలుదారు ఎవరో తెలుసుకొనడానికి సర్వే చేస్తామని అన్నారు. ఇప్పుడు రికార్డ్సులో ఎవరి పేర్లు ఉన్నాయి 80 ఎకరాల ఆసామీ పేరు 100 ఎకరాలు ఉన్న ఆసామి పేర్లు రికార్డ్సులో కౌలుదార్లుగా ఉన్నాయి. అందువల్ల ఇప్పుడు భూమిమీద ఉన్నవారిని తొలగిస్తున్నారు. ఎకరం ఉన్నవారి పేరుమీద లేదు. 20 ఎకరాలు ఉన్నవారి చేతులలో ఈ భూమి ఉంది కనుక వారిని తొలగిస్తున్నామని అంటున్నారు. ఈ విధంగా బీద సాగుదార్లను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. 2½ ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట ఉన్నవారికి ఎగ్జంప్షను ఉన్న మాట నిజం. కాని ఆచరణలో అది

నిరుపయోగంగా ఉన్నది. వాస్తవ సాగుదార్ల రిజిష్టరు తయారు చేయక పోవడంవల్ల ఇదంతా జరుగుతున్నది. ఈ విషయం గురించి ఏప్రిల్ మాసంలో ఈ సభలో జరిగినటువంటి చర్చల తరువాత దీనికి ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్య ఏమిటో చెప్పమనండి. ఏదో రాజకీయ విషయాలకైతే కొంతవరకు 12-15 p. m గొడవలు వచ్చి రెస్పాండ్ అవుతున్నారు గానీ పేదవారికి సంబంధించిన ఇటువంటి విషయాల్లో రెస్పాండ్ అవడం లేదు- వారిని మెడపెట్టి గెంటుతుంటే, రూల్స్ ఉన్నాయి, కాగితాలు ఉన్నాయి- అయినా ఏమీ జరగడం లేదని మేము నెత్తిన నోరు పెట్టుకుని చెప్పాము. ఇది విప్లవాత్మకమైన బిల్లు అని ఆరోజు చెప్పారు. కాదని మేము చెప్పాము. కానీ వారిని మెడపెట్టి తొలగించ బోతున్నారు. కౌలుదారులను తొలగించకూడదని మనవి చేస్తున్నాను. మిగులు భూములు, బంజరు భూములు విషయంలో ఎసైన్‌మెంట్ కమిటీలని ఉన్నాయి. అధికారులు వాటిని సమావేశపరచరు. సమావేశపరిచినా ఇందులో అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు లేకుండా చేయడం అనే ఆబ్బు ఆ గుత్త కాంగ్రెసు వారికే ఉందని అనుకున్నాము గానీ ఇప్పుడు తెలుగుదేశంవారు కూడా పాలకపక్ష ప్రతినిధులతో, ఎస్. సి. రిప్రజెంటేటివ్స్ పేరుతోనో మరో పేరుతోనో అయిదుగురు ఆరుగుర్ని నింపివేసి- ఆవిధంగా ఎసైన్‌మెంట్ కమిటీలను తయారు చేయడం చాలా అక్రమమైన పద్ధతి. దానివల్ల పేదలకు భూములు . . . .

శ్రీ. పి. మహేంద్రనాథ్ :—ఎసైన్‌మెంట్ కమిటీలలో శాసన సభ్యులు, ఇటీవల ఎన్నికైన మండల అధ్యక్షులు ఉన్నారు.

శ్రీ పి. వెంకటపతి :—నా నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. వీటిలో శాసన సభ్యుడు సభ్యుడైతే, ఆయనకు ఎప్పుడు రావడానికి వీలులేకపోతే అప్పుడు ఆ సమావేశం వేస్తారు. రాజకీయ పార్టీలు అన్ని ప్రాంతాలలో ఉన్నాయి. కాబట్టి వారి ప్రతినిధులను సభ్యులుగా వేయడం సరైన పద్ధతిగా ఉంటుంది. అట్లాగే ఈ పేద శ్రామిక ప్రజానీకం—గ్రామీణ ప్రాంతాలలో అసంఘటితంగా ఉన్న వారికి మేలు చేయడం విషయం ఢిల్లీ నుంచి హైదరాబాదు వరకు అందరూ చెపుతున్నారు. ప్రధాన మంత్రి అదే చెపుతున్నారు. ముఖ్యమంత్రి అదే చెపుతున్నారు. కానీ ఆ విషయం ఏమి జరుగుతున్నది పరిశీలించినట్లయితే- దారిద్ర్య రేఖకు పైకి తీసుకుపోవడం అంటూ ఇంకా క్రిందికి తీసుకుపోవడం జరుగుతున్నది. ఈ సంవత్సరం నిర్ణయించిన రు.7500 వరకు ఒక కుటుంబానికి ఆదాయం రాకపోతే వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు. కానీ మనం చేసే నిర్ణయాలకు అమలు చేసే సబంధం ఏమీ లేదు. కనీస వేతనాల అమలును పర్యవేక్షించడానికి సరైన యంత్రాంగం లేదు. కొన్ని నమూనా సమితీలు ఏర్పాటు చేసుకుని చేస్తున్నారు. ఆర్గనైజర్స్‌కు కనీస వేతనాలు లేవు. గౌరవ వేతనాలు పేరున వారికి కేంద్రప్రభుత్వం 250 రూపాయలు ఇస్తున్నారు. ఆ 250 రూపాయలతో వారు మండలం, సమితి యావత్తు తిరిగి కనీస వేతనాలు అమలు చేయాలి. వారి జీతం ఎంతంటే ఏడు రూపాయలు—వారు కనీస వేతనాలు పది రూపాయలు

అసలు చేయాలి-ఎంత ఆశ్చర్యంగా ఉంది ? గ్రామీణ ప్రజల ఈ సమస్యను చిన్న సమస్యగా చూడకూడదు-పెద్ద సమస్యగా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రేషన్ కార్డుల సమస్య ఎక్కువగా ఉంది అనేకమందికి కార్డులు ఇవ్వడం లేదు. కొత్త కార్డులు ఇవ్వకూడదనే పాలసీ పెట్టుకున్నారు. క్రొత్తగా కుటుంబాలు ఏర్పడవా, కొత్తగా పెళ్లిళ్ళు జరగవా····

శ్రీ పి. మహేంద్రనాథ్:—అలాంటి నిషేధన ఏమి లేదు-ఎలిజిబిలిటీ ఉన్న అందరికీ ఇవ్వవచ్చు.

శ్రీ పి. వెంకటపతి:—ఆహార సంఘాలలో కలెక్టర్ స్పష్టంగా ప్రకటిస్తున్నారు-వీలుకాదని చెబుతున్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే కృషి గమనించినట్లయితే మన రాష్ట్రంలో ధరవరలు చూస్తే అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లు ఉంది. పచ్చ కార్డు ఉన్న వారికి బియ్యం కిలో రెండు రూపాయిలకు ఇస్తున్నారు, నిజమే. మిగతా వారికి ధర ఎంత ఉంది ? కిలో నాలుగు రూపాయలు ఉంది. తినడానికి వీలయ్యే బియ్యం నాలుగు రూపాయలు, మంచిబియ్యం నాలుగున్నర రూపాయలు ఉంది. ఎంత గడ్డి లాంటి అన్నం తినాలన్నా మూడు రూపాయలకు తక్కువ లేదు. దీనిని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ? కందిపప్పు పది రూపాయలు ఉంది. చింతపండు ఎంత ఉంది ? నూనె 26 రూపాయల వరకు ఉంది. మిరపకాయల విషయంలో క్రిందటి సంవత్సరంలో కాల్ ఎటెన్షన్ తీసుకువచ్చాను. అప్పుడు మిరపకాయ చాలా చవ్వగా ఉంది-క్వింటాలు రూ. 300 ఉంది-ఇప్పుడు రూ. 800 క్వింటాలు ఉంది. ఉత్పత్తిదారులు పూర్తిగా అమ్ముకున్న తరువాత ఇప్పుడు ఈరోజు ధర రూ. 800 కు పోయింది. ఆగస్టు వచ్చేటప్పటికి రూ. 1200 అవుతుంది. అంటే కాయ పది పైసలకు పడుతుంది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడానికి ఇబ్బంది పడుతున్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు రాబట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ? అపారమైన సానుభూతి చూపించవచ్చు. మనకు సానుభూతి ఉండవచ్చు. పొగాకు రైతుల యూనియన్, ప్రత్తి రైతుల యూనియన్, పసుపు రైతుల యూనియన్, ఇలా అన్నిటికి యూనియన్‌లు పెట్టుకోండి అని చెప్పుకుంటూ పోతే-పెట్టుకుని ఏమి చేస్తారు? పొగాకు రైతుల యూనియన్ పెట్టుకుంటే పొగాకు అమ్ముడుపోలేదు. ప్రత్తి రైతుల యూనియన్ పెట్టుకుంటే కొనేవాడు లేడు. అప్పుడు 700 రూపాయలకు పెరిగిపోయింది. ఆర్థిక మంత్రి అనవచ్చు వ్యవసాయ ధరలు నిర్ణయించే సంఘం గానీ అధికారాలు గానీ కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నాయని. అలా ఉన్న మాట వాస్తవం. వారి నేరాలు చాలా ఉన్నాయి ఈ విషయంలో.

(శ్రీ ఎమ్. రాజయ్య అధ్యక్షస్థానంలో ఉన్నారు)

కానీ మనం ఏమి చేస్తున్నాం ? చేతులు ముడుచుకుని కూర్చున్నామా ? వ్యవసాయ వస్తువుల ఉత్పత్తికి అవసరమైన ఎరువులు, తెగులు మందులు, ఇతర

వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతే, పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా ఉంటే, మీరు ఎందుకు సహాయపడరు అని కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి మీరు ఎందుకు అడగరు? ఎక్కడ నుంచి ఏమి రాబట్టాలో ఒక ప్లాను ప్రకారం నిర్దేశించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఆ రకంగా కేంద్రం అని చెప్పడంతోపాటు యీ కేంద్రంయొక్క ప్రధాన నేరం రుజువు కావాలంటే దాని వైపు ప్రజల దృష్టి కేంద్రీకరింపబడాలంటే మనము యేదో కొంత చేసి చూపాలి. మనకు కొంత బడ్జెటు ఉంది. దానిలో కొంత డబ్బు వారి కోసం ఖర్చు చేయడానికి మేము కొన్ని సూచనలు చేసినాము. మిర్చి కొని నిల్వ చేయండి. ప్రత్తి కొని నిల్వ చేయండి. నిల్వ చేయడానికి కొంత అడ్వాన్సు యివ్వండి. అంతా కొనకుండా మార్కెటు రేటులో 75 పర్సెంటు, 80 పర్సెంటు వారికి చెల్లించండి. అప్పుడు తప్పని రీతిలో యీ వర్తకులు వ్యాపారస్థులు కొంటారు. ఈ మిర్చి అధిక శాతం మన దేశంలో వాడుకునేదే తప్ప విదేశాలకు వెళ్ళేది కాదు. కనుక యీ మిర్చి 6 మాసాలు నిల్వ చేస్తే రేటు రాకుండా ఉండదు. అందువల్ల దీనిని నిల్వ చేసుకోవడానికి వారికి యెందుకు సహాయపడరు? ఈ ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపడే సందర్భాలలో క్రాప్ యిన్సూరెన్సు స్కీము అమలుపరచే సందర్భంలో దీనికి ఉన్న సూత్రాలను మార్చవలసిన అవసరం ఉంది. మండలం ప్రాతిపదిక మీద ప్రకృతి వైపరీత్యాలను నిర్ణయించవలసి వస్తే యేదైనా వరద వచ్చి, ఒక వాగు పొంగి ఒక గ్రామములో పైరు అంతా పోతుంది అనుకుంటే మండలం అంతటికీ వాగును తీసుకొని వెళ్ళి మనం ముంచితే తప్ప వీరికి సదుపాయం రాకపోతే దీనివల్ల రైతాంగంకు యేమి లాభం? ఈ గోదావరి వరదలవల్ల నష్టపడిన మండలాలు అన్నింటికి నష్టపరిహారం వర్తించడానికి యీ యిన్సూరెన్సు పథకాన్ని వర్తింప చేయడానికి ప్రయత్నం చేయాలి. అట్లా కాకుండా కొన్ని మండలాలకు మాత్రమే వర్తింప చేయడానికి కారణం యేమిటంటే దీనికి ఒక పద్ధతి ఉందట. ఒక నమూనాగా అక్కడక్కడ పంటలు కోసి దానిలో వచ్చే ఫలసాయం లెక్కచేసి సగటున అంతకుముందు 5 సంవత్సరముల పంటను చూసి దానిని వర్తింప చేయడం యిది యెంత అస్తవ్యస్థంగా ఉందంటే, కరువు ప్రాంతాలు ఉన్నాయి, యీ కరువు ప్రాంతాలలో నాకు యిది వర్తింప చేయాలని కోరితే 5 సంవత్సరములకు వెనక్కు వెళ్ళి సగటున పంట యెంతో చూసి యిప్పటి పంటతో పోల్చి నష్టం యెంతో తేల్చాలి. పది సంవత్సరముల నుంచి కరువుకు గురి అయిన ప్రాంతంలో సగటున పంట లెక్క యెట్లా తేలుతుంది? అది యిప్పటికన్నా తక్కువ అయినా తేలుతుంది, లేక సమానంగా అయినా తేలుతుంది. అటువంటప్పుడు దీర్ఘకాలికంగా కరువుకు గురి కావడం వారి తప్పా? కనుక దీర్ఘకాలికంగా కరువుకు గురి అయిన ప్రాంతాలకు సాంకేతిక కారణాలవల్ల వర్తించడానికి వీలులేనటువంటి అంశాలు యేమైనా ఉంటే వెంటనే వాటిని సరిచేయాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ క్రాప్ కటింగ్ నియమము రాష్ట్ర ప్రభుత్వానికి చెందినది కాదు. కేంద్ర ప్రభుత్వం వారు దాని ప్రకారం చేయాలంటున్నారు.

12-30 p. m. శ్రీ పి. వెంకటపతి:—దాని ప్రకారం మీరుచేయండి. తర్వాత కేంద్రంతో కొట్లాడాలి. ఈ ప్రకృతి వైపరీత్యాలు వల్ల కల్గిన నష్టాన్ని గురించి చెప్పేటటువంటి జనానికి విసుగువచ్చి యేమీ అడగడంలేదు. కరువు ప్రాంతాలలో విద్యార్థులు ఫీజులు రద్దు చేయమని అడిగితే వాటిని రద్దు చేయడం లేదని అంటున్నారు. సహకార ఋణాలమీద వడ్డీ మాఫీకి గడువు యిచ్చినారు. ఆ ఋణాలు జూన్ 31వ తేదీలోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని అన్నారు. అనేక సంవత్సరాలుగా కరువు ఉన్నప్పుడు వారు జూన్ 31 వ తేదీ లోగా యెట్లా చెల్లిస్తారు? కనుక దీర్ఘకాలికంగా కరువుకు గురి అయిన ప్రాంతాలలో పంటలు పండించే 1, 2 సంవత్సరముల వరకు కూడా యీ వడ్డీ మాఫీ గడువును పొడిగించాలని కోరుతున్నాను. 50 పర్సెంటు వరకు వసూలు అయినది. ఏ మాత్రం చెల్లించడానికి అవకాశం ఉన్న రైతాంగం దానిని చెల్లించినారు. కరువుకు గురి అయిన వారు చెల్లించకుండా ఉండిపోయినారు, ఇక విద్యుచ్ఛక్తి సప్లయి విషయంలో వ్యవసాయానికి కొందరు పూర్తిగా విద్యుచ్ఛక్తిని యిచ్చినట్లు, కొందరు పాక్షికంగా సప్లయి చేసినట్లు చెప్పినారు. కాని వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి పూర్తిగా యివ్వకుండా కొన్ని సందర్భాలలో రాత్రి యిచ్చినారు, కొన్ని సందర్భాలలో పగలు యిచ్చినారు. మా జిల్లాలో పంటలను కాపాడుకోవడానికి సకాలంలో విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదు. రైతాంగంకు ఎటువంటి సంతోషం లేకపోవడం అక్కడక్కడ కోప కారణం ప్రదర్శించి చూపించినారు. ఈ చిన్న పరిశ్రమలకు 50 హార్స్ పవర్ కు, 30 హార్స్ పవర్ కు మధ్య ఉన్నటువంటి వారికి కూడా వర్తింపచేస్తూ చేసిన నిర్ణయాన్ని యిప్పుడు పున: పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే చిన్న పరిశ్రమలు చాలా మూతపడే ప్రమాదం కనపడుతోంది. అట్లాగే విద్యుచ్ఛక్తి పేదవారికి బాగా సరఫరా చేస్తున్నామని, ముఖ్యంగా పేదవారు ఎస్.సి. వారికి యే విధంగా విద్యుచ్ఛక్తి సప్లయి చేయడంలో యే విధంగా సహాయపడుతున్నారో ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పినారు. గత సంవత్సరం గ్రామాల్లోని 1,777 హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసినామని, యీ సంవత్సరం గ్రామాల్లో 1,550 హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయబోతున్నామంటే యీ 1,550 హరిజన వాడలు తప్ప యింకేమీ లేవా? ఈ ఎస్.సి. వారికి గత సంవత్సరం 7,593 పంపుసెట్లకు విద్యుత్తు సరఫరా చేసినట్లు, యీ సంవత్సరం 6 వేల పంపుసెట్లకు సరఫరా చేయబోతున్నట్లు ఫైనాన్స్ మినిస్టరుగారి ప్రసంగంలో ఉంది. ఇది యే విధంగా బడుగువర్గాలను సహాయపడడానికి పూనుకున్నట్లు ? ఈ బడ్జెటును మనం యెట్లా వర్ణించగలం ? ఈ సాంఘిక సంక్షేమం అంటే, ప్రతిభాభారతి గారు చాలా సందర్భాలలో వీరికి పెన్షన్లు యెంతెంత యిస్తున్నారో చెప్పినారు. వృద్ధులు

పెంగడం లేదా? వితంతువులకు పెన్షన్ యిస్తున్నామన్నారు. ఇది యింత టితో ఆగిపోతుందా ? ఇంకా వితంతువులు ఉన్నారు. వీరికి కూడా యివ్వాలి. అగ్రికల్చర్ లేబర్ 60 సంవత్సరములు దాటిన వారికి యిస్తున్నటువంటి పెన్షన్ చాలా తక్కువ, నామక: యిస్తున్నారు. అది కూడా యీ వ్యవసాయ కార్మికులు దీనికి అర్హులైన వారికి యెంతమందికి యిచ్చినారు ? యింకా యెంతమందికి యివ్వాలి ఆ సమీక్ష చాలా అవసరం.

ఎందరికి యిచ్చారు? వారికి సక్రమంగా అందుతున్నాయా ? ఎందరు ఉన్నారు? సర్వే చేయించితే బాగుంటుంది. మీరు సింబాలిక్‌గా యివ్వడం అనేది చూస్తే ఒక వర్గము సంతృప్తి పడక పోగా మిగతా వర్గము అసంతృప్తి దారి తీస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. పేదలకు యిండ్ల స్థలాల పంపిణీ విషయంలో మా జిల్లాకు క్రొత్తగా ఎవరికి యివ్వడం లేదు. యితర జిల్లాల పరిస్థితి ఏమిటో నా వద్ద అంకెలు లేవు. అయిదుకోట్ల రూపాయలు పాత బకాయీలు చెల్లించవలసి ఉండగా యింకా యిండ్ల స్థలాలు యిస్తున్నామని చెబుతూ లెవలింగు కార్యక్రమాలు చేపడతామని లేని పోని ఆశలు కల్పించడం వల్ల ఆ వర్గము వారికి మరింత కోపము రావడానికి అవకాశము ఉంటున్నది. ఈ సమస్య చాలా తీవ్రతరముగా ఉంది. అర్హత కలిగిన వారికి కాకుండా, అనర్హులైన వారు, కుల రీత్యా, చట్ట రీత్యా అనేక మంది యిండ్ల స్థలాలను పట్టణాల లోనే కాకుండా గ్రామాలలో 4,5 ప్లాట్సు పెద్ద యెత్తున సంపాదించినట్లు ప్రభుత్వ దృష్టికి కొన్ని వేల ఫిర్యాదులు తీసుకుని రావడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి గ్రామ పెత్తందారీ వ్యవస్థకు రాజకీయంగా ప్రత్యామ్నాయిం లేనందువలన అనర్హులు బహిరంగంగా పేదవారి పేరిట యిండ్ల స్థలాలు బినామీ పేర్లతో పాలేర్ల పేర్ల మీద, కూలీ పేర్ల మీద ఆక్రమించుకుని ఉన్నారు. నేను ఒక ఉదహారణ చెబుతాను. నా సత్తెనపల్లి కానిస్టిట్యూయన్సీలో పాసూరు మండలంలో నాగవరం గ్రామంలో హరిజనులు గురించి కేటాయించిన 8 ఇండ్ల స్థలాలను ఒక భూస్వామి తీసుకుని 8 బిల్డింగులు కట్టి దాని చుట్టూ పెద్ద కాంపౌండు కట్టి పెద్ద పెద్ద భవంతులు ఉపయోగించుకుంటున్నాడు. నాకు ఆయన మీద వ్యక్తిగతంగా ఏమీ తగాదా లేదు. అటువంటి కేసులు ఎన్నో ఉన్నాయి. కాబట్టి అనర్హులను గుర్తించి అర్హత కలిగిన వారికే యిండ్ల స్థలాలు యివ్వడానికి ప్రయత్నం చేయండి. ఇది చాలా తీవ్రమైన సమస్య. కలెక్టర్లకు చెబితే మా వల్ల కాదని అంటున్నారు. యిటువంటి లిస్టులు తయారు చేసి రెండు సంవత్సరాలు అయినది. 12-35 p. m.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వీటిని ఎస్సైను కమిటీ దృష్టికి తీసుకుని రావచ్చు కదా ;

శ్రీ పి. వెంకటపతి :— ఎస్సైను కమిటీలు మీట్ కావడం లేదు. ఎస్సైను కమిటీ సమావేశాలకు నన్ను పిలువలేదు. నా ఎడ్రసు వారికి తెలియదంటారా ? మన రాష్ట్రము కరువుకు, వరదలకు, ప్రకృతి వైపరీత్యాలకు తీవ్రంగా నష్టపడింది.

దీని గురించి ప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకున్నది. గోదావరి వరదలు వచ్చి నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వము ప్రశంసనీయమైన కృషి చేసింది. మొన్న గోదావరి జిల్లాలో రెండవపంట పండించారు అంటే ప్రభుత్వము యొక్క కృషి, ఇంజనీర్ల యొక్క ప్రతిభ తోడ్పడ్డాయి. ఇది మన అందరికి గర్వకారణం. ఇరిగేషన్ గురించి 500 కోట్ల రూపాయలు పెంచారు. ఇది సంతోషించవలసిన విషయం. ఎన్ని ఇరిగేషను ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి? కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేదు అని అంటున్నారు. వారు ఆమోదం యిస్తే వాటిని అమలు జరపడానికి మన దగ్గర డబ్బు ఉందా? వనరు పెంచుకోవడానికి మనం ఏమి చేయాలి? కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరితో ఉంది. మన రాష్ట్రం ప్రకృతి వైపరిత్యాలకు నష్ట పోయినప్పుడు సహాయం కోసము కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వము కోరితే ఆ కోరిన సహాయములో కనీసం పదవ వంతైనా కేంద్ర ప్రభుత్వము సహాయాన్ని కూడా ప్రకటించకుండా సహాయ నిరాకరణ వైఖరిని అవలంభించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు గుర్తు ఉంచుకోవలసిన అవసరం ఉంది. యివన్నీ ప్రజల కేమి తెలుస్తాయి? కాబట్టి రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము ఈ విధంగా అన్యాయం చేస్తూ ఉంది అని నెత్తి నోరు కొట్టుకుంటూ బాధ్యతలను నిర్వర్తించు కుంటూ ఉంటూ వూరుకోకుండా మిగతా పార్టీలకు, ప్రజలను కూడా చైతన్య వంతులను చేసి ప్రతి వ్యక్తి మనస్సులో కేంద్ర ప్రభుత్వము యొక్క దురన్యాయాలు గురించి వారి మనస్సులో నాటుకునేలాగ చెబుతూ కొట్టాలి ప్రజలను ఆందోళనలోనికి పాలుపంచుకొనేలాగ చేయాలే తప్ప మరొక మార్గము లేదు. కావాలి అని దొంగనిద్రపోయే వాడిని నిద్ర లేపలేము. చైతన్యవంతులను చేయాలి. అంతే కాని వారికి ఉత్తరాలు వ్రాస్తే చదవరు మనకు సమాధానాలు యివ్వరు. ఉన్న మార్గము అదొక్కటే. కుంభకర్ణుడి నిద్రలాగ, వారిని లేపడానికి ఒంటెలను, ఏనుగులను తీసుకుని వచ్చి వారిమీద తొక్కనిచ్చి గందరగోళము చేస్తే గాని నిద్ర లేవలేదు. ఆ విధంగా చేయాలి కాంగ్రేసేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్ర ప్రభుత్వము కావాలని యిటువంటి పక్షపాత వైఖరి అవలంభిస్తున్నది. గులాబి పూవు వాసన చూపించితే లేవరూ దానికి అవసరమైన చర్యలు రాష్ట్రప్రభుత్వము కూడా తీసుకోవడం లేదని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాను. మంత్రాలు చదివితే రాలవు. క్రిందటి సంవత్సరము పులిచింతల ప్రాజెక్టు ఇన్వెస్టిగేషను కోసము బడ్జెట్‌లో ప్రొవిజను చూపించారు. కాని ఈ సంవత్సరము ఆ గడిలో పులిచింతల ప్రాజెక్టు గురించి ఏమీ లేదు. మీరు అక్కరలేదని మానివేశారా? ఈ విధంగా ఎందుకు పనులు చేస్తున్నారు? ఇరిగేషను సిస్టము దెబ్బతింది. 20 సంవత్సరాల క్రితము అమలులో వున్నటువంటి పద్ధతి ప్రకారం చేయడం నాగార్జునాసాగర్ ప్రాజెక్టు ఏరియాలోని 100 కాలువలలో 90 కాలువలలో నీటి ప్రవాహము లేదు. రైతాంగం ఈ సంవత్సరము 50పర్సెంటు పంటలుకూడా పండించలేని పరిస్థితిలో ఉన్నారు. రిపేర్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము దగ్గర డబ్బులు లేవు. ఎడ్మినిస్ట్రేటివ్ మెంట్లు ప్రభుత్వము యిస్తూ ఉంటే పనులు తీసుకోవ

డానికి కంట్రాక్టర్సు ముందుకు రావడం లేదు. మూడు సంవత్సరాలుగా కంట్రాక్టర్సుకు బిల్లులు రాని పరిస్థితులు ఉన్నాయి. వ్యవసాయోత్పత్తులు ఏ విధంగా పెంచగలుగుతాము? ఇరిగేషను సిస్టము అభివృద్ధి చేయడానికి ఏమైనా మనం చేయగలుగుతామా? ఈ విధంగా ఈ రాష్ట్రము నష్టపోవలసిందేనా? కాబట్టి ఉన్న వాస్తవాలను ప్రజల ముందు పెట్టి వారిని చైతన్యవంతులను చేసి కేంద్ర ప్రభుత్వము చూపిస్తున్నటువంటి పక్షపాత వైఖరి పట్ల నిరసనను వ్యక్తము చేసి ఆపు చేయించాలని కోరుతున్నాను. యిక పరిపాలన విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వానికి ఒక సూచన చేయాలని అనుకుంటున్నాను. అందరితోను రాష్ట్ర ప్రభుత్వానికి తగాదాలే. కొన్ని వ్యతిరేకమైన చర్యలు ఎందుకు తీసుకుంటారా? మీ దగ్గర నేర్పరితనం లేకపోతున్నది. మీరు ఈ మధ్యన ఉపాధ్యాయులను వారి మండలం నుంచి మరొక మండలానికి మార్చాలని ప్రతిపాదన తీసుకుని వచ్చారు? ఈ ప్రతిపాదన అవసరము ఉందా? ఈ ప్రతిపాదన ఎట్లాగు వచ్చింది? ఒక ఊరు నుంచి యింకొక ఊరికి ఉపాధ్యాయుడిని మార్చితే పాఠాలు చెబుతారా? ఎక్కడైనా నలుగురైదుగురు దొంగలు ఉంటారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఏ ఊరి వారు ఆ ఊరిలో పాఠాలు చెప్పడం లేదని కంప్లయింట్స్ వచ్చినవి.

శ్రీ పి. వెంకటపతి :- చాలాసార్లు నేను మీ దృష్టికి ఆకర్షిస్తున్నందుకు చాలా సంతోషం. నేను సమితి అధ్యక్షులుగా యిదివరలో ఉన్నాను. ఉపాధ్యాయుల చేత పనిచేయించాలన్నా అదొక అర్థం. వీరు ముందు ఇన్‌వాల్వ్ అవ్వాలి. మనం అందరం కలవాలి. వారు తప్పనిసరిగా చదువు చెబుతారు. ఏ ఊరిలో ఉపాధ్యాయుడు ఆ ఊరిలో పాఠాలు చెబుతాడు. అందువల్ల వాళ్ళను మార్చినందువల్ల పెద్ద ప్రయోజనం వుండదని నా 12-45 p.m అభిప్రాయం. సర్‌ప్రయిజ్ విజిట్ చేయమనండి స్టాఫ్ ఏమి చేస్తున్నది? నేను సమితి అధ్యక్షుడుగా వున్నప్పుడు ఒక స్కూలుకు విజిట్ చేయటానికి వెళ్ళాను. అక్కడ వ్రాయడానికి విజిట్ బుక్‌లాటింది ఏమీ లేదు. అది అప్పర్ ప్రైమరీ స్కూలు. విజిట్ బుక్‌ను ప్రధానోపాధ్యాయుడిని యిమ్మని అడిగాను. యివ్వడానికి వీలులేదని అన్నారు. నీకు జీతము రాదని అన్నాను. పుస్తకం యిచ్చితీరాలని అన్నాను. తీసుకొని వచ్చాడు. అందులో ఒక సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఏమి వ్రాశాడంటే "స్కూలు బాగా వుంది. అభివృద్ధి పథములో పయనిస్తున్నది. అందరూ బాగా చదువుతున్నారు, ఆరోగ్యంగా వున్నారు"; అని చక్కని వ్రాతతో వ్రాయబడి వుంది. అయితే ఆ ఇంటికి పైకప్పు లేదు, అద్దె కొంప అది. బయట ఖాళీ స్థలం లేదు. వర్లాంగు దూరంలో గడ్డి పోచ లేదు. విద్యాశాఖ మంత్రిగారికి గాని, రెవిన్యూ శాఖ మంత్రిగారికి గాని ఆ విషయాన్ని పంపిస్తాను, కనక, ప్రభుత్వ యంత్రాంగములోని సిబ్బందితో ప్రభుత్వము పనిచేయించగలిగే శక్తి కలిగి వున్నప్పుడే, భవిష్యత్తులో ఎవరయినా చురుగ్గా పని చేస్తారు. అంతేగాని, పంచుకొంటూ వున్నప్పుడూ

చూస్తూ వుంటే ఎవరూ పని చేయరు. దానికి ఇపుడు వేసిన ట్రాన్స్‌ఫర్ చేసే మంత్రం గనక వేస్తే, బదిలీ ఖర్చులు పెరిగి, బడ్జెటు లోటు ఇంకా పెరుగుతుంది. ఇపుడు రూ. 60 కోట్లు మాత్రమే వుంది. మండలాలకు సంబంధించి బడ్జెటులో ప్రొవిజన్ లేదు. పరిపాలనకు సంబంధించిన విషయాలలో మరింత ఎక్కువగా కృషి చేయాలని మాత్రమే కోరుతున్నాను. గత రెండు సంవత్సరాల అనుభవాల గురించి నేర్చుకోవాలి. తప్పు విధానాలను సరిచేసుకోవాలి. గత నాలుగు సంవత్సరాలుగా ఇక్కడ కాంగ్రెసు ప్రభుత్వం చేసిన తప్పు పనులను, ప్రజానీకానికి ఆచరణ రూపంలో ప్రభుత్వము నిరూపించాలని, అయితే ఇక్కడ అలాంటి సూచనలు కనిపించడం లేదని స్పష్టం చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ —అధ్యక్షా, 1987–88 బడ్జెటుకు సంబంధించినంతవరకు లోటు చాలా పెద్దగా వుందని చెప్పారు. 262 కోట్ల రూపాయల తరుగుతో వున్నట్లు ఇక్కడ చెప్పారు. అసెంబ్లీ ఆవరణలోకి మేము వచ్చిన తరువాత, నామటుకు నేను చాలా బడ్జెట్లు చూస్తూ వచ్చాను. తెలుగు దేశం ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ పేరుతో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మార్చారు. అంతకు ముందు లేదా అంటే, వుంది. ఏదో ఎలెక్షన్ వచ్చినప్పుడు, సమయం చాలక, ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటును తాత్కాలికంగా సర్దుబాటు చేసుకొనేందుకు, సభ ఆమోదం పొందిన తరువాత, ఆదాయ వ్యయాలను ఖర్చు చేసుకోడానికి అనుమతించడం జరుగుచున్నది. అయితే ఈనాడు ఒక ఆనవాయితీగా చేయడం వల్ల, ప్రభుత్వానికి నా నిరసన తెలుపుతున్నాను. ఈ సంవత్సరంలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటును ప్రవేశపెట్టినపుడు, కొన్ని విషయాలు ఆనాడు ప్రస్తావించడం జరిగింది. ఆనాడు రూలింగ్ పార్టీ తనకున్న బలంతో వారికి అనుకూలమైన కొన్ని ప్రతిపాదనలను ఆమోదించడం కూడా జరిగింది. అందులో ప్రధానంగా బస్సు చార్జీలు పెంచడంద్వారా, 30 కోట్ల రూపాయలు రావాలని తామే కోరిన విధంగా, విద్యుచ్ఛక్తి ద్వారా తామే కోరిన విధంగా 160 కోట్ల రూపాయిలు తీసుకోడానికి, ఎంట్రెన్స్ టాక్స్ ద్వారా 32 కోట్ల రూపాయలు, అలాగే సేల్స్ టాక్స్ ద్వారా కొన్ని కోట్ల రూపాయలు అదనంగా పొందడానికి అసెంబ్లీ అనుమతి పొందడం, తీసుకోవడం ఇవన్నీ చూస్తే ఈ మూడు మాసాలలో మీరు ఏ మాత్రం రాబట్టుకొన్నారు ? అయినా 262 కోట్లు లోటు కనిపించడం జరుగుతున్నది. ఇది నిందించడం కాదు. ఒకప్పుడు మిత్రపక్షంగా వున్న సి. పి. ఐ. ఎడబాటు అయినంత మాత్రాన మా సలహాలను అన్యధా భావించకుండా, సదుద్దేశముతో స్వీకరిస్తే, ఏ సమస్యలయినా పరిష్కరించుకోడానికి సాధ్యమవుతుంది. కనుక నేను చెప్పిన విషయాలను చేదుగా స్వీకరించవద్దని కోరుతున్నాను. ఈ సలహాలు ఆదాయాన్ని పెంచుకోడానికి, రిసోర్సెస్‌ని క్రియేట్ చేసుకోడానికి వుపకరిస్తాయి. ఇపుడు తమరు కొన్ని చెప్పారు. ఇందులో లోటు అని చెప్పారు. ఈ

లోటుకు కారణం, కేంద్ర ప్రభుత్వము యివ్వగలిగినంత సహాయం యివ్వడం లేదు. అందువల్ల వనరులు సరిపోవడంలేదని ప్రభుత్వము చెబుతున్నది. కేంద్రప్రభుత్వము యివ్వడం లేదన్నమాట 'మోకాళ్ళకు, బోడిగుండ్లకు ముడిపెట్టినట్లు' కనబడుతున్నది. వున్నదాన్ని సద్వినియోగం చేసుకోకుండా, లేనిదానికి అర్రులుచాచి, చీటికి మాటికి, చిలిపి మాటలుగా మాట్లాడడం యథార్థము కాదు. వనరులంటే రాబట్టడానికి ప్రయత్నించాలి. వాటిని మన రాష్ట్ర అవసరాలకు ఖర్చు చేస్తూ, అలాగే దేశానికి ఉపయోగపడి, ప్రజానీకానికి ఉపయోగపడినప్పుడే అది ఉపయుక్తంగా వుంటుంది. అది ప్రభుత్వము చేసుకోవడంలేదు. ఉదాహరణకు—వెంకటపతిగారు చెప్పినట్లుగా, భూసంస్కరణల విషయంలో చెప్పారు. మన రాష్ట్రము వ్యవసాయిక రాష్ట్రము. నిజంగా భూసంస్కరణల విషయంలో బోలెడంత భూమి ప్రభుత్వము దగ్గర మిగిలి వుంది. అది భూస్వాముల దగ్గర దాచబడి వుంది. దానిని తీయడానికి ఆ పీవియస్ 12-55 p. m.
గవర్నమెంటు కొంచెం తాత్సారం చేసి వెళ్ళిపోయి 4 సంవత్సరాలు అయిపోయింది. అదే గవర్నమెంటుని ఇప్పుడు నిందించినా ప్రయోజనం లేదు. ఇప్పుడు ఉన్నటువంటి గవర్నమెంటునే అనాలి. ఇప్పుడు వెంకటపతిగారు చెప్పినది కూడా ఇదేనని నా అభిప్రాయము. సుప్రీము కోర్టు తీర్పుని అనుసరించి అయినా దీనిని దళిత వర్గాలకు భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలి. వారికి లాభం చేకూరుస్తాము అని మీరు చెబుతూ ఉన్నారు. ఒక లీగల్ అవకాశం వచ్చింది. భూస్వామ్య వర్గాలతో మీరు శతృత్వం వహించవలసిన అవసరంలేదు. చట్టానికి ఒక సవరణ తీసుకువస్తే పది లక్షల ఎకరాల భూమిని మీరు పంపకం చేయవచ్చు. పి. వి. నరసింహారావుగారు మిగిలించిపోయిన శేషం ఉన్నది. దానిని పంచడానికి మీరు చట్టాన్ని సవరించి అమలు చేసినట్లయితే పది లక్షల భూమి మీకు వస్తుంది. ఈ మధ్య రెవెన్యూ మంత్రిగారు ఖమ్మంలో బైఫోర్స్ విషయంలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ఒక ఊరేగింపు చేశారు. ఆ ఊరేగింపు సందర్భంగా ఒక బహిరంగ సభ జరిగింది ఆ సభలో మాట్లాడుతూ 80 వేల ఎకరాల భూమిని ఖమ్మం జిల్లాలో పేదలకు పంచనున్నాము అని వారు శలవిచ్చారు. ఆ మాటలు కోటలు దాట పోవడంలేదు. మీ కాళ్లు గడపలు దాటడంలేదు. సుప్రీము కోర్టు తీర్పుని అనుసరించి మీరు చట్టానికి సవరణ తెచ్చి ఆ భూమిని పంచడానికి ఉపక్రమించనంత వరకు అవి గాలి మాటలు అని చెప్పి తెలియజేస్తున్నాను. ఏ చట్ట ప్రకారం మీరు భూములు పంచుతారు? ఎక్కడ ఉన్నాయి భూములు? గువ్వ కూర్చోడానికి భూమి లేదు. ప్రజానీకం పెరిగిపోతున్నది. స్మశానాలు, వాగులు అన్నిటిని ప్రజలు ఆక్రమించుకుంటున్నారు. ఈ వేళ మీరు పంచేది ఏమి ఉన్నదో నాకు తెలియదు. సాగుకి అలవిగాని భూమి రాళ్ళు రప్పలు ఉన్నది ఏమైనా ఉన్నదేమో? లేకపోతే అడవులు నరికి పంచుతారేమో?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—రెవిన్యూ మినిష్టరుగారు చెప్పింది ఎక్సెస్ లాండు అని,

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— నేను దాదాపు 4, 5 సార్లు నుంచి ఇక్కడ ఈ అసెంబ్లీలో ఉంటున్నాను. తెలిసే చెబుతున్నాను. ఎక్కడ ఉంది భూమి? ఎక్కడా లేదు. ఈ పది లక్షల ఎకరాల భూమిని మీరు సుప్రీమ్‌కోర్టు తీర్మానాన్ని అనుసరించి సవరణ తెచ్చి మీరు చేయవలసిందే తప్ప మీరు ప్రొద్దు అస్తమానూ అనేటటువంటి తెలుగు మాగాణి సమారాధనం ఉత్తి బూటకం. ఇక వ్యవసాయ కార్మికుల విషయంలో చాల సంక్షేమ కార్యక్రమాలు చెప్పారు. అసలు మీరు గృహనిర్మాణం కోసం తీసుకున్న భూమి ఏ జిల్లాలో ఎంత తీసుకున్నారో ఇటీవల కాలంలో ఆ డేటా మీరు మా ముందు ఉంచండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మీరు అడిగేది లాండు ఎస్సైన్‌మెంటు గురించా? లాండు ఎక్విజిషనా ?

1-00 p. m. శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— ఏదైనా కూడా. ఆ డేటా ఇవ్వక పోవడంవల్ల ఎంత మంది నిర్భాగ్యులు తల దాచుకోడానికి ఇల్లు లేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రవ్యాపితంగా ఈ జిల్లాలో ఈ డివిజనులో మేము ఈ రకముగా తీసుకున్నాము. ఇన్ని రోజులలో ఇది జరిగింది అనే మాట చెబితే మిమ్మల్ని ఆహ్వానించి మీకు ఒక కాంప్లిమెంటు ఇవ్వడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఇకపోతే శాంతి భద్రతల విషయం మనవి చేస్తాను మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు చాల చాల మాటలు చెప్పారు. నిన్న లేదు, మొన్న ఎన్నికలు జరిగాయి. సహకార సంఘాల ఎన్నికలు. ప్రభుత్వం ఏమి చేసింది. నాకు అన్ని తెలుసు. మీకు అన్ని తెలుసు. ఇది నగ్నసత్యము. మీకు అనుకూలముగా లేని పోలీసు ఉన్నతోద్యోగులను ట్రాన్సఫర్ చేసుకుని గ్రూపుండు ప్రిపేర్ చేసుకుని అధికారులను లోబరుచుకుని పాలక వర్గానికి వంత పాడే వారిని వేసుకున్నారు. వరంగల్ జిల్లాలో ఒక పోలీసు ఉన్నతోద్యోగి అంటే వరంగల్ రేంజి డి. ఐ. జి. జనకరాజ్ ఆయన పేరు; నాలుగు జిల్లాలకు పోలీసు సిబ్బందిని కోఆర్డినేట్ చేసుకోగలిగిన వాడు, ఆయన ఇంటిపైన దాడి చేస్తే కోటి రూపాయల ఆస్తులు బయటకి వచ్చాయి. ఒక జిల్లాలో ఒక డైరెక్టరు ఇంటి మీద దాడి చేస్తే కోట్ల రూపాయలు బయటకి వచ్చాయి. ఏదో వారిని సస్పెండు చేయవచ్చు. ఏదో చేయవచ్చు. దానివల్ల మిగిలినది ఏమీ లేదు ప్రభుత్వానికి. అతను సంపాదించినటువంటి డబ్బు ఏ యే ప్రజలది ఎట్లా సంపాదించాడు ఆ డబ్బు ఎవరెవరిదో వారికి ఇప్పించినప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుంది. ఆయనను సస్పెండు చేసినంత మాత్రాన దేశం తలక్రిందులు అయిపోవడంలేదు. నాలుగు జిల్లాలలో శాంతిభద్రతలు కాపాడవలసి పోలీసు అధికారి యొక్క నైతిక విలువ ఏమిటి? ఇటువంటివారు ఏ విధంగా కాపాడతాడు? ఆ డబ్బు టెరరిస్టులద్వారా సంపాదించాడా? సంఘవిద్రోహుల నుంచి ఈ డబ్బును రాబట్టుకున్నాడా ? ఇటువంటి ప్రభుత్వాన్ని తిడితే యిక్కడ అధికారపార్టీ సభ్యులకు కోపం వస్తుంది. డాక్టర్ రాజశేఖర రెడ్డిగారు బ్లంట్‌గా ఇక్కడ కంప్లయింట్ చేస్తే ఆయన మీద యిక్కడ సభ్యులు విరుచుకుపడ్డారు. ఆయన స్పీచ్‌ని వినకుండా చేసారు.

ఈ ప్రభుత్వం ఏదైనా మంచి చేస్తే అది మంచిపని చేసిందని చెబుతాము. కాని యీ ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో వైఫల్యం చెందింది ఆ విషయం యీ $4\frac{1}{2}$ సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనా కాలం వ్యక్తం చేసింది. ఏ గ్రామంలో అయినా యీ ప్రభుత్వ పనులకు సరే అంటే ఫరవాలేదు. కాని యీ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఉండే వారిమీద 302 సెక్షన్సుతో కేసులు పెట్టి అందులో 100 మందిని యింకించే అధికారం వీరికి ఎవరు యిచ్చారు, అమాయక ప్రజానీకాన్ని పోలీసులకు ఎనిమీరాన్‌గా చేసే విధంగా పోలీసు రాజ్యాంగాన్ని తయారుచేస్తే ఎట్లాగు చెయాలి? ఇపుడు సభ్యులు వెంకటపతిగారు టీచర్స్ విషయంలో ప్రభుత్వం యిచ్చిన డైరెక్షన్స్ విషయంలో చెప్పారు. మంచి డైరెక్షన్స్ అయితే యీ ప్రభుత్వం యివ్వవచ్చును కాని ఆ డైరెక్షన్స్ వల్ల ఏ విధమైన నష్టం వస్తున్నది అనేది చూడాలి ఆ డైరెక్షన్ వల్ల యీ ప్రభుత్వం బ్లేమ్ అవుతున్నదా? లేకపోతే యాంటీగా బ్లేమ్ అవుతున్నదా అనేది చూడాలి. మన ముఖ్యమంత్రిగారు రైతుబాంధవులుగా పెద్దగా చెప్పుకొంటున్నారు. సంతోషమే. అందుకు మేము తప్పు పట్టలేము. కాని యీ మూడు మాసాలలో యీ రాష్ట్రంలో పన్నులు 200 కోట్ల రూపాయల నుంచి 300 కోట్ల రూపాయలవరకూ వేయడం జరిగింది. ఇపుడు ఎక్సయిజ్ పన్ను వేసారు. సిసలైన మంచి సారా పెద్ద, చిన్న బాటిల్స్‌లో పెట్టి అందిస్తామన్నారు. దానివల్ల 500 కోట్ల రూపాయలు రాష్ట్ర ఆదాయం పెరిగిందంటున్నారు. ఇపుడు రైతు బాంధవులమని చెప్పుకుంటున్న ఎన్. టి రామారావుగారు యింతవరకు రెండు గ్రామాలనుంచి 5 గ్రామాలుగా కలిపి ఉండిన దానిని సింగిల్ విండో సిస్టమ్ పేరుతో 30 గ్రామాలుగా కలిపారు. దానివల్ల సొసైటీలకు లాభం ఉంటుందని ఆశించాము. ఈ గ్రామాలలోని సొసైటీ గ్రూపింగ్ వల్ల పంపుసెట్లు యింజన్లు, పంటలకు విత్తనాలు రైతులు సులభంగా తెచ్చుకోవచ్చని ఆశించాము. కాని యీ రీ గ్రూపింగ్ వల్ల యీ సొసైటీలలోని సభ్యత్వము అమాంతం ఒక కోటి మందికి పెరిగిపోయింది. ఈ భోగస్ మెంబర్‌షిప్‌ను నివారించాలని చూసారా? ఈ కోఆపరేటివ్ బ్యాంకులకు ఎన్నికలు జరిగాయి. అందులో పోలీసులు యీ ప్రభుత్వానికి వత్తాసు యిచ్చారు. ఈ వోటర్ల జాబితాలో మెంబర్‌షిప్ ఎన్‌రోల్‌మెంటుకు గడువు దాటిపోయినా, కలక్టరును, డి. సి. ఓను అధికారులుగా పెట్టి బోగస్ ఎన్‌రోల్‌మెంటు ఆఫ్ మెంబర్‌షిప్ చేయడం జరిగింది. అందువల్ల 4,000 లకు పైగా ఉండే యీ సింగిల్ విండో క్రింద ఉండే బ్యాంకులవల్ల ప్రయోజనం యీ ప్రభుత్వం ఆశించిన దానికి 60 శాతం మాత్రమే నెరవేరుతుంది, మిగతా 40 శాతం దెబ్బతిన్నారు. అటువంటి యీ సింగిల్‌విండో సిస్టమ్ కొరకు యీ పేద రైతులుచేత 50 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టించడం జరిగింది. మండల్, ప్రజాపరిషత్, జిల్లాపరిషత్ ఎన్నికలు జరిగినపుడు యీ రైతులు చాలా డబ్బు ఖర్చుపెట్టారు. ఆ విధంగా మట్టిలో కలిసి సంపాదించుకున్న రైతుల డబ్బును యీ సింగిల్ విండో పేరుతో ఖర్చుపెట్టించారు. ఇపుడు మరల యీ బస్సు చార్జీలు, సరకుల ఎంట్రీ టాక్సు

వంటివి ప్రజలపైన యీ ప్రభుత్వం చేయడం జరిగింది. దానికి తోడు యీ సొసైటీల మెంబర్‌షిప్ 14 రూపాయలతో కోటి మంది సభ్యుల డబ్బును ఏదో విధంగా యీ ప్రభుత్వం ఖర్చు పెట్టుకోవచ్చు అనేవిధంగా యివి చేసినట్లు అర్థం అవుతున్నది. అందువల్ల రైతులు యీ సింగిల్ విండో సిస్టం కొరకు 50 కోట్ల రూపాయలను, వంట్లో ఉన్న శక్తిని ఎన్నికలలో పోగొట్టుకున్నట్లు కనిపిస్తున్నది. తరువాత యీ పక్కా గృహ నిర్మాణాల విషయంలో గతములో ప్రభుత్వము వారు ఏమిచేసారు. యిపుడు యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి చేసారు అనే వాదనలు వదిలేయండి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గృహ నిర్మాణాల విషయంలో సలహాల కొరకు జిల్లాలలో ఎం.ఎల్.ఏ లు.
ఎం.పి. లతో కలిపి కమిటీలను వేసారు. జిల్లా కలక్టరు దానికి కార్యదర్శిగా
1-15 p.m. వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం యీ గృహాలను 6 వేల రూపాయలతోనా, 8 వేల రూపాయలతోనా లేక 10 వేల రూపాయలతో కట్టాలా అనేది ఆలోచన చేస్తున్నారు. ఇప్పుడు జిల్లాకు ఒక ఏజెంట్ అవిర్భావం చెందారు, మండలాధ్యక్షులు జిల్లాపరిషత్ చైర్మన్‌లు వచ్చారిప్పుడు, వీరు వచ్చాక ప్రభుత్వానికి ఒక కొత్త థాట్ వచ్చింది. ఇప్పుడు ఏమంటున్నారంటే మీరు ఇచ్చే ప్రతిపాదనలు ఇస్తూవుండండి, మేము చేసేది చేస్తూ ఉంటాము. ఎవరికి ఇళ్లు ఇవ్వాలో వాళ్లకు ఇస్తాం అంటున్నారు. నేను తమ ద్వారా ఒక నిర్దిష్టమైన ప్రతిపాదన చేయదలచు కొన్నాను. దానికి ప్రభుత్వం ఆచరించాలి. అదిచేస్తే డెమొక్రెటిక్‌గానూ, సమిష్టి అవగాహనతోనూ చేసిన కార్యక్రమం అవుతుంది. ఈనాడు ఎక్కడ చూసినా జనం ఇళ్ల కోసం పరితపిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలు అయినా ఇళ్ల సమస్య పరిష్కారం కాలేదు. ఎవడి బుద్ధికి వచ్చేవాడు చేసే కార్యక్రమానికి స్వస్తి చెప్పండి, కాంగ్రెసువారు కూడా అదేచేసారు. ఒక యాక్షన్ ప్లాన్ పెట్టి ఈ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం నిర్వహించండి. అట్లా కాకుండా వచ్చి చాక్కొలవాళ్ళు మీనుంచి క్రింది వాళ్ల దాకా ఎక్కడపడితే అక్కడ పక్కా గృహ నిర్మాణాల కార్యక్రమాలు చేపడతామని చెపుతూ, ఇలా చేయదలచుకొంటే చేయండి. ఇతరులకు పట్టిన దుర్గతే మీకు వస్తుంది. జిల్లాకు 10, 20 మంది వున్న శాసన సభ్యులను ఓవర్‌లుక్ చేసి మీ ఇష్టం వచ్చిన పద్ధతులలో చేస్తే, కలెక్టర్లు రూలింగ్ పార్టీ కనుసన్నలలో వుండి వ్యవహరించే ప్రమాదం ఉంది కాబట్టి ఈ ప్రమాదాన్ని నివారించాలంటే యాక్షన్ ప్లాన్ తయారుచేయడం అవసరమని మనవిచేస్తున్నాను. ఈ నాలుగు విషయాలను మీముందు పెడుతున్నాను. ఇక ఈ లోటును మీరు మరింత పెంచుతారని నా భావనం లోటు మీ ప్రసంగంలో చెప్పినంతవరకే లిమిట్ అవుతుందని, ఇంకా విస్తరించదనీ నేను అనుకోవడం లేదు; మా పార్టీ కూడా అనుకోవడం లేదు. మీరు మరింత రాజకీయ సంక్షోభంలో, ఆర్థిక సంక్షోభంలో కూడా పడిపోయి చివరికి దీనిని దివా కోరుగా తయారుచేసే పద్ధతికి దారితీస్తున్నారు. దాని నుంచి బయట పడాలంటే ఒకటే ఒక్క పని చేయాలి, అదేమిటంటే ప్రజలపై పన్నుల భారం వేయకుండా అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంనుంచి రావలసిన

డబ్బు రాబట్టుకోండి. మీరు కూడా వామపక్షమని ఫోజు కొడుతున్నారు కాబట్టి మీతో చేతులు కలపడానికి, గొంతు కలపడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాం. మీరు చలనంలేని జడ పదార్థంలా ఉండే కేంద్రంనుంచి రావలసిన డబ్బును తీసుకురాలేరు. ఇంతవరకు కుంభకర్ణుడి నిద్రలో వున్నారు, ఇప్పుడు మేలు కొనవలసి వుంది. దేశ సమగ్రతను కాపాడడానికి, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడవేయడానికి మనందరం కలిసికట్టుగా ఒకే మాటలో, ఒకే బాటలో ప్రయాణం చేసి కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసిన డబ్బును రాబట్టు కొందాం. అవి ఎవడి తాత సొమ్ము కాదు, ప్రజల సొమ్ము. దానిని రాబట్టి ప్రజల అవసరాలకు ఖర్చుపెట్టడానికి మనం ప్రయత్నంచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :—అధ్యక్షా, 1987-88 వ సంవత్సరానికి ఆర్థిక శాఖామాత్యులు బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ కేంద్ర ప్రభుత్వం సహాయం చేయలేదని చెప్పారు, కాని కేంద్ర ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తోందని చెప్పనందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ప్రప్రథమంగా మంత్రిగారు మంచినీటి సరఫరా విషయంతో తన ఉపన్యాసాన్ని ప్రారంభించి గ్రామాలతో మంచినీటి సమస్య పరిష్కారానికి తగిన శ్రద్ధ చూపుతున్నామని చెప్పారు తప్పించి ఈవేళ జిల్లాలలో చూస్తే కేంద్ర ప్రభుత్వం సమస్యాత్మక గ్రాంటు, ఏ.ఆర్.డబ్ల్యు.ఎస్.కు ఇచ్చే గ్రాంట్లు తప్పించి, ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న హరిజనులు, గిరిజనుల స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ తప్పించి వేరే విధంగా గ్రాంట్లు ఇవ్వడంలేదు. గత మూడు నెలలో ఒక్కొక్క నియోజక వర్గంలో 10, 15 బావులకు మించి త్రవ్వించలేదు. బలహీనవర్గాలవారికి అనేక విధాలుగా సహాయం చేస్తున్నాము, వాటికోసం 128 కోట్ల రూపాయలు కేటాయించమని చెప్పారు. 128 కోట్ల రూపాయలు అంటే చాలా తక్కువే అని చెప్పవలసివుంటుంది. అట్లాగే జంటనగరాలకు మంచినీటి సరఫరాకోసం ప్రపంచ బ్యాంకు సహాయం కోరామని చెప్పారు తప్పించి ఫలానా జలాశయం ద్వారా, ఫలానా సోర్స్ద్వారా నీటిని సరఫరాచేస్తామనీ, శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరిస్తామనీ ఈ సభకు హామీ ఇవ్వకపోవడం చూస్తే జంటనగరాల వాసులమీద ప్రభుత్వానికి దురభిప్రాయం ఉందని పేర్కొనవలసి వస్తుంది. ఇక కో-ఆపరేటివ్ ఎలక్షన్స్‌ను సింగిల్ విండో పద్ధతిపై ప్రశాంతంగా, చక్కగా నిర్వహించామని చెప్పారు. కాని ఇందాకా పెద్దలు రజబ్ ఆలీగారు చెప్పినట్టు ప్రభుత్వం ఈ సహకార సంస్థలు ఏ మనీలెండర్స్ బారినుంచి తప్పించాలని ప్రభుత్వం ఆశించిందో ఆ మనీ లెండర్స్, కమర్షియల్ రాజకీయవేత్తలూ కోట్లాది రూపాయల డబ్బు గుమ్మరించి, అవసరమైన చోట్ల హత్యలు చేయించి సహకార సంఘాల పాలకవర్గాలను ఆక్రమించుకొన్నారు. గత సంవత్సరం కృష్ణా, గోదావరి జిల్లాలలో వచ్చిన తుఫానువల్ల నష్టానికి గురి అయిన 500

పై చిలుకు మండలాలో 1986 వరకు బకాయిలు పడ్డ రైతాంగానికి రాయితీలు ప్రకటించిన ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలు ముగియడంతో అన్ని సహకార బ్యాంకులను కైవసం చేసుకొన్నాక రాయితీలను ఎత్తివేయడం చాలా దురదృష్టకరమని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా, రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు 4½ సంవత్సరాల తర్వాత ప్రాధాన్య రంగాలకు అవకాశం కల్పించే అటువంటి విజ్ఞత కలిగింది. సేద్యపు నీటి రంగానికి హెచ్చు మొత్తం కేటాయించవలసింది. చిన్న నీటి వనరులకు ప్రభుత్వం నిధులు కేటాయించడంలో సరైన పంథాను అవలంభించలేదని చెప్పాలి. రాష్ట్రంలో కేవలం నదీ జలాల ద్వారా సాగయ్యే భూమి చాలా తక్కువ. చిన్న నీటి వనరులపై ఆధారపడిన భూమి హెచ్చుగా ఉంది. మీరు కేటాయించిన రు. 33 కోట్ల వల్ల జిల్లాకు కనీసం ఒక కోటి రూపాయలు రానటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి దీన్ని సరిదిద్దవలసిన అవసరం ఉంది. తెలుగుగంగ ద్వారా వచ్చే సంవత్సరానికి రైతులకు నీరు ఇస్తామని ఆర్థికమంత్రి చెప్పారు. ఇవాళ పేపరులో చూస్తే ఎగువ రాష్ట్రాలు చేస్తున్నటువంటి వివాదాలవల్ల మనం పెట్టేటటువంటి రు. 800 కోట్లుకూడా భవిష్యత్తులో వృధా ఖర్చుగా మిగులుతుంది అని నిపుణులు చెప్పుతున్నప్పటికి కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా ఉంది. ఇది ఆర్థిక పరిస్థితిపై మనకున్నటువంటి స్కార్స్ రిసోర్సెస్‌ను జాగ్రత్తగా వాడుకోవడంలో ప్రభుత్వం సరైన విజ్ఞత చూపడం లేదు. అలాగే, తూర్పుగోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాలు, విశాఖపట్నం మెట్టప్రాంతాలకు కృష్ణానది జలాల లభ్యతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. పోలవరం ప్రాజెక్టు గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. వంశధారకు రు. 58 కోట్లు కేటాయించారు కాని ఆ డబ్బును వినియోగించడానికి ఇంకా సర్కిల్ ఆఫీసును, లాండు ఎక్విజిషన్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం లేదని తెలియచేయవలసి ఉంటుంది. విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించి మిగులు రాష్ట్రంగా పేరొందబడేటటువంటి ఆంధ్రప్రదేశ్ నిన్నటి వరకు, ఇవాల్టి వరకు విద్యుచ్ఛక్తి కోత విధించడం జరిగింది. ఈ రోజు ఉదయం విద్యుత్ కోతను ఎత్తివేస్తున్నామని చెప్పారు. కాని విద్యుత్ రంగంలో ప్రజలు మోయలేని భారంగా ఈ రేటు పెంచారు. ఇది చాలా దారుణమైన విషయం. సామాన్యుడికి విద్యుచ్ఛక్తి అందుబాటులో లేనప్పుడు ఏ విధంగా కూడా అభినందించలేని విషయం. గ్రామీణ విద్యుద్దీకరణ రంగానికి కేటాయించిన మొత్తం కూడా చాలా స్వల్పంగా ఉంది. అందుకు ఎక్కువ నిధులు కేటాయించవలసి ఉంటుంది. 7వ పంచవర్ష ప్రణాళికాంతానికి రాష్ట్రంలో ఉన్న మొత్తం గ్రామాలు విద్యుద్దీకరణ అయ్యే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. సౌరశక్తి గురించి రు. 55 లక్షలు కేటాయించారని చెప్పారు. నా నియోజకవర్గంలో సౌరశక్తి పని తీరు చూసినప్పుడు ఒక రెండు, మూడు గిరిజన గ్రామాలలో లైట్లు పెట్టారు. అక్కడున్నటువంటి గిరిజన గ్రామాలలో సౌరశక్తి పని చేయకపోయినా, వాటి గురించి పట్టించుకునే నాథుడు లేడని మనవి చేస్తున్నాను. ఉదా:-శ్రీకాకుళం

జిల్లాలో మోలి మండలంలోని రెండు, మూడు గ్రామాలున్నాయి. ప్రభుత్వానికి నిమ్న జాతి ప్రజల విషయంలో రిక్వైయిర్డు అవగాహన ఇంకా రాలేదని చెప్పాలి. ఎందుకంటే, రు. 56 కోట్లు పరిశ్రమలకు కేటాయించారు. అవి జిల్లాకు 3 కోట్లు కూడా రాదు. ఈ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో పరిశ్రమలు చాలా తక్కువగా ఉన్నాయి. రు. 5 కోట్ల పెట్టుబడితో కేవలం 5 పరిశ్రమలు, 5 వేల మంది ఉద్యోగులతో 5 పరిశ్రమలు ఉన్నాయి. అటువంటి బ్యాకువార్డు ఏరియాస్‌లో మీరు 56 కోట్లు పెడితే 3, 4, కోట్లు కంటే ఎక్కువ రాదు. ఇండస్ట్రియలైజేషన్ కానంత కాలం, కేవలం ఎగ్రికల్చరు మీద ఆధారపడినంత కాలం మన రాష్ట్రం అభివృద్ధి కాదు. కాబట్టి ఇండస్ట్రియల్ సెక్టారు మీద తగినంత కేటాయింపులు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో స్టాటిస్టిక్స్ తీసుకుంటే ఇండస్ట్రియల్‌లో అది చాలా బ్యాక్‌వార్డుగా ఉంది. దాన్ని ఇండస్ట్రియల్ మ్యాప్‌కు తీసుకురావడానికి మెగ్నిషియా, ఆయుధ కర్మాగారాలు లాంటి పరిశ్రమలను చేపట్టవలసిన అవసరం ఉంది. దానికి రాష్ట్ర ప్రభుత్వపరంగా కృషి జరుపవలసినది మురళీధర రావుగారి కమీషన్‌లో వెనుకబడిన తరగతుల వారి కోసం ఇండస్ట్రీస్‌కు ప్రతి సంవత్సరం రు. 250 కోట్లు కేటాయించాలని చెప్పినప్పటికీ కూడా యీ బడ్జెట్‌లో కనీసం అటువంటి మాట ఒకటి కూడా కనిపించలేదు. ఈ ప్రభుత్వం కేవలం వెనుకబడినతరగతుల సంక్షేమం పట్ల మొసలి కన్నీరు కారుస్తుందని చెప్పక తప్పదు సాంఘిక సంక్షేమం తీసుకుంటే-కమ్యూనిటీ వెల్స్ విపరీతంగా పెంచామని చెప్పారు. కాని వాటివల్ల ఎవరు బాగుపడ్డారు? నిజంగా హరిజనులు బాగుపడలేదు. గిరిజనులు బాగుపడలేదు. ఎవాల్యుయేట్ చేసినప్పుడు, నాకు నేను చూశాను, 60 సెంట్ల పొలాలలో 2 నూతులు త్రవ్వుతున్నారు. 60 సెంట్ల భూమి విలువ ఒక పాతిక వేలు కూడా ఉండదు. అయితే, ఆ నూతుల విలువ రు. 40 వేలు ఉన్నాయి. ఈ రకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కమ్యూనిటీ వెల్స్‌కు ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ప్రాపర్ ఎవాల్యుయేషన్ జరగలేదని భావిస్తున్నాను. ఈ సందర్భంగా ఒక హౌసు కమిటీని కూడా వేశారు, రిపోర్టు ఇచ్చారో లేదో మొత్తం మీద కమ్యూనిటీ వెల్స్ మీద మనం ఖర్చు చేసినా తగిన ప్రతిఫలం రాలేదు. సరైన ఎవాల్యుయేషన్ జరగలేదని నేను మనవిచేస్తున్నాను. పెన్షన్ల విషయంలో బ్రహ్మాండమైనటువంటి ప్రోపగాండాతో ప్రారంభించారు. వృద్ధి పెన్షన్లు, వితంతువు పెన్షన్లు, వ్యవసాయ కూలీల పెన్షన్లు ప్రారంభించారు. అందులో అర్హత కలిగినవారు ఎంత మందికి ఇచ్చారు? అది ఎంత మందికి సరిపోతుంది? అలాంటి అవగాహన లేకుండా ఎప్పుడో మూడు సంవత్సరాల క్రితం రు. 30 చొప్పున కొన్ని గ్రామాలలో కొంతమందికి ఇచ్చారు. చాలా మంది ఉన్నారు. గత సంవత్సరం ఒక ఎం. ఆర్. వో. ను అడిగితే, కేవలం మండలానికి 7 మాత్రమే మంజూరు చేస్తున్నామని చెప్పారు. 7, మండలానికి మంజూరు చేస్తే కనీసం గ్రామానికి ఒకటి అయినా వచ్చే పరిస్థితి లేదు. ఇది

కేవలం పబ్లిసిటీ కొరకు చేసిన ప్రక్రియ. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గాని, నిమ్న జాతుల సంక్షేమానికి గాని దోహదం చేయదు. రాష్ట్ర వ్యాప్తంగా స్టాటిస్టిక్స్ తీసుకుని అవసరమైన కేటాయింపులు చేయాలని నేను కోరుతున్నాను. అలాగే వెనుకబడినతరగతుల హాస్టల్స్ విషయంలో—శ్రీకాకుళం జిల్లాను ఉదాహరణగా తీసుకోవచ్చు. అక్కడ 25 వేల మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులు చదువుతుంటే కేవలం ఐదు మంది విద్యార్థులకు మాత్రమే నివాస సౌకర్యం ఉంది. 20 వేల మంది విద్యార్థులకు ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో అర్థంకావడం లేదు. కాబట్టి, శ్రీకాకుళం జిల్లాలో ప్రతి మండలానికి కనీసం ఒక వెనుకబడిన తరగతుల హాస్టల్ ఈ సంవత్సరం మంజూరు చేస్తూ, తగిన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించాలని మనవిచేస్తున్నాను. స్త్రీ సంక్షేమానికి కేటాయింపు చాలా స్వల్పంగా ఉంది. సగభాగం స్త్రీలు ఉన్నారు, కుటుంబానికి సప్లిమెంటు చేయడానికి ఎన్నిలక్షల వృత్తులు ఏమైనా చేపట్టడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అవసరం. పౌల్ట్రీ, మిల్చ్ ఎనిమల్ గాని, ఇతర విధాలైనా కుటీర పరిశ్రమలు స్థాపించవలసిన ఆవశ్యకత ఉంది. దానికి ఏదో నామమాత్రంగాఎక్కడో 'డ్వాక్రా' స్కీమ్ ఏదో చేసినంతమాత్రాన సరిపోదు. సైంటిఫిక్‌గా గ్రామాల్లో ఉన్న స్త్రీలకు తగినంత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. దానిగురించి సరైన బడ్జెట్ కేటాయింపు జరగలేదు. అంతేకాకుండా, గ్రామాలలో ఉన్న స్త్రీలు పొలాలలో వెళ్ళి పని చేసుకుంటున్నప్పుడు వారి పిల్లలను ఆదుకునే
1-30 p.m. వారు ఉండరు. కాబట్టి వారికి 'క్రెష్' ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇది గ్రామీణ ప్రాంతాలకు, వారి పిల్లలకు వ్యాపిచేయాలని నేను మనవిచేస్తున్నాను. దానికి కూడా చాలా స్వల్పంగా కేటాయింపు చేశారు. నిజానికి, కేవలం స్త్రీలకు జిల్లాపరిషత్తులలో, మునిసిపాలిటీలలో రిజర్వేషన్ చేసినంతమాత్రాన సరిపోదు. వారి పట్ల వారి సంక్షేమం పట్ల శ్రద్ధ చూపవలసిన ఆవశ్యకత ఉంది. దానికి కూడా బడ్జెట్‌లో సరైన కేటాయింపు చేయాలని కోరుతున్నాను. ఎంతో ప్రచారంతో ప్రారంభించినటువంటి మండల ప్రజాపరిషత్తులు, ప్రజాపరిషత్తులలో ఇంతవరకూ గ్రాంట్స్ రిలీజ్ చేయలేదు. వారికి కేవలం 11 వేల రూపాయలు ఇచ్చి కుర్చీలు కొనుక్కోమన్నారు. ఇంతవరకు ఆ పనిచేయడంలేదు. ఒకే ఒక పని చేశారు ఏమిటంటే—ఒక సమితి అధ్యక్షుని హయాంలో మూడు మండలాలు పరిపాలించగలిగితే ఈ ప్రభుత్వం వెయ్యి రూపాయలతో ఒక సమితి అధ్యక్షుడు చేసిన పనిని మూడు మండలాల అధ్యక్షుల చేత చేయిస్తున్నారు. ఆ ప్రగతి నాకు కనిపించింది తప్ప, ఏవిధంగాను ఈ మండలాలు గ్రామీణాభివృద్ధికి దోహదంచేయవు. ఈ రాష్ట్రంలో కనీసం 600, 700 మండలాలలో పక్కా భవనాలు లేవు. అందుకు వాటికి కనీసం రు. 125 కోట్లు అవసరం ఉంటే కేవలం 10 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది చాలా స్వల్పం. ఇది అనవసరమైన చర్యగా అన్ని ప్రతిపక్షాలు చెప్పుతున్నప్పటికీ కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఉన్నటువంటి పంచాయతి సమితులను ఉంచాలని చెప్పినప్పటికీ రద్దు చేసి అనవసరమైన ఖర్చు

చేసి మీరు ప్రారంభించారు. అయినప్పటికి కూడా భవన సౌకర్యం కల్పించుకోవడానికి రు. 125 కోట్లు అవసరమైతే రు. 10 కోట్లు కేటాయించారు. మీరు మండల ప్రజా పరిషత్తులకు భవనాలు సమకూర్చటానికి ఇంకా 10 సంవత్సరాలు పడుతుంది. దానికి కేటాయింపు పెంచవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా, అనవసరమైన ఖర్చుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మీరు ఉద్యోగస్థులతో ప్రత్యక్ష ఘర్షణకు దిగి, రిటైరుమెంటు వయస్సు తగ్గించడం, రివైజ్డు స్కేల్స్ పెంచడం విషయంలో కూడా అనవసరంగా పనిచేయకుండా వందలాది కోట్ల రూపాయలు ఇచ్చి ఆర్థిక పరిస్థితిపై మోయలేని భారంగా పెంచారు. అది నిజంగా చాలా దురదృష్టకరమైన విషయం. ఈ రకమైన పరిపాలన చేస్తున్నారు. ఆర్. టి. సి. రేట్లు పెంచడం, ఎక్సైజు, కమర్షియల్ టాక్సులు, ఎంట్రీ టాక్సులు పెంచడం జరిగింది. నిరుపయోగమైన ఖర్చు చేసినందువల్ల రాష్ట్ర ఖజానా దివాళా తీసేటటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇవాళ, 260 కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇది ప్రమాదమైనది కాని మంచిది కాదు. లోటు బడ్జెట్ వల్ల ఉత్పాదక శక్తి ఎదిగే అవకాశాలు ఉంటే తప్పకుండా సమర్థించవచ్చు. కానీ ఈ లోటు బడ్జెటు వలన ఉత్పాదక శక్తి పెరుగుతుందనే గ్యారంటీ లేదు. సంక్షేమ పథకాలను అమలు చేయడం 1-35 p. m.
వల్ల నిరుద్యోగ సమస్య తీరుతుందన్న అవకాశం కూడా కనిపించడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చే నాటికి, 4 సంవత్సరాల క్రితం 16 లక్షల మంది నిరుద్యోగులు వుండగా, ఇప్పుడు 28 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ఏమాత్రం దోహదం చేయనటువంటి ఈ లోటు బడ్జెటు సమర్థనీయం కాదు. కేవలం యిది తిరోగమన బడ్జెట్ మాత్రమే అని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

## Announcement:

re : Time for Receipt of Cut Motions to Demands of the Budget for the year 1987-88.

Mr. Speaker:- I am to announce that Cut Motions to Demands of the Budget for the year 1987-88 will be received upto 5.00 p. m. on 17th July, 1987.

The House now stands adjourned till 8.30 a. m. on 16th July, 1987.

(The House then adjourned at 1-37 p. m. till 8-30 a. m. on Thursday the 16th July, 1987.) 1-37 p. m.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Fifth Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 16th July, 1987.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Bridge on Budameru

31—

*7098-Q.-Sarvesri G. Sambasiva Rao (Denduluru) and B. Sanjeeva Rao (Gajwel):—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that estimates are prepared for the bridge across Budameru river connecting Krishna and West Godavari Districts near Koniki and Kudaravalli villages; and

(b) if so, the estimated cost of the same and the time by which it is likely to be taken up for execution?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ) కె. జానారెడ్డి:-

(ఎ) ఇంకా పూర్తి కాలేదు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు

(శ్రీ) జి. సాంబశివరావు :—అధ్యక్షా, వంతెన నిర్మాణానికి లొకేషన్ ఫిక్స్
చేయడానికి 10 సంవత్సరాలు కాలయాపన అయింది. గత సంవత్సరం చీఫ్ 8-30 a. m.
ఇంజనీర్ గారు పర్సనల్‌గా విజిట్ చేసి లొకేషన్ ఫిక్స్ చేసారు. మంత్రిగారిని
అడిగితే 1987-88 ప్లాన్‌లో ఇంక్లూడ్ చేస్తామన్నారు. అలాంటప్పుడు ఎస్టిమేట్స్
తయారయినా ఇంకా అవలేదు అంటున్నారు. ఎస్టిమేట్స్ తయారయ్యాయని
నాకు తెలిసింది. కాబట్టి ఇప్పటికైనా సత్వరం వంతెనను నిర్మించడానికి చర్య
తీసుకొంటారా ?

---

*An asterisk before the name indicates confirmation by the Member

శ్రీ కె. జానారెడ్డి :—ప్రిలిమినరీ సర్వే అయింది, డిటేల్డ్ సర్వే పూర్తి కాలేదు. బడ్జెట్‌లో ఇది చేర్చబడింది. ఈ విషయం పి.పి.ఏ. కమిటీకెళ్ళి, తరువాత ప్రభుత్వ బడ్జెట్‌ను అనుసరించి అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్‌ను ఇవ్వవలసి వుంటుంది. అందుకు చర్యలు తీసుకొనే ఆలోచనలో ఉన్నాం.

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి (గుడివాడ) :—ఇది రెండు జిల్లాలకు సంబంధించింది. వరదలు వచ్చినప్పుడు ప్రజలు దారీ తెన్నూ లేకుండా నానా అవస్థలు పడుతున్నారు. అలాంటప్పుడు దీనిని ఎప్పటికి చేస్తారో కూడా మంత్రిగారు చెప్పడంలేదు. దీనిని ఎప్పటికి పూర్తి చేయగలుగుతారు ? అసలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా లేదా ?

శ్రీ కె. జానారెడ్డి :—ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. డిటేల్డు ఎస్టిమేట్స్ ప్రభుత్వానికి వచ్చాక దానిని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరాపల్లి) :—ఇది రెండు జిల్లాలకు అనుసంధానమైనది ఇంకా పరిశీలనలో ఉందని మంత్రిగారు చెపుతున్నారు. పరిశీలన ఎప్పటిలోగా పూర్తి అవుతుంది, ఏ సంవత్సరంలోగా ఈ పని చేపడతారు ?

శ్రీ కె. జానారెడ్డి :—ఎస్టిమేట్స్ వచ్చాక ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు మంజూరు విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ జిల్లా యొక్క విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశీలించబడుతుంది.

మిస్టర్ స్పీకర్ :—ఎంత కాలం పడుతుంది? సంవత్సరమా, రెండు సంవత్సరాలా, పది సంవత్సరాలా చెప్పాలి కదా?

The Members are anxious about this because it is concerned with two districts. When the roads are in bad condition, you must say within how much time you are going to complete the works.

శ్రీ కె. జానారెడ్డి:—ఈ సంవత్సరం బడ్జెట్ మొత్తాన్ని జిల్లా జిల్లాకు పంపిణీ చేసేటప్పుడు ఈ జిల్లాలో అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది.

Mr. Speaker:—The question No. 32 is postponed at the request of the Minister.

Lift Irrigation Scheme at Kompalli on Lower Maner Dam.

33—

*7270 – U – Q.—Sarvasri Ch. Rajeshwara Rao (Sirciall), Md. Rajabali (Shajathanagar), D. China Mallaiah (Indurti), G. Mallesh (Asifabad) and U. Ramachandraraju (Vijayawada–West) :—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) wheather any survey has been conducted for the Lift Irrigation Schemes at Kompalli and at Lower Maner Dam to lift water from Kakatiya Canal in Karimnagar District ; and

(b) if so, when the execution of the Scheme is likely to be taken up ?

పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :—

(ఎ) అవునండీ.

(బి) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసపూర్) :—దీని ఎస్టిమేట్ ఎంత అయింది? ఈ బడ్జెట్‌లో ఇంక్లూడ్ చేసారా ? ఈ పథకాన్ని ప్రారంభించడానికి ఎప్పుడు చర్యలు తీసుకొంటారు ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—దీనిని రెండు విభాగాలుగా చేయడం జరిగింది. నిజాం సాగర్ కెనాల్ 102 కిలోమీటరు వద్ద కొంపల్లి అనే గ్రామం దగ్గర లిఫ్ట్ పెట్టి నీరు ఇవ్వాలనే పథకాన్ని స్టేజ్—1 క్రింద దాదాపు 28 కోట్ల రూపాయలతో తయారుచేయడం జరిగింది ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పరిశీలన జరిగిన పిదప మిగతా నిర్ణయాలు తీసుకోబడతాయి.

శ్రీ డి. చినమల్లయ్య :—మంత్రిగారు పరిశీలనలో ఉందని చెపుతున్నారు. ఇది ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులూ, అధికారులు కూడా అంగీకరించిన విషయం. మెట్టప్రాంతాలయిన దాదాపు 10 మండలాలలోని ప్రజలు కరువుతో సతమతమవుతున్నారు. కాబట్టి ఈ పథకాన్ని త్వరగా పూర్తిచేసి ఆ ప్రాంతం వారిని కాపాడే ఆలోచన ఉందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—దర్యాప్తులన్నీ పూర్తి అయ్యాయి. శ్రీరాం సాగర్ స్టేజ్-1 క్రింద దాదాపు 10 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని వరల్డు బ్యాంక్ అసిస్టెన్స్ కూడా మనం తీసుకోవడం జరిగింది. కొంపల్లి వద్ద లిఫ్ట్ ఏర్పాటుచేయడమనేది మధ్యలో వచ్చింది కాబట్టి వరల్డు బ్యాంకువారితో ఇంట రాక్టు అయి, వారి తరఫున ఏ విధమైన అభ్యంతరాలు లేకుండా వుండడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. సంప్రదింపులు అయినవెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ డి. చినమల్లయ్య :—మేము కాలువద్వారా వచ్చే నీరు ఎల్లప్పుడూ కోరడం లేదు, మేము కోరేది వరద నీరు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు దాదాపు 23, 24 రోజులు వరదలు వస్తాయి. ఆ సందర్భంలో లిఫ్ట్ పెట్టి మెట్ట ప్రాంతాలలోని చెరువులు, కుంటలూ నింపుకొని కనీసం ఒక పంట పండించుకోవడానికి, త్రాగడానికి నీరు కావాలని కోరుతున్నాము. అందువల్ల తొందరగా పర్మిషన్ తెప్పించండి, పర్మిషన్ లేకుండా కూడా ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి తొందరగా పరిశీలనచేసి నీరు అందించే ఏర్పాటుచేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఫ్లడ్ ఫ్లో కెనాల్ అని ఇంకొక పథకం కూడా దీనిలో ఉంది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఫ్లడ్‌ఫ్లో కెనాల్ వస్తే లిఫ్ట్ ఇరిగేషన్ చాలావరకు కవర్ అవుతుంది. కాబట్టి ఈ

రెండూ సమన్వయం చేసి వీలైనంత త్వరలో మెట్ట ప్రాంతాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఈ విషయం తప్పక పరిగణనలోకి తీసుకొంటాము.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్):—10 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవలసిన అవసరం ఉందని మంత్రిగారు చెప్పారు. ఈ 10 లక్షల ఎకరాలలో ఎన్ని ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతారు? మొత్తం 10 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వలేకపోతే అందుకు కారణం ఏమిటి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:—దీనికి తరువాతి ప్రశ్నలో సమాధానం వస్తుంది.

Sri Bashiruddin Babu Khan (Bodhan):—Sir, there appears to be already short supply of water in Sriramsagar Project. Whether the availability of water has been considered in sanctioning of that Lift Irrigation Scheme at Kompalli? What is the water rate worked out?

Mr. Speaker:—it is different Question.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— ఇది పరిశీలనలో ఉంది అని అన్నారు.
8-40 a.m. వరల్డు బ్యాంకుతో సంప్రదింపులు చేస్తున్నారా? లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నారా? ఇది చాలా ముఖ్యమైన పథకము కాబట్టి దీనికి ఎక్కువ ప్రాముఖ్యత చూపించి వెంటనే ప్రారంభించేందుకు పూనుకుంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— గౌరవ సభ్యులు దీనిని గురించి మాట్లాడుతున్నారో తెలియదు ఈ లిఫ్టు ఇరిగేషను ద్వారా రెండు యూనిట్సుగా చేశాము ఒక యూనిట్ లో 8వేల ఎకరాలకు తరువాత లోయర్ మానేరు డామ్ క్రింద 4 వేల ఎకరాలకు. మొదటి యూనిట్ కి దాదాపు 23 కోట్లు అవుతుంది. అని అంచనాలు వేయడం జరిగింది. దిగువ మానేరు క్రింద దాదాపు పన్నెండు కోట్ల రూపాయలు లిఫ్టుకి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇది ఇంతకుముందే మనవి చేశాను. స్టేజి వన్ క్రింద మనం వరల్డు బ్యాంకు ఎసిస్టెన్సు నిజాంసాగర్ ప్రాజెక్టు తీసుకుంటున్నాము కాబట్టి ఈ మెయిన్ కెనాల్ నుంచి ఈ లిఫ్టు ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి ఆ వరల్డు బ్యాంకు వారికి ఆ ఎగ్రిమెంట్సులో ఏ విధమైన ఆటంకము చెప్పకుండా వారితో ఇంటర్ యాక్టు చేసి ఆ వరల్డు బ్యాంకు వారు అబ్జెక్టు చేయనట్లయితే వెంటనే ఈ పథకాలు టేకప్ చేయడానికి ప్రభుత్వానికి ఏ విధమైన ఆటంకాలు లేవు అని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):— ఫ్లడ్ ఫ్లో కెనాల్ అనే దానికి కూడా ఎత్తిపోతల పథకం ఉంది కదా అసలు దీనిని కేంద్రం క్లియరెన్సుకి పంపారా? అసలు సర్వే చేయబడ్డదా? దీని క్రింద ఏయే ప్రాంతంలో ఎంత పారుతుంది, దాని క్రింద ఏయే ప్రాంతంలో ఎంత పారుతుంది అనే అంచనా వేశారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, ఫ్లడ్‌కో కెనాల్ క్రింద వారు అడిగారు. ఏప్రిల్ 87లో ఫీజిబిలిటీ రిపోర్టు సి. డబ్ల్యు. సి కి పంపించడం జరిగింది. దీని ఎప్రోక్సిమేట్ కాస్టు 635 కోట్ల రూపాయలు అవుతుంది. ఆ ఫ్లడ్‌కో కెనాల్ ఒకవేళ అది వస్తే ఇప్పుడు మనం ప్రపోజల్ చేస్తున్నటువంటి కోంపల్లి లిఫ్టు ఇరిగేషన్ గాని దిగువ మానేరు క్రింద లిఫ్టు ఇరిగేషన్ క్రింద గాని చాల వరకు ఆయకట్టు కవర్ అవుతుంది. అందుకోసమే ప్రస్తుతం ఈ ఎకరా కాస్టు 30 కోట్ల రూపాయలు అవుతుంది అది. అది కాకుండా మెంటెనెన్సు చార్జెస్ క వెయ్యిరూపాయలు ప్రతి నెల అవుతూ ఉంది కాబట్టి ఇవిఅన్నీ బాగా క్రిటికల్‌గా పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— అధ్యక్షా, సుమారు 8 నెలలు సంవత్సరం క్రితం ముఖ్యమంత్రిగారి దగ్గరికి కరీంనగర్ జిల్లా వారు అంతా ఇది రిప్రిజెంటేషన్ ద్వారా తీసుకుపోయినప్పుడు తొందరగా పరిశీలన అనలేదు తొందరగా పూర్తిచేయుడు అవుతుంది అన్నారు. టైమ్ బవుండుగా పెట్టి ఇప్పటికి అయిపోతుంది ఫలానా తారీకుకి పరిశీలన అవుతుంది అని లేదు. ఇప్పటికి పరిశీలనలో ఉంటే ఇది ఎప్పటికి పూర్తవుతుంది? ఇది దిగువ మానేరు కాలువకి నీరు ఇచ్చేది ప్రశ్న. దీనికి ఇంత పెద్ద కాంతను అది అని ఇబ్బంది పెడితే బాగుండదు. పరిశీలన ఎప్పుడు మొదలు పెట్టారో చెబితే మాకు తృప్తిగా ఉంటుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— పరిశీలన, దర్యాప్తు అంతా పూర్తి అయింది. ఒకటే విషయం ఇప్పుడు ఆలోచనలో ఉన్నది. అది ఏమిటంటే వరల్డు బ్యాంకు వారితో సంప్రదింపులు జరిపి వీటికి ఎటువంటి అబ్జక్షన్సు లేకపోతే—ఇటువంటి లిఫ్టు ఇరిగేషన్‌కి మెయిన్ కేనాలులో ఇంకా చాల చోట్ల డిమాండ్సు ఉన్నాయి కాబట్టి మరి దీని వివిధమైన ఇబ్బంది లేకుండా రాబోయే స్టేజ్ వన్ క్రింద పది లక్షల ఎకరాలకు ఆయకట్టు డెవలప్‌మెంటు ఏమీ ఇబ్బందిలేకుండా వున్నట్లయితే వెంటనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి అని తెలియజేస్తున్నాను.

## Expenditure on Sriramsagar Project

34—

*7241-Q.- Sri C. Ananda Rao (Karimnagar):—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) the amount provided for execution of various works of Sriramsagar Project in the financial year 1986-87 ;

(b) whether the said funds are spent on the works for which they are provided and if not the reasons thereof ; and

(c) whether it is also a fact that the funds provided to Sriramsagar Project are diverted for other works and if so, the reasons therefor?

(శ్రీ) కె.ఇ. కృష్ణమూర్తి పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి:— (ఎ) రూ. 49.00 కోట్లు.

(బి) 1986-87లో రూ. 3677.50 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. వేలం పత్రాలకు ప్రపంచ బ్యాంకు ఆమోదించక పోవడం మూలంగా మిగిలిన మొత్తాన్ని ఖర్చు చేయడానికి వీలుపడ లేదు.

(సి) భూసేకరణ కేసులకు చెల్లింపు చేయడానికిగాను రూ. 20 లక్షల మొత్తాన్ని నిజాంసాగరు ప్రాజెక్టుకు మళ్లించడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):—అధ్యక్షా, మంత్రిగారు 1986-87 లో కేటాయించిన మొత్తము రూ. 49 కోట్లు అన్నారు. జాటా షూ కంపెనీ వాళ్ళు పెట్టినట్లు 49 కోట్లు పెట్టారు 50 కోట్లు కాకుండా అసలు వారి లెక్క ప్రకారం ఈ శ్రీరామసాగర్ ప్రాజెక్టు క్రింద ఇంకా పది లక్షల ఎకరాల మొత్తం సాగు చేయవలసి ఉంది. ఆ సాగుతో ఇప్పటివరకు ఇరిగేషన్ ఎంత అయింది ? నాకు తెలిసినంతమటుకు వారి లెక్కల ప్రకారమే ఇంకా 2 1/2 లక్షల ఎకరాలకు స్టేజి వన్ వరకు ఇవ్వవలసి ఉంది; వరంగల్లు, వర్ధన్నపేట వరకు వీరు కేటాయించినటువంటి డబ్బు ఈ 49 కోట్లు ప్రకారం 5 లక్షల ఎకరాలకు పది సంవత్సరాలు ఇంకా పట్టే అవకాశం ఉంది; ఈ లెక్కన చూస్తే త్వరిత గతిని దీనిని మొత్తం డబ్బు కేటాయించి ఒకేసారి తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా ? ఇది పెద్ద ప్రాజెక్టు కాబట్టి. రెండవది మీరు దీనికి ఫండ్సు ఎలోకేట్ చేయకుండా 5 లక్షల ఎకరాలకు ఇరిగేషనుకి ఇవ్వవలసిన వాటరు ఇవ్వకుండా ఎందుకు చేస్తున్నారు అంటే దీనివెనుక కుట్రలు ఉన్నాయని మనవిచేస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా స్పెషల్‌గా జి.ఓ.లు ఇష్యూ చేసి ఇక్కడ కాలువలు కాలేదు కాబట్టి ఈ వాటర్ డైవర్టు చేసి ధవళేశ్వరం పంపుతున్నారు. జి.ఓ.లు ఉన్నాయి. ఈ విధంగా బ్యాక్ వర్డు ఏరియాని నిర్లక్ష్యం చేస్తూ ధవళేశ్వరమునకు డైవర్టు చేసే పద్ధతికి ఇకనైనా స్వస్తి చెప్పి ఎక్కువ మొత్తాన్ని కేటాయించి తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగకుండా చేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్షా, స్టేజి వన్ క్రింద ఆయకట్టు ప్రపోజ్డు 10.25 లక్షల ఎకరాలు. ఇప్పటివరకు డెవలప్ అయినది 6 25 లక్షల ఎకరాలు. మిగతా డెవలప్ చేయవలసినటువంటి ఏరియాకి వరల్డు బ్యాంకు ఎసిస్టెన్సు తీసుకుని సాధ్యమైనంత త్వరలో మిగతా ఆయకట్టుకి ఇవ్వాలి అనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది. కాని వరల్డు బ్యాంకు ఎగ్రిమెంటు జరిగిన తరువాత ఈ వరల్డు బ్యాంకు వారు కొన్ని షరతులు విధించడం జరిగింది. ఆ షరతులలో రిహాబిలిటేషను లేక డిస్‌ప్లేసుడు పెర్సన్సుకి లాండుకి లాండు అంటే వారి లాండు పోయినట్లయితే వారికి లాండే ఇవ్వాలని పెట్టారు. అది చాల ఎక్కువగా ఉన్నట్టు ఉంది. దీనిని గురించి సంప్రదింపులు జరుపుతున్నాము. కాని దీనివల్ల మాకు పనులకు ఏమీ ఆటంకము రాదు. కాని రెండవ క్లాజులో కంట్రాక్టర్సుకి ఒకవేళ పొరబాటుగాని 15, 30 రోజులు ఆలస్యముగాని జరిగితే నోటీసు ప్రభుత్వానికి ఇచ్చి దానిని చేస్తున్నటువంటి కంట్రాక్టు వదులుకుని

కాంపెన్‌సేషన్ కూడా క్లెయిమ్ చేసే అట్లాంటివానికి అన్ని రకాల వసతులు కంట్రాక్టర్లకి వరల్డు బ్యాంకు వారు కలుగజేయడం జరిగింది. దీనిని మేము ఒక సంవత్సరము పాటు సంప్రదింపులు జరిపి వీటికై సంబంధించి వాటిని ఒప్పుకోకూడదు అనే ఉద్దేశంతో మేమంతా స్టేటు వాళ్ళము కొన్ని షరతులు ఒప్పుకోని స్టేటు గవర్నమెంటు ముందుకు వెళ్ళినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దయచేసి మీరు వారి కండిషన్సుకి ఒప్పుకోవద్దు సంప్రదింపులు మేము జరుపుతాము వరల్డు బ్యాంకుతో అని ఇండియా గవర్నమెంటు వారు ఈ రోజు సంప్రదింపులు జరుపుతున్నారు. అందుకోసమే ఈ ప్యాకేజి డీల్సు ఏవైతే ఉన్నాయో అంటే బ్యాంకు వర్క్సు అయిన శ్రీరామసాగర్ ప్రాజెక్టులో దీనికి గాను ఒక 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేకపోయినాము. లాస్టు ఇయర్ దీనికి 3.3 కోట్లు మాత్రమే ఖర్చు చేయవలసి వచ్చింది. ఆ ఆటంకాన్ని యీ సంవత్సరం అధిగమించి నాన్ బ్యాంకు క్రింద 25 కోట్ల 8-50 a. m.
రూపాయలతో యీ వర్క్సు చేయాలని చూస్తున్నాము. అంతేకాకుండా వరల్డ్ బ్యాంకు వర్క్సు కూడా విత్‌డ్రా చేసి యీ వర్క్సును టేకప్ చేయాలని ప్రభుత్వం తీర్మానించింది ఆ ప్రకారంగా ఇంజనీర్స్‌కు ఇనస్ట్రక్షన్స్ కూడా యివ్వడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :—వరల్డ్ బ్యాంకువారు పెట్టే అవమానకరమైన అసాధ్యమైన షరతులకు ప్రభుత్వం ఒప్పుకోకపోవడం సంతోషమే. కాని భూమి సేకరణకు కేటాయించిన 20 లక్షల రూపాయలను నిజాంసాగర్ ప్రాజెక్టుకు తరలించామని మంత్రిగారు అన్నారు. ఈ శ్రీరాం సాగర్ క్రింద భూ సేకరణకు సగం మంది రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. రైతులు డబ్బు కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అటువంటి పరిస్థితులలో నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఆ డబ్బు తరలించడంలో ఔచిత్యం ఏమిటి? తరువాత ప్రపంచ బ్యాంకువారు అప్పులు యివ్వడం అనే కార్యక్రమం ఉన్నమాట నిజమే. కాని సెకెండు స్టేజి పనులను ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి అభ్యంతరం ఏమిటి? దీనికి వరల్డు బ్యాంకు ఏమి అడ్డం వచ్చింది. ఆ పనులు అర్థాంతరంగా ఆపివేసిన మాట నిజమా? అంతేకాకుండా కొన్ని డివిజన్సును శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి తరలించిన మాట వాస్తవమా? వరల్డు బ్యాంకువారు డబ్బు యివ్వకపోతే నాన్ బ్యాంకు అసిస్టెన్సుతో పనులు చేస్తామన్నారు. అది బాగానే ఉంది. అందుకొరకు ప్రొవిజన్ ఏమైనా యీ బడ్జటులో ఎలోకేట్ చేసారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—కేవలం 20 లక్షల రూపాయలు మాత్రమే నిజాం ప్రాజెక్టుకు తరలించడం జరిగింది. ఇపుడు సభ్యులు లాండు ఎక్విజిషన్ గురించి అడిగారు. ఇప్పటికే లాండు ఎక్విజిషన్‌కు 86 కోట్ల రూపాయలు యిచ్చాము. ఇంకా 45 కోట్ల రూపాయలు యివ్వాలి. కేవలం 20 లక్షల రూపాయలు వేరొక ప్రాజెక్టుకు తరలించడం అనేది అపరాధం ఏమీ కాదు. ఇక సెకెండు స్టేజి కంప్లీట్ విషయంలో దానికొరకు ఇన్‌వెస్టిగేషన్ కంప్లీట్ అయినది. ఇపుడు తరలించిన ఒక డివిజన్ విషయంలో కూడా తెలంగాణాలోని ప్రాజెక్టులకు ఇంపార్టెన్సు యివ్వాలని ఆ విధంగా తరలించడం జరిగింది. ఎప్పుడు,

ఎక్కడ అవసరమైతే అక్కడ ఆ డివిజన్‌ను ఉపయోగించుకుంటాము. తరువాత యీ శ్రీరామపాదసాగర్‌కు లాండ్ ఎక్విజిషన్ డబ్బు కొరకు దాదాపు 40 కోట్ల రూపాయలు యీ బడ్జటులో కేటాయించడం జరిగింది. పైనంతవరకూ 20 కోట్ల రూపాయల వర్క్సను వరల్డు బ్యాంకువారినుంచి విత్‌డ్రాచేసి, నాన్ బ్యాంకు వర్క్సు క్రింద తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇపుడు యీ శ్రీరామపాదసాగర్ ప్రాజెక్టు క్రింద 10 లక్షల 25 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని లక్ష్యం పెట్టుకుంటే కేవలం 6 లక్షల 25 వేల ఎకరాలను మాత్రమే సాగులోకి తీసుకురావడం జరిగింది. దానికి కారణం అక్కడ భూమి డెవలప్ కాకపోవడం వల్లనా ? ఫీడర్ చానల్స్ తీసుకురాకపోవడం వల్లనా ? ఈ పనులకు వరల్డు బ్యాంకు ఎయిడ్‌కు సంబంధం ఏమిటి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇపుడు అక్కడ కంప్లీట్‌గా డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్ డెవలప్ చేయాలి. దానికొరకు వరల్డు బ్యాంకు అసిస్టెన్సు కోరుతున్నాము.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి (అదిలాబాద్) :— గత సంవత్సరం శ్రీరామసాగర్ ప్రాజెక్టు పనులకు ఏమైనా ఎలకేషన్ చేసారా ? ఎలాకేషన్ చేస్తే అందులోనుంచి ఎంత ఖర్చు చేసారు ? గత సంవత్సరం ప్రాజెక్టు క్రింద ఎంత ఆయకట్టు తీసుకోవడం జరిగింది? ఈ సంవత్సరం పనులకు యీ బడ్జటులో ఏమైనా ఎలోకేషన్ చేసారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— ఆన్ గోయింగ్ ఫీడర్ వర్క్సు కొరకు యీ సంవత్సరం 1 1/2 కోట్ల రూపాయలు ఎలోకేట్ చేయడం జరిగింది. కొత్త పనులకు ప్రొపోజల్సు పంపమని ఇంజనీర్సుకు చెప్పడం జరిగింది, పైనంతవరకూ కొత్త వర్క్సు టేకప్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— అధ్యక్షా, మంత్రిగారు శ్రీరామసాగర్ నుంచి ఒక డివిజన్‌ను జూరాల ప్రాజెక్టుకు తరలించామని అన్నారు. మాకు తెలిసినంతవరకూ అక్కడ కొత్త డివిజన్ ఏమీ లేదు. అక్కడ స్టాఫ్ మీద అతి తక్కువగా ఖర్చు పెట్టారు. రెండవది యీ శ్రీరామసాగర్ ప్రాజెక్టు పనులకు 49 కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో 36.77 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. 20 లక్షల రూపాయలు నిజామసాగర్ ప్రాజెక్టు పనులకు తరలించామన్నారు. మిగతా డబ్బు ఎక్కడికి పంపారు? ఈ వెనుకబడిన ప్రాంతాలలో తెలంగాణాలో ఖర్చు పెట్టవలసి ఉండగా తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— జూరాల ప్రాజెక్టుకు ఒక డివిజన్‌ను తరలించిన మాట వాస్తవం. కాని ఆ డివిజన్‌వారు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. ఇంతకు ముందు వరల్డ్ బ్యాంకువారి కండిషన్సు యిబ్బందులవల్ల 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకపోయాము. ఆ డబ్బును ఎక్కడికి తరలించలేదు. ఇది ప్రభుత్వానికి సరండర్ చేశాము. శ్రీశైలం రైట్ కెనాల్ క్రింద

ఈ విధంగా సఫర్ అవుతోంది. అందువల్లనే నాన్ బ్యాంకు వర్క్స్ క్రింద తీసుకోవడానికి యీ సంవత్సరం సంకల్పించాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణాను అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వానికి ఉండి ఇందులో అడ్డంకులన్నీ తొలగించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే యీ వర్క్సను బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేసి నాన్ బ్యాంకుల వర్క్స క్రింద తీసుకుంటామని మనవిచేస్తున్నాను

శ్రీ ఎం. బాగారెడ్డి :—తెలంగాణా ప్రాంతంలోని యీ శ్రీరాంసాగర్ ప్రాజెక్టువల్ల కరీంనగర్, వరంగల్ జిల్లాలకేనే కాకుండా నల్గొండ జిలాకు కూడా లాభం చేకూరుతుంది. దాని కొరకు లక్షలాది ప్రజలు ఎదురు చూస్తున్నారు. అటువంటి పరిస్థితులలో 12 కోట్ల రూపాయలు సరండర్ చేశామని మంత్రిగారు చెప్పారు. సరెండర్ ఎందుకు చేసారు? ఆ డబ్బు ఎందుకు ఖర్చు పెట్టలేని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులలో సీల్ ఆఫ్ అవుతోందని పేపర్లలో వచ్చింది. అటువంటి పరిస్థితులలో హార్దర్దుకు దవా జిందా తిలస్మాత్ అన్నట్లు ఈ వరల్డు బ్యాంకు డబ్బుకోసం చూస్తే లాభం లేదు. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడమే కాని వాటిని పూర్తి చేయడంలేదు. ఇప్పుడు శ్రీరామ్‌సాగర్ రెండవ దశకు ఎన్ని కోట్లు ఖర్చు పెడతారు? ఎన్ని సంవత్సరాలకు యీ ప్రాజెక్టు మొదటి, రెండవ దశలు పూర్తి చేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- మొదటి దశలో ఆ నాడు 284 కి.మీ. వరకూ మెయిన్ కెనాల్‌ను కంప్లీట్ చేశాము. ఇక కేవలం డిస్ట్రిబ్యూషన్ వర్క్స మిగిలి ఉన్నాయి. డబ్బు సరండర్ చేయడం అనేది వరల్డు బ్యాంకు కండిషన్స్ వల్ల యిబ్బందులు వచ్చాయి. ఈ సంవత్సరం ఆ యిబ్బందులను అధిగమించడం జరుగుతుంది. తరువాత సిల్టేజ్ విషయంలో సభ్యులు అడిగారు ఈ విషయంలో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఎక్స్‌పర్ట్సు కమిటీని వేయడానికి పర్మిషన్ యిచ్చాము. సెప్టెంబరు నెలలో వరదలు తగ్గిన తరువాత దానికి సంబంధించిన కార్యక్రమాలను తీసుకుంటాము

శ్రీ ఎం. బాగారెడ్డి:—ఇపుడు యీ ప్రాజెక్టుల క్రింద సిల్ట్ ఎంతమేరకు అయినది అనేది అంచనా ఏమైన మంత్రిగారి వద్ద ఉన్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— ఆ అంచనాలు నావద్దలేవు. కావాలంటే సభ్యులకు తరువాత అందజేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— నేను ఒక విషయం మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. కాకతీయ కెనాల్ నీరును ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ఎక్స్‌టెండ్ చేస్తామన్నారు. ఆ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా? తెలంగాణా ప్రాంతంలో శ్రీరామసాగర్ చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. దాని

ఎడమ కాల్వ నిర్మాణం విషయంలో ప్రభుత్వ పరిశీలనలో ఉందా? ఉంటే దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— రివైజ్డు స్టేజి అనిచెప్పి, ఫస్టు స్టేజిలో ఇంతకు ముందున్న 250 కి. మీ. కాకుండగా, 284 కి.మీ. కలపడం, జరిగింది. ఈ 284 కి.మీ. నుండి 319 కి. మీ. వరకు రెండవ స్టేజి అనిచెప్పి, ఒక ప్రపోజల్ తోటి రు. 450 కోట్ల రూపాయలకు ఎస్టిమేట్ వేసి, సి.డబ్ల్యు.సి. కి పంపడం జరిగింది.

9.00 a. m. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకుతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కేటాయింపు చేస్తుందని స్పష్టంగా ఈ రోజు ప్రకటన చేయటానికి మంత్రిగారు సిద్ధంగా వున్నారా? వుంటే, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 'శివదినం' అనుకొంటాను. గత ఎన్నోసారులు చెప్పారు. ప్రపంచ బ్యాంకునకు దీన్ని ముడిపెట్టి, అభివృద్ధి కాకుండా చూస్తున్నది ప్రభుత్వము. 1983 ఆడిట్ రిపోర్టులో స్పష్టంగా వుంది. ఈ ప్రాజెక్టుక్రింద కావలసిన ఫీల్డు చానెల్స్ త్రవ్వకపోవడంవల్ల, ఈప్రాజెక్టులో నీరు వున్నా, దాదాపు 4 లక్షల ఎకరాలకు నీరు సప్లయి చేయలేని పరిస్థితి వుంది. కాబట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రిటర్న్స లేవు. డబ్బు వృధా అవుతుందని ప్రభుత్వము దగ్గరున్న రిపోర్టులో వున్న మాట వాస్తవమా కాదా? మూడవది, ఏమంటే, గత సంవత్సరములో కాడా పరిధిలోని రోడ్ల డెవలప్‌మెంటుకు గాను కోటి రూపాయలు మిగిలి వుంది, ఎం.ఎల్.ఎ.లు వారి వారి నియోజక వర్గాలకు సంబంధించి ప్రతిపాదనలను పంపుకోవచ్చని ఎం ఎల్ ఎ లకు ప్రభుత్వము ఉత్తరాలు వ్రాయడం జరిగింది. మేము ప్రతిపాదనలను పంపాము. కాని ఒక పని కూడా చేయలేదు. ఆ కోటి రూపాయలు ఎక్కడకు తరలించారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— బాగారెడ్డిగారు సిల్టెడప్ మొత్తం కెపాసిటి గురించి అడిగారు. మొత్తం కెపాసిటి 112 టి.ఎం.సి. లు 1986 వరకు సిల్ట్ 7 టి.ఎం.సి లు తరువాత సిల్టప్ అయింది. నిర్దుష్టంగా సభ్యులకు ఈ సభ ద్వారా ఒకటి తెలియజేస్తున్నాను. ఇంతవరకు చాలా ఓపికతో ప్రపంచ బ్యాంక్ అసిస్టెన్స వాడుకోవాలనే ఉద్దేశముతో ప్రభుత్వముంది కాబట్టి, వారు ఎన్ని కండిషన్స పెట్టినా ఒప్పుకోడానికి సిద్ధమయ్యాము. కానీ రాను రాను అలస్యమవుతున్నది. అక్కడ అపోహాలు బయల్దేరుతున్నాయి. కాబట్టి ప్రపంచ బ్యాంక్‌వర్క్స ఏవయితే వున్నాయో, అవన్ని దాదాపు 24 కోట్ల రూపాయల మేరకు నాన్ బ్యాంక్ క్రింద తీసుకొని మన ప్రభుత్వ సొమ్ముతో ఖర్చు పెట్టాలని ప్రభుత్వము నిర్ణయం తీసుకొన్నదని మనవి చేస్తున్నాను. రోడ్ల పనుల గురించి అడిగారు. ఈ కాడా డిపార్టుమెంటు కూడా నాకు గత సంవత్సరములోనే వచ్చింది. అప్పుడే వారికి ఉత్తరాలు వ్రాశాను. అనుకోకుండగా బడ్జెటులో మొదట ప్రొవిజన్ పెట్టలేదు. కొత్త రోడ్లకు ఖర్చు పెట్టాలని ఫయినాన్స సెక్రటరీతో మాట్లాడిన తరువాత 1 1/2 కోట్ల రూపాయల మేరకు రిలీజ్ చేయడమే కాకుండా, అదనంగా కొత్త పనులకు ప్రపోజల్ పంపమని

చెప్పాము. అది కూడా వాస్తవమే. దాని ఎస్టిమేట్స్ ప్రకారం మీకు డబ్బులు ఇస్తామని చెప్పాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— రోడ్ల డెవలప్ మెంటుకు గాను కోటి రూపాయలు ఖర్చు చేస్తామని గత సంవత్సరములోనే ప్రభుత్వము చెప్పింది. రోడ్ల సప్లిమెంటరి స్కీములకు గాని, రాష్ట్ర ప్రభుత్వము ఇతర ప్రాజెక్టులు గాని టేకప్ చేస్తే, కేంద్ర ప్రభుత్వము అంతా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తుందని చెప్పిన మాట వాస్తవమేనా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— ఒక పర్టికులర్ ఐటంకు మాత్రమే సెంట్రల్ గవర్నమెంటు ఇస్తుంది. అయితే రోడ్లకు లేదు. 50: 50 రేషియోలో అది కూడా సర్వే వర్క్సుకు మాత్రమే యివ్వడం వుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఆ బెనిఫిట్ పొందారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— పొందాము ఎస్. ఆర్. ఎస్. పి. క్రింద ఎపుడునూ బెనిఫిట్ను పొందాలనే వున్నాము.

శ్రీ వి. శ్రీరాములు :— శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, దానితోపాటు ఇచ్చంపల్లి ప్రాజెక్టు డివిజన్స్కు వరంగల్ నుండి స్టాఫును తరలించడం జరిగింది. ఇది సిక్స్ పాయింట్స్ ఫార్ములాకు విరుద్ధంగా తరలించారు. దాదాపు 600 మందికి రెండు డివిజన్స్కు వరగంల్ నుండి తరలించారు. ఒక వైపు ఇచ్చంపల్లి సర్వే పూర్తి కాలేదు. సర్వే డివిజన్ను ప్రారంభం చేసి, దాన్ని సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం తగునా ? నల్గొండ జిల్లా నుండి డివిజన్ను షిఫ్టు చేయడానికి ఆర్డరు వేస్తే, జానారెడ్డి గారు అడ్డు పడడంతో. వరంగల్ డివిజన్ నుండి సర్వే పూర్తి కాకుండానే సిబ్బందిని తరలించడం చేశారా లేదా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—సిక్స్ పాయింట్ ఫార్ములా అంటే తెలంగాణా జోన్కే వర్తిస్తుంది. వరంగల్లో వున్న ఆ ప్రాజెక్టు సర్వే కార్యక్రమం జరుగుతూ వుండగా ఇక్కడ అవసరాన్ని బట్టి వాడుకొంటున్నాము. సర్వే అడ్మినిస్ట్రేషన్ ఎక్సిజియన్స్ను బట్టి చేస్తున్నామే గాని, ఏ మాత్రం యింకో కోస్తా ప్రాంతానికి తరలించలేదు.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి (ఆర్మూరు) :— పోచంపాడు ప్రాజెక్టు ఫస్టు ఫేజ్లో 10 లక్షల ఎకరాలకు నీరు అందవలసి వుంది. అందులో 6 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందించారు. మిగతా 4 లక్షల ఎకరాలకు నీరు ఎపుడు వస్తుందో కారణాలు చెప్పలేదు. నాకు తెలిసినంతవరకు, లోకలైజేషన్ చేసిన ఏరియాలో టెయిలెండుకు నీరు లేదు. కెనాల్స్ రీమాడల్ చేయవలసి వుంది. డి. 17, 18, 19, 20 కెనాల్స్ క్రింద ఇప్పటి వరకు ఈ సంవత్సరములో టెయిలెండ్స్కు నీరు అందలేదు. అది వాస్తవమేనా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— 4 లక్షల ఎకరాలు ఇంకా డెవలప్ కావలసి వుంది. వారు చెప్పింది వాస్తవమే. అయితే వీలైనంత త్వరలో దాన్ని పూర్తి

చేయాలని సంకల్పించాము. అందువల్లనే ప్రపంచ బ్యాంకు అసిస్టెన్స్ తీసుకోవడం జరిగిందని చెప్పాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— కోపరేట్ చేయాలని చెప్పాను. తెలంగాణాకు సంబంధించింది కాబట్టి 20 ని.లు ఇచ్చాను. అవసరమైతే అర్ధగంట డిస్కషన్ అడగండి?

శ్రీ ఎం. బాగారెడ్డి :— మేము ఎగ్రీ అవుతున్నాము. అర్ధగంట డిస్కషన్ ఇవ్వండి?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— సమస్యయొక్క తీవ్రతను బట్టి అర్ధగంట డిస్కషన్ ఇవ్వండి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 20 ని. గడచిపోయింది కాబట్టి, ఇంకా 10 ని. ఇస్తే సరిపోతుంది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి(తుంగతుర్తి) :— అధ్యక్షా, మూసి ప్రాజెక్టు కట్టి చాలా సంవత్సరాలు అయింది. దానిలో నీరు లేదు. కట్టిన తరువాత, మూసీ ప్రాజెక్టు క్రింద ఇంతవరకు ఇరిగేషన్ అయిన పరిస్థితులులేవు. పోచంపాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి అయితే (2వ దశ) మూసీ ప్రాజెక్టుకు ఫీడ్ వేస్తుందని చాలా నమ్మకంలో ప్రజలున్నారు. దాన్ని ఫస్టు ఫేజ్ క్రింద తీసుకుని మూసీ ప్రాజెక్టు నీరు అందిస్తున్నారని చెప్పడం జరిగింది. మూసీ ప్రాజెక్టుకు నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఎప్పుడు ఇస్తారు? ఈ రెండవ దశ ఎప్పుడు పూర్తి చేస్తారు? మంత్రివర్యులు మీ ద్వారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, రెండవదశ రు. 450 కోటతో ఎస్టిమేట్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. వారు ఆమోదం తెలిపిన వెంటనే ఈ కార్యక్రమం మొదలుపెట్టి మూసి వరకు నీరు ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య :— అధ్యక్షా, గన్నారం, దిన్నె, మైలారం ఇతర గ్రామాలలో అనేక మంది నా నియోజకవర్గంలో రైతుల భూములు తీసుకుని వారికి ఈనాటి వరకు కూడా భూముల యొక్క డబ్బు పేమెంటు చేయలేదు. వారు భూములను పోగొట్టుకుని చాలా బాధపడాతున్నారు. ఇప్పుడైనా ఆ ప్రాంతంయొక్క రైతాంగం భూములయొక్క డబ్బు యివ్వండి? మంత్రి వర్యులు రైతాంగంయొక్క ఇబ్బందులు తొలగిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, ఇంతకు ముందు రు. 45 కోట్లు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద లాండు ఎక్విజిషన్ కొరకు ఇవ్వవలసి ఉంటుందని చెప్పాను. ఈ విలేజస్ సబ్‌మెర్జ్ అయ్యాయో, వారికి కాంపన్‌సెషన్ ఇవ్వడానికి, ప్రయారిటీస్ ఫిక్సు చేయడానికి ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం వారికి ప్రయారిటైజేషన్ ఇచ్చి పేమెంటు చేయబడుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) :— అధ్యక్షా, సి డబ్ల్యు సి నుంచి సెకండు ఫేజ్‌కు వ్యతిరేకత, ఫిజిబుల్ కాదని ప్రతిపాదన ఏమైనా వచ్చిందా? వస్తే ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అటువంటిది ఏమీ లేదు అధ్యక్షా.

శ్రీ డి. శ్రీపాదరావు :— అధ్యక్షా, కొన్ని లక్షల రూపాయలు డైవర్టు అయ్యాయని మంత్రిగారు చెప్పారు. కొన్ని వర్క్సు మీద పని చేసినట్లు చెప్పారు. ఈ వర్క్సు దీని మీద ఎంత ఖర్చు చేశారు అనేది జనరల్‌గా చెప్పారు. వర్క్సు మీద ఎంత స్పెండు చేశారని చెప్పితే మన దగ్గర నుంచి డైవర్టు అయిన ఎమౌంటు బయటపడుతుంది. ఎన్ని లక్షలు అనేది తెలుస్తుంది. దేర్ ఈజ్ ఎ రూమర్ ఇన్ కరీంనగర్ అల్సో దట్ ది ఫండ్స్ ప్రొవైడెడ్ ఫర్ ఏరియా డెవలప్ మెంటు అండ్ అయకట్టు డెవలప్ మెంటు (రోడ్స్) — ఇది చాలామటుకు ఎమౌంటు ఇక్కడ స్పెండ్ చేశారనేది దేనికి చేశారో వివరించాలి. మూడవది ఎప్పుడూ వరల్డు బ్యాంకు, వరల్డు బ్యాంకు అంటున్నారు కదా, మన దగ్గరినుంచి ఎవరైనా ఎం ఎల్ ఏను ఇది లోపాలు లేకుండా రిప్రెజెంటేటివ్‌ను పంపుతారా? మినిస్టరు గారు ఏమైనా స్వయంగా డిసిషన్ తీసుకుంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, బడ్జెట్‌లో ఎలోకేట్ చేసినటువంటి 49 కోట్ల ఎక్స్‌పెండిచరులో 785 లక్షలు ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కొరకు ఖర్చు చేయడం జరిగింది. లాండు ఎక్విజేషన్‌కు 567 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. తరువాత ఇందులోని ఇంకా 815 లక్షలు తరువాత ఇవ్వడం జరిగింది. నాన్ బ్యాంకు వర్క్సుకు 20 కోట్ల వరకు ఖర్చుచేయడం జరిగింది. కేవలం బ్యాంకు వర్క్సుకు ఎలాట్ చేసినటువంటి 12 కోట్ల రూపాయలు వరల్డు బ్యాంకు వారి యొక్క క్లాజెస్, కండిషన్స్‌వల్ల యూజ్ చేయలేనిది, అది మాత్రం నరెండరు చేశామని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :—అధ్యక్షా, శ్రీరామసాగర్ ప్రాజెక్టు, నాగార్జున సాగర్ లాగానే ఆయకట్టు స్థిరీకరణ జరిగిందా? లేక, దానికంటే భిన్నంగా ఏదైనా జరిగిందా? నాగార్జునసాగర్ ప్రాజెక్టులో చివరి భూములకు వట్టి చెరువు అక్కడి భూములకు ఐడి ఇవ్వడం జరిగింది, అదే విధంగా జరిగిందా? ఏదైనా అనుభవంలో మార్పు చేసి రైతులకు మేలు జరిగే విధంగా చేశారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—శ్రీరామసాగర్ ప్రాజక్టుకు కొన్ని సూచనలు వరల్డు బ్యాంకు చేయడం జరిగింది. దాంట్లో ముఖ్యంగా ఇరిగేషన్ (డ్రై) అమలు చేయాలని చాలావరకు వారు సూచించడం జరిగింది. మెజారిటీ ఆయకట్టులో వరల్డు బ్యాంకు సూచనలప్రకారం యీ రోజు క్రాప్ పాటర్న్ అమలు చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది. ఆ విధానాన్ని ఇక్కడ అనుసరించాలని ఆలోచిస్తున్నాము.

## Advisory Committees for the Welfare of Washermen and Barber Communities

35—

*7121-Q.–Sarvasri A. Dharma Rao (Duggirala) and V. Narasimha Rao(Kothuru):—Will the Minister for Backward Classes Welfare be pleased to state :

(a) whether it is a fact that Government have appointed Advisory Committee for suggesting Welfare measures to the Washermen and Barber Communities ;

(b) whether welfare boards are constituted at State and District levels exclusively for washermen ; and

(c) whether there is any proposal to constitute similar boards for barber Community also ?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎ. పి. రాజకుమార్):—(ఎ) అవునండి. అయితే అది ప్రస్తుతం పని చేయడం లేదు.

(బి) హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్యను 1982లో ఏర్పాటు చేయడం జరిగింది. 1984లో జిల్లాస్థాయి సంఘాలను కూడ ఏర్పాటు చేయడం జరిగింది.

(సి) లేదండి.

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, ప్రశ్నను నేను ఇంగ్లీషులో ఇచ్చాను. దాని ట్రాన్స్‌లేషన్‌లో చాకలి, మంగలి అని చేయడం జరిగింది. ఆ పదజాలానికి బదులుగా రజకులు, నాయిబ్రాహ్మణులు అని ట్రాన్స్‌లేట్ చేస్తే నాగరికంగా బాగుండేది.

మిస్టర్ స్పీకర్:—ఇంగ్లీషు పదజాలం గురించి మాట్లాడటారెందుకు?....

శ్రీ ఎ. ధర్మారావు:—ఇంగ్లీషులో వేరే పదము లేదండి....

మిస్టర్ స్పీకర్:—ఇంగ్లీషు పదజాలంలో కూడా మార్పు తీసుకురావాలి...

9-20 a. m. శ్రీ ఎ. ధర్మారావు:—రజకులు మరియు నాయిబ్రాహ్మణుల వెల్‌ఫేర్ మేజర్స్ కోసం ఎడ్వయిజరీ కమిటీని నియమించామని మంత్రిగారు చెప్పారు. ఆ కమిటీ పని చేయడంలేదని అన్నారు. కమిటీలను నియమించిన తరువాత అవి పనిచేయకపోతే ఆ కమిటీలు వుండడం ఎందుకు? కమిటీలు వేశామని ఆయా కులాల వారిని మభ్యపెట్టి మోసం చేయడానికా, లేక ఆ కమిటీలు పని చేసేలా చేస్తారా అని అడుగుతున్నాను. ఉభయులకు కలిపి (రజకులు మరియు నాయి బ్రాహ్మణులు) ఎడ్వయిజరీ కమిటీ వెల్‌ఫేర్ మేజర్స్‌ను సజెస్టు చేయడం కోసం వేసి, అందులో మరలా రజకులకు సంబంధించి వెల్‌ఫేర్ బోర్డును అపాయింట్

చేశారు. నాయి బ్రాహ్మణుల కోసం అలాంటి వెల్ ఫేర్ బోర్డును అపాయింట్ చేయకపోవడానికి కారణం ఏమిటి ? దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :— అధ్యక్షా, ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత అడ్వయిజరీ బోర్డు అవసరం లేదని అనడంవల్ల దాన్ని రికాన్‌స్టిట్యూట్ చేయలేదు. వాషర్ మెన్ ఫెడరేషన్‌ను పెట్టినప్పుడు, నాయి బ్రాహ్మణులకు పెట్టలేదని గౌరవసభ్యులు అడిగారు. ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత, బ్యాక్‌వర్డు క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో రజకులు, నాయి బ్రాహ్మణులకు కూడా కావలసిన అవసరాలను తీర్చడం కోసం నిర్ణయం తీసుకోవడం వల్ల వారియొక్క అవసరాలను తీర్చడం జరుగుతూ ఉంది.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, బ్యాక్‌వర్డుక్లాసెస్‌లో ఏ ఏ కులాల వారికి ఏ మేజర్స్ ఎడాప్ట్ చేస్తే ఎక్కువగా ఉపకరిస్తాయో సజెస్టు చేయడం కోసం ఎడ్వయిజరీ కమిటీని వేసి, వారియొక్క ఉపయోగం, అభిరుచి, అలవాట్లను బట్టి డబ్బు ఖర్చు చేస్తే బాగుంటుంది. లేనియెడల అవసరం లేని వాటికి ఖర్చు చేయడం, అందువల్ల ఉపయోగం లేకుండా పోవడం జరుగుతుంది. అందువల్ల ఈ విషయాలన్నింటినీ ఎడ్వయిజరీ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి మోర్ ఎకనమిక్‌గా ఫండ్స్‌ను బ్యాక్‌వార్డుక్లాసెస్ వారికి ఉపయోగపడేలా చేయండని కోరుతున్నాను. రజకుల కోసం ఏర్పాటు చేసిన వెల్ ఫేర్ బోర్డును జిల్లా స్థాయిలో అఫీషియల్స్‌తో కాన్‌స్టిట్యూట్ చేశారా, లేక నాన్ అఫిషియల్స్‌తో కాన్‌స్టిట్యూట్ చేశారా, ఆ కమిటీల పవర్స్ ఏమిటి? వాటికి ఫండ్స్ ఏ విధంగా సమకూర్చబడుతున్నాయి?

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతిదానికి అడ్వయిజరీ బోర్డు అంటే, 93 రకాల బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు అడ్వయిజరీ కమిటీలు వేయడం సాధ్యపడదు. ఈ యొక్క ఎడ్వయిజరీ బోర్డులో డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ ఫేర్ అధ్యక్షుడుగాను, సెక్రటరీ, కోఆపరేటివ్ సొసైటీస్ సెక్రటరీగాను వుండి వీరి యొక్క సమస్యలను పరిశీలించి కావలసిన అవసరాలను ప్రభుత్వం ద్వారా తీర్చడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, ఫండ్స్ విషయం చెప్పలేదు.

(జవాబు లేదు)

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—అధ్యక్షా, ఏర్పాటు అయినట్టి సలహా మండలి పని చేసిన రోజులలో ఏవయినా సూచనలు చేసిందా? చేసిన సూచనలు ఎంతవరకు అమలు పరచారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో రజకులకు అనాదిగా వస్తున్న కులవృత్తే జీవనాధారంగా వుంది అందుకు కావలసిన నీరు, బట్టలు ఆరవేసుకునేందుకు స్థలం కూడా వారికి సరిగా లేదు. రజకులకు కావలసిన కనీస వసతులు ఈ రాష్ట్రంలో కనీసం 80 శాతం గ్రామాలలో లేవని తమద్వారా తెలియజేస్తున్నాను. అందుకుగాను ఏ విధమైన నిర్మాణాత్మక చర్యలను తీసుకోనదలచుకొన్నారు.

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, రూరల్ ఏరియాస్‌కు సంబంధించి ఆ జిల్లాకు సంబంధించిన కలెక్టర్, డిస్ట్రిక్టు పంచాయత్ ఆఫీసర్స్ లేదా మునిసిపల్ కమీషనర్ లేదా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆఫ్ పంచాయత్, వీరిలో యిద్దరు రిప్రెజెంటేటివ్స్ ఆ యొక్క కమిటీలో ఉండి ధోబీ ఘాట్స్‌కు కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్, నీటి వసతి మొదలైనవి ఏర్పాటు చేయడం జరుగుతూ వుంది.

డాక్టర్ యు. వెంకటేశ్వర్లు (బాపట్ల) :— అధ్యక్షా, చాకలి, మంగలి కులాలకు కావలసిన వెల్‌ఫేర్ మెజర్స్‌ను పేర్కొన్నప్పుడు, డ్రైవాషింగ్ షాప్స్‌ను పెట్టుకోవడానికి కేవలం చాకలి వారికే పర్మిషన్ యివ్వాలని కోరుతున్నాను. అలాగే మంగలి వృత్తి చేసుకునే వారికి మాత్రమే బ్యూటీ క్లినిక్స్ పెట్టుకోవడానికి పర్మిషన్ యిచ్చే ప్రతిపాదనను చేపడతారా? ఆయా వృత్తుల వారికి నేడు కాంపిటీషన్ ఎక్కువయింది. వారి వృత్తులను వారు సరిగా చేయలేక పోతున్నారు. అధ్యక్షా, ఈ రెండు కులాల వారిని షెడ్యూల్డు కులాలలో చేర్చే ప్రతిపాదన ఏదయినా వుందా?

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :— అధ్యక్షా, ప్రస్తుతం అటువంటిది ఏదీ పరిశీలనలో లేదు. ఈ యొక్క రెండు కులాలకు చెందిన వారిని షెడ్యూల్డు కులాలలో చేర్చడానికి సంబంధించి ప్రస్తుతం పరిశీలనలో లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) :—అధ్యక్షా, గత 8 సంవత్సరాలుగా తెలంగాణా ప్రాంతంలో వర్షాలు లేక చెరువులు కుంటలు ఎండిపోయి రజకులు బట్టలు వుతకడానికి నీరు లేని పరిస్థితులు వున్నాయి. ప్రభుత్వం వారు ధోబీ ఘాట్స్‌ను కట్టిస్తామని చెబుతున్నారు. కానీ ఇంతవరకు ఆ కార్యక్రమం చేపట్టలేదు. ఇప్పటికైనా ప్రతి మండలంలో ధోబీ ఘాట్స్ కట్టించే ప్రతిపాదన ఏదయినా వుందా?

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, మండలం వారీగాను, తరువాత జిల్లావారీగాను ధోబీ ఘాట్స్‌ను కట్టే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

شری محمد امان اللہ خان :- دھوبی اور حجام کے مسائل کیلئے ایک اڈوائزری کمیٹی بیاک ورڈ کلاسس کیلئے بنائی گئی ہے - اس تعلق سے منسٹر صاحب نے ابھی تیقن دیا ہے - لیکن افسوس کی بات ہے کہ دھوبی اور حجام کا جو پیشہ ہے اس میں مسلمان بھی شریک ہیں لیکن ذات پات کو بنیاد بنا کر ہی ان لوگوں کی مدد کی جارہی ہے لیکن کوئی مسلمان دھوبی اور حجام کی مدد نہیں کی جارہی ہے - میری گذارش ہے کہ مسلمانوں کو بھی پیشہ کی بنیاد پر بیاک ورڈ کلاسس میں شامل کیا جائے اور مسلمانوں کی مدد کی جائے - حیدرآباد میں سب سے بڑا دھوبی گھاٹ سنتوشن نگر میں واقع ہے یہ مسلمانوں کا دھوبی گھاٹ ہے - میرا مطالبہ ہے کہ پیشہ کو بنیاد بنا کر ان لوگوں کی مدد کی جائے -

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, ఈ విషయం నా దృష్టికి రాలేదు. గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువస్తే తప్పక చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) :—అధ్యక్షా, నేను తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే విత్ అవుట్ కాస్టు అండ్ క్రీడ్ హెల్ప్ చేస్తారా అనేది. మంత్రిగారేమో తమ దృష్టికి వస్తే తప్పక చేస్తామని అంటున్నారు. కుల, మత, వివక్షత లేకుండా చాకలి, మంగలి, తురక కులాల వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. తురకకులం వారిని యిన్‌క్లూడ్ చేయాలని చెబుతున్నాను.

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన సలహాలు తప్పక పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) :— అధ్యక్షా, చాకలి వారి గురించి డిస్ట్రిక్ట్‌వైజ్ వెల్‌ఫేర్ ఎడ్వయిజరీ బోర్డును పెట్టారు. దాని గురించి 1986-87 వ సంవత్సరానికిగాను ఎంత డబ్బు కేటాయించారు? ఎంత ఖర్చు అయింది? మంత్రిగారు దయచేసి తెలియజేస్తారా?

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, ఈ సంవత్సరానికిగాను రూ. 25 లక్షలు కేటాయించడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—అధ్యక్షా, నేను 1986-87 సంవత్సరాల కేటాయింపు గురించి అడిగాను.

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్ :—అధ్యక్షా, తెలుస్తుగా రూ. 25 లక్షలు కేటాయించడం జరిగింది. 1986-87 సవత్సరాలకు సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు. వేరే ప్రశ్న వేస్తే జవాబు చెప్పడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—అధ్యక్షా, 1986-87 కి ఎంత డబ్బు కేటాయించింది తెలియకపోతే ఎట్లా? ఎంత డబ్బు ఖర్చు అయింది, ఏయే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది, అధికారులను అడిగి తెలుసుకొని చెప్పాలి.

శ్రీ నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాదు) :—అధ్యక్షా, మంత్రిగారు రజకులకు ధోభీ ఘాట్స్‌ను కట్టిస్తున్నామని అన్నారు. కాని ఆచరణలో అమలు జరగడం లేదు త్వరగా అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కేవలం హైదరాబాద్ సిటీలో కట్టించినంత మాత్రంతో సరిపోదు గ్రామాలలో కట్టించాలి. రజకులకు, నాయీ బ్రాహ్మణులకు బ్యాంకుల ద్వారా, అప్పులు యిప్పించి ఆదుకోవడానికి ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం దగ్గర వున్నదా?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :— 9-30 a. m.
కలెక్టర్స్ అందరికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. బార్బర్స్ అందరికి సంబంధించి వారికి సెలూన్స్‌కి కావలసిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయడానికి, ఇతర పరికరాలు కొనుగోలు చేయడానికి సాయం చేయడానికి బ్యాంకర్స్‌తో

మీటింగ్ పెట్టి సబ్సిడీగా ఇంకా ఏదైనా ప్రభుత్వపరంగా ఇవ్వడానికి ఆలోచించడం జరుగుతుంది. దోబీఘాట్స్ విషయములో ఇదివరకే ఆదేశాలు ఉన్నాయి. మళ్లా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది. దోబీఘాట్స్ ప్రతి జిల్లాలో మంజూరు చేయమని కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏమైనా దోబీఘాట్స్ ప్రతి గ్రామానికి ఒకేసారి ఇవ్వడం జరగదు. ఫేజ్‌డ్ ప్రొగ్రామ్‌గా ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వచ్చాకనే దోబీఘాట్స్ మంజూరు చేయడం జరిగింది. ఇంకా ప్రతి సంవత్సరం తప్పకుండా దోబీఘాట్స్ మంజూరు చేయడం జరుగుతుంది. రజకులు, నాయి బ్రాహ్మణులు, ఇతర వెనుకబడిన తరగతులవారికి ఎంతో ఉపయోగపడడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—చిన్న విషయం—తమరు క్లారిఫై చేయాలి. మంత్రులు వస్తూ ఉంటారు, పోతూ ఉంటారు. కాని ప్రభుత్వం అనేది పెర్మనెంట్. అందులో రొటేషన్ పద్ధతి అంటే ఎప్పుడు ఏ మంత్రిగారు పోతారో, ఏ మంత్రిగారు వస్తారో వారికే తెలియదు. ఈ పరిస్థితులలో ఎవరి దృష్టికి తేవాలి ? మంత్రిగారు తమ దృష్టికి రాలేదంటే ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, లేదా? లేకపోతే ప్రభుత్వ దృష్టికి తేవాలా, మంత్రి గారి దృష్టికి తేవాలా అనే విషయం క్లారిఫై చేయమని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. చినమల్లయ్య :—మన రెవెన్యూ శాఖామాత్యులు సెలవిచ్చినట్లు ఇప్పుడు అనేక గ్రామాలలో దోబీఘాట్స్ నిర్మిస్తూ ఉన్నారు. మా కరీంనగరం జిల్లాలో రు. 5 లక్షలు దోబీఘాట్స్ గురించి ఇచ్చారు. దోబీఘాట్స్ నిర్మాణం కూడా అయిపోయింది. వాటికి కరెంట్ కనక్షన్ లేదు, మోటార్స్ కూడా లేవు అవి కూలి పోతున్నాయి రెండు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి అవడం వల్ల ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం అయిపోతోంది. ఈ విషయములో అనేక లెటర్స్ వ్రాయడం జరిగింది. పరిశ్రమలకు ఏ పద్ధతిలో కరెంట్ ఇస్తున్నారో ఆ పద్ధతిలో కరెంట్ కనక్షన్ అంటే దాని గురించి కలక్టర్ గారికి చెప్పాము, జిల్లా పరిషత్తు మీటింగులలో తీర్మానాలు పాస్ చేసి పంపించాము. దాని గురించి క్లియరెన్స్ ఇవ్వలేదు. ప్రభుత్వం ఇప్పుడయినా కరెంట్ ఫ్రీగా ఇచ్చే దానికి వెంటనే ఉత్తరువులు ఇవ్వాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— అటువంటి విషయాలు చర్చించి స్పాట్ డెసిషన్స్ తీసుకోడానికి జిల్లా అభివృద్ధి సమీక్షా మండలులను ఆయా జిల్లాలకు ఏర్పాటు చేయడం జరిగింది. మీరు మీ జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశములో దీని గురించి డెసిషన్ తీసుకోవచ్చు ఏమైనా ఇబ్బంది అనుకుంటే స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ ఉంటే, మంత్రిగారి దృష్టికి తెస్తే వెంటనే ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చి ఏక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య :— ఇచ్చాము. 80 శాతం వాటికి ఇవ్వలేదు. మంత్రిగారి దృష్టికి వచ్చింది. బోర్డు దృష్టికి కూడా వచ్చింది. తాతారావు గారితో మాట్లాడి కరెంట్ కనక్షన్ వచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— దోబీఘాట్స్ జిల్లా పరిషత్తు పర్వ్యూలో లేదు. కలక్టర్స్‌ను మంజూరు చేయమని చెప్పడం జరిగింది. వెంటనే ఏక్షన్ కావాలంటే కన్సరన్డ్ మినిస్టర్ గారికి రిప్రజెంటేషన్ ఇస్తే కలక్టర్ గారికి కరెంట్ విషయములో ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది, వెంటనే చేయడం జరుగుతుంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— సమితి మండలులు అంటే రెవ్యూ చేయడానికే; డెసిషన్ ఎట్లా తీసుకుంటాయి ?

శ్రీ డి. చినమల్లయ్య :— అక్కడ దోబీఘాట్స్ కూలిపోతున్నాయి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— వాటి విషయములో ఏక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నరాల్రి రాఘవరెడ్డి :— మంత్రిగారు రు. 25 లక్షలు ఈ సంవత్సరం కేటాయించాము అన్నారు. కరువు జిల్లాలు 14 ఉన్నాయి. ఆ జిల్లాలలో ఒక్కొక్క దోబీఘాట్‌కు ఒక లక్ష రూపాయలు పోతోంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఒక్కొక్క దోబీఘాట్‌కి రు. 50 వేలు మాత్రమే ఇస్తారు.

శ్రీ నరాల్రి రాఘవరెడ్డి :— రు. 50 వేలు ఇస్తే 1100 చిల్లర మండలాలులో పూర్తి కావడానికి ఎన్ని ఏళ్లు పడుతుంది ? దయచేసి ఈ ఎమౌంట్ పెంచండి. కరెంట్ విషయములో సమితి మండలులు ఏమీ చేయలేవు. దానిని ఏ కేటగిరి క్రింద తీసుకువస్తారు ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— దోబీఘాట్స్ ఎక్కువ మంజూరు చేయడానికి ప్రయత్నం చేస్తాము. అడిషనల్ ఎమౌంట్ తప్పకుండా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. దోబీఘాట్‌కు రు. 50 వేలు అంటే అండర్‌గ్రౌండ్ వాటర్ ఉన్నప్పుడు ఫిల్టర్ పాయింట్స్ పెట్టుకుంటే ఒక్కొక్క చోట తగ్గుతూ ఉండి, తక్కిన చోట్ల పంచాయితీలు పెరిగినప్పుడు పెట్టుకొనే దానికి వీలుంటుంది. అటువంటివి సరిచేసుకొనే దానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :— శ్రీనివాసుల్ రెడ్డిగారు రు. 50 వేలు మంజూరు చేస్తున్నాము అంటే ఫుల్ గ్రాంట్ ఇస్తారా ? ఇందులో సబ్సిడీ ఏమైనా ఉందా ? పంచాయితీలు పెట్టుకోడానికి మంచినీటికే సరిపోవడం లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— రు. 50 వేలు ఫుల్ గ్రాంట్. చాలకపోతే పంచాయితీలు ఎక్కడయినా ఇస్తూ ఉంటారు. రు. 50 వేలకు తక్కువలో అయిన సందర్భాలు కూడా అనేకంవున్నాయి. 20 ఫీట్ లోనే చాలా చోట్ల వస్తోంది. ఎక్కువ ఇస్తే ఎమౌంట్ తగ్గిపోతుంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :—ఎలక్ట్రిసిటీ విషయం గురించి చెప్పలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—అక్కడికక్కడే ఎలక్ట్రిసిటీ వస్తుంది. పి. డబ్ల్యు. ఎస్ స్కీమ్స్‌కి ధోబీఘాట్స్‌కి టాప్ ప్రయారిటీ ఇచ్చి సర్వీస్ కనక్షన్స్ ఇవ్వమని చెప్పడం జరుగుతూ ఉంది. కావాలంటే స్టేట్ వైడ్‌గా ధోబీఘాట్స్‌కి సర్వీస్ కనక్షన్స్ ఇవ్వమని ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :—ఎలక్ట్రిసిటీ కనక్షన్ ఇవ్వాలంటే డిపాజిట్ కట్టమంటున్నారు. పంచాయితీలు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి, రజకులు కట్టలేరు, ఇంక ఎవరు తెచ్చి కట్టాలి ? ఈ విషయంలో పూర్తిగా డిపాజిట్ లేకుండా ఎలక్ట్రిసిటీ ఇచ్చేదానికి ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అధ్యక్షా, దాని గురించి ఇప్పుడు కమిట్ కావడం కష్టం. బోర్డుతో సంప్రదించడం జరుగుతుంది. అన్నీ ప్రభుత్వమే భరించాలని వారి ఉద్దేశము. పరిశీలిస్తాము. కమిట్ కావడం కష్టం.

శ్రీ వి. శ్రీరాములు :— గత సంవత్సరం ఈ సమస్య మీద నాయి

9-40 a. m. బ్రాహ్మణులు ఈరాష్ట్రంలో ఉద్యమం తీసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వారి సమస్యల మీద ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగిందా? ప్రభుత్వం దానిపై చర్య తీసుకొన్నదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— డిమాండ్స్ వారు స్పెసిఫిక్‌గా చెప్పడం లేదు. ఈ ప్రశ్న వెనుకబడిన తరగతులకు సంబంధించినది. వారడిగేది వేరు. లిస్టు ఇస్తే, పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె. బుజ్జి :— ఖమ్మం జిల్లాలో ఐ. టి. డి. ఏ........

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ప్రతి జిల్లాకు విడిగా అడిగితే సమాధానం చెప్పడం కష్టం.

శ్రీ పి. వెంకటపతి :— అడిగిన వాటన్నిటికి సూటిగా సమాధానాలు వస్తున్నాయా? చెప్పినవి జరుగుతున్నాయా? వారిని కూడా అడగనివ్వండి.

శ్రీ కె. బుజ్జి (భద్రాచలం) :— అక్కడి జిల్లా కలక్టరే చైర్మన్. గిరిజనులకు ఇవ్వవలసిన రు. 30 వేల గ్రాంటు బావులకుగాను ఇస్తారని వారు నాలుగయిదు వేల రూపాయలు ఖర్చు చేసి, బావులు త్రవ్వించుకొన్నారు. ఐ. టి. డి. ఎ. వారు ఇవ్వవలసిన రు. 30 వేల గ్రాంటు సక్రమంగా ఇవ్వడం లేదు. దానిపై సూపర్ విజన్ లేదు. అధికారులు చూసే పని లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— గిరిజనుల సంక్షేమం గురించి వారు మాట్లాడుతున్నారు. క్వశ్చన్ వెనుకబడిన వర్గాల వారికి చెందినది.

## Weekly Holidays for Petrol Bunks

36—

*7439-Q.—Sarvasri A. Narendra (Himayatnagar), B. Bal Reddy (Karwan) and N. Indrasena Reddy (Malakpet):—Will the Minister for Labour and Printing be pleased to state:

(a) whether it is a fact that most of the Petrol bunks in Hyderabad City do not observe weekly holidays and 7 compulsory holidays in an year prescribed by Government; and

(b) if so, the reasons therefor?

కార్మికశాఖ మంత్రి (శ్రీ పి. శివారెడ్డి) :— (ఎ) అవునండీ. పెట్రోలు బంకులను, డీసిల్ ఆయిలు బంకులను 1966, ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం 4(1) విభాగం, 9(1) విభాగం, 1(1) విభాగాల క్రింద వారానికి ఒక రోజున మూసివేయాలనే నియమం నుండి మినహాయించడం జరిగింది. అయితే, ఇది ఈ సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి ప్రతివారంలోనూ ఒక పూర్తి రోజు సెలవు వినియోగించుకోవడానికి అనుమతించాలనే షరతుకు లోబడి ఉంటుంది. ఈ షరతు 9-2-1968 తేది హోంశాఖ జి. ఓ. ఎం. ఎస్. నెం. 16లో జారీ అయింది. అదే విధంగా, ఆ సంస్థలను సదరు చట్టం 25(1) విభాగం నుండి, అంటే ప్రతి సంవత్సరం ప్రభుత్వం ప్రకటనద్వారా నిర్దిష్ట పరిచే దినాల్లో ఉద్యోగాలకు జీత భత్యాలతో ఎనిమిది సెలవు దినాలను పాటించాలనే నిబంధన నుండి కూడా మినహాయించడం జరిగింది. ఇది, చట్టం 25(1) విభాగం క్రింద ప్రభుత్వం నిర్దిష్టపరచిన సెలవుదినాలకు బదులుగా, ఆ సంస్థల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి, మామూలు రేటు చొప్పున అదనపు వేతనాలకు అర్హుడు కావాలనే షరతుకు లోబడి ఉంటుంది. ఈ షరతు 21-6-68 తేదీ హోం (కార్మిక-2) శాఖ ఎం. ఎస్. నెం. 1029 జి. ఓ. లో జారీ అయింది.

(బి) రాష్ట్రంలోని పెట్రోలు బంకులను, డీజిలుఆయిలు బంకులను వారం వారీ సెలవు రోజుల్లో గాని లేదా 1966, ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం 25(1) విభాగం క్రింద నిర్దిష్టపరిచే సెలవు రోజుల్లోగాని మూసివేయ నవసరం లేదు. అయితే, ఆ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రతి వారంలోను వేతనాలతో ఒక సెలవు దినాన్ని అనుమతించాలి. చట్టం 25(1) విభాగం క్రింద ప్రకటించిన సెలవు దినాలకు బదులుగా వారికి అదనపు వేతనాలు చెల్లించాలి.

శ్రీ బి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, వారానికి ఒక రోజు పెట్రోల్ బంకులకు సెలవు ఇవ్వాలంటూ ప్రభుత్వం తరపున చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాలను కూడా సరిగ్గా పాటించడం లేదు. ఎమర్జెన్సీ సర్వీసెస్ క్రింద వీటిని 24 గంటలూ తెరిచి ఉంచే అవకాశం ఉంది. ఉద్యోగస్తులు రోజుకి 8 గంటలు పని చేయాలి. కానీ ఇక్కడ పని చేసే వారితో రోజుకు 13 నుంచి 14 గంటల వరకూ పని చేయిస్తారు. వారానికి ఒక రోజు వారికి సెలవు ఇవ్వాలనేది ఉన్నా ఇవ్వడం లేదు. ప్రభుత్వం దీనిని ఆచరణలో పెడుతుందా? లేబర్ ఇన్స్పెక్టరు

లేదా విజిలెన్స్ అధికారి ఎవరైనా దీనిని పట్టించుకొంటారా ? ఆ రకంగా పట్టించుకొన్నట్లు కూడా కనిపించడం లేదు, దీనిని సక్రమంగా అమలు జరిపేలా ప్రభుత్వం చర్య తీసుకొంటుందా ?

శ్రీ పి. శివారెడ్డి :— అధ్యక్షా, ఇంతవరకూ ఎటువంటి ఫిర్యాదులు ప్రభుత్వానికి రాలేదు. గౌరవ సభ్యుడు ఏమైనా ప్రత్యేకమైన ఫిర్యాదులుంటే, మాకు అందచేస్తే, చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—అక్కడ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ పని చేయాలంటే లేబర్ లాకి విరుద్ధము. దాని గురించి చర్య తీసుకొంటారా అని వారడిగేది విజిలెన్స్ ఆఫీసర్ ద్వారా చెక్ చేయించి చర్య తీసుకోండి.

శ్రీ పి. శివారెడ్డి :—ఆ రకంగా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

శ్రీ పి. వెంకటపతి :—ప్రశ్న వేసిన ఉద్దేశం మంచిదే. సమాధానం చెప్పారు. బాగానే ఉంది. కానీ వారికి అక్కడ రిజిస్టర్ అంటూ ఏమీ ఉండదు. చాలా ప్రాంతాలలో ఇదే పరిస్థితి ఉంది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకూ అక్కడ పని చేసే వారిని కష్టపెడుతున్నారు. కనుక సర్వే చేసి, ఉద్యోగుల పేర్లు వ్రాసుకొని, వారి ఉద్యోగం పోకుండా చూస్తారా? ఆ రకంగా లేకపోతే ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది. అది లేకుండా చెయ్యాలి.

మిస్టర్ స్పీకర్ :—మీరు రెలవెంట్ గానే అడిగారు. ఫర్దర్ క్వశ్చన్ ఎరైజ్ కాదు కనుక తరువాతి క్వశ్చన్ కి వెడుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు బాగానే క్లారిఫికేషన్ ఇచ్చారు. ప్రభుత్వ వైఖరి తెలుసుకోవాలని కుతూహలం ఉంటుంది. మంత్రులకు అవకాశం ఇవ్వాలి.

## Irregularities in Rural Permanent Housing Schemes

37—

*5814–Q.—Sarvasri N. Raghava Reddy, J. Venkaiah (Allur) P. Ramaiah (Nidumolu) and P. Venkatapathi :—Will the Minister for Housing be pleased to state :

(a) whether it is a fact that Rs. 64.39 lakhs have been paid to the same persons in Nizamabad, Vijayanagaram, Rangareddy, Chittoor and Krishna Districts during 1981–82, 1982–83 towards subsidy for the houses being constructed under Rural Permanent Housing Schemes and under NREP ;

(b) if so, whether any action has been taken to recover the said amouut from the beneficiaries ; and

(c) whether any action has been taken against the officials who are responsible for the same, if not, the reasons therefor ?

గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ జి. రాజేశం గౌడ్) :—

(ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఒక సంవత్సరం ఇళ్ళు ఇచ్చిన వ్యక్తులకే తిరిగి ఇళ్ళు ఇవ్వడంపై ఆరోపణ. దేనికి మంత్రిగారు కాదన్నారో, ఉత్పన్నం కాదన్నారో అర్థం కాలేదు. ఒకే వ్యక్తులకు రెండుసార్లు ఇళ్ళు మంజూరు చేశారు; సబ్సిడీ ఇచ్చారు. ఇప్పటికైనా ఈ విషయంలో ఎంక్వయిరీ చేయించమనండి. వాస్తవం తెలుస్తుంది.

శ్రీ జి. రాజేశం గౌడ్ :—అధ్యక్షా, నిజామాబాదు, విజయనగరం, రంగారెడ్డి, చిత్తూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించి అవకతవకలను గురించి వారడిగారు. స్పెసిఫిక్‌గా ఒక ప్రాంతం గురించి అంటే సమర్థించే ప్రశ్నే లేదు. అటువంటివి ఉంటే ఇవ్వండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—మంత్రిగారు విచారణ జరిపించారా? లేకపోతే ఇప్పటికైనా జరిపిస్తారా ?

శ్రీ జి. రాజేశం గౌడ్ :—డిపార్టుమెంటు పరంగా కలెక్టర్స్‌కు వ్రాయగా వారినుండి రెండు షేర్లతో తీసుకున్నవారు లేరనీ. అలాగే సబ్సిడీ కూడా ఇవ్వడం జరగలేదనీ వారి నుండి సమాధానం వచ్చింది. రాఘవరెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఫలానా చోట జరిగిందని మాకు చెబితే విచారణ చేయించటానికి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

## Drinking Water to Mahboobnagar from Koyalsagar Project

38—

*7404 Q.–Sri P. Chandrasekhar (Mahaboobnagar):—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether there is any proposal to supply water to Mahaboob nagar town from Koyalsagar Project; and

(b) whether permission of the Central Water Commission has been obtained in this regard?

మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రి (శ్రీ బి.వి. మోహన్ రెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) కేంద్ర నీటి పారుదల కమీషనువారి అనుమతి అవసరంలేదు.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—అక్కడ నీరు లేదండీ. ఎలా సప్లయి చేస్తారు, ఎప్పుడు చేస్తారు ?

(శ్రీ) పి.వి. మోహన్‌రెడ్డి :—ప్రస్తుతం మహబూబ్‌నగరం పట్టణంలో 18 లక్షల గ్యాలెనుల మంచినీరు సప్లయి అవుతున్నది. ప్రజల అవసరాలు తీర్చటానికి అక్కడ 45 లక్షల గ్యాలెన్స్ నీరు అవసరం వుంటుంది. అది సెంట్రల్ పబ్లిక్ హెల్తు కమీషనర్‌గారి ద్వారా సప్లయి చేయించటానికి వీలు వుంటుంది. త్వరలో దానికి రూప కల్పన చేస్తామని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. నర్సిరెడ్డి :—మంత్రిగారు చెప్పింది వాస్తవం కాదు. ఆ ప్రాజెక్టులో నీరు లేదు. మరి ఎక్కడ్నుంచి అందిస్తారు ?

(సమాధానం లేదు.)

## Drainage Schemes in Coastal Districts

39—

*7422-Q—Sri Ch. Ramachandra Rao (Tallarevu) :—Will the Minister for Major Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Government have taken up special drainage schems in coastal districts; and

(b) if so, the particulars thereof?

భారీ తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :—(ఎ) అవునండీ.

(బి) 1969 లోను, ఆ మీదట కూడా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో మురుగుపారుదల వ్యవస్థకు అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగింది. మురుగు పారుదల కాలువలను లోతు చేయడం, వెడల్పు చేయడం జరిగింది. మురుగు కాలువలు మేట వేయడాన్ని, ఆయకట్టు ముంపుకు గురికావడాన్ని తగ్గించి సవరించిన ప్రమాణాల మేరకు మెరుగు పర్చడం జరుగుతుంది. అంతేకాకుండ, ముంపుకు గురయ్యే విస్తీర్ణాన్ని మరికొంత తగ్గించడానికి వీలుగా ప్రస్తుతం వాడుకలోవున్న అధిక దిగుబడినిచ్చే పొట్టి రకాల వరి పంటకు దెబ్బలేని రీతిగా మురుగు కాలువలను సవరించి ప్రమాణాల్లో అభివృద్ధి పనులు నిర్వహించడమవుతున్నది. ఇదివరకే అభివృద్ధి పరచిన మురుగు కాలువలకు నిధుల లభ్యతను బట్టి దశలవారీగా తిరిగి అభివృద్ధి పనులను నిర్వహించడం జరుగుతున్నది.

(శ్రీ) సి.హెచ్. రామచంద్రరావు :—ఈ మురుగునీటి వల్ల కోస్తా జిల్లాలో యావరేజ్‌న 35 పర్సెంట్ పంట నష్టం అవుతున్నది. 1969 లోనే త్రవ్వకుండా త్రవ్వినట్లు వ్రాసి బిల్లులు తయారుచేసి డబ్బు తీసుకోవడం జరిగింది. డ్రైయినేజ్ బోర్డులో గతంలో అనేక అవకతవకలు జరిగాయి. డ్రైయినేజి పనులకు సంవత్సరానికి అయిదు కోట్లు కేటాయించడం సరికాదు, ఆ డబ్బు సరిపోదు కనుక

ఆ మొత్తాన్ని పెంచుతారా? మొత్తం డ్రయినేజ్ పనుల కొరకు ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేయించి ఈ సమస్యను పరిష్కరించటానికి పూనుకుంటారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— మిత్రా కమిటీ రిపోర్టు 1965 లో రావడం, 1969 లో డ్రెయినేజి బిల్లు ప్రవేశపెట్టటం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకూ డ్రెయినేజి పనులకు 69 కోట్లు ఖర్చు పెట్టటం జరిగింది. మొన్నటి గోదావరి వరదల వల్ల డ్రెయినేజ్ వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగింది. దానిగురించి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో ఒక కాంప్రెహెన్సివ్ ప్లాన్ తయారుచేయడం జరిగింది. నిధుల లభ్యత బట్టి దశలవారీగా ఖర్చు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## Freedom Fighters Pension

40—

* 7265-Q.—Sarvasri N. Nagi Reddy (Rayachoti) and M. V. Mysoora Reddy:—Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the High Court has given a Judgement in September, 1986 to treat all Freedom Fighters alike and sanction pension with effect from 6—3—1978 irrespective of the date of their application ; and

(b) if so, the action taken by the Government in the matter ?

రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి):— (ఎ) పింఛను చెల్లింపు ఉత్తరువులను లాంఛన ప్రాయంగా మంజూరు చేసిన తేదీతో నిమిత్తం లేకుండా నియమావళి అమలుకు వచ్చిన తేదీనుండి అనగా 6—3—1978 నుండి స్వాతంత్ర్య యోధులందరకు పింఛను మంజూరు చెల్లింపు చేయడం సమంజసంగా ఉంటుందని శ్రీ యాదరాములు, శ్రీమతి ఎలకరాములమ్మ దాఖలు చేసిన రిటు అర్జీని అనుమతిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది.

(బి) 72 మంది పింఛనుదారులకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఇవ్వడమయింది. 68 మంది పింఛనుదారుల విషయంలో చెల్లింపులు మంజూరు చేయడమయింది. మిగతా కేసులకు సంబంధించి తీర్పుల విషయంలో చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ సమస్య అంతటిపైన త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడమవుతుంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:— ఫ్రీడమ్ ఫైటర్స్‌కు ఫ్రీ మెడికల్ ఎయిడ్ కూడా ఇవ్వాలని జి.వో. వుంది. దానిని ఇంప్లిమెంట్ చేస్తారా? ఇప్పుడున్న 200, 300 రూపాయల పెన్షన్ మొత్తాన్ని 500 రూపాయలకు పెంచుతారా? కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పెన్షన్ దార్లకు రైల్వే పాస్ ఇస్తున్నారు కనుక మన రాష్ట్ర ప్రభుత్వం మన స్టేట్ పెన్షన్ దార్లకు కనీసం బస్ పాస్‌లు ఇస్తారా? వారిని హాస్పిటల్స్‌లో గౌరవంగా చూసే చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—స్వాతంత్ర్య సమరయోధులకు ఉచిత వైద్యం, ఉచిత ఎకామడేషన్ ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పుడు స్టేట్ పెన్షన్ 200 రూపాయలు ఇస్తున్నాము. ప్రస్తుతం అంతకన్నా పెంచాలనే నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో ఆలోచించటానికి ప్రయత్నిస్తాము. బస్ పాస్‌ల విషయం ప్రస్తుతం పరిశీలనలో లేదు. హాస్పిటల్స్‌లో స్వాతంత్ర్య సమరయోధులను సరిగా చూడటం లేదని గాని, అగౌరవంగా చూస్తున్నారని కాని మా దృష్టికి రాలేదు. డాక్టర్లు సరిగా చూడటం లేదని మా దృష్టికి తీసుకవస్తే తప్పక చర్య తీసుకుంటాము. వారిని గౌరవంగా చూడవలసిన బాధ్యత డాక్టర్ల మీదనే కాకుండా ప్రతి పౌరుని మీదా వుందని మనవిచేస్తున్నాను.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Long term loan to the Co-operative Sugar Factories

36-A

SNQ No. 7955—N. Sarvasri B. Dharma Rao & M.V. Mysoora Reddy:—Will the Minister for Sugar Industres be pleased to state:

(a) whether it is a fact that the Government of India have released about Rs. 6 crores as long term loan, to the Co-opeative Sugar Factories in the State for Sugarcane development for the year 1987-88;

(b) if so, when the amount was released and whether the said amount has been disbursed to the cane growers; and

(c) if not the reasons therefor?

చక్కెర, వక్ఫ్ శాఖల మంత్రి (శ్రీ ఎన్. ఫరూఖ్)

(ఎ) కాదండీ.

(బి) (సి) 1987–88 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రంలోని ఈ క్రింది రెండు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు 84 లక్షల 8 వేల రూపాయలను విడుదల చేసింది.

1. మెస్సర్సు నన్నపనేని వెంకటరావు కో-ఆపరేటివ్ షుగర్సు లిమిటెడు, జంపని, రూ. 30,33,000/-

2. మెస్సర్సు చిత్తూరు కో-ఆపరేటివ్ షుగర్సు లిమిటెడ్, రూ. 53,75,000/-

శ్రీ ఎ. ధర్మారావు :— రెండు ఫ్యాక్టరీలకు మాత్రము విడుదల
10) a.m చేశారన్నారు. మిగతా ఫ్యాక్టరీలకు ఏదైనా కొంతను చేశారా లేదా? చేసే అవకాశం వుందా? చేయకపోతే ఎందుకు చేయలేదు? ఈ విడుదలచేసిన ఫ్యాక్టరీలకు

సంబంధించి కేంద్రమువారు యీ ఎమౌంటును ఎప్పుడు రిలీజు చేశారు? 77-78లో ఖర్చు పెట్టమని రిలీజు చేశారు. 77-78 సంవత్సరము చెరుకు సీజను అయిపోయింది. ఖర్చు పెట్టడం ప్రారంభించలేదు. దానివల్ల రైతాంగము నష్టపోయింది- యీ ఎమౌంటు వాడనందువల్ల- అది ప్రభుత్వానికి తెలుసా? ఇంతవరకు ఎందుకు వాడలేదు, యీ నష్టానికి బాధ్యులు ఎవరు?

శ్రీ ఎన్. ఫరూఖ్ :—జంపని షుగరు ఫ్యాక్టరీకి యిప్పటికీ దాదాపు 30 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 20 లక్షలు వంగడాలకు, 80 వేలు సీడ్ నర్సరీకి, 10 లక్షలు 500 గొట్టపు బావులకు సబ్సిడీతో సహా, కొన్ని లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు :—జంపని ఫ్యాక్టరీకి యింతవరకు యీ సంవత్సరము ఎమౌంటునుండి ఖర్చు పెట్టలేదు. మంత్రిగారు చెప్పేది కరెక్టు కాదు.

శ్రీ ఎన్. ఫరూఖ్ :—క్షమించాలి, ప్రభుత్వ ప్రతినిధిగా, మంత్రిగా చెబుతున్నాను. ఖర్చు పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—లోన్ అప్లికేషన్సు కేంద్రానికి పంపేప్పుడు ఫలానా గ్రామంనుండి ఫలానా రైతుకు, ఫలానా సర్వే నెంబరు గల పొలానికి, ఫలానా పర్పస్‌కు అని అన్ని వివరాలతో లోన్ అప్లికేషన్సును కేంద్రానికి పంపించడం జరిగింది. వారు శాంక్షను చేయడం, రిలీజు చేయడం జరిగింది. ఆయా గ్రామాలకే, ఆ రైతులకే, ఆ పొలాలకే, ఆ పర్పస్ కొరకే ఖర్చు పెట్టారా? ఇంకేదైనా దుర్వినియోగం చేశారా? పంపిన లోన్ అప్లికేషన్సుకు ఉపయోగపడలేదని తెలుస్తున్నది.

శ్రీ ఎన్. ఫరూఖ్ :—స్పెసిఫిక్‌గా కంప్లైంటు యిస్తే తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :—జంపనీ ఫ్యాక్టరీకి మేనేజింగు డైరెక్టరు గత సంవత్సర కాలంనుండి లేదు. అది మంత్రిగారికి తెలుసా? అక్కడ నియమించ బడిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు పక్షపాతంతో లంచగొండితనముతో వ్యవహరిస్తున్నారని, యీ ఎమౌంటును ఖర్చు పెట్టడం లేదు. దుర్వినియోగము చేస్తున్నాడని వేలమంది రైతులు మంత్రిగారికి రిప్రజంటేషను ఇచ్చారు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? సంవత్సరం నుండి రెగ్యులర్ యం.డి.ని వేయలేదు. ఇప్పుడైనా వేస్తారా? దుర్వినియోగం చేస్తున్న యిన్‌చార్జి యం.డి. మీద చర్య తీసుకుంటారా?

శ్రీ ఎన్. ఫరూఖ్ :—గౌరవసభ్యులు యింతకుముందు యం. డి. మీద అభియోగాలు వస్తే నాకు రిప్రజంటేషను యివ్వడం జరిగింది. ఆ అభియోగాలను కలక్టరుకు పంపించడం జరిగింది. దాని గురించి స్పెసిఫిక్‌గా కంప్లైంట్ యిస్తే యం.డి. మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టరు స్పీకరు :—యం. డి. గారే లేకపోతే యింక చర్య తీసుకోవడం ఏమిటి?

శ్రీ ఎస్. ఫరూఖ్ :—ఇన్‌చార్జి యం. డి. మీద.

శ్రీ ఎ. ధర్మారావు :— సంవత్సర కాలము నుండి యం. డి. లేకుండా చేశారు. ఇన్‌చార్జి పర్సన్‌ను ఒకాయనను పెట్టి ఆయన ద్వారా లక్షలు దుర్వినియోగం చేయించారు. ఆయన మీద చర్య తీసుకోవడంలేదు. రెగ్యులర్ యం. డి. ని వేయడం లేదు.

డాక్టర్ ఎం వి మైసూరారెడ్డి :—కడపలో వున్నది కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరే. కాని దానికి ఏమి లోన్ మంజూరు కాలేని మాట నా సత్యమా? ఆ ఫ్యాక్టరీ మాదిరే యీ ఫ్యాక్టరీలో కూడ రెగ్యులర్ యం.డి.ని వేయనందువల్ల లోన్ రిలీజ్ కాని మాట వాస్తవమా? ఎందుకు రెగ్యులర్ యం.డి. ని వేయడం లేదు?

శ్రీ ఎస్. ఫరూఖ్ :—కడప ఫ్యాక్టరీకి కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దాదాపు 228 లక్షలు అడగడం జరిగింది. 23, 24 తేదీలలో కడప ఫ్యాక్టరీ గురించి కేంద్రముతో మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. బహుశః కడప ఫ్యాక్టరీకి కూడా కోటి రూపాయలు మంజూరు కావచ్చని ఆశిస్తున్నాము.

శ్రీ యం. బాగారెడ్డి :—షుగరు కేన్ డెవలప్‌మెంటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో కొన్ని కోట్ల రూపాయలు వున్నవి. రాష్ట్రాలకు పంపిణీ చేయవలసిన అవసరం కేంద్రానికి వుంది. ఆ విషయములో మన రాష్ట్రము నుండి ఏదైనా రిప్రజంటేషను మన షేర్ కావాలని పంపడం జరిగిందా? దానికి రిప్లయి ఏమి వచ్చింది? రెండవది, ఈ రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకొని తాటికాయంత అక్షరాలతో ప్రచురించడం జరిగింది. లాయల్ కల్టివేటర్స్ ఎవరైనా ఫ్యాక్టరీస్‌కు 85 పర్సంటు సప్లయి చేస్తే వారికి టన్నుకు 15 రూపాయలు బోనస్ యిస్తామని ఎనౌన్స్ చేయడం జరిగింది. క్రషింగ్ సీజను అయిపోయి చాలా రోజులు అయింది ప్రభుత్వం ఆ విషయం మరచి పోయిందా?

శ్రీ ఎస్. ఫరూఖ్ :—1986–87 లో కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 632 లక్షలు మన రాష్ట్రములోని కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు మంజూరు చేసింది. అందులో 1987–88 భాగానికి దాదాపు 80 లక్షల పైచిలుకు జంపన, చిత్తూరు ఫ్యాక్టరీలకు మంజూరు యివ్వడం జరిగింది. అక్కడ పనులు జరుగుతున్నాయి. ఇంకా దాదాపు 55 కోట్లు కావాలని మన రాష్ట్ర ప్రభుత్వం నుండి పంపించడం జరిగింది. అందులో దాదాపు సగభాగము వస్తుందని ఆశిస్తున్నాము. తప్పకుండా వస్తుందనే ఆశ వుంది.

శ్రీ యం. బాగారెడ్డి :—టన్నుకు 15 రూపాయలు యిస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో డిస్కస్ చేసి నిర్ణయం చేసి ఎనౌన్స్ చేసి రైతులకు ఆశలు కల్పించారు. క్రషింగ్ సీజన్ అయిపోయింది ఇంతవరకు ఆ డబ్బు విషయం మరచిపోయారా?

శ్రీ ఎస్. ఫరూఖ్ :—15 రూపాయల గురించి గౌరవ సభ్యులు తెలియ జేశారు. ఇప్పుడు నాన్ ప్లాన్‌లో పెట్టడం జరిగింది. త్వరలో యివ్వడం జరుగుతుంది.

శ్రీ యం. నాగారెడ్డి :—త్వరలో అంటే ఎన్ని రోజుల్లో? ఇప్పటికే సీజను అయిపోయింది

శ్రీ ఎస్. ఫరూఖ్ :— బడ్జెటు సెషను యిప్పుడే మొదలైంది. మనం బడ్జెటు సెషనులో వున్నాము బడ్జెటు సెషను అయిన తరువాత యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## Enumeration of Cultivators of Endowment Lands

30—B

S.N.Q No. 7954 Y-Sarvasri B. Venateswara Rao, N. Raghava Reddy, P. Venkatapathi. A. Chittaranjan, K. Bojji, P. Ramaiah and A. Dharma Rao:– Will the Minister for Endowments be pleased to sate:

(a) the progress made so far in the enumeration of actual sultivators of the Endowment lands and the time by which the same will be completed; and

(b) the steps taken to prevent the eviction of small cultivators of the temple lands before enumeration?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణరావు):—

(ఏ) వాస్తవంగా దేవాదాయ భూములను సాగుచేస్తున్నవారి లెక్కల సేకరణ గురించి సమాచారం పంపవలసిందని దేవాదాయ శాఖ కమీషనరు 21-4-1987 తేదీన ఆ శాఖ సబార్డినేట్ అధికార్లకు వ్రాశారు. వారి నుండి శాఖకు సమాచారం అందడానికి కనీసం ఇంకా రెండు నెలలు కావచ్చు.

(బి) ఈ లెక్కల సేకరణకు ముందుగా దేవాలయాల భూములనుండి భూమిలేని పేదలను ఖాళీచేయించే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :— గతశాసనసభ సమావేశములో ఈ చట్టం చేసిన సందర్భములో మేము స్పష్టంగా చెప్పాము. సన్నకారు రైతులను తొలగించే ప్రమాదం వుంది, దాని మీద లెక్కలు తయారు చేయించండి, ఎవరిని తొలగించకుండా చూడాలని స్పష్టంగా కోరడం జరిగింది. అప్పుడున్న దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగారితో సహా, ఈ శాసనసభకు స్పష్టంగా హామీ ఇచ్చారు సన్నకారు రైతులను ఎవరిని తొలగించడం జరుగదుఅని, వారి లెక్కలు తయారుచేయడం జరుగుతుందని, మొత్తం రాష్ట్రమంతటా లెక్క వేసుకుంటే 8 లక్షల 60 వేల ఎకరాల దేవాదాయ పొలాలు వున్నవి. ప్రతి మండలానికి ఒక ఆఫీసరు వున్నారు. ఈ లెక్కలు సేకరించడానికి యింకా రెండు నెలల కాలము పడుతుందనే పేరుతో కాలయాపన చేయడంవల్ల సన్నకారు రైతులను

నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటివేస్తాంని అనేక గ్రామాల నుండి రిప్రజెంటేషన్సు వస్తున్నవి. కావాలంటే ఆ గ్రామాల పేర్లు నావద్ద ఉన్నవి. ఈ వ్యవసాయ తరుణములో సంవత్సరం లీజుకు యిచ్చి ఒక్కొక్కడు 30, 40 ఎకరాలు ఆక్రమించుకొని, సబ్ లీజుకు యిచ్చి వారిని తొలగించే ప్రమాదం వుంది. ప్రతి సంవత్సరం అతను జరుగుతుంది, ఆ రకంగా తొలగిస్తారు, ప్రభుత్వం తాత్సారం చేయడం చాలా అన్యాయం. వెంటనే వారని తొలగించకుండా సరైన చర్య తీసుకుంటారా? ప్రభుత్వం యిచ్చినటువంటి వాగ్దానం ప్రకారం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

10–10 a.m. శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :— ఇప్పటికే గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడ్డాయి. మిగిలిన జిల్లాలకు కూడా ఈ రోజో రేపో ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడతాయి. భూమిలేని పేదవారిని తొలగించే సమస్యే లేదు. వారిని తొలగించ వద్దని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడతాయి.

శ్రీ పి. వెంకటపతి :— దేవాలయ భూములలో వున్న వాస్తవ సాగుదార్లను కౌలుదార్లుగా గుర్తించడం అనేది ముఖ్యమైన ప్రశ్న. కాని ఈ బిల్లు వల్ల రెండున్నర ఎకరాల మాగాణి, అయిదెకరాల మెట్ట అని నిర్ధారణ చేసిన దాని పరిమితిలో వున్న వారిని కూడా భూమి నుండి తొలగించే ప్రమాదం వుంది. అందుకు కారణం ఇంకా వాస్తవ సాగుదార్ల జాబితా తయారు కాకపోవడమే. కనుక ఆ జాబితా తయారు చేసేవరకూ వారిని బయటకు వెళ్ళగొట్టమని మంత్రిగారు హామీ ఇస్తారా? క్రిందటి సారి బిల్లు పాస్ చేసిన సందర్భములో సాగుదార్ల జాబితా తయారుచేయకుండా వెళ్ళగొట్టడం జరగదు అని చెప్పారు. కాని జిల్లా స్థాయిలో అసిస్టెంట్, డిప్యూటీ కమీషనర్స్‌లు ఈ చట్టం ప్రకారం భూమిని వేలం పెట్టడం కాదు, కౌలును వేలం వెయ్యడం అనే పేరుతో వేలం పేరుతో కొన్ని వందల మందిని బయటకు పంపారు. టెక్నికల్ లోపాల వల్ల పేదవారిని బయటకు పంపే వీలు బిల్లువల్ల కలుగుతున్నది కనుక వాస్తవసాగుదార్ల లిస్టు తయారుచేసేవరకూ బయటకు పంపకుండా వుంటామని మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :— వాస్తవ కౌలుదార్ల జాబితా తయారుచేసే వరకూ భూమి నుండి తొలగించవద్దని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడినవని తెలియచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— ఇప్పటికే కొన్నిచోట్ల వేలం పెట్టి వుంచే వాటిని రద్దుచేయించటానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :— చూసి తగినచర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. రామయ్య :—చట్టం పాస్ అయినా రూల్స్ ఫ్రేమ్ చేసినట్లు మాకు తెలియదు. మంత్రిగారు పంపిన ఇన్‌స్ట్రక్షన్ గుంటూరు ప్రకాశం జిల్లాలకు అందలేదు. అక్కడ వేలంపాటలు చేస్తున్నారు. కొన్నిచోట్ల డేట్స్ ఇచ్చారు, కొన్నిచోట్ల వేలంపాట్లు కూడా జరిపారు. ఉత్తర్వులు లేకుండా

హాజరు చేయించటానికి అధికారులకు ఎవరు అధికారం ఇచ్చారు. ఏ రూల్ ప్రకారం వారు డేట్స్ ప్రకటించారు? అటువంటివారిపై ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:— అవివేయాలనీ, హార్సీస్ కాకూడదని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—పోయిన సెషన్‌లో చట్టం పాస్ అయినప్పుడు మంత్రి వాగ్దానం చేస్తారు. లిస్ట్ తయారుచేయండని ఇన్‌స్ట్రక్షన్స్ పంపుతామని ఆనాడు మంత్రిచెప్పారు. మా ప్రశ్న వచ్చిన తరువాత, నిన్ననో, మొన్ననో ఒకటి రెండు జిల్లాలకు ఇన్‌స్ట్రక్షన్స్ పంపారు. వాస్తవ సాగుదార్లుగా రికార్డులో నమోదు అయ్యేవరకూ తొలగించకూడదని ఎన్ని రోజులలో అన్ని జిల్లాలకు ఇన్‌స్ట్రక్షన్స్ పంపిస్తారు?

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :—ఆలస్యం కావడానికి కారణం ఒకరి పేరు మీద కౌలు వుండటం, పది మంది సాగు చేస్తూవుండటం, ఇది తేల్చటానికి రెవెన్యూ అధికారుల సహకారం కావలసివుంది. అందువల్ల కొంత ఆలస్యం జరుగుతున్నది. జాబితా తయారయ్యేవరకూ ఎటువంటి చర్యా తీసుకోవద్దని, కౌలుదార్లను తొలగించవద్దని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను. అలా తొలగించబడరని హామీ ఇస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి :—వాస్తవ సాగుదార్లను బేధాఖలు చేయకుండా వుండాలంటే తక్షణం జీవో. ఇష్యూ చేయాల్సివుంది. పరమానందశిష్యుల మాదిరిగా అక్కడి అధికారులు ప్రిన్స్‌పల్ యాక్టును దృష్టిలో పెట్టుకొని పెద్దవారు, చిన్నవారు అనే తారతమ్యం లేకుండా అందరనీ బేధాఖలు చేస్తున్నారు కనుక వెంటనే భూమి లేని నిరుపేదలను లిస్ట్అవుట్ చేసి వారికి లాభం కలిగేవరకూ బేధాఖలు చేయకూడదు అని ఒక జీ.వో. ఇష్యూ చేస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :— జీ. వో. ఇష్యూ చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— జంటనగరాలలో దేవాలయ భూములు వందల ఎకరాలు కొందరు ఆక్రమించుకుని అమ్ముకుంటున్నారు. నేను అనేక ఉత్తరాలు రెవెన్యూ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి, దేవాదాయ మంత్రిగారికి వ్రాశాను. కాని ఇంతవరకూ అటువంటివారిపై చర్యలు తీసుకోలేదు. వందల ఎకరాలు ల్యాండ్ గ్రాబర్స్ అమ్ముకుంటున్నారు. అటువంటివాటిపై చర్య తీసుకుంటారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :— తప్పక పరిశీలిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—పరిశీలించడం కాదు, అరికడతామని చెప్పండి. నేను అనేక ఉత్తరాలు వ్రాశాను ...

10-20 a.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— వారి ప్రశ్నకు నేను పోయిన శాసన సభ సమావేశంలో సమాధానం చెప్పాను. ఎక్కడైనా దేవాలయ భూములు దురాక్రమణ చేసి ఉంటే స్పెసిఫిక్ ఇన్‌స్టాన్సెస్ ఉంటే తప్పకుండా యాక్షను తీసుకోవడం జరుగుతుంది. లాండ్ గ్రాబ్ యాక్టు తొందరలో అమలులోకి రాబోతున్నది. స్పెషల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయబోతున్నాము. దేవాలయ భూములకు సంబంధించి ఆ లాండు గ్రాబ్ యాక్టులో ఉన్నటువంటి ప్రొవిజన్సు ఎప్లయి అయితే ఆ యాక్టు కూడా ఎప్లయి చేస్తాము లేకపోతే ఇతర చట్టాలను ఎప్లయిచేసి అయినా ఆ దురాక్రమణదారులను తొలగించడం ఖాయం. ఇందులో సందేహం లేదు.

శ్రీ బి. బాల్ రెడ్డి:— సోమనాథ్ టెంపుల్ విషయం, జామ్‌సింగ్ టెంపుల్ విషయం, గోపాలకృష్ణ మందిరం విషయం, హనుమాన్ మందిరం విషయం— ఇవన్నీ స్పెసిఫిక్‌గా ఉన్నాయి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మీరు ఇచ్చినటువంటి అర్జీలన్నింటి మీద రిపోర్టులు కాల్ ఫర్ చేసి ఉన్నాము. రిపోర్టులు అందిన వెంటనే చర్య తీసుకుంటాము. మీరు నా ఛాంబరుకు వచ్చి చర్చించవచ్చు. మీరు ఎప్పుడైనా అసెంబ్లీ సమావేశం లేనప్పుడు నా ఛాంబరుకు వచ్చి చర్చించండి. వెంటనే యాక్షను తీసుకుంటాను.

శ్రీ బి. బాల్ రెడ్డి:—రామచంద్ర టెంపుల్ విషయం, సోమనాథ్ టెంపుల్ విషయం ఈనాడు కూడా వచ్చింది. ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్నది కనుక అక్కడున్నటువంటి ప్రజలు నాకు ప్రతిరోజు విజ్ఞప్తులు ఇస్తున్నారు. నేను ఎన్ని విజ్ఞప్తులు చేసినా రెండు సంవత్సరాలనుంచి ఏమీ కావడంలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మీరు నా ఛాంబరుకు రండి, చర్చిద్దాము. వెంటనే యాక్షను తీసుకుంటాను.

శ్రీ ఎ. నరేంద్ర:— రెండు సంవత్సరాలనుంచి స్పెసిఫిక్‌గా ఇవ్వడం జరుగుతున్నది కాని ఇంతవరకు వాటిమీద రిపోర్టులు రాలేదని అంటే ఎఫిషియన్సీ ఏవిధంగా ఉందో ఆలోచించండి. ఛాంబరులోనికి రమ్మని అంటే అర్థం ఏమిటి? ఎప్పటిలోగా రిపోర్టులు తెప్పిస్తారు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— పోయిన అసెంబ్లీ సెషనులో నా దృష్టికి తీసుకొని వచ్చారు. రిపోర్టులు కాల్ ఫర్ చేసాము. రిపోర్టులు వచ్చిన వెంటనే యాక్షను తీసుకుంటాము. రెండు సంవత్సరాలు కాలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:— 2 $\frac{1}{2}$ ఎకరాలపైన ఉన్న రైతులను తొలగించాలని అన్నా టెనన్సీ యాక్టు మీరు ఎప్లయి చేయకుండా ఎండోమెంట్సు యాక్టు ప్రకారం ప్రొసీడ్ కావాలని అన్నా కూడా డ్యూ ప్రోసెస్ ఆఫ్ లా అనేది ఫాలో కావాలి. డెప్యూటీ కమీషనరుగారు 75 క్రింద ఎవిక్షను ఆర్డరు పాస్ చేసి ఆ ఎవిక్షను ఆర్డరు ఇంప్లిమెంటు చేయడంద్వారా తొలగించాలి. అలా కాకుండా, డ్యూ ప్రోసెస్ ఆఫ్ లా ఫాలో కాకుండా, టెనంటుకు నోటీసు

ఇవ్వకుండా, టెనెంటుకు ఏమీ తెలియకుండా పాటపెట్టి ఎవరినో ఒకరిచేత పాట పాడించి, ఆ పాట పాడినవారికి అవసరమైతే పోలీసు బలమును ఎండోమెంట్సు డిపార్టుమెంటువారు ఏర్పాటుచేసి అరాచక పరిస్థితులు కలుగజేస్తున్నారు ఇటువంటి పాటలు గతవారంరోజులనుంచి గుంటూరు జిల్లాలో జరుగుతున్నాయి. వీటివల్ల దెబ్బలాటలు జరుగుతున్నాయి. అందువల్ల వాటిని అరికట్టడానికి మినిస్టరుగారు ఇనస్ట్రక్షను ఇస్తారా? ఎవరినీ డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా ద్వారా తప్ప దౌర్జన్యం ద్వారా కాని, పోలీసు ద్వారా కాని, ఫోర్సుద్వారా కాని అతను పెట్టి తొలగించడానికి వీలులేకుండా చేయాలి. ఎండోమెంట్సు యాక్టులో చిన్న రైతులకు ప్రొటెక్షను ఇచ్చారు. చిన్న రైతులు అంటే 2 1/2 ఎకరాలలోపు మాగాణీ సాగుచేసే వారు అని అన్నారు. ఇప్పుడు 3 ఎకరాలు కౌలుకు చేస్తున్నాడు, ఆయనకు 2 1/2 ఎకరాలు వదిలి వెడతారా? లేకపోతే 2 1/2 ఎకరాలకుమించి కౌలుకు చేస్తున్నాడు కనుక ఆయనను మొత్తం 3 ఎకరాలనుంచి తొలగిస్తారా? ఇప్పుడు పాటలు పెట్టి డిపార్టుమెంటు దౌర్జన్యంగా తొలగిస్తున్నది. మీ చట్టం ప్రకారం చిన్న రైతులను, డీఫాల్టర్సుకాని వారిని అట్టి పెట్టవలసిన అవసరం ఉంది. మిగిలినవారిని తొలగించేప్పుడు డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా ద్వారా తొలగించవలసి ఉంది. ఆ డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా ఫాలో అయ్యేంత వరకు ఎవరినీ తొలగించకుండా స్పెసిఫిక్ ఇనస్ట్రక్షన్సు ఇస్తారా ? ఇవ్వకపోతే అరాచక పరిస్థితులు కల్పించినవారు అవుతారు

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :— తొలగించేప్పుడు డ్యూ ప్రొసెస్ ప్రకారం చేయాలని ఆదేశాలు ఇస్తామని మనవిచేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, నేను రెండు రోజుల క్రితం ఒక ఎడ్జర్న్‌మెంటు మోషను ఇచ్చాను. మన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ సందర్భంలో హోం మినిస్టరుగా తీసుకున్న వారి మీద, లేబరు మినిస్టరుగా తీసుకున్న వారిమీద కొన్ని గ్రేవ్ అఫెన్సెస్ చేయబడ్డాయి దీనిని గురించి ఒక ఎడ్జర్న్‌మెంటు మోషను ఇచ్చాను దానిని అధ్యక్షులవారు రిజక్టు చేశారు. మేము చెప్పేది విని విషయం ఎలా చేయబడదు అని చెబితే బాగుండేది. ఈనాడు ఈ రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాము

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా, వారు మాట్లాడడానికి అవకాశం ఇస్తే మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు Expansion of the Cabinet is the prerogative of the Chief Minister. దీని మీద ఎడ్జర్న్‌మెంటు మోషను మూవ్ చేసే పరిస్థితి లేదు. ఎడ్జర్న్‌మెంటు మోషను డిస్‌ఎలౌ అయిన తరువాత క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్ గురించి ఇక్కడ ప్రస్తావించడానికి వీలులేదు. అది డిస్‌ఎలౌ చేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :— ఏ కారణంచేతనో మాకు ఎప్పుడు జవాబు ఇవ్వడానికి శ్రీ శ్రీనివాసుల్ రెడ్డి గారు లేస్తున్నారు. వారు ఏ ప్రొవిజను క్రింద లేస్తున్నారో అర్థం కావడం లేదు. అందుచేత వారికి స్పష్టమైన డైరెక్షను ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రతి దానికి వారే సమాధానం చెప్పడం సభా గౌరవానికి హుందాతనంగా లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ప్రతిదానికి మీరెందుకు లేస్తున్నారు? I have got right to answer.

Sri Ch. Vidyasagar Rao :– Sir, the Speaker has the widest powers to decide.

Sri Nallapu Reddi Srinivasul Reddy :— When the Speaker has already disallowed the Adjournment Motion to the Member has no right to discuss about it.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— మంత్రివర్గ విస్తరణ జరిగిన వెంటనే శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎన్నో పేపర్లలో ఎడిటోరియల్సు వ్రాస్తున్నారు. ముఖ్యంగా ఇద్దరు మంత్రుల మీద ఎన్నెన్నో వ్రాయడం జరిగింది. గ్రీవ్ అఫెన్సెస్ ఛార్జ్ చేసి ఉంటే జి. ఓ.లు ఇచ్చి వాటిని విత్‌డ్రా చేస్తున్నారు. ఆ జి. ఓ.లు ఏమిటో చెప్పవలసిన అవసరం ఉంది.

Sri Nallapureddi Srinivasul Reddy :— Sir, are you allowing the Member to speak about the Adjournment motion? I take strong objection for it. He is going deep into the merits of the Case, when the Hon'ble Speaker has already disallowed the motion.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నప్పటికి విధాన పర నిర్ణయాలు తీసుకోవడానికి—జంట నగరాలలో మంచినీరు ఇవ్వడానికి ప్రజాభిప్రాయసేకరణ తీసుకున్నారు. అదే విధంగా బడ్జెట్‌లో చెప్పారు—గ్రామ పంచాయతీల యొక్క పరిమాణం నిర్ణయించడానికి కూడా ప్రజల యొక్క అభిప్రాయ సేకరణ చేస్తామని అంటున్నారు. అటువంటప్పుడు ఇద్దరు మంత్రుల మీద వచ్చిన ఎలిగేషన్సు గురించి కూడా ప్రజాభిప్రాయ సేకరణకు పెడతారు?

(ఇంటరప్షన్సు)

ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను నాగరిక సమాజం వైపుకు తీసుకొనిపోతున్నదో లేకపోతే అనాగరికమైన సమాజం వైపుకు తీసుకొని పోతున్నదో అర్థం కావడం లేదు. గ్రీవ్ అఫెన్స్‌తో ఛార్జి చేయబడిన ఇద్దరు మినిస్టర్సును క్యాబినెట్‌లో పెట్టి వారిమీద ఉన్న వాటి గురించి జి. ఓ.లు ఇచ్చారు. To facilitate them to become the Ministers, they have isued the G.Os.

(INTERRUPTIONS)

(Some Members were shouting loudly)

Mr. Speaker :— I have already decided about the Motion. 10–30 a.m.
Please resume your seats. When I am going to address to Sri Vidyasagar Rao, You must keep quite please. I will not allow.

(Interruptions)

Unless I permit, nothing will go on record. He is trying to raise in between and I must be given an opportunity to tell that I have already disallowed your adjournment motion and I am not going to allow it. I must be allowed to give my mind. అంతకంటే ముందే మీరు నన్ను ఇరకాటంలో పెట్టడానికి ప్రయత్నంచేస్తే ఎలా? నేను ఏదన్నా చట్టవ్యతిరేకంగా పోతే వారికి చెప్పడానికి హక్కు ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నేను కోరేది ఒకటే – అయన ఆరోపణలకు నాకు సమాధానం చెప్పే అవకాశం ఇవ్వండి. మీరు ఆయనను ఎలా చేశారు. మీరు అయనకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. ఆయన ఎడ్జర్న్మెంట్ మోషన్ మీద మాట్లాడుతున్నారు. నాకు అవకాశం ఇవ్వండి సమాధానం చెప్పడానికి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— I am not allowing him to say anything.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఆయన అన్న వాటికి సమాధానం చెప్పే అవకాశం నాకు ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— I am not under anybody's control. సీతారామ్‌గారూ, మీరు అనవసరంగా మాట్లాడుతున్నారు – మీరు చట్టం తెలియకుండా, రూల్స్ తెలియకుండా మాట్లాడుతున్నాను. బి. ఏ. సి. నిర్ణయాలు తెలియకుండా మాట్లాడుతున్నారు. మీకు ఓపిక ఉండాలి. నారాయణరావుగారు కూడా రూల్స్‌కు వ్యతిరేకంగా నేను ప్రవర్తిస్తున్నానని మాట్లాడుతున్నారు. మీరు ఆ విధంగా మాట్లాడకూడదు.

Sri Nallapureddi Srinivasul Reddy :—We have got great respect to the Chair. We don't disobey the orders of the Chair, but he is going on talking about the Adjournment Motion.

Mr. Speaker:–That will not be allowed to go on record.

Sri Nallapureddy Srinivasul Reddy:— If it is not already disallowed, kindly allow me to answer.

మిస్టర్ స్పీకర్ :— అది రికార్డులోకి పోలేదు.

శ్రీ కె. . నారాయణరావు :-స్పీకర్ గారు బి.ఏ.సి. నిర్ణయాలప్రకారం చేయాలి........

Mr. Speaker:—Did you attend the B.A.C. ? What is it that you are talking? Unless I ask you, you don't give your advice. It is a reflection on the Speaker. మీకు అవసరం లేకపోతే నోకాన్ఫిడెన్స్ మోషన్ తెచ్చి నన్ను తీసివేయండి — అంతేగానీ ఎలిగేషన్స్ చేయడం సరైంది కాదు. నేను ఏదో మంచి చేయాలని ప్రయత్నం చేస్తుంటే — రూల్స్‌కు వ్యతిరేకంగా పోతున్నానంటూ మాట్లాడటంఏమిటి? Show me anyday since last three years when I have gone against the Rules, I am prepared to quit the office. Mr. Narayana Rao made an allegation. I am not sitting here to hear all those things.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మీ మనస్సుకు బాధ కలిగితే మన్నించండి—మాకు దురుద్దేశం లేదు—స్పీకర్ మీద మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేసే అలవాటు మాకు లేదు. స్పీకర్ అంటే మా సభ్యులకు ఎంతో గౌరవం ఉంది. మేము సబ్మిసివ్ గా కోరుతున్నాము. వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మాట్లాడుతూ తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు - దానికి సమాధానం చెప్పే అవకాశం మాకూ ఇవ్వండి అని వేడుకొంటున్నాము. We are not casting asp-rsions on the Chair. We are not disobeying the orders or rulings of the Chair. We will strictly implement and obey your orders and rulings. మీకు మనసుకు బాధ కలిగితే దయచేసి మన్నించండి—నా మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టండి అనే మాట మా మనసుకు బాధ కలిగిస్తున్నది. ఒకరిద్దరు సభ్యులు తొందరపాటుతోనో, ఆవేశంతోనో కొంచెం అన్నంత మాత్రాన....

(ఇంటరప్షన్స్)

నేను మన్నించమని కోరుతున్నాను. (ఇంటరప్టు చేస్తున్న ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి) మీ మాదిరిగా డిజ్‌వోబే చేయడం లేదు—స్పీకర్ ఆదేశాలు పాటిస్తున్నాము-డిజ్‌వోబే చేయడం లేదు—మా పార్టీ స్పీకర్ రూలింగ్‌కు కట్టుబడి ఉంటుంది. మీరు స్పీకర్‌ను డిజ్‌వోబే చేసిన సందర్భాలు ఉన్నాయి. పోడియం దగ్గరకు వెళ్ళిన సందర్భాలు ఉన్నాయి. స్పీకర్ మీద దాడి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏమన్నా పొరపాటు జరిగితే మన్నించమని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—విద్యాసాగర్ రావుగారూ, మీకు ఎంతో ఆవేశం ఉండవచ్చు—ఇటువైపు కూడా ఆవేశం ఉండవచ్చు. సభను ఎట్లా నడిపించుకోవాలి. ఇక్కడ స్పీకర్ ఉండి ఇచ్చిన ఆదేశాలు పాటించరా లేదా చూడవలసిన అవసరం ఉంది. దనికి రూల్స్ ఉన్నాయి. రెగ్యులేషన్స్ ఉన్నాయి. కానిస్టిట్యూషన్ ఉంది—అయినా కూడా లేటిట్యూడ్ ఎప్పుడైనా ఉండడం జరుగుతూ ఉంటుంది. This is the only place where the legislators can

raise their anxieties and doubts. విద్యాధరరావుగారూ. నాకు ఒకటే — ప్రొవిజన్ చూపించండి. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలవ్ అయిన తరువాత మీకు మాట్లాడే అవకాశం ఏ ప్రొవిజన్‌లో ఉంది? When a question is raised by him, before anything goes on record, I am asking him to explain under what provision he expects me to give an opportunity.

Sri Ch. Vidyasagar Rao:—Sir, the proviso to Rule 67 reads: "Provided that the Speaker may, if necessary, hear the member concerned before refusing consent under Rule 63 or holding the motion as not being in order; Provided further that where the Speaker refused him consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order." Besides the spirit, I would like to submit one thing.

Mr. Speaker:—We are guided by certain Rules. Under what provision you expect me to allow you to say further on the matter? ఎజెండాలో కొన్ని ఐటమ్స్ ఉన్నాయి — వాటిని తుర్ణంగా డిస్కస్ చెయ్యాలి. మీరు రెండు రోజుల క్రింద ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలవ్ చేశాను. నేను ఒకటే అడుగుతున్నాను — నేను ఒకసారి డిజలవ్ చేశానని చెప్పిన తరువాత, ఏ రూలు క్రింద మళ్లీ మీకు దాని మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలి?

Sri Ch. Vidyasagar Rao:—This has to be read with Rule 319.

Mr. Speaker:—Unless I permit you, you are not going to say anything.

Sri Ch. Vidyasagar Rao:—This is always deemed to be read with Rule 319.

Mr. Speaker:— You are aware that on this I have given number of rulings. I have explained para-wise and sentence-wise including commas.

Sri Ch. Vidyasagar Rao :—The hon'ble Speaker has got widest powers under Rule 319. రెండు సంవత్సరాల నుంచి చాలా ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము-డిజలవ్ అవుతున్నాయి. ఇప్పుడు ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయం సభ దృష్టికి తీసుకువచ్చాము. సీతారాంగారు మంత్రి అయితే మాకు పనిలేదు — ఒకొకరు మంత్రి అయితే మాకు అభ్యంతరం లేదు....

Mr. Speaker:—Please don't go into the merits.

Sri Ch. Vidyasagar Rao :—I am submitting all these things only to convince the hon'ble Speaker to invoke his powers under Rule 319 and allow me.

Mr. Speaker:—I must be convinced as to why I should indulge in these matters.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :—నేను చెప్పే విషయాలతో మీరు కన్విన్స్ అవుతారని ఉంది. Let me submit.

)-40 a.m. Mr. Speaker:—I have gone through your adjournment motion. There is no substance in it. You have an opportunity to raise the issue during discussion on Demands and so on and so forth and explain your case. Adjournment motion is not the proper way. That is why I have disallowed it. The prerogative of appointment of Ministers rests with the Chief Minister which nobody can question. At the Centre, it is the prerogative of the Prime Minister and at the State it is the prerogative of the Chief Minister. Subsequently, if any defects are found, it is left to the Rules and Regulations. We are not helpless. సపోజ్ యిన్‌ఫాిర్మైటరీగా యెవరయినా అప్పాయింట్ చేసిన There are various methods. Adjournment Motion is not the method - to stall all the proceedings of the House and take up this issue. మీరు నాకు ఆ యింపార్టెన్స్ చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో దానిని ఒక్క క్షణం కూడా హర్షించడానికి వీలు లేదు. మొత్తం ప్రజానీకం తర్వాత మొత్తం ప్రెస్ అంతా రియాక్ట్ అవుతుంది.

Mr. Speaker:—Don't go into the merits.

Sri Ch. Vidyasagar Rao:—Unless I go to the subject ఇద్దరి మంత్రుల మీద గ్రేవ్ క్రిమినల్ చార్జెస్ ఉండి యీ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగితే యీ రాష్ట్రంలోని అండర్ ట్రియల్ ప్రిజనర్స్ అందరూకూడా ప్రభుత్వానికి తమ కేసులు కూడా విత్‌డ్రా చేయమని అప్లయి చేసుకుంటారు. అవి విత్‌డ్రా చేయడానికి శ్రీనివాసుల్ రెడ్డిగారు సిద్ధంగా ఉన్నారా చెప్పమనండి.

Mr. Speaker:—The contents of the Adjournment Motion do not permit me to give any latitude and allow the Adjournment Motion. They do not deserve it. For that purpose I have disallowed it and I am not going to allow any further discussion.

Sri Ch. Vidyasagar Rao :—I request the hon'ble Speaker to use his extraordinary powers because it is a grave situation.

ఈ రెండు జీ. ఓ.లు యిచ్చి మంత్రులు మీద కేసులు విత్ డ్రాచేసు కుంటే యీ నాడు రాష్ట్రంలో ఉన్న అండర్ ట్రయల్ ప్రిజనర్స్ యేమంటారు? వారు తమ కేసులు కూడా విత్ డ్రా చేయమంటారు. ఇటువంటివి సభలో కంటిన్యూ అయితే యిది మాకే కాదు తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి. . . .

Mr. Speaker :—There is no such information before me.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, తమరు చెప్పింది సమంజసమే. మా అడ్జర్న్ మెంటు మోషన్ యెందుకు అలా చేయాలనే దానికి కనీసం మాకు చెప్పుకొనే అవకాశం యివ్వాలి కదా?

Mr. Speaker :— Once again I will tell you. I have gone through the Adjournment Motion. The only thing I found is the competency of the Chief Minister to appoint the Ministers.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మాకు అందులో అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రి గారు యెందుకు అప్పాయింట్ చేసినారని అనడం లేదు.

Mr. Speaker :—When once you come to that conclusion, where is the question of Adjournment Motion?

శ్రీ సి. నర్సిరెడ్డి :— ముఖ్యమంత్రిగారి పవర్ మేము ప్రశ్నించడం లేదు. అడ్జర్న్ మెంటు మోషన్ యెందుకు ఎలా చేయాలో చెప్పుకొనే అవకాశం మాకు కల్గించాలి

Mr. Speaker:—I am not allowing any discussion Nothing to go on record as far as this subject is concerned. Anyway, I have disallowed it. You do not agree with it. What is the next step to be taken ? Tell me. Everyday, are we going to recite the rules and regulations, violating them and not allowing the House to be conducted properly, how long we are going to have this ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— మమ్ములను చెప్పనిస్తే కదా ? అడ్జర్న్ మెంటు మోషన్ యెందుకు ఎలా చేయాలో మాకు చెప్పుకొనే అవకాశం యివ్వాలి కదా?

Mr. Speaker:—We have certain procedures in the House. We have an agenda here and I must go according to the agenda. In between, some notices have come and I have disposed them off. Do you expect me to discuss the same thing again and again ?

శ్రీ సి. నర్సిరెడ్డి:—అట్లా కాదు; తమరు, దీనిని యెందుకు ఎలా చేయాలో మమ్ములను చెప్పనిస్తే కదా ? కనీసం రెండు మాటలు చెప్పనివ్వండి. ఎలిగేషన్స్ లేకుండా, మంత్రులు తప్పులు చేసినారని చెప్పకుండా మనవిచేస్తాను. కనీసం ఆ అవకాశం యివ్వండి ఈ అడ్జర్న్ మెంటు మోషన్‌ను ఎలా చేయాలనే దానిమీద యెటువంటి ఎలిగేషన్ లేకుండా చెప్పదలచుకున్నాను. కనుక అందుకు అవకాశం యివ్వండి. తమకు యీ మొత్తం హౌస్‌లో యెవరూ, యెప్పుడూ మాట్లాడకుండా చేసే సర్వాధికారాలు ఉన్నాయి. కాని మాకు దీనిమీద కొద్దిసేపు మాట్లాడే అవకాశం యివ్వండి.

Mr. Speaker :—You appeal to my sympathy to seek an opportunity........

Sri C. Narsireddy :—Sir, we are craving for our rights. మా రైట్‌ను అడుగుతున్నాము. మా రైట్ యేమిటంటే మా అవసరాల కొరకు యెందుకు యీ హావుస్‌ను అడ్జర్న్ చేయాలో ఆ విషయం తెలియజేసిన తర్వాత తమరు దానిని డిజలౌ చేయడం న్యాయం. కాని, అది తెలుసుకోకుండా దానిని డిజలౌ చేయడం సమంజసం కాదు.

మిస్టర్ స్పీకర్ :—అది వాస్తవమే. ఇప్పుడు నేను పదే పదే చెప్పడం జరుగుతోంది. There are umpteen methods in the House to raise the same question, not through Adjournment Motion. అది మీరు ఆలోచించకపోతే....

శ్రీ సి. నర్సిరెడ్డి:—మాకు తోచిన విధంగా తమ ముందు పెట్టినాము. అది కాకుండా యింకా యేమైనా పద్ధతి ఉంటే చెప్పండి. అది రేపు తీసుకొని వస్తాము. మాకేమీ బాధ లేదు. తమరు దయచేసి వినండి. మేము వారిపైన ఎలిగేషను పెట్టము, తప్పులు చేసినారని చెప్పము. కాని దీనిని ఎలా చేయడం సమంజసం అనే దాని మీద మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :—నా ముందు మెటీరియల్ ఉండాలి కదా ?

( యింటరప్షన్స్ )

శ్రీ సి. నర్సిరెడ్డి:—స్పీకర్ గారిని నా రైట్ గురించి అడిగే హక్కు నాకు లేదా ? వారు అంత అల్లరిచేస్తే యెట్లా ?

మిస్టర్ స్పీకర్ :—మరల యింకొకసారి చెబుతున్నాను. మనకు యీ సభను యెట్లా నడిపించుకోవాలనే దానికి కొన్ని సాంప్రదాయాలు, రూల్సు పద్ధతులు ఉన్నాయి.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, యీ సభలో యెవరినీ కించపరచాలని, యెవరికీ నష్టం కల్గించాలని కాదు. మేము యీ ప్రభుత్వానికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో యీ మోషన్‌ను పెట్టినాము. వారు యెటువంటి పాపం చేసిన వారు కాదని, మంచివారని నిరూపించుకొనే అవకాశం వారికి కల్పిస్తూ ఉంటే వారదికాదంటే ప్రజలకు సందేహం కల్గుతుంది. కనీసం దానిని ఆలోచించాలి. దీనిని ఎలా చేస్తే వారికి న్యాయం జరుగుతుందని, అదే విధంగా వారిపైన చార్జెస్ యేమి ఉంటాయో అవి లేవని వారు నిరూపించుకోవాలి. అందుకనే దీనిని పెట్టినాము.

మిస్టర్ స్పీకర్ :—ఏ వాస్తవాలు తీసుకొని వచ్చినారో దానిని కన్సిడర్ చేసి నేను దీనిని డిజలౌ చేసినాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—తమరు వేరే మార్గాలు చూపిస్తామన్నారు. అది అయినా చెప్పండి. ఈ అడ్జర్న్‌మెంటు మోషన్ ద్వారా యీ విషయం ప్రజలు దృష్టికి, తమ దృష్టికి తేవాలనుకున్నాము. అది కాదంటే మాకే కాదు వారికి కూడా అన్యాయం జరుగుతుంది.

Mr. Speaker :–Ignorance of law is no excuse. మీరు చట్టపరంగా యేమైనా చర్య తీసుకుంటె, దీనికి నేను సలహా యివ్వడం యేమిటి? There are umpteen methods.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇప్పుడిది ఒకటే న్యాయమైన పద్ధతి. అందరికీ తమరు న్యాయం చేయగల్గుతారని, వారికి అది తప్పు అనే చెప్పే అవకాశం కల్గిస్తారని ఆశిస్తున్నాము. దానివల్ల వారికి న్యాయం కల్గుతుంది.

Mr. Speaker :–There are methods and means when injustice is done to the Ministers or anybody.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మాకు యిది ఒక్కటే మార్గం. తమరు వారికి అది తప్పు అని నిరూపించుకొనే అవకాశం కల్గిస్తే కాని వారికి న్యాయం జరగదు.

శ్రీ మహమ్మద్ రజబలీ :— తమరు అనేకమైనవి డిజలో చేసినవి, అనేకమయినవి రికన్సిడర్ చేసిన ఉదంతాలు మన యీ శాసన సభలో యెన్నో ఉన్నాయి. మేము పెట్టిన యీ అభియోగం యేదైతే ఉందో యీ సభను వాయిదా వేయమన్నాము. అది డిజలో చేయడం, వారేదో మంచిది అనుకుంటున్నారు. ఇది మంచిది కాదని తమ ద్వారా యీ సభను వాయిదా వేయమనే మా కోరిక న్యాయం అయినది. మేము మెరిట్సులోకి వెళ్లము. "రామ రాజ్యం యిస్తామనే దానికి బదులు" . . . .

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :–Nothing to go on record. I have already expunged

శ్రీ మహమ్మద్ రజబలీ :— నేనేమీ తప్పు అనడం లేదు. కొంతమందిని క్రిమినల్ నేచర్ కల్గిన వారినే దీనిలో ఉంచినారు—కేబినెట్ లో . . .

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— మీరు ఫాలో కాకుండా అబ్జెక్షన్స్ రైజ్ చేస్తూ ఉంటే I am helpless.

శ్రీ మహమ్మద్ రజబలీ :—అనేక సార్లు శాసనసభ్యుల పీఠ ఏమైనా వస్తే—ముఖ్యమంత్రిగారే వారి నోటితో చెప్పారు. నోటితో చెప్పి జి.ఓ. లు పాసు చేసే పద్ధతి సరియైనది కాదు. 10-50 a.m

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయం ఇందుకే చెప్పాను. Adjournment Motion is not the proper form.

శ్రీ మహమ్మద్ రజబలీ :— మాకు ఉన్న యిబ్బందులు మాకు ఉన్నాయి. దేశములో ఉన్నటువంటి, రాష్ట్రములో ఉన్నటువంటి చిక్కులు విడదీయడానికి

( ఇంటరప్షన్స్)

మేము ఎవరిని తిట్టాము, ఎందుకు అంత రెచ్చిపోతున్నారు ? ఎందుకు హాహాకారాలు చేస్తారు ? యిది పురోగమనమా ? తిరోగమనమా ? మమ్ములిన్ని మాట్లాడనివ్వండి,

Mr. Speaker :—I am not permitting anybody to raise further on this. Secondly, the request that I should invoke my powers under Rule 319 is rejected. This is not a fit case where I should invoke my powert under Rule 319 to give an opportunity to say on the subject.

Sri D.K. Samarasimha Reddy :—I am not going into the merits. నేను ఎవరి గురించి చెప్పను.

Mr. Speaker :—You are a responsible Member. I have respect for all the Members. నేను ఎవరినీ కించపరచడం లేదు. అండర్ మైన్ చేయడం లేదు. If you want to explain further, you please come to my chambers and explain all those things.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— చెప్పుకోవడానికి నాకు కూడా అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :— మీరు కూడా చాంబరులోకి వచ్చి మాట్లాడండి. Do you expect a discussion to take place on a matter which is not on the agenda?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— కేవలం మాకోసం కాదు. మీరే యిందాక చెప్పారు. Ignorance of law is no excuse. యిది 319 కు సంబంధించినది. మేము చెప్పేది తమరు దయచేసి వినండి. మేము ఏమి మంత్రి వర్గము మీద ఎలిగేషను చేయడం లేదు. బయట ప్రజలు ఏమనుకుంటున్నారో ఆలోచించాలి. ప్రజా ప్రతినిధులమైన మనం స్పందించాలి. మా అభిప్రాయాలను చెప్పనివ్వండి. ముఖ్యమంత్రి గారు చెబుతూ ఉండే వారు "1 పవిత్రాయ సాధునామ్.... వినాశాయ దుష్కృతనామ్" అన్నట్లుగా ఉంది యిప్పుడు."

Mr. Speaker :— Nothing to go on record.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—మాట్లాడడానికి అనుమతి యివ్వనందుకు నిరసనగా మా పార్టీ సభ్యులము వాకౌట్ చేస్తున్నాము. (శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు మరి తదితర భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి.)

శ్రీ మహ్మద్ రజబలీ: —మేము రీజన్సు చెప్పడానికి తమరు అంగీకరించక పోవడానికి

(ఇంటరప్షన్స్)

(ట్రెజరీ బెంచెస్ నుద్దేశించి)

కాస్త జాగ్రత్తగా మాట్లాడడం మంచిది. మిమ్ములను ఏమి అన్నాము. ఈ పద్ధతి మంచిది కాదు. మాకు స్వేచ్ఛ ఉంది. మాట్లాడుతున్నాము. మమ్ములను మాట్లాడనివ్వండి. ఎడజర్న్మెంట్ మోషను పై మమ్ములన్ని మాట్లాడనివ్వకుండా చేయడం వలన మేము కనీసం వివరాలు చెప్పే పరిస్థితి కూడా కలగడం లేదు.

యిది చాలా జటిలంగా ఉంది. మాకు చాలా ఆందోళనగా ఉంది. మమ్ముల్ని మాట్లాడడానికి తమరు అంగీకరించనందుకు నిరసనగా మా పార్టీ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము. (శ్రీ మహ్మద్ రజబలి తదితర కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ సి. నర్సిరెడ్డి :--- అధ్యక్షా, ఎడ్జర్నమెంటు మోషను ఇవ్వడంలో మాకు దురుద్దేశ్యము లేదు. బయట ప్రజలు అనుకునే విషయం ఎంతవరకు వాస్తవం అనేది మనం యిక్కడ చర్చించినట్లయితే వాస్తవాలు తెలిసేది. కాని మీరు దురదృష్టవశాత్తు వారిని కనికరించడం వలన ప్రభుత్వములో ఉండే వారి గురించి ఎడ్జర్నమెంటు మోషనుపై మాట్లాడనివ్వకుండా మాకు ఆ అవకాశాన్ని దూరము చేశారు. ఆ అవకాశం కల్పించినట్లయితే మాకంటే వారికే ఎక్కువ లాభం కలుగుతుంది. మీరు అవకాశం లేదంటున్నారు కాబట్టి నిరసనగా మా పార్టీ తరఫున మేమందరం సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ సి. నర్సిరెడ్డి తదితర జనతా పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

Sri D K. Samarasimha Reddy :— I am not going into the merits of the case. నేను ఎవరి గురించి చెప్పదలచుకోలేదు. నేను ఒక విషయం మనవి చేయదలచాను. ప్రతిపక్ష సభ్యులు గాని, ట్రెజరీ బెంచెస్ సభ్యులు కాని ఈ సభలో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలి. ఇక్కడ ఏమి జరిగినా బయట ప్రజలు ప్రతిస్పందిస్తారు. కాబట్టి చర్చ జరగాలి. బయట ప్రజలు ఉల్లాసముతో, ఉత్సాహముతో బయట వేచి ఉంటారు.

(Interruptions from the Treasury Benches.)

Had I said anything about anybody? Way do they get excited? Let me complete. These Rules have been made to govern this House and to reflect the public opinion. What is the spirit behind these Rules? What is the spirit behind this Adjournment Motion?

Mr. Speaker :— Umpteen times....

Sri D. K. Samarasimha Reddy:—Let me complete, then I will hear the Speaker. Ultimately, it is the decision of the Speaker. We are not questioning the prerogative of the Speaker; We are not questioning the prerogative of the Chief Minister. Any number of Ministers he can have, any type he can have, we are not going to question it. The only thing is, this is the public opinion outside. Let this House discuss it. Even today, if you read the Indian Express you will find that the court is not able to serve the summons on one of the persons· అందుకొరకు తమరితో నేను మనవి చేసేదేమిటంటే—శాసనసభ్యులు సభలో ఏమి చర్చించలేకపోతున్నారు. ఏమి చేయలేకపోతున్నారు. దుర్మార్గము జరుగుతున్నదనే అపవాదు రావద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—మిత్రులు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పిన దానికి వారు డిఫాక్టో డిజురీ చీఫ్ మినిష్టరు అయితే అయి ఉండవచ్చు. నేను దానికి ఒప్పు

కంటున్నాను. మంత్రివర్గములోకి ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదు అనేది పూర్తిగా ముఖ్యమంత్రిగారి ప్రిరాగెటివ్. రాష్ట్రములోగాని, రాష్ట్రము బయటగాని, పత్రికలలో వార్తల రూపములో రావడమే కాకుండా ఎడిటోరియల్స్ రావడం జరుగుతున్నది.

Mr. Speaker:—I have all respect for you. The only thing is, now there is nothing....

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఈ విషయం చాలా ఇంపార్టెంట్ విషయం. చర్చించవలసిన విషయం.

Mr. Speaker:—It is not proper. It does not have any substance. I have disallowed it. సభ యొక్క యితర కార్యక్రమాలు అపు చేసి.

శ్రీ యం. బాగారెడ్డి:— It is correct.. యిటువంటివి తెర్రిడిపన్స్ అవుతాయి. దీనిని చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మీరు చర్చించడానికి అనుమతి యివ్వనందుకు మా పార్టీ సభ్యులను వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ యం. బాగారెడ్డి తదితర కాంగ్రెసు సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

11-00 a.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, ఒక విషయం మాత్రం రికార్డులోకి వెళ్ళాలని కోరుతున్నాను. ఇప్పటివరకు భారత దేశములోనూ, ఏ ఇతర దేశాలలోనూ, పార్లమెంటరీ డెమొక్రసీలో, ఏ రాష్ట్రములోనూ, కూడా ముఖ్యమంత్రి చేసిన క్యాబినెట్ ఎక్స్పాన్షన్ మీద చర్చించడానికి అడ్జర్న్మెంట్ మోషన్ నోటీసు యిచ్చిన సందర్భాలు లేవు.

It is the exclusive prerogative of the Chief Minister to expand the Cabinet and to re-constitute the Cabinet. అటువంటిది ముఖ్యమంత్రి గారు చేశారు. ఇందులో తప్పేమీ లేదు. ఎవరి మీద ఆరోపణలున్నా, ఆయన తీసుకోకూడదని ఎక్కడా లేదు. Any public servant or any citizen is not guilty unless and until it is otherwise proved. కేవలం ఒక నోటీసు వచ్చింది, ఒక ఆరోపణ వుంది కాబట్టి క్యాబినెట్‌లోకి తీసుకోడానికి వీలు లేదని చెప్పడం, ప్రజాస్వామ్యంలో భావ్యము కాదు. ఆ విధంగా అయితే కాంగ్రెసు ప్రభుత్వములో ఒక మంత్రి కూడా మిగిలి వుండడు. ఆ విధంగా అయితే కేంద్ర ప్రభుత్వము అక్కడ వుండడానికి వీలులేదు. I want to go on record....
సెలవు.

Mr. Speaker:—Before adjourning the House for Tea Break, I am to announce that Matters under Rule 304 and Calling attention matters will be taken up tomorrow.

The House is adjourned for Tea.

The House then adjourned for Tea at 11-02 a. m.

The House re-assembled at 11-30 a. m.

(Mr. Deputy Speaker in the Chair)

## PAPERS LAID ON THE TABLE

Mr. Deputy Speaker:—All the Papers are deemed to have been laid on the Table.

The following papers were laid on the Table :

1. IV Annual Report of the Andhra Pradesh State Non-resident Indian Investment Corporation Limited for 1984-85 together with the Audit Report and the comments of the Comptroller and Auditor-General of India.

2. VI Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for 1980-81.

3. XXV Annual Report and Accounts for the year ended 31st March, 1986 of the Andhra Pradesh Mining Corporation Limited.

4. XIV Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for 1983-84

శ్రీ ఎ. నరేంద్ర :—ఒక్క విషయం అధ్యక్షా, టేబిల్ మీద ఇవి అన్ని పెట్టారు. ఎన్నిసార్లు చెప్పినప్పటికి అదే పొరబాటు చేస్తున్నారు. సివిల్ సప్లయిస్ ముఖమంత్రిగారికి సంబంధించినది, 1980-81 ఆడిట్ రిపోర్టు ఈ రోజున పెడుతున్నారు. 6 సంవత్సరాల క్రితమది ఇప్పుడు పెడుతున్నారు. ఇప్పటిదాకా ఏమి చేశారు? ఇదివరకు ఇట్లా ఇక ముందు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :—ఎప్పుడూ కూడా ఆడిట్ అనేది ఏ సంవత్సరానిది ఆ సంవత్సరం జరగడం కష్టం. అందువల్ల మూడు సంవత్సరాలు నాలుగు సంవత్సరాలు అయినతరువాతనే రిపోర్టు వస్తుంది. వచ్చిన వెంటనే ప్రభుత్వ పక్షాన ఏమీ ఆలస్యము లేకుండా పెట్టడం జరుగుతుంది. అయినప్పటికి భవిష్యత్తులో ఇంకా జాగ్రత్తగా ఉండడానికి ప్రయత్నం చేస్తాము.

## Annual Financial Statement (Budget) For 1987-88

(General Discussion)

Mr. Deputy Speaker :—Now, Sri Ch. Vidyasagar Rao will spek on the Budget.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, గౌరవనీయులు, మంత్రి మహేంద్రనాథ్‌గారు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో దీన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే

ఒకసారి వారికి హృదయపూర్వకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో మేము పూర్తిగా ఫెయిల్ అయిపోయినాము అని రాష్ట్ర ప్రభుత్వముయొక్క అసమర్థతను అద్దము పట్టినట్లుగా ఈ డాక్యుమెంటులో చూపెడుతున్నారు. దానికి నేను వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. జీరోబేసిడ్ బడ్జెట్ అని పునరారంభ విత్త విధానము అనేటటువంటిది ఒక దానిని తీసుకున్నారు. దానికి మవ్రుళేంగా అనుకోకుండా ఒకసారి పునరారంభ విత్త విధానాన్ని బడ్జెట్‌లో మీరు తీసుకోడానికి కారణం ఒకటే అనిపిస్తుంది. తెలుగు దేశం పార్టీ అత్యధిక మెజారిటీతో ఈ రాష్ట్రంలో వచ్చింది. దానికి కారణాలు ఎన్నెన్నో ఉన్నాయి. అవి ఇప్పుడు ఆలోచించవలసిన సందర్భం కాదు అని మనవిచేస్తున్నాను. కాని ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ అంటూ లేదు. మనం సోషలిజం వైపు పోతున్నామా, కమ్యూనిజమ్ వైపు పోతున్నామా, కేపిటలిజమ్ వైపు పోతున్నామా, ఎటువైపు పోతున్నాము అనేటటువంటి డైరక్షన్ ఈ ప్రభుత్వానికి లేదు. కాబట్టి పునరారంభ విత్త విధానాన్ని మంత్రిగారు తీసుకున్నారు. అయితే మంత్రిగారు గత బడ్జెట్ సమావేశంలో స్పష్టంగా చెప్పారు. సమాజం ఆర్థిక దరిద్రులు, నైతిక దరిద్రులు అనే వర్గాల గురించి వారు చెప్పడం జరిగింది. ఒక విచిత్రమైన తాత్విక చింతనను మంత్రి మహేంద్రనాథ్‌గారు ఈ సభకు ప్రసాదించి పెట్టారు. అధ్యక్షా, ఈ జీరో బడ్జెట్ 1970లో అమెరికాలో దీనికి శ్రీకారం చుట్టబడింది. దానిని తరువాత దాదాపు ఆరు సంవత్సరాల క్రిందనే అక్కడ అది రిజెక్టు చేయబడింది. తరువాత మహారాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని చేపట్టడం దానిలో సఫలీకృతులు కాలేక పోవడం మనం చూశాము. రిజెక్టు చేయబడ్డ సిద్ధాంతాన్ని ఎందుకూ పనికి రాదు అని భావించి ఆ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారే పనికిరాదని డస్టుబిన్‌లో పార వేసినటువంటి సిద్ధాంతాన్ని ఈనాడు తెలుగుదేశం పార్టీ తెచ్చుకున్నది అంటే కేవలం దురుద్దేశంతోనే తీసుకున్నది అని స్పష్టం చేయవలసి ఉన్నది. దానికి కారణం ఏమిటంటే రాష్ట్రప్రభుత్వానికి కావలసిన ప్రాజెక్టులను తీసుకోవడం ఆ ప్రయారిటీలను ఫిక్సు చేసుకోవడం రాష్ట్రప్రభుత్వము కావద్దు అన్న ప్రాజెక్టులను వాటికి పద్దులు కేటాయించకుండా తప్పించుకోవడానికే ఈ బడ్జెట్ పునరారంభ విత్త విధానం అనేది స్పష్టం అవుతుంది. కేవలం జీరో బడ్జెట్ మనం ప్రవేశ పెట్టినంత మాత్రాన అది హీరోయిక్ బడ్జెట్ అనబడదు. మనం బడ్జెట్‌లను పాస్ చేసుకున్నప్పటికి మనం హీరోలము కాలేము. అంతేకాకుండా మన దేశంలో సెంట్రలైజుడు ప్లానింగు ఉంది ప్లానింగు కమిషన్ విలన్‌గా ఏక్టు చేస్తున్నది. ఇది హీరో కాలేదు. ప్లానింగు కమీషన్‌ను మనం కన్విన్సు చేసి మన ఫోర్సెస్‌ను చూపించి మన ఏలోకేషన్ తెచ్చుకుంటేనే మనం సక్సెస్ అవుతాము. సెంట్రలైజుడు బడ్జెట్ కాబట్టి మనమే మనం పునరారంభ విత్త విధానం మీ ఏలోకేషన్ ఇచ్చుకుని ప్రయారిటీస్ ఫిక్సు చేసుకుంటే అది ఫెయిల్ అవుతుంది కాబట్టి దీనిమీద పునరాలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను మనవి చేస్తున్నాను.

ఈనాడు రాష్ట్రంలో ప్రాజెక్టులు కానివ్వండి ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి అంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా ఉన్నాయి. బహుశః దీనికే మంత్రిగారు పునరారంభ విత్త విధానంకి స్పష్టమైన అర్థము ఇస్తారేమోనని నేను అనుకుంటున్నాను. అంతేకాకుండా బడ్జెట్‌లో లోటు బడ్జెట్ చూపించడం ఏదో కొన్ని కొత్త పద్ధతుల ద్వారా దాని లోటు తీరుస్తాము అనుకోవడం ఎసంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మళ్ళీ దీని మీద పరోక్షంగా టాక్సులు వేసి మళ్ళీ ప్రజల మీద పన్నుల భారాన్ని పెంచడం ఇది ఎట్లా ఉంది అంటే పాడిందే పాడరా పాసిపళ్ళ దాసరి అన్నట్లు ఉంది. ఈ తరుణంలో జీరో బడ్జెట్ అనే కన్‌ఫ్యూజన్‌లో ఉంది రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు తాత్విక చింతన గురించి మాట్లాడినారు. అవి అన్ని నేను రిపీట్ చేయదలచుకోలేదు. అయినప్పటికీ ఒకసారి లెఫ్టిస్టు అంటున్నారు, ఒకసారి ఎక్స్‌ట్రీమిస్టు అంటున్నారు. ఎన్నెన్నో వితండవాదాలు వస్తున్నాయి. కేంద్రం మిథ్య అన్నారు. ఇవి అన్ని చూస్తే ముఖ్యమంత్రిగారు ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని వారు స్వీకరిస్తేనే తప్ప వారికి మనశ్శాంతి ఉండదు అని నేను భావిస్తూ ఉన్నాను. దీని మీద వారు కొంచెము ఆలోచించి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. అయితే ఇక్కడ మన రాష్ట్రం మీద కేంద్ర ప్రభుత్వం చూపెట్టే వివక్షత గురించి చెప్పక తప్పదు. ఈ రాష్ట్రాన్ని కేవలం సవతి బిడ్డగా చూస్తున్నది. మరి ఏ లొకేషన్‌లో కానివ్వండి నీటి ప్రాజెక్టులు మంజూరు ఇవ్వడంలో కానివ్వండి ఫారెస్టు క్లియరెన్సు ఇవ్వడంలో ఇది ముఖ్యంగా ఈసారి లా ఎమెండు చేసినారు. రాజీవ్ గాంధీగారి దగ్గరనే ఫైలు ఉంటుంది, వారి సంతకము అయితేనే ఫారెస్టు క్లియరెన్సు వస్తుంది మరి ఫారెస్టు క్లియరెన్సు వస్తేనే అన్ని ప్రాజెక్టులు మన రాష్ట్రంలో తెచ్చుకునేందుకు అవకాశం ఉంది. వీటి అన్నిటికి కూడా ఈనాడు కేంద్ర ప్రభుత్వం వివక్షతతో ఈ రాష్ట్రాన్ని అణచివేయాలి అనే దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని నేను స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—మీకు నచ్చిన ప్రభుత్వం ఏది? ఇదీ బాగాలేదు అంటున్నారు. అదీ బాగాలేదు అంటున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, ఈ ప్రభుత్వం ముఖ్యంగా ఏ డైరెక్షన్‌లో పోతున్నాము అనే కన్‌ఫ్యూజన్‌లో చాలా మటుకు డిపెండు అయ్యేది రెండు రూపాయలు కిలో బియ్యము మీద, తరువాత జనతా వస్త్రాల మీద. దానికి స్పందించి ప్రజలు తప్పకుండా వోట్లు వేస్తున్నారు. ప్రజల యొక్క అభిప్రాయాన్ని ఎవరైనా మన్నించక తప్పదు. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి కవచకుండలాలుగా రక్షిస్తున్నాయి. బడ్జెట్‌లో భీముని ఆహారం ఎంత కావాలో దానికి రెండు రూపాయల బియ్యము తీసుకుంటుంది రెండు రూపాయలు కే.జీ. బియ్యము లైన్సు షేరు తీసుకుంటున్నది. ఇవి అన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని రక్షిస్తున్నాయి. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి కవచ కుండలాలుగా ఉన్నాయి. ఆ ధైర్యముతోనే మిగతా వాటికి ప్రయారిటీ ఇవ్వకుండా చేస్తున్నారు. రెండు

రూపాయలు కిలో బియ్యము ఎన్ని సంవత్సరాలు ఇచ్చిన ప్రజలు తీసుకోడానికి సిద్ధముగానే ఉంటరు. జంటనగరాలకు మంచినీరు ఇవ్వడానికి శాశ్వత ప్రాతిపదిక మీద ఖర్చు పెట్టకుండా అలాంటి స్కీములు మీరు ఫైనలైజు చేయకుండా ట్రియిన్సలో ఎన్ని సంవత్సరాలు నీరు తెచ్చి ఇచ్చినా తీసుకోడానికి సిద్ధముగానే ఉంటారు కాని అది పద్ధతి కాదు. ఈ రాష్ట్రాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయడానికి ఒక చక్కని కార్యక్రమం తీసుకోకుండా తప్పదు. కేంద్ర ప్రభుత్వం, ఇంతకు ముందే అన్నట్లు ఏనాటి పెట్రో కెమికల్ ప్రొడక్ట్సు అది ఏదో వెంగళరావుగారు మొన్న ప్రకటించినారు. అది ఎప్పుడు అమలు అవుతుందో మనం చెప్పలేము. ఆ ఎనౌన్సుమెంటు తప్ప ఇన్ని సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఏమి చేయబోతుంది అన్నది మన రాష్ట్రం నుంచి కేంద్రంలో రిప్రజెంటు చేసేవారు మహావ్యక్తులు ఉన్నారు. ఇద్దరు. వెంగళరావుగారు తరువాత శివశంకర్ గారు. వారి ప్రయత్నం ఎప్పటికి కూడా ఈ కవచకుండలాలను ఏ విధంగా పీకి పారేద్దామా, ఈ రెండు రూపాయలు కిలో బియ్యములో మా పేరు ఎంత ఉంది అని చెప్పుకోవడం తప్పితే ఈ రాష్ట్రానికి వాళ్ళు వెరగబెట్టింది ఏమీ లేదు. కాబట్టి ఈనాడు మా యొక్క వైఖరి తమ ద్వారా స్పష్టంగా తెలియజేస్తున్నాను. కేంద్ర వైఖరిని నిర్ద్వంద్వంగా ఖండించవలసిన సమయం ఆసన్నము అయింది అని చెబుతున్నాను.

11-40 a.m. మన రాష్ట్ర ప్రభుత్వ లోటుబడ్జటు చూసినప్పటికి యీ ప్రభుత్వం పునరారంభ విత్త విధానం తీసుకున్నందువల్ల చాలా ప్రమాదం ఉంది. కారణం ఏమంటే ఇంతకుముందు ఉన్న విధంగా సెంట్రలైజ్ ప్లానుగా ఆంధ్రప్రదేశ్ ఏరియాకు ఏరియానుబట్టి, రిసోర్సెస్‌ను బట్టి పాప్యులేషన్‌ను చూసి ఎలొకేషన్సు వస్తాయి. మొత్తంగా భారత దేశంలో మన రాష్ట్రం 8.4 శాతం ఉంటే అందులో పాపులేషన్ 7.1 గా ఉంది. మన రాష్ట్రంలో టోటల్ పెర్ కాపిటా ఇన్‌కం 6.6 శాతం, లాండ్ అండర్ కల్టివేషన్ 7.14 శాతం ఇరిగేషన్ 6.42 శాతం ఉంది. కాని మన ప్లాన్ ఎలొకేషన్స్ చూసుకుంటే 1981-85 సంవత్సరం వరకూ కేవలం 3.2 శాతం 6 వ ప్లానులోనూ, 7 వ ప్లానులోనూ అది 2.5 శాతం ఉంది. అంటే ప్లానింగు కమీషన్ సూత్రాల ప్రకారంగా యిది చాలా తక్కువ. కాబట్టి యీ పునరారంభ విత్త విధానం రాష్ట్రానికి మంచిది కాదు. ఇక మన లోటు బడ్జటు విషయం చూసుకుంటే ప్రభుత్వానికి కట్టవలసిన బకాయిల పెరుగుదలవల్ల యిది జరుగుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానంవారు 1976 సంవత్సరం నుంచి 1980 సంవత్సరం వరకూ టాక్సుల రూపంలో ప్రభుత్వానికి 18 లక్షల 89 వేల 726 రూపాయలు బాకీ పడ్డారు. అట్లాగే సినిమా థియేటర్సు వారు ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు క్రింద 3 కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. రేస్ క్లబ్‌వారు 93 లక్షల రూపాయలు రైడింగు క్లబ్‌వారు 1.83 లక్షల రూపాయలు కంపెనీలవారు 24 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో బాకీలు పడ్డారు. కాబట్టి యీ డబ్బు వసూలు చేయడానికి ఒక డైనమిక్ థియరీ కావాలి. ఎకనమిక్ థియరీస్ డైనమిజమ్ కాదు. మనం యీ టాక్సులను వసూలుచేయడానికి నిర్దుష్టమైన

చర్యలు తీసుకుంటేనే యీ ఆర్థిక దుస్థితినుంచి యీ ప్రభుత్వం బయటపడుతుంది. ఈక బడ్జెటు ఫిగర్స్‌లోకి పోతే యీ సర్వే ఆఫ్ ఎకనమిక్స్ ట్రెండ్స్ ఆఫ్ స్టేటు ప్లాను పుస్తకంలో పేజి 115 లో వ్రాసిన విధంగా మీడియం ఇరిగేషన్ స్కీమ్స్ కోసం ఎలాటుమెంట్స్ చూసుకుంటే మినిమమ్ స్కీమ్సుకు ఖర్చు తీసుకున్నా 10020.50 లక్షలు పెట్టవలసి ఉండగా 915 కోట్ల రూపాయలు మాత్రమే చూపించాము. ఇపుడు మనం 7 వ ప్లానులో ఉన్నాము. అటువంటపుడు మనం 5వ ప్లానులోని ఎలొకేషన్స్ చేస్తే బాగుండదు. ఇపుడు 817 కోట్ల రూపాయలు ఆన్ గోయింగు వర్క్సుకు యిస్తే మన బడ్జెటు ప్రతిపాదనవల్ల ఎన్ని సంవత్సరాలకు మనం అభివృద్ధి సాధించగలము. మనం చాలా ప్రాముఖ్యమైన ప్రాజెకులు కట్టుకోవాలి. అవి ట్రయిబల్ ఏరియాస్‌లో ఉన్నాయి. అంతేకాకుండా యీ రెవెన్యూ రిసీట్స్‌వచ్చినపుడు రెవెన్యూ ఎక్కౌంటులో 1982–83 వరకూ ప్లస్‌లో ఉన్నాము. అంటే ప్లస్ రూ. 132 57 కోటు. 1983–84 లో — 88 57, 1984–85 లో — 169.04 కోట్లు 1986–87 లో రూ. 181 05 కోటు, 1987–88 లో — 12.81 కోట్లు రూపాయలుగా ఉండి అన్నీ మైనస్‌లో ఉన్నాము. ఒకసారి, రెండు సార్లు మైనస్ అయితే ఫరవాలేదు. అంటే మన ఆర్థిక పరిస్థితి ఆరోగ్యవంతంగా లేదు. మొత్తం మనకు 469 23 కోట్ల రూపాయలు లోటు బడ్జెటుగా ఉంది ఇది యింకా ఇంక్రీజ్ అయ్యే అవకాశం ఉంది. అన్నింటి కన్నా అతి ప్రధానమైన అంశం ఒకటి ఉంది మంత్రిగారు ధైర్యంగా దానిని ఇక్కడ చూపించారు సర్వే ఆఫ్ ఎకనామిక్ ట్రెండ్స్ స్టేటు ప్లానులో యీ విధంగా ఇండస్ట్రీస్ గురించి ఉంది. "While the share of Andhra Pradesh in the assistance received from NABARD and Rural Electrification Corporation increased during 1985–86, there was decline in the case of IDBI and IFCI." అగ్రికల్చరల్ డెవలప్‌మెంటుకోసము నాబార్డ్ వారు డబ్బు యిస్తున్నందువల్ల గణనీయమైన అభివృద్ధి జరుగుతున్నది, అన్ ఎంప్లాయిమెంటు పోవాలంటే రాష్ట్రంలో ఇండస్ట్రీస్ డెవలప్ కావాలి. కాని ఇండస్ట్రీస్ స్థాపన తగ్గుతున్నాయి. ఇండస్ట్రీస్‌కు బ్యాంకులు డబ్బు యివ్వడంలేదు. దానికి కారణం ఏమిటి? ఇండస్ట్రీస్‌కు డబ్బు యివ్వడానికి ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమి చేస్తున్నారనేది మహేంద్రనాథ్‌గారు తమ రిప్లయిలో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. మనదేశంలో యీనాడు ప్రజలు ఒక గ్రామీణ జీవనానికి అలవాటుపడి ఉన్నారు. అన్ని కులాలవారు సమన్వయం చేసుకొని గ్రామాలలో వారి జీవితాలను అభివృద్ధి చేసుకుంటారు. 100 సంవత్సరాల క్రితం గ్రామాలలో ప్రజలు ఏవిధంగా తమ జీవనం గడిపారో దాస్ కాపిటల్ అనే పుస్తకంలో వివరించబడింది. గ్రామాలలో చెరువులు ఉంటే ఆ చెరువులను ఏ విధంగా ఉపయోగించుకునేవారు? కమ్మరి, కుమ్మరి, ఏ విధంగా కాలం గడిపేవారు? వారి వ్యాపారాన్ని ఏ విధంగా అభివృద్ధిచేసుకునేవారు అనేది ఉంది. దానితరువాత యిపుడు ఎక్స్‌ప్లాయిటేషన్ వచ్చి గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో కూడా చెప్పడం జరిగింది. ఇపుడు కొత్తగా రెవెన్యూ మండలాలను

తీసుకున్నాము. ఇప్పటి పరిస్థితులలో గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో చూసుకోవాలి. మొన్న ఆదిలాబాదు జిల్లాలో చెరువులు పొంగడంవల్ల శ్రీయిన్ ట్యాంక్ తెగిపోయి ఎంత నష్టం జరిగిందో యిక్కడ అందరికీ తెలుసు. ఇక్కడ సభ్యులు అంతా కూడా తమ నియోజకవర్గాలలో ఏమి చెరువులు తెగినవో నని చూసుకొందుకు వెళ్లారు. చెరువులు తెగడానికి యీ తెలుగుదేశం ప్రభుత్వం కారణం కాకపోయినా గ్రామాలలో పనులు చేయడానికి యీ ప్లానులు ఏ విధంగా ఉన్నాయనేది చూడాలి. చెరువులను, కట్టలను రిపేర్స్ చెయ్యాలి. దానికి రాష్ట్ర ప్రభుత్వం చక్కని డైరక్షన్స్ యివ్వాలి. వర్షాలుపడలేదు అనుకున్నాము. వర్షము పడిన తరువాత రిపేర్స్ చేయకపోతే వరదలలో చాలా నష్టం వస్తుంది. ఇపుడు గ్రామాలలో ట్యాంక్సును సర్వే చేసేవారు ఒక డిపార్టుమెంటు. వాటి వర్క్సును కనస్ట్రక్షన్ చేసేవారు ఒక డిపార్టుమెంటు. ఇన్వెస్టిగేషన్ చేసిన విధంగా పంపిన ప్రపోజల్స్‌ను వేరొక కనస్ట్రక్షన్ డిపార్టుమెంటువారు ఆమోదించరు. అందువల్ల రివైజ్ ఎస్టిమేట్సును తయారు చేయవలసి వస్తున్నది. ఇటువంటి యిబ్బందులు ఉండకుండా కనస్ట్రక్షన్ వర్క్సును టేకప్ చేయాలి. అదే విధంగా ప్రాజెక్టులు కట్టడం విషయంలో కూడా కట్టడానికి టెండర్సును పిలిచిన తరువాత దానిపైన ఏమి జరుగుతున్నదనే స్పష్టమైన రికార్డు మంత్రిగారివద్ద ఉండాలి.

11-50 a. m. ఇక గ్రామాలకు వెడితే వృద్ధులు, వికలాంగులు, విధవరాండ్రు—ఈ మూడు వర్గాలవారు తమకు పెన్షన్స్ ఇప్పించమని మా చుట్టూ మూగుతున్నారు. ప్రభుత్వం కొంతమందికి పెన్షన్స్ ఇచ్చారు, వారు చచ్చిపోతే తప్ప కొత్త వారికి ఇచ్చే ఆస్కారం లేదు ఈ రకంగా గ్రామాలలో ప్రతి ఎం. ఎల్. ఏ. కు ఒక సమస్య ఏర్పడింది. ఇది కొంతవరకు ఓట్లు రాబట్టుకొనడానికి ఉపయోగపడవచ్చు కాని పెద్ద ప్రయోజనంలేదు. అందువల్ల అందరూ వికలాంగులనూ, తదితరులనూ సంతృప్తి పరచడానికి ఒక బృహత్తర కార్యక్రమం చేపడితే బాగుంటుంది. పెన్షన్స్ ఎన్ని రోజులు ఇస్తారు. అందువల్ల మీరు ఒక కార్యక్రమాన్ని చేపట్టకపోతే ఈ కన్‌ఫ్యూజన్ ఇంకా ప్రివేల్ అయ్యే అవకాశం ఉంది. ఇక గ్రామాలలో టీచర్ల సమస్య ఉంది, మంచినీటి సమస్య ఉంది. మంచినీటి సమస్య గురించి చాలా సార్లు అసెంబ్లీలో చర్చించాం. స్త్రీలు చాలా దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకొంటున్నారు. నేను పంచాయతీరాజ్ మంత్రిగారిని స్పష్టంగా ఒక విషయం అడుగుతున్నాను. గత 5, 6 సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం నా నియోజకవర్గంలో 75 వేల రూపాయలు డిపాజిట్ కడితే 5, 6 లక్షల రూపాయలు సాంక్షన్ చేసింది. అయితే ఇంతకాలమైనా ఆ రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఇంతవరకూ పూర్తి చేసుకోలేకపోతున్నాం. బోర్ వెల్స్ వేసే కార్యక్రమాలను, ఇతర కార్యక్రమాలను సజీగా చేయవచ్చు. డబ్బును వృథా చేయవచ్చు. కాని రక్షిత నీటి పథకాన్ని చేయాలంటే ప్రభుత్వానికి చాలా కష్టం, ఈ ప్రభుత్వానికే కాదు, ఏ ప్రభుత్వానికైనా కష్టమే. కాంట్రాక్టర్లు సునాయాసంగా డబ్బు

వచ్చే రోడ్లు, తదితర పనులను చేపడతారు. కాని రక్షిత మంచినీటి పనులు చేపట్టాలంటే ఓవర్ హెడ్ ట్యాంకు కట్టాలంటే జాప్యం అవుతుంది, కష్టం అవుతుంది కాబట్టి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అందువల్ల రక్షిత నీటి పథకాలను చేపట్టే బాధ్యతను పంచాయతీరాజ్ డిపార్టుమెంట్ నుంచి తీసివేసి అందుకు వేరే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్‌ను ఏర్పాటు చేయండి, స్పెషల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటును ఏర్పాటు చేయండి. కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది, మన డబ్బు ఉంది, ఈ డబ్బులతో సమర్థవంతంగా రక్షిత నీటి పథకాలను చేపట్టండి. నేను రెండు సంవత్సరాల క్రిందటే సలహా ఇచ్చాను. రక్షిత మంచినీటి సరఫరా పథకాలు చేపట్టడానికి సెంట్రింగ్ చేయడానికి కావలసిన మెటీరియల్ జిల్లాపరిషత్‌కు ఇచ్చామన్నారు. కాని ఏ జిల్లా పరిషత్‌లోనూ లేదు. ప్రతిసారీ మేము చర్చించి, చర్చించి విసిగిపోయాం. ఈ పనులను చేపట్టండి, లేదా మేము ఇచ్చే సలహా తప్పు అని అయినా మంత్రి గారిని చెప్పమనండి. మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే విధానపరమైన నిర్ణయం తీసుకొని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్‌నూ, ఇంజనీరింగ్ డిపార్టుమెంటునూ ఏర్పాటుచేయండి. లేకపోతే కేంద్రం నుంచి వచ్చే ఫండ్స్ గానీ, మనం ఇచ్చే ఫండ్స్‌గానీ లాప్స్ అయిపోతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంలేని స్థితిలో ఉన్నాం. ఇకపోతే గ్రామాలలో మరొక సమస్య టీచర్ల సమస్య. దృశ్య, శ్రవణ యంత్రాలద్వారా విద్యా బోధన చేస్తున్నామని ప్రకటించాము. మంచిదే. ఈనాడు స్కూల్స్ బిల్డింగ్స్ లేక చెట్ల క్రింద తరగతులు నిర్వహిస్తున్నారు, అనేక స్కూల్స్‌లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ సమస్య పరిష్కారానికి ఏ కార్యక్రమం చేపడుతున్నారు? ఈ నాడు ప్రతి గ్రామంలోని ప్రజలు ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రామాలలోని స్కూల్స్‌లో టీచర్స్ లేకపోతే సర్పంచు, ఇతర పెద్దలు కలిసి డబ్బులు ఇచ్చి ప్రైవేటు టీచర్లను అపాయింట్ చేసుకొంటున్నారు. అనేక గ్రామాలలో సర్పంచులు ఇతరులు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వేలాది మంది టీచర్సును అపాయింట్ చేసుకొంటున్నారు. ఇలాచేసి వారు పరోక్షంగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారికి సహకరిస్తున్నారు. కాని ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వడంలేదు, టీచర్సును పర్మినెంట్ చేయడంలేదు. గ్రామాలలోని స్కూల్స్ క్వాలిఫైడ్ టీచర్స్ లేక 7వ తరగతి, 10వ తరగతి పరీక్షలలో ఎంతోమంది పిల్లలు ఫెయిల్ అవుతున్నారు. నా నియోజకవర్గంలోనే ఒక స్కూల్‌లో 7వ తరగతి పరీక్షలలో పిల్లలదందూ ఫెయిల్ అయితే అందుకు కారణం ఏమిటో తెలుసుకొనడానికి ఆ స్కూలుకు నేను స్వయంగా వెళ్లడం జరిగింది. కారణం ఏమిటో తెలుసుకొంటే 7వ తరగతి పిల్లలకు పాఠాలు చెప్పే టీచరు కూడా 7వ తరగతిలో ఫెయిల్ అయిన టీచరట. ఇట్లా ఎన్ని గ్రామాలలో అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ వల్ల పిల్లలు పాడైపోయారో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారిచేత దర్యాప్తు చేయించండి. ఈ నాడు ఆంధ్ర రాష్ట్రం పురోగమించాలంటే

సామాన్య ప్రజలందరినీ విద్యావంతులను చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల ఈ సమస్యను పరిష్కరించడానికి విద్యావిధానంలో మౌలికమైన మార్పులు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఇప్పుడు మండలాలు వచ్చాయి, మండలాలకు కేటాయించిన బడ్జెటు చాలా తక్కువగా ఉంది. మండలాలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగివుండాలంటే వాళ్ళకు ఏమీ రిసోర్సెస్ లేవు. వాళ్ళు స్వంతంగా రిసోర్సెస్ క్రియేట్ చేసుకొని ఖర్చు పెట్టే అవకాశాలు లేవు. అందువల్ల కర్ణాటక ప్రభుత్వం పంచాయతీ సంస్థలకు ఏ విధమైన అవకాశం కల్పించిందో ఇక్కడ కూడ అలాంటి అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను. ఇక మనం ఎన్ని ప్రణాళికలు వేసినా సంబంధిత అధికారులు సక్రమంగా పని చేస్తున్నారా లేదా అనేది చూడడం చాలా అవసరం. ఒక ప్రాజెక్టు గురించి ఒక ఇంజనీర్ కు లెటర్ వ్రాస్తే రెండు సంవత్సరాల తరువాత అతను రిప్లయి ఇస్తున్నాడు. ఇన్వెస్టిగేషన్ విషయం పక్కకు పెట్టండి. ఇక రాష్ట్రంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. అయితే అందుకు ఒక సమగ్రమైన పథకాన్ని చేపట్టి గ్రామాలకు చొచ్చుకొనిపోయి గ్రామ ప్రజలను, సర్పంచులను మెప్పించి చెట్లు పెంచాలనే ఆలోచన చేయడం లేదు ఇక గ్రామాలలోని పశువుల ఆసుపత్రులలో పశువులు చచ్చిపోయాక మందులు సప్లయి అవుతున్నాయి. మండలాలు వచ్చిన తరువాత అన్ని రంగాలలోనూ పనులు సక్రమంగా జరగడం లేదు. ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో వుండాలనే ఆలోచనతో మండలాలు ఏర్పాటు చేసారు, ఈ ఆలోచన మంచిదే కాని ప్రాక్టికల్ గా ఇంప్లిమెంట్ కావడం లేదు. అందువల్ల మండలాలు ఏ విధంగా వుండాలి లేక మండలాలను తీసివేసి పూర్వపు పద్ధతినే అనుసరించవలసిన అవసరం ఉందా అనేది ఆలోచన చేయవలసి వుంది. పరిపాలనను స్ట్రీమ్ లైన్ చేయడానికి, అధికారులు సక్రమంగా పనిచేయడానికి, అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా వుండాలో రుస్తుంజీని సలహా అడిగారు ఆయన డబ్బులు తీసికొనిపోయారు. అడ్మినిస్ట్రేషన్ను టోనప్ చేయడానికి, పనులు సరిగా ఎగ్జిక్యూట్ కావడానికి ఏ రకమైన చర్యలు తీసుకోవాలో, అన్ని పార్టీలకు చెందిన నాయకులతోనూ, అధికారులతోనూ కలిసి ఒక ఆలోచనచేసి, రుస్తుంజీ కమిటీ రిపోర్టుపై కూడా చర్చించి ఏ విధంగా చేయాలనేది ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోండి. అంతవరకూ ఈ గ్రామాలు బాగుపడవు. ముఖ్యంగా శాంతి భద్రతలపరిస్థితి బాగా లేకపోతే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుంది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నందువల్ల ఈ రాష్ట్రంలో పెట్టుబడిపెట్టి పరిశ్రమలు స్థాపించదలచుకున్న పారిశ్రామిక వేత్తలూ, డబ్బు తెచ్చించి ఇక్కడ కొంతకాలం గడుపుదామనుకొనేవారు రాలేకపోతున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి చూస్తే కులకతులు, వ్యక్తిగత కతులూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా తీవ్రవాదుల వల్ల రాష్ట్రం పెద్ద సమస్యలో తలమునకలై ఉంది. ఇలాంటి పరిస్థితులలో

× × × × × మంత్రివర్గ విస్తరణ చేయండి, ఎవరు మంత్రి అయినా ఫరవాలేదు, వారికి తప్పకుండా గౌరవం ఇస్తాం. × × × ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. రాష్ట్రంలో దీని గురించి పోలీసులు వున్నప్పుడు తప్పకుండా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం ముందుగా సాగించాలన్నా, ముందుకుపోవాలన్నా, రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలన్నా ఈ ఇద్దరు మంత్రుల విషయం ఆలోచించాలి. వారిపై వ్యక్తిగతంగా మా పార్టీకి ఎలాంటి ద్వేషం లేదు. మాతో సహృదయంతో మాట్లాడతారు మేము కూడా అట్లాగే మాట్లాడతాము. కాని సమాజంలో ఏ రకంగా అనుకొంటున్నారో ఆలోచించాలి.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు మాట్లాడుతూ వారిపై × × × ఆరోపణ చేస్తున్నారు. వారు దయచేసి విత్‌డ్రా చేసుకొనవలసిన అవసరం ఉంది. × × × దయచేసి వాటిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. 12-00 noon

( ఇంటరప్షన్ )

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— నేరం రుజువు అయ్యేవరకు ఒక వ్యక్తిని నేరస్థుడుగానే ట్రీట్ చేస్తుంది సమాజము. ఎఫ్.ఐ.ఆర్. ఇస్యూ చేశారు. ఫలానా, ఫలానా అఫెన్సెస్‌లో అని ఎఫ్.ఐ.ఆర్. ఇస్యూ చేశారు. × × × ×

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— గౌరవనీయ హోంమంత్రిగారి గురించి మాట్లాడినది రికార్డుల నుంచి తొలగించడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— సరె అధ్యక్షా. . . . కొన్ని క్రిమినల్ కేసెస్ పెట్టబడ్డాయన్న మాట వాస్తవము. ఆ క్రిమినల్ కేసెస్‌ను మీరు జీ.వో. ద్వారా విత్‌డ్రా చేశారు. అంత అవసరం ఏమి వచ్చింది? ఇంకా ఎంత మంది సోదరులు చాలా చక్కగా ఎడ్మినిస్ట్రేషన్ చేసేవారు, చాలా సమర్థులు ఉన్నారు. ఇదంతా విచిత్రం కాదా? రాష్ట్రంలో సామాన్య మానవుడికొరకు రూపొందించిన పునఃరారంభ విత్తవిధానం ముందుకు పోవాలంటే... there must be effective administration in the State. Law and order must be strengthened in the State, ఇటువంటి ఎలిగేషన్స్ వారి మీద ఉన్నప్పుడు సమాజంలో స్పందిస్తున్నప్పుడు ఇప్పటికైనా ఇతరుల కేసులను కూడా విత్‌డ్రా చేయడం చాలా శ్రేయస్కరమని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి, కృష్ణా, గోదావరి జలాల మీద చాలా చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తాను అనుకున్న ప్రాజెక్టులను తీసుకోవడానికి గోదావరి,

---

XXX Expunged as ordered by the Chair.

కృష్ణా, బచావత్ అవార్డుగాని, సర్‌ప్లస్ వాటర్ గాని ఉందని దాని గురించి అసెంబ్లీలో చర్చించడం బాగుండదని, సలహా ఇవ్వడం జరిగింది. స్పీకరుగారి చాంబర్‌లో దానికి అనుగుణంగా చర్చలు చేశారు. కాని, ఇప్పుడు మన రాష్ట్రంలో 1985 లో శ్రీ రాజారావుగారు ఇచ్చిన రిపోర్టు-డాక్యుమెంటు ఉంది. దీనిలో కృష్ణాలో ఉన్న 800 టి.ఎం.సి.ల కన్నా ఎక్కువ అనగా దాదాపు 300 టి.ఎం.సి.ల సర్‌ప్లస్ వాటర్ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ రిపోర్టు మన ఎం.ఎల్.ఏ లకు దొరకడం లేదు గాని కర్నాటక, మహారాష్ట్ర వారందరి దగ్గర ఉన్నాయి. వారు ఈ సర్‌ప్లస్ వాటర్ మాది అంటున్నారు. మీరు అతి ఉత్సాహంతో, ఉద్రేకంతో కార్యక్రమం తీసుకోవాలని చెప్పి మీరు రాజారావు గారిని పెట్టారు. ఏవిధంగా రిపోర్టు ఇవ్వమంటే ఆ విధంగా రిపోర్టు ఇచ్చారు. 300 టి.ఎం.సిల నీరు ఉంది అని దానిలో అన్నారు. బ్రహ్మాండంగా ప్రాజక్టును రూపొందించారు, డబ్బు ఎలాట్ చేశారు. అంతేకాదు, ఇంకా 23 టి.ఎం.సి.ల నీరు మిగులుందని చెప్పారు. 'గాలిలో మేడలు కట్టడం' జరిగింది. దానికి అనుగుణంగా ఇంకా ముందుకు పోయి ఫండ్సు ఎలాట్ చేయడం తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. రాయలసీమ సోదరులకు నీరు ఇవ్వండి. రామారావుగారు దొంగ తనం చేసి అయినా సరె తప్పకుండా తెలుగుగంగ ప్రాజెక్టును తీసుకురావాలనే టటువంటి ఆలోచన ఉంది. రాయలసీమకు నీరు రావలసిన అవసరం ఉంది. కాని, ఏదైనా ఎలిగేషన్ చేస్తే ఒక మంత్రిగారు ఉరి వేసుకుంటాను అంటాడు, ఇంకో మంత్రిగారు హత్య చేసుకుంటాను అంటాడు, శ్రీనివాసులు రెడ్డిగారు జైలుకు అయినా పోయి తెలుగు గంగను చేస్తానంటాడు, ఇటువంటి ప్రసంగాలు చేస్తున్నారు. ఏ విధంగా తెలుగుగంగ చేస్తారు? ఏ విధంగా రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, వారి కన్నీరు తీర్చడానికి నీరు ఇస్తారు అనేటటువంటి ఆలోచన రావాలి. ముఖ్యంగా, మైసూరా రెడ్డి చాలాసార్లు చెప్పారు. ఈనాడు 800 టి.ఎం.సి.ల ఎస్యూర్డ్ వాటర్ ఉంది, దానిలో మాకు ఎలకేట్ చేయమన్నారు. మీ పునఃరారంభ విత్త నిధానం తీసుకుంటే, వారియొక్క వాదన సరైందిగా ఉంది. తిరిగి పునరాలోచన చేయండి? ప్రయారిటీస్ ఫిక్సు చేయండి? అని మైసూరా రెడ్డిగారు వాదనను లేవనెత్తారు. అది ఏమి అయినప్పటికీ కూడా స్పష్టంగా కోరేది ఏమిటంటే, మీరు 1985 లో ఇచ్చిన రాజారావుగారి రిపోర్టును ఫైనల్ డాక్యుమెంటుగా ట్రీట్ చేస్తున్నారా? ప్రభుత్వం ఏక్సెప్టు చేయాలి, ఏక్సెప్టు చేశారా? కాని, దీనిలోని అభిప్రాయాలకు అనుగుణంగా ప్లాన్సు వేస్తున్నారు. ఎలోకేట్ చేస్తున్నారు. దేర్ ఈజ్ నో బేస్ ఫర్ ఇట్. తరువాత మళ్లీ ఆలోచన వచ్చింది. రాజారావు గారి రిపోర్టు తప్పు అని, రాజారావుగారు తప్పు చెప్పారని, త్రీ మెన్ కమిటీ వేశారని స్పష్టంగా తెలుస్తున్నది. ఆ కమిటీలో సర్‌ప్లస్ వాటర్ అయిన 300 టి.ఎం.సి.ల నీరు ఉందని అంటున్నారు, లేదని అంటే, ఏ విధంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారు? కన్‌ఫ్యూజన్‌గా ఉంది. క్లియర్ చేయవలసిన గురుతరమైన బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద ఉంది. ఈనాడు. రాష్ట్రంలో ఇంజనీర్లు వారి ఇష్టంవచ్చినట్లు వారి అభిప్రాయాలను చెప్పుతున్నారు.

వారి అభిప్రాయాలు విచిత్రంగా ఉన్నాయి. ప్రభుత్వం కూడా మళ్ళీ జంట నగరాలకు మంచినీరు ఎక్కడనుంచి తీసుకురావాలనే దానికి కృష్ణా, గోదావరా అనే విషయాన్ని ప్రజాభిప్రాయ సేకరణకు ఇవ్వడం చాలామంది రాజకీయపార్టీలకు చెందినవారందరూ కూడా ప్రభుత్వానికి నివేదికలు, తమతమ అభిప్రాయాలను సమర్పించారు. అయినప్పటికీ ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలేదు. జంటనగరాలకు నీరు తీసుకురావాలన్న విషయాన్ని మళ్ళీ ప్రభుత్వం ఎందుకు పూడ్చిపెట్టింది? ఈనాడు అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు జంటనగరాలలో ఉన్నారు. ఈనాడు మంచి నీటి సమస్యను శాశ్వత పరిష్కారం చేసే కార్యక్రమం తీసుకోవాలని చెప్పారు. ఎందుకు జాప్యం జరుగుతోంది? కేవలం 2 రు. కిలో బియ్యం కార్యక్రమం నమ్ముకున్నారు తప్ప జంటనగరాలకు చెందిన లక్షలాది మంది ప్రజలు చస్తున్నారనే ఆలోచన ఈ ప్రభుత్వానికి రాకపోవడం చాలా విచారించదగిన విషయం. రెండు, మూడు గ్రూపుల ఇంజనీర్ల అభిప్రాయాలు స్పష్టంగా పుస్తకాల్లో వచ్చాయి. కాన్ఫిడెన్షియల్ పుస్తకమని మాకు ఇచ్చారు. అది అంతా పేపరులో వచ్చింది. అయితే, 1985 రిపోర్టులోని ఒక విచిత్రమైన విషయం మీ ముందుంచుతాను. ఈ రాజారావు గారి రిపోర్టులో 80 వ పేజీలో కూడా ఉంది. జూరాల ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టుల వాటి నీటిని ఇంకా ఉపయోగించుకోవడం లేదని స్పష్టం చేస్తున్నాను. బచావత్ అవార్డులో ఎస్యూర్డ్ వాటర్ 3.90 టి.ఎం.సి. ట్విన్ సిటీస్‌కు ఉందనేది ఒక విచిత్ర సంఘటన మనకు దీంట్లో కనిపిస్తుంది. ఎస్యూర్డ్ వాటర్ ట్విన్‌సిటీస్‌కు 3.90 ఉంటే ఇన్ని రోజులు ఎందుకు ఊరుకున్నారు? ఎన్నోసార్లు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఎన్నోసార్లు ఎంతో సమయం వృథా అయి సభ వాయిదా పడడం జరిగింది. అయినప్పటికీ కనీసం ప్రభుత్వానికి ఇంతవరకు 3.90 ఎస్యూర్డ్ వాటర్ ఉందని ఆలోచన రాకపోవడం, దానికి ప్రణాళిక లేకపోవడం, కనీసం మెన్షన్ చేయకపోవడం చాలా దురదృష్టకరంగా ఉంది. 1985 లో రాజారావు గారి రిపోర్టు తప్పుల తడక అయిన ప్రకటించకపోవడం, ఆ తప్పుడు డాక్యుమెంటును పట్టి ఇంకా మీరు ప్రణాళికను తయారు చేయడం చాలా విచిత్రంగా ఉంది. మళ్ళీ సమగ్రంగా దర్యాప్తు చేయించండి? ఇంజనీరు నిపుణులు వారి అభిప్రాయాలను పాటించండి? మనకు ఎంత సర్‌ప్లస్ వాటర్ వుంటుంది? దానికి ఎన్ని సంవత్సరాలు కేటాయిస్తే బాగుంటుంది? ఇది ఎక్కడ పోతుంది, మనం చెప్పలేని పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో ఉంది. ఈనాడు రాష్ట్ర పరిస్థితి చాలా దీనావస్థలో ఉంది.

మిగతా కేటాయింపుల విషయంలో కూడా కొంత ప్రాంతీయ విభేదం వుందనే విషయం కొన్ని వర్గాలలో వున్నది అది తెలంగాణా కానివ్వండి, 12-10 p m.
రాయలసీమ కానివ్వండి, ప్రాంతీయ విభేదం చూపిస్తున్నారనే ఆలోచన ప్రజల్లో వుండడం మనం చూస్తున్నాము. ఒకవేళ కృష్ణా వాటర్ ను నాగార్జునసాగర్ నుండి జంటనగరాలకు డైవర్టు చేసినట్లయితే ఆయకట్ ఏరియాలో వున్న ప్రకాశం జిల్లా వారు సఫర్ అవుతారనే ఆలోచనను కూడా దృష్టిలో వుంచుకో

వలసిందిగా కోరుతున్నాను. దీనంతటికి మూలకారణం ప్రభుత్వంయొక్క మిస్‌హ్యాండలింగ్. గోదావరి, కృష్ణా ఈ రెండిటిలో ఏదో ఒక స్కీమును రెండు సంవత్సరాల క్రితమే ఫైనలైజ్ చేసి వుంటే ఎవరూ ఇలా రియాక్ట్ అయి వుండే వారు కాదు. కృష్ణానుండి నీరు తెచ్చే విషయం గురించి రెండు సంవత్సరాల క్రితమే ఇంజనీర్లు స్పష్టంగా చెప్పారు. ఆ సందర్భంగా అన్ని ప్రతిపక్షపార్టీలకు చెందిన వారు వచ్చినప్పుడు భేదాభిప్రాయాలను క్రియేట్ చేసి ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టేటటువంటి ఒక అవకాశాన్ని ముఖ్యమంత్రిగారే స్వయంగా కల్పించారు. దాన్ని కూల్ చేయవలసిన బాధ్యత వారి మీదనే వుందని స్పష్టం చేస్తున్నాను.

ఇక లా అండ్ ఆర్డర్ విషయం తీసుకుందాము. ఎన్నో వరకట్నం చావులు, లాకప్ డెత్స్ గురించి జరిగాయి. నేడు మన రాష్ట్రంలో వున్న పరిస్థితుల దృష్ట్యా పోలీస్ వ్యవస్థ చాలా అవసరం. ఒక న్యాయబద్ధమైన సమాజం ఏర్పడేంతవరకు ఈ పోలీస్ వ్యవస్థ వుండక తప్పదు. మనం వారిని విమర్శించినా, ఈ రాష్ట్రానికి పోలీస్ అవసరం అనే విషయం కాదనలేము. ఈ పోలీస్ సెటప్‌లో తప్పక కొన్ని మార్పులను తీసుకురావాలి. పోలీస్ వారు కేవలం క్రిమినల్స్‌ను శిక్షించడానికి, హెరాస్ చేయడానికి మాత్రమే వున్నారనే ప్రిజుడిస్ మైండ్‌తో ప్రజలు వున్నారు. దీన్ని తొలిగించాలి. ఇదివరలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడే, ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో పోలీస్ అధికారులతో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయించారు. హార్డ్‌కోర్ క్రిమినల్స్, పేదరికంలో వున్న ప్రజలవద్దకు వెళ్ళి పోలీస్ అధికారులు మాటలాడి, వారిని కన్విన్స్‌చేసి వారు క్రిమినల్ యాటిట్యూడ్ నుండి బయటపడి సామాన్య సమాజంలోనికి వచ్చే ఒక అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆ విధానాన్ని గురించి ఈ ప్రభుత్వం కూడా ఆలోచించాలి: ఒక ప్రోగ్రామ్‌ను చాకౌట్ చేసి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఫార్మింగ్ మెథడ్‌లో పోలీస్ డిపార్టుమెంట్‌కు కొంత కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అలా చేసినట్లయితే ప్రజలకు, పోలీసులకు మధ్య చక్కని సద్భావన కలిగే అవకాశం వుంటుంది. లేనిచో రెండువర్గాలకు మధ్య దూరం తగ్గదు; విడివిడిగానే వుండిపోతాయి.

ఈనాడు అవినీతి అనేది అన్నిరంగాలలోను వుంది. దాన్ని కంట్రోల్ చేయలేక పోతున్నాము. కంట్రోల్ చేయడం త్వరలో సాధ్యం కూడా కాకపోవచ్చు. ఈ విషయంలో అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలను తీసుకుంటుందా? లేదా? 1983 నుండి రాష్ట్రంలో ఈ యొక్క అవినీతిని అరికట్టడానికి ఏవిధమైన చర్యలను తీసుకుంటున్నారు? ఈనాడు భారత దేశంలో మాత్రమే కాదు. యావత్ ప్రపంచంలో అందరూ 'బోఫర్స్' స్కాండల్ గురించి చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వం గ్రామ గ్రామానికీ వెళ్ళి బోఫర్స్ స్కాండల్‌లో ప్రధానమంత్రి యిన్‌వాల్వ్ అయినారని, ఆయన నైతిక బాధ్యతను వహించి రిజైన్ చేయాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావుగారు, రాజీవ్ గాంధీ గారిని, 'మీరు రిజైన్ చేయండి. బోఫర్స్ స్కాండల్‌లో రూ. 1700 కోట్లలోను పర్సెంటేజ్ క్రింద రూ. 50 కోట్లయినా వుంటుంది అని నిర్ధారణ చేస్తున్నారు. రూ. 50 కోట్ల ముడుపులు మీకు ముట్టాయి, మీరు నైతిక బాధ్యతను వహించి రిజైన్ చేయండి' అని చెప్పడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి ఈ సందర్భంగా ఒక విషయం తీసుకువస్తున్నాను. పామోలిన్ ఆయిల్ గ్రామాల్లో దాదాపు పూర్తిగా దొరకడంలేదనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మలేషియా నుండి పామోలిన్ ఆయిల్ విశాఖ రేవుకు వచ్చిన తరువాత, అక్కడి నుండి వివిధ జిల్లాలకు పామోలిన్ పోతుందనీ అనుకుంటున్నాము. కానీ యిందులో పెద్ద కుంభకోణం వుంది. దాదాపు 100 కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం యిది. నేను ముఖ్యమంత్రిగారికి కాని, యితర మంత్రివర్గ సభ్యులకు కానీ ఈ విషయంలో సంబంధం వుందని ఎలిగేషన్ చేయడం లేదు. కానీ వీరి అండదండలతో జరిగింది. దాదాపు రూ. 100 కోట్లకు సంబంధించిన కుంభకోణం ఈ మధ్య బయటబడింది, పేపర్లలో కూడా వచ్చింది.

( ఇంటరప్షన్స్ )

రోజూ ముఖ్యమంత్రి రామారావు గారు లెక్కలు తేలక బాధపడుతున్నారనే విషయం కూడా తెలుసు. ఈ నాడు రాష్ట్రంలో ట్యాంకర్స్ ఎవరికి వున్నాయి? వారి సంబంధ బాంధవ్యాలు ప్రభుత్వంతో ఏ విధంగా వున్నాయి? రాష్ట్రంలో ట్యాంకర్స్ ఓనర్స్ ఎందుకు వున్నారు? ఇప్పటికి రూ. 100 కోట్ల కుంభకోణం జరిగింది. రూ. 100 కోట్ల కుంభకోణం జరుగబోతున్నది. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ చేయించవలసి వున్నది. రాజీవ్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణం కంటే మించిన కుంభకోణం రామారావు ప్రభుత్వంలో వుందనే విషయం దీని వల్ల తెలుస్తుంది. అధ్యక్షా, సభ్యులు ఈ విషయంలో (పామోలిన్) లెక్కలు తెలుసుకోవలసిన అవసరం వుంది, కరీంనగర్ జిల్లాలో ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం ఎంక్వయిరీ చేయిస్తే రూ. 36 లక్షలు లోటు తేలిందని పేపర్‌లో వచ్చింది. ఇది అవసరమైన ఆరోపణ కాదు. రాష్ట్రప్రభుత్వాన్ని కలిచివేయబోయే సంఘటన యిది. ఇది పెద్ద విషమ సమస్యగా మారబోతున్నది. దీనిని వెంటనే అరికట్టడానికి, ముఖ్యమంత్రిగారు నైతిక బాధ్యత వహించి ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం వున్నది. ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయవలసిన అవసరం వున్నది. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసికుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, 1987-88వ సంవత్సరానికి గాను ఆదాయవ్యయ అంచనాల పట్టిక ఎప్పటి మాదిరిగానే, సాంప్రదాయం ప్రకారం ఈ సారి కూడా ఈ సభ పరిశీలించి మంజూరు చేయడానికి అందించబడిన విషయం వాస్తవమే. కాని ప్రభుత్వం ఈ సభకు బడ్జెట్‌ను అందించిన తరువాత చర్చలు జరిగేటప్పుడు విని తగు సవరణలు చేస్తే బాగుంటుంది. సభలో సభ్యులు చేసే చర్చలను గురించి, ఆలోచనలనుగురించి, సమస్యల పరిష్కారం గురించి యిచ్చే

సలహాలను గురించి ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తున్నదా? గత నాలుగు సంవత్సరాల అనుభవాన్ని బట్టి చూస్తే ఏ ఒక్క సంవత్సరం కూడా ఈ బడ్జెటులో మార్పులు గాని చేర్పులు కాని, విధానాలలో గాని, ఇతరత్రాగాని ఏమయినా సలహాలను ఆచరణలో పెట్టడం జరిగిందా అని చూస్తే, ఒక్కటి కూడా కనపడటం లేదు అధ్యక్షా, ఎంతో మంది సభ్యులు, ప్రజలచే ఎన్నుకోబడిన వారు ప్రజల సమస్యలతో ముడిపడిన వారు ఈ సభలో చెప్పుతున్నప్పుడు, జనరల్ డిస్కషన్స్‌లో అయినా కనీసం ముఖ్యమంత్రిగారు వుండి, కూర్చొని, సభ్యులు ఇచ్చే సలహాలు ఏమిటి, ప్రజాభిప్రాయం ఏమిటి అని కనుక్కొనే ప్రయత్నం చేయలేకపోవడం విచారకరం, శోచనీయమైన విషయం అని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. శ్రీ విద్యాసాగర్ రావుగారు తదితర సభ్యులు, కొందరు మంత్రుల మీద ఆరోపణలు వున్నాయని, వారిని మంత్రులుగా ఎందుకు చేశారనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తే, ఆ విషయం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ యిస్తే, యితరత్రా కూడా ఎన్నోరకాలుగా చర్చించవచ్చునని, ప్రభుత్వం దృష్టికి, సభ దృష్టికి తీసుకురావచ్చునని స్పీకర్ గారు చెప్పారు. కొన్ని అంశాలను అప్పటికప్పుడే రికార్డులనుండి తొలగించాలని మరొక వైపు ఆదేశాలు ఇస్తున్నారు స్పీకర్ గారు.

-20 p.m. అది చాలా విచారకరం. శోచనీయం. సత్యమైన మాటలు చెపితే ఎందుకు రికార్డ్సు నుంచి తొలగించమంటారు? పార్లమెంటులో బోఫర్స్ విషయములో ప్రధానమంత్రి మీద చెప్పడం లేదా? ఎన్. టి. రామారావుగారి పేరు చెబితేనే ఉలిక్కిపడతారు ఎందుకు అనేది నాకు అర్థం కావడం లేదు. నిజం వినడానికి కష్టముగా ఉందా?

( ఇంటరప్షన్స్ )

నిజము వినడానికి ఓపిక ఉండాలి. మీరు ఎందుకు తొందర పడతారు, మీరు నేర్చుకోవలసింది ఉంది. మేము తప్పులు చేస్తే మీరు చెప్పవచ్చు. మేము హంతకులని చెప్పవచ్చు. మాపైన నేరాలు ఉన్నాయని చెప్పవచ్చు. అవి అన్నీ ఏమీ చెప్పకుండా మీరు ఉలికిపడతారు ఎందుకు? ముఖ్యమంత్రిగారి పేరు తీసుకుంటే ఏదో బాధ కలిగినట్లుగా ఉంటారు. ముఖ్యమంత్రిగారిని నిలదీసి అడిగే అధికారం ఈ సభకు ఉంది. మేము తప్పులను బయటకు లాగే హక్కు ఉంది, మీరు చేసే పొరపాట్లను ఎత్తి చెప్పే బాధ్యత మాపైన ఉంది. జనం కళ్ళు మూసుకొని లేరన్న విషయాన్ని గమనించాలి అని మిమ్ములను హెచ్చరిస్తున్నాను. రేపు ప్రజల ముందుకు పోయి వీటన్నిటికి జవాబు చెప్పవలసిన అవసరం ఉందనేది మనసులో ఉంచుకోవాలని, గుర్తుంచుకోవాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

ఏది ఏమైనప్పటికి మాట్లాడే హక్కు నాకు ఉంది. అవకాశం తీసుకొని మీరూ మాట్లాడండి. ఎందుకు భయపడుతున్నారు. గుమ్మడికాయల దొంగంటే

భుజాలు తడుముకున్నట్లుగా ఉంది మీ వ్యవహారం చూస్తే నాకు. ఆ పని మీరు చేయవద్దని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి:— ఈ సభలో సభానాయకుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు అపోజిషన్ వారు అనేక గొడవలు చేసిన సంఘటనలు మనము ఎన్నో చూశాము. మమ్ములను సభా సాంప్రదాయాలను నేర్చుకోవలసిందిగా గౌరవ సీనియర్ సభ్యులు అంటున్నారు, మేము నేర్చుకోవడానికి సిద్ధముగా ఉన్నాము వారు నేర్పె సభా సాంప్రదాయాలు. దయచేసి ఎవరైతే సభా సాంప్రదాయాలు నేర్చుకోమంటున్నారో వారే సభను అనవసరముగా ఇబ్బంది పెట్టి మమ్ములను ఉలికిపడుతున్నారు అంటున్నారు. వారిని గౌరవముగా ఆ మాటను విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను విత్‌డ్రా చేసుకొనే ప్రసక్తి లేదు. ఎప్పుడూ కూడా నేను ఈ సభలో తప్పుడు మాటలు మాట్లాడడం గాని, నాకు తెలిసినంతవరకు తప్పుదారిని పోవడం గాని జరగలేదు; ముందు కూడా జరగబోదనే హామీ తమ ద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను. ఏది ఏమైనప్పటికి ముఖ్యమంత్రిగారు ఈ సమావేశములో ఉండి జనరల్ డిస్కషన్స్‌లో సభలో ఏమి చెపుతారో, ప్రజాప్రతినిధులు ఏమి చెపుతారో, ప్రజల యొక్క అభిప్రాయం ఏమిటో, ఈ బడ్జెట్‌ను ప్రజలకు అనుకూలంగా, అభివృద్ధికి అనుగుణంగా ఏ విధంగా రూపొందించాలి అనేటటువంటి విషయములో కనీసం ఈ తూరి అయినా కనుక విన్నట్లయితే రేపు రాబోయే సంవత్సరానికి ఆ అభిప్రాయాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించే అవకాశం ఉండేది. కాని అది అంటూ ఏమీ లేకుండా పోయింది. ముఖ్యమంత్రిగారికి అసలే రాజకీయ అనుభవం లేదు, డెవలప్‌మెంట్ అంటే ఏమిటో తెలియదు మరి. అట్లాంటి వారు కనీసం ఇక్కడయినా సభ్యులు, అనుభవం కలిగిన వారు చెప్తున్నప్పుడు విని, తెలుసుకొని అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయకపోవడం చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. నిన్న కాక మొన్ననే శ్రీనివాసుల్ రెడ్డిగారు మా బాబుల్ రెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే వారు ఖండిస్తూ చెప్పారు. బాబుల్ రెడ్డిగారికి బోఫర్స్ విషయములో ఎంతో మర్యాద ఇచ్చినారట పబ్లిక్ మీటింగులో పిలిచి అడ్రస్ చేయడానికి. ఇది పెద్దలు ఇచ్చేటువంటి మర్యాద. ఈ ఎన్. టి. రామారావు, ముఖ్యమంత్రిగారు కాని, శ్రీనివాసుల్ రెడ్డిగారు కాని, తెలుగుదేశం పార్టీ వారు కాని ఇది వారు ఇచ్చిన మర్యాద కాదు. ప్రజలకు సంబంధించిన విషయములో ఎవరు అవసరం అనుకుంటే వారు ఆ పరిస్థితులలో, ఆ పోలసీకి అనుగుణంగా మాట్లాడవలచుకొంటే మాట్లాడే వారందరికి హక్కు ఉంది. బోఫర్స్ విషయంలో మీరు, మేము అంతా కలసి చెపుతున్న విషయం. వారు వచ్చి ఆ సమావేశములో మాట్లాడారు అంటే దానికి మీరు ఏదో మర్యాద ఇచ్చామని చెప్పుతుంటే అది తప్పు. ఇంకా శ్రీనివాసుల్ రెడ్డిగారు ఏమి చెప్పారు అంటే — మా

దయా దాక్షిణ్యాలపైన జనతా పార్టీ వారు ముగ్గురు లెజిస్లేటర్స్ ఈ రోజు శాసనసభలో ఉన్నారని........

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నర్సిరెడ్డిగారు, బడ్జెట్ కి కన్ ఫైన్ అయి మాట్లాడండి. వాల్యుబుల్ టైమ్ పోతోంది.

శ్రీ టి. సీతారామ్:— నాలుగు సార్లు ప్రజల ముందుకు వెళ్ళారు. ఏమయిందో అందరికి తెలుసు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—శ్రీనివాసుల్ రెడ్డిగారే చెప్పారు. వారు మాట్లాడ మంటే నేను కూర్చుంటాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— బడ్జెట్ కి కన్ ఫైన్ అయి మాట్లాడండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :—శ్రీనివాసుల్ రెడ్డిగారు మా దయాదాక్షిణ్యాలపైన ముగ్గురు జనతా లెజిస్లేటర్స్ ఈ సభలో ఉన్నారని చెప్పినారు. వారు పత్రికా ముఖంగా చెప్పారు.

శ్రీ టి. సీతారామ్ :—శ్రీనివాసుల్ రెడ్డిగారు పత్రికాముఖంగా ఖండించారని గౌరవసభ్యులు చెపుతున్నారు. వారిని కూడా పత్రికా సమావేశం ఏర్పాటు చేసి చెప్పుకోమనండి, ఖండించమనండి. కాని అమూల్యమైనటువంటి బడ్జెట్ మీద శాసనసభలో డిస్కషన్ జరుగుతూ ఉంటే ఇలా మాట్లాడటం న్యాయమా?

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి :—జనరల్ డిస్కషన్ లో అన్నీ మాట్లాడవచ్చు. నాకు ఇష్టం వచ్చినది నేను మాట్లాడతాను, నన్ను ఎవరూ అభ్యంతర పెట్టలేరు. శ్రీనివాసుల్ రెడ్డిగారు మా దయాదాక్షిణ్యాలపైన ముగ్గురు జనతా లెజిస్లేటర్స్ శాసనసభలో ఉన్నారని చెప్పారు. ఆ రోజు అజ్ఞాతవాసములో ఉన్నరోజున ఈ మహేంద్రనాథ్ గారు, అశోకగజపతిరాజుగారు—వీరంతా తలదాచుకొనే స్థలం లేనిరోజు అటు కర్నాటకకు వెళ్లి మా హెగ్డేగారి దగ్గర తలదాచుకున్నారే! అంతా మరచిపోయారా మేము చేసిన సాయం. మా దయాదాక్షిణ్యాల మీద మీరు ఈ రోజు ఇక్కడ కూర్చున్నారు, మరచిపోయారా అని తమ ద్వారా నేను ప్రశ్నిస్తున్నాను.

ఏది ఏమైనప్పటికి నేను రాజకీయాలలో తలదూర్చదలచుకోలేదు. నేను ఎంతసేపటికి మాట్లాడేది దురుద్దేశముతో కాదు. మనము ఒకరిని ఒకరు అర్థం చేసుకోవాలి, ఒకరిపట్ల ఒకరు తెలుసుకొని మాట్లాడాలి కాని కేవలం ఒక పనికిరానటువంటి ఆవేశములో మనము కొన్ని మరచిపోతున్నాము. మన తెలివితేటలు పని చేయని స్థితికి దిగజారడం అనేది చాలా విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను

ఏది ఏమైనా ఈ బడ్జెటు ఏదైతే ప్రతి సంవత్సరం ఈ సభ ముందు పెడతారో దానిపైన మేము ఎన్నోసార్లు ఎన్నో అభిప్రాయాలు సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపించడం అనేది సాధారణంగా జరుగుతూ వస్తూనే ఉంది. కాని చెవిటివాని ముందు శంఖు ఊదినట్లుగా మేము ఎన్ని మాటలు చెప్పినా ఎన్ని అభిప్రాయాలు చెప్పినా వాటికి అనుగుణంగా కనీసం వచ్చే బడ్జెట్‌ను అయినా రూపొందిస్తారేమోనని చెప్పితే అదేమీ లేకుండా మేము పట్టిన కుందేటికి మూడేకాళ్ళు అనే పద్ధతి వారు అవలంబించడం చాలా విచారకరమైన విషయమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ గత నాలుగు సంవత్సరాలలో ఈ సమావేశాలు అయితేనేమి, ఈ గౌరవ సభ్యులు అయితేనేమి, అన్ని పార్టీలవారికి ఈ సాంప్రదాయాలు ఏవైతే ఉన్నాయో, పాటించవలసినవి ఏవైతే ఉన్నాయో వాటిని పాటించకపోవడం వల్ల ఈ సభను దిగజార్చడమే కాకుండా గౌరవసభ్యుల మర్యాదను చాలా వరకు తగ్గించడం జరిగిందని తమరిద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. గతములో శాసనసభ్యులు ముఖ్యమంత్రికి, మంత్రులకు, చీఫ్ సెక్రటరీకి, కలక్టర్సకి, లెటర్స వ్రాస్తే వెంబడే వాటికి జవాబులు వచ్చేవి. వాటికి ఏదో సమాధానం వచ్చేది. కాని గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగారికి వ్రాస్తే దయతో ఎక్నాలెడ్జిమెంటు మాత్రము పంపుతారు. కాని నెలల తరబడి వేచి చూసినా సమాధానాలు రాకుండా పోతున్నాయి. లక్షా ఏభై వేలు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులు ఎవరైతే ఉన్నారో వారికే ఈ ప్రభుత్వం జవాబు చెప్పలేక పోతూఉంటే మామూలు సాధారణ మానవులకు ఈ ప్రభుత్వం చెపుతుందా అని నేను తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను. కనీసం ఇప్పటికయినా మారాలి. గతములో శాసనసభ్యులు ఏ కలెక్టర్ దగ్గరకు, సెక్రటరీ దగ్గరకు వెళ్ళినా వారు అప్పుడే కన్సరన్డు వారిని పిలిపించి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేసే ప్రయత్నం చేసేవారు. దురదృష్టవశాత్తు ఈ మధ్యనే ఈ సాంప్రదాయానికి స్వస్తి చెప్పారు. శాసన సభ్యులు సెక్రెటరీలను కానీ కలెక్టర్లను కానీ ఇంకా ఎక్కడయినా ఏ అధికారుల వద్దకు వెళ్ళినా గంటల తరబడి ఉన్నా ఇంటర్వ్యూ రాకుండా, సమస్యలను అధికారుల ముందు పెట్టకుండా ఉండే పరిస్థితి రావడం చాలా విచారకరం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాసన సభ్యులతో అధికారులు ఏ విధంగా ఉండాలనే దానిపై అప్పుడప్పుడయినా జి. వో. లు. సర్క్యులర్స అధికారులకు పంపేవారు. ఈ మధ్య అధికారులకు అటువంటి సర్క్యులర్స ఉన్నాయని కూడా తెలియదు, ఈ మధ్యనే గౌరవ మంత్రి మహేంద్రనాథ్ నా నియోజక వర్గంలో నాకు తెలియకుండా ఒక సబ్ ట్రెజరీ ఆఫీసుని పెట్టారు. మంత్రిగారే స్వయంగా ఈ సాంప్రదాయాలకు స్వస్తి చెబుతు ఉంటే..... 12-30 p.m.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఇది నూటికి నూరు పాళ్లు అబద్ధం.

శ్రీ సి. నర్సిరెడ్డి :—"అబద్ధం" అనేది అన్‌పార్లమెంటరీ. సత్యదూరం అనాలి. ఆ మాట విత్ డ్రా చేసుకోమనండి. వారు పెద్దలు. ఇప్పుడయినా నేర్చుకోవాలి. అన్యథా, మీరు కూడా కనికరించకపోతే ఏమి చేస్తాను? ఏదయినా కానీ నాకు మాత్రం ఎప్పుడూ కూడా సత్యదూరమైన మాటలు చెప్పే అలవాటు లేదు. ఆ అవసరం అంతకంటే లేదన్న విషయం తమ ద్వారా చెబుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి కూడా వ్రాశాను. ఇక ముందు ఈ విధంగా జరగకుండా ఉండాలని కూడా వారు జవాబు వ్రాశారు. ఏమి జరుగుతుందనేది మంత్రిగారే చూడాలి. నేను చెప్పవలసిన పని లేదు. ఏది ఏమైనా సభ్యుల మర్యాదను తిరస్కరించడం జరుగుతోంది.

ఇక బడ్జెట్ చూస్తే, పన్నులు ఏ విధంగా వేశారు, ఏ మేరకు వేశారు, ఈనాడు రాష్ట్రం ఎంత భారం మీద ప్రజానీకం మీద మోపుతోంది అనే విషయం ఆలోచిస్తే, 1982-83వ సంవత్సరంలో టాక్సెస్ ఎండ్ డ్యూటీస్ మన రాష్ట్రంలో రు. 803 కోట్లు ఉండేది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ రోజు 1987-88లో ఆ మొత్తం రు. 2,195 కోట్లకి పెరిగింది. దాదాపు రెండున్నర రెట్లు పెరిగింది. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో చూస్తే, పట్టణ ప్రాంతాలలో చూస్తే, ఎక్కడయినా రెండున్నర రెట్ల అభివృద్ధి కనిపిస్తుందా? జరిగిందా? డబ్బు మాత్రం పెంచారు. మామూలు మనిషి మీద మోయలేని భారం వేశారు. డీజిల్, పెట్రోల్, కరెంట్, బస్ చార్జీలు పెంచారే? ఇంత డబ్బు వస్తోంది కానీ ఆ మేరకు అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు. ఇంత డబ్బు వచ్చిన తరువాత, ఇంత అభివృద్ధి చేశాము అని బడ్జెటులో చెప్పాలి. చెప్పలేదు. ఈ డబ్బు ఏ విధంగా ఉపయోగిస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. స్టాంప్ ఎక్సైజ్ డ్యూటీ 1982-83లో రు 41 కోట్లు ఉంటే, రూ. 82 కోట్లకి పెంచారు. ఎక్సైజులో రూ. 235 కోట్లు ఉండేది. ఈనాడు రు. 492 కోట్లకు పెరిగింది. ఎక్సైజ్ అంటే కల్లు, సారా గ్రామీణ స్థాయిలో ఉండే వారు తాగేది. వారికి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి మూడు రూపాయలు వారి నుంచి లాక్కుంటున్నారు. ఇది మోసం చేయడం, మభ్యపెట్టడం కాదా?

సేల్స్‌టాక్స్ :—ఇది మామూలు మనుషులు చెల్లిస్తారు. బజారులో నడిచే మనుషులు చెల్లిస్తారు. గతంలో రు. 401 కోట్లు చెల్లించగా, ఇప్పుడు రు. 1208 కోట్లు చెల్లిస్తున్నారు. అంటే మూడు రెట్లకు పెరిగిందన్న మాట. ఆ మూడు రెట్లకు సరిపడా వారి సౌకర్యాలు కల్పించామా? లేదు. ఈ రోజు సగటు మనిషి ఆదాయం ఎంత? నాలుగు సంవత్సరాలకు ముందు ఎంత ఉంది? తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఎంత ఉండేది? ఈ రోజు ఎంత ఆదాయం పెరిగింది అనేది చూస్తే ఎక్కడా కనిపించడం లేదు. దారిద్ర్య రేఖకు క్రింద ఉన్న వారు పైకి వచ్చే పరిస్థితి లేదు. ఆ శాతం పెరగలేదు. దారిద్ర్య రేఖకు పైకి రావలసిన అవసరం ఉంది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

కనుక ఈ డబ్బు ప్రజలది. పన్నుల ద్వారా రాబట్టినది. ఆ డబ్బుని వారి సౌఖ్యం కోసం, వారి సౌకర్యాల కోసం, వారి మంచి కోసం ఉపయోగించాలే కానీ దాన ధర్మాల కోసం డబ్బు ఖర్చు చేస్తే మాత్రం ఎంత మాత్రం ప్రజలకు న్యాయం చేసినట్లు కాదు. ప్రజలను మోసం చేస్తున్నాము. దీని వల్ల గ్రామాలను వెళ్లడం కూడా కష్టం అవుతుందనేది గ్రహించాలని హెచ్చరిస్తున్నాను. సామాన్యుడి ఆదాయ లెక్కలు చూస్తుంటే, ఆల్ ఇండియా ఏవరేజ్ రు. 2,209 ఉంది. పంజాబ్‌లో రు. 3,700 ఉంది. అంటే ఆల్ ఇండియా ఏవరేజ్ కంటే ఎక్కువగా ఉన్నట్లు. మహారాష్ట్ర చూస్తే రు. 3,300 ఉంది. ఆంధ్రప్రదేశ్ రు. 1,955 ఉంది. ప్రత్యేకంగా తెలంగాణాతో పోల్చి చూస్తే, తెలంగాణాలో రూ. 695 మాత్రమే ఉంది అనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ సందర్భంలో ఇంకొక సంగతి ప్రభుత్వానికి చెప్పాలి. వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని, వాటిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ఎట్లా పైకి తేవాలి, ఆయా ప్రాంతాల సమస్యలు ఎట్లా పరిష్కరించాలి, మెరుగుపడిన ప్రాంతాలతో సమానంగా వాటిని కూడా ఎట్లా పైకి తేవాలి అనే దానికి, ప్రత్యేకమైన పథకాలు ఏమైనా తయారు చేస్తే తప్ప ప్రయోజనం లేదని పదేపదే ప్రభుత్వానికి ఈ నాలుగు సంవత్సరాలుగా చెప్పినా కూడా, ఈ వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి గాను ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని చెప్పడానికి నేను విచారిస్తున్నాను.

విద్యారంగం:— ఆంధ్రప్రదేశ్‌లో 29.72 శాతం ఉంటే, ఆంధ్రాలో 32 శాతం ఉంది. తెలంగాణాలో 20 శాతం ముఖ్యంగా మహబూబ్‌నగర్‌లో 18 శాతం ఉంది అనే విషయం మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దీనిని ప్రభుత్వం గమనించకపోవడం సిగ్గుచేటు కాదా? వాస్తవంగా ఒక్కొక్క ప్రాంతంలో చదువుకొన్న వారుంటే సర్వ సౌఖ్యాలూ అనుభవిస్తుంటే, మరొక ప్రాంతంలో వారు అలమటిస్తున్నారు. బాధపడుతున్నారు. ఈ ప్రభుత్వం దీనిని చూస్తూ ఊరుకోవడం సమంజసమా? ధర్మమా?

ఇరిగేషన్ విషయం తీసుకొంటే తెలంగాణాకు చాలా అన్యాయం జరిగింది. అందరికి తెలిసినదే. ప్రత్యేకంగా మహబూబ్‌నగర్‌కి చాలా అన్యాయం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ఎంతో అన్యాయం జరిగింది. సరిపెట్టుకుందామన్నా, వీలు లేనంత అన్యాయం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేముందు రామారావుగారు మహబూబ్‌నగర్ వచ్చారు. భీమా ప్రాజెక్టు, లిఫ్ట్ ఇరిగేషన్స్ త్వరగా చేస్తామని అన్నారు. ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తామన్నారు. ఇతర ప్రాంతాలతో సమానంగా చేస్తామన్నారు. కానీ దురదృష్టవశాత్తు నేటివరకూ అటువంటి ఆలోచనే ఉన్నట్లు లేదు. వారు మరచిపోయారేమో, గుర్తు చేస్తే బాగుంటుంది. శ్రీశైలం, లెఫ్టు కెనాల్, జూరాల, ఆర్. డి. ఎస్. పైన రు. 50 కోట్లు గత సంవత్సరం ఖర్చు చేశారు. ఇది కరువు కాటకాలకు ఎప్పుడు గురి అయ్యే ప్రాంతము. ఇక్కడ రైతాంగం పొలాలకే కాదు, కనీసం తాగడానికి కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ

12-40 p.m. ప్రాంతానికి - శ్రీశైలం లెఫ్టు కెనాల్, జూరాల, ఆర్. డి. ఎస్. వీటి అన్నింటికి కలిపి-50 కోట్లు యిచ్చి తెలుగు గంగకు, ఏ మంజూరు లేనిదే, నీళ్లు వదులుతారో లేదో తెలియదు, దానికి అక్కడ 250 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అంతకంటే ఎక్కువ డబ్బు ఆంధ్ర ప్రాంతానికి ఖర్చు పెట్టారు. నిజంగా వెనుకబడిన ప్రాంతాన్ని బాగుపరుద్దాము, ఆ ప్రాంతానికి చెందిన ప్రాజానీకము పట్ల సానుభూతి చూపిస్తాము అనే దృక్పథం వుందా? ఇది ఎంతో కాలం కొనసాగదు. మీకు తెలుసు, మళ్ళీ తెలంగాణ పేర అక్కడక్కడ సంఘాలు ఏర్పడుతున్నాయి. నా వుద్దేశము ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టడం కాదు. మీరు మేలుకోకపోతే మీకే నష్టం కలుగుతుంది, మీరే కారకులు అవుతారని చెబుతున్నాను. ఇతరత్రా కాదని మనవి చేస్తున్నాను. ఇచ్చంపల్లి, భీమా ప్రాజక్టులను మరిచిపోయినారా? అవి కూడ తెలంగాణ ప్రాంతములో వున్నవి. ఒక్క రూపాయు యీ బడ్జెటులో చూపించలేదు. ఎందుకు యీ విధమైనటువంటి ధోరణి అని ప్రశ్నిస్తున్నాను.

ఇకపోతే మనందరకు తెలుసు. తెలుగు దేశము ప్రభుత్వం పరిపాలనకు రాకముందు అంటే 1983కు ముందు, యీ రాష్ట్రములో మూడు ప్రాంతీయ బోర్డ్సు వుండేవి. తెలంగాణ డెవలప్‌మెంటు బోర్డు, ఆంధ్ర డెవలప్‌మెంటు బోర్డు, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు అని. ఈ మూడు బోర్డులకు కలిపి మన రాష్ట్ర మొత్తం బడ్జెట్‌లో పది పర్సెంటు డబ్బు 5:3:2: నిష్పత్తిలో కేటాయించేవారు. పది కోట్లు వస్తే 5 కోట్లు తెలంగాణాకు, 3 కోట్లు రాయలసీమకు, రెండు కోట్లు ఆంధ్రకు కేటాయించడం జరిగేది. దానివల్ల వెనుకబడిన ప్రాంతాలకు కొంత అయినా సహాయం జరిగేది. ఆ బోర్డులు ఆయా ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచించి ప్లాను ఏర్పాటు చేసి వాటిని కొంత మెరుగుపరచాలనే వుద్దేశముతో వుండేది, ఆ పని సెంట్రల్ గవర్నమెంటు చేసింది. ఆ నిర్ణయాన్ని తెలుగు దేశము ప్రభుత్వని తుడిచిపెట్టింది. అవి అవసరం లేదు, ప్రభుత్వ దృష్టిలో వుంటాయి, ఏ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధిపరచాలనేది ప్రభుత్వం చూస్తుంది అని చెప్పి వాటిని రద్దు పరిచి యిప్పుడు చేసింది ఏమిటి? వాటిని రద్దు పరిచిన తరువాత ఆంధ్ర ప్రాంతానికి కొత్తగా సీ షోర్ అథారిటీ ఫర్ ది డెవలప్‌మెంటు ఆఫ్ కోస్టల్ ఏరియా అనే ఒక కొత్త డెవలప్‌మెంటు అథారిటీని ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యములో ఏర్పాటు చేయడం జరిగింది. మనం ప్రాంతీయతను కోరుతున్నామా లేకపోతే వాస్తవంగా వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనేది కోరుతున్నామా అనేది అనుమానం కలుగుతున్నది. ఇది చాలా భయాందోళనకరమైనటువంటి పరిస్థితిని లేవదీసే ప్రమాదం వుంది. దానికి స్వస్తి చెప్పి న్యాయంగా ఆలోచించి యికముందు అయినా వెనుకబడిన ప్రాంతాల గురించి ఆలోచిస్తే తప్ప ప్రజలు వూరుకోరు, మీరు మభ్యపెడితే వూరుకుంటున్నారు, కాని వారికి తెలిసిన నాడు మీరు వారి మధ్యలో నిలబడడం కష్టంగా వుంటుంది.

పోతే కార్పొరేషన్నును అన్నింటిని రద్దు చేస్తామని చెప్పారు. ఈ రోజు తెలుగు దేశము ప్రభుత్వం వచ్చిన తరువాత 61 కార్పొరేషన్ను వున్నవి. ఆ 61 కార్పొరేషన్నుకు అందరు తెలుగు దేశము కార్యకర్తలే చెర్మెన్‌గా వేసు కున్నారు. తెలుగుదేశము సానుభూతి - లను చైర్మెన్‌గా వేస్తున్నారు. వారికి టి.ఏ.లు, డి.ఏ.లు, కార్లు, బంగ్లాలు అన్ని యిచ్చారు. కాంగ్రెస్ వారు ఏ దారిన నడిచారో మీరు అదే దారిన పోతున్నారు. అది మంచి సాంప్రదాయం కాదు. ఇప్పటికైనా మీరు అన్న మాట నిలబెట్టుకోవాలనుకుంటే యీ విధంగా గాకుండా సక్రమమైనటువంటి వారిని పార్టీ ప్రమేయం లేకుండా — అధికారు లైతే సరే — తెలివిగలవారిని అర్హులైనవారిని యీ కార్పొరేషన్నుకు నియమిస్తే కొంత న్యాయం జరుగుతుంది. ఈ కార్పొరేషన్ను క్రమంగా పనిచేసే అవ కాశము వుంటుంది. ఈ రోజు 95 పర్సెంటు కార్పొరేషన్ను నష్టములో వున్నవని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అంతకుమించి చెప్పాలంటే, యీ కార్పొరే షన్నులో వుండే చైర్మెన్ ఎవరు తెలంగాణాకు సంబంధించిన వారు కాదు. ఏ యిద్దరో ముగ్గురో తప్ప యీ ప్రాంతానికి సంబంధించినవారు లేరు. అటువం టప్పుడు యీ ప్రాంతములో వుండే ప్రజలు ఏమి అనుకుంటున్నారో ఆలోచించ వలసిన అవసరం లేదా అని సూటిగా యీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ఇకపోతే పోలీసు వ్యవహారం చూస్తే — యీ రోజు శాంతిభద్రత అయితేనేమి, లాకప్ డెత్స్ అయితేనేమి, రేప్స్, హత్యలు అయితేనేమి, మన ఎఫిషియన్సీ పెరిగితే అవి దినదినము తగ్గాలి. కాని అవి దినదినము పెరిగిపోతు న్నాయి, తగ్గే ధోరణి ఎక్కడ కన్పించడం లేదు. దానికి కారణం ఏమి అయి వుంటుందా అనేది ఆలోచిస్తే—యీ రోజు మన రాష్ట్రంలో ఏడుగురు డి.జి.పి.లు వున్నారు, 19 మంది ఐ.జి.పి లు వున్నారు, 30 మంది డి. ఐ. జి. లు వున్నారు. ఎస్. పి. లు, ఎడిషనల్ ఎస్. పి. లు, డి.ఎస్ పి.లు లెక్కలేనంత మంది వున్నారు. ఫీల్డులోకి వెడితే ఫోర్సు వుందా? కానిస్టేబుల్సు వున్నారా? లా అండ్ ఆర్డరు పరిస్థితి ఏర్పడినప్పుడు ఫోర్సు ఏమైనా వుందా? డి. ఐ. జి. టెలిఫోను చేస్తారు, కాని రోడ్ మీదకు వెళ్ళి ఎదుర్కొనే పరిస్థితి వుండదు. డి.జి.పి గారు అంతకంటే దూరంగా వుంటారు. ఏమైనా పోలీసు శాఖలో అధికారుల సంఖ్య దినదినము పెరిగిపోతున్నది. ఎవరికో ఫేవరు చూపించాలనో తమవారిని పైకి తీసుకురా వాలనో లేకపోతే ఉచ్ఛస్థాయిలో అవకాశం కల్పించాలనో జరుగుతున్నది. చిన్న స్థాయిలో వుండే కానిస్టేబులు పోస్టులు వందల సంఖ్యలో ఖాళీగా వున్నవి అవి అయినా ఫిల్ చేసే లా అండ్ ఆర్డరు కొంత మెరుగుపడుతుంది. కొత్త పోస్టులు సృష్టించలేదు. దినదినము లాకప్ డెథ్‌లు, రేప్‌లు, హత్యలు పెరగ డానికి కారణం ఫీల్డు లెవలులో ఫోర్సును పెంచకపోవడమే అందుకని లోయరు లెవలులో ఫోరున్సు పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను

ఇకపోతే సహకార రంగము. మొన్న ఎన్నికలు జరిగినవి, ఏ విధంగా ఎన్ని కలు జరిగాయనే దానిలోకి పోదలచుకోలేదు. కాని ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అదేమంటే, సహకార రంగములో అప్పులు పొందిన రైతులు,

ఎవరైతే 30వ జూన్‌లోగా చెల్లిస్తారో వారికి వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వము ప్రకటించింది. అందుకు సంతోషము, యీ ప్రభుత్వానికి ధన్యవాదాలు. కాని ఆ 30వ తేదీలోగా చెల్లించలేక బాకీ పడి వున్న చిన్నకారు సన్నకారు రైతులు, ఏమి లేకుండా కరువు కాటకాలకు గురి అయిన రైతులు యింకా అదే విధంగా వున్నారు. వారు వడ్డీ కట్టలేదు. డబ్బు వున్నవాడు చెల్లించుకున్నాడు, వడ్డీ మాఫీని పొందాడు. కాని డబ్బు లేని వాడు అసలుతోపాటు వడ్డీ కట్టవలసి వస్తుంది. మొన్న ముఖ్యమంత్రిగారు దేవిలాల్ గారి వద్దకు వెళ్ళి అక్కడ రాష్ట్రములో ప్రచారం చేసి యిక్కడి రైతాంగానికి కలగజేసిన సౌలభ్యాలను గురించి వారికి చెప్పారు. ఇప్పుడు ఆ దేవీలాల్ గారు ఒక అడుగు ముందుకు వెళ్ళి రైతాంగానికి వున్న మొత్తం అప్పులన్నింటిని మాఫీ చేశారు. అందుకని యిక్కడి సన్నకారు రైతులకైనా మాఫీ చేస్తారా ? అలా మాఫీ చేస్తే ఎంతో పుణ్యం వుంటుంది, అది ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

ఇకపోతే పంచాయితీరాజ్ ఎన్నికలు జరిపాము. మండలాలు ఏర్పాటు చేసుకున్నాము. మండలాలకు శాసనసభ్యులకు వుండే సంబంధాల గురించి చెప్ప దలచుకున్నాను. ప్రతి శాసన సభ్యుడి నియోజకవర్గములో దాదాపు నాలుగైదు మండలాలు వున్నవి. ఈ నాలుగైదు మండలాలలో సమావేశాలు జరిగినప్పుడు శాసనసభ్యుడు పోయి ఆ మండలములో ఏమి పని జరుగుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా సాగుతున్నాయనే విషయము కనీసం తెలుసుకొని సలహాలు యిచ్చే బాధ్యత వుంటుంది. అలాంటి మండలాల సమావేశాలకు శాసన సభ్యుడు వెళ్ళి — ఆ మండల శాసనసభ్యుడు తక్కిన మండలాల సమావేశాలకు కూడా వెళ్ళి — పాల్గొనవచ్చుని చట్టములో చెప్పడం జరిగింది. కాని దురదృష్ట వశాత్తు, యీ మండలాలు అన్నీ ఒకే రోజు సమావేశమవుతున్నాయి. లేకపోతే మరునాడు సమావేశమవుతున్నాయి. ఈ మండలాల సమావేశములన్నింటికి శాసన సభ్యుడు ఎలెండు కావాలంటే సాధ్యంగాకుండా వుంది. దాని గురించి ఆలోచించి ప్రభుత్వమే డేట్స్ నిర్ణయంచేసి శాసనసభ్యులు యీ సమావేశాలకు హాజరు అయి పాల్గొనే అవకాశం కల్పిస్తే బాగుంటుంది, లేకపోతే మండలాలలో వున్న ప్రజలకు మనకు సంబంధం లేకుండా పోతుందని మనవి చేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

شری محمد امان اللہ خان :— جناب چیر مین صاحب ١٩٨٧ - ٨٨ جو بجٹ پیش کیا گیا ہے یہ حسب سابق صرف الفاظ کا الٹ پھیر کے سوا اور کچھ نہیں ہے - اسمیں نہ کوئی ڈیولپمنٹ ہے نہ کوئی پروگرام ہیں اور نہ ہی کوئی ترقیاتی منصوبے ہیں - یہ واضح ثبوت ہیکہ آج آندھرا پردیش کا کیا حال ہے زندگی کے ہر شعبہ کے اندر ٹیکس بڑھا دیا گیا ہے جیسے انٹری ٹیکس ، بس کرایہ میں اضافہ اور دودھ کی قیمت میں اضافہ کردیا گیا ہے - ایک عام آدمی کیلئے جو اشیاء کی ضرورت ہوتی ہے - ان سب پر ٹیکس لگا دیا جسکی وجہ سے غریب عوام کی زندگی

کافی مشکل ہو گئی ہے - ۱۹۸۳ ع میں جب تلگو دیشم حکومت برسر اقتدار آئی ہے اس وقت سے اڈمنسٹریشن کا بہت ہی برا حال ہے جس طریقہ سے کانگریس کے دور حکومت میں کئی کارپوریشن بنائے گئے تھے اور ان کارپوریشنوں پر ایم ایل ایز کو چیر مین کی حیثیت سے تقرر کیا جاتا تھا - اسی طریقہ سے تلگو دیشم حکومت برسراقتدار آنے کے بعد وہی رویہ اختیار کیا ہے کئی ایم ایل ایز کو خوش کرنے کیلئے ان کو کارپوریشن کا چیر مین بنایا گیا ہے - این ٹی آر حکومت کے اندر جنرل اڈمنسٹریشن کو دیکھیں تو معلوم ہوتا ہے کہ اسمیں کئی بد عنوانیاں ہو رہی ہیں - سکریٹریٹ میں جو آئی پی ایس اور آئی اے ایس عہدہ دار ہیں اپنے طور پر کوئی فیصلہ نہیں کرسکتے بلکہ چندرا بابو نائیڈو کے گھر میں فیصلے ہوتے ہیں - سارے ہندوستان میں دیکھیں تو معلوم ہوگا کہ ہر فیصلہ ایوان اسمبلی میں کئے جاتے ہیں لیکن یہاں پر دیکھیں تو معلوم ہوگا کہ چندرا بابو نائیڈو کے گھر میں فیصلے ہوتے ہیں - مسٹر این ٹی آراما راؤ صاحب ریاست ہریانہ کے ایلکشن میں جب پانی پت گئے تھے تو وہاں پر اپنی تقریر میں بو فرس کے معاملات پر وزیر اعظم کو استعفی دینے کا مطالبہ کیا تھا ٹھیک ہے کانگریس میں بد عنوانیاں ہو رہی ہیں - میں کانگریس کی تائید نہیں کر رہا ہوں - آندھرا پردیش میں بھی کئی اسکنڈل ہیں سیلنگ پرمشن میں کئی بد عنوانیاں ہوئی ہیں اور منسٹری کے اندر بھی کئی ہنگامے ہوئے ہیں میں تفصیلات میں جانا نہیں چاہتا - آپ اپنے افراد خاندان کے اندر ۱۰ کروڑ روپئے کی جائیداد تقسیم کردیئے ہیں - جب آپ ۱۹۸۳ ع میں برسر اقتدار آئے تھے اس وقت آپ کا اثاثہ کیا تھا اور اب کیا ہے - آپ کے حکم پر سارے منسٹرس اور ایم ایل ایز نے اپنے اپنے اثاثہ جات ایک پیپر پر تحریر کرکے اسپیکر صاحب کو دے دیئے ہیں لیکن آپ اپنے اثاثہ جات کی تفصیل ایک بند لفافہ میں رکھکر اسپیکر صاحب کو دے دیا ہے - اس سے اندازہ ہوتا ہیکہ آپ نے اپنے اثاثہ کو چھپایا ہے آندھرا پردیش میں برقی کا کیا حال ہے شہر حیدر آباد اور آندھرا پردیش کے چھوٹے چھوٹے گاؤں اور قصبوں میں برقی کی برابر سپلائی نہ ہونے کی وجہ سے زراعت پر کافی اثر پڑ رہا ہے - بڑے بڑے شہروں میں برقی کی برابر سپلائی نہ ہونیکی وجہ سے بچوں کی تعلیم متاثر ہو رہی ہے - دو ، دو تین تین دن تک لائیٹ نہیں کھلتی ہے - انڈسٹریز پر بھی کافی اثر پڑ رہا ہے - لوگ آندھرا پردیش کو انڈسٹریز کے تعلق سے سونے کی چڑیا کہتے تھے سرمایہ دار اپنا سرمایا لگاتے تھے لیکن اب سرمایہ دار لوگ بھی اپنا سرمایہ لگانے سے ڈر رہے ہیں -

آپ نے بلدیہ الکشن کروایا ہے لیکن ہائی کورٹ کے فیصلہ کے مطابق شہر حیدرآباد میں بلدیہ کا الکشن کرنا پڑا - یہ الکشن ۱۸ سال بعد ہوا ہے - ایک عظیم شہر حیدر آباد میں بلدیہ پر مجلس اتحادالمسلمین کا قبضہ ہو گیا آپ نے بلدیہ کو جو فنڈ ملتا تھا وہ بند کردیا - آپ نے اسمبلی میں ایک بل کے ذریعہ بلدیہ کے سارے

ختیارات کو اپنے ھاتھ میں لے لئے ھیں ۔ شہر حیدر آباد کے پینے کے پانی کے تعلق سے پ نے اپنے بجٹ میں کوئی ذکر نہیں کیا اور نہ شہر حیدر آباد کی ترقی کے تعلق سے کچھ نہیں کہا ۔ یہاں پر سارے آندھرا پردیش کے لوگ یعنی آندھرا ، رائلسیما کے لوگ حیدر آباد میں آکر رھنا پسند کرتے ھیں لیکن پانی کیلئے کچھ کرنا نہیں چاھتے ۔ شہر حیدر آباد کی تہذیب تو بہت اچھی ھے اسلئے یہاں پر آکر رھنا چاھتے ھیں ٹھیک ھے ۔ جب پانی کا مسئلہ آتا ھے تو بہت ھی خوبصورتی کے ساتھ جس طریقہ سے سینما میں ایکٹنگ کر کے ٹال دیتے ھیں اسی طریقہ سے اس مسئلہ کو ٹال دیتے رھے ھیں ۔ پانی کے حل کیلئے آپ نے ایک اپوزیشن ایم ایل ایز کی میٹنگ طلب کی لیکن آپ نے کوئی مستقل حل نہیں نکالا ۔ نظام کے زمانے میں دو تالابیں بنائے گئے تھے ۔ عثمان ساگر اور حمایت ساگر ۔ اسوقت کی آبادی صرف ۵ لاکھ کی تھی لیکن اب آندھرا پردیش کے سارے علاقوں سے لوگ آکر حیدر آباد میں بسنے لگے ھیں اور اسکی آبادی ۳۲ لاکھ ھوگئی ھے اب یہ تالابوں کا پانی ناکافی ھوگیا ھے پینے کے پانی کا کوئی مستقل حل نکالنا ضروری ھوگیا ھے ۔ شہر حیدر آباد کو پینے کا پانی ٹینکرس کے ذریعہ سپلائی کیا جارھا ھے اور ۶ انچ کے بورویلس ڈالے گئے اسکے ذریعہ پانی سپلائی کیا جارھا ھے جس پر ۳۴ لاکھ روپیے خرچ کئے گئے ھیں اسکے باوجود حیدر آباد میں پانی کی بے انتہا قلت ھے ۔ این ٹی راما راؤ صاحب نے ایک مرتبہ اپوزیشن پارٹیوں کی میٹنگ طلب کی اور مشورہ کیا گیا کہ شہر حیدر آباد کیلئے پانی گوداوری ، کرشنا ، ناگرجنا ساگر یا مانجرا سے لینا چاھئے ۔ اس میٹنگ میں اپنی اپنی رائے ھر پارٹی کے لیڈر نے دی تھی لیکن آج تک اس پر کوئی فیصلہ نہیں کیا گیا ۔ حیدر آباد میں تو رھنا چاھتے ھیں لیکن یہاں کے حالات کو ٹھیک کرنا نہیں چاھتے ۔ یہاں کے سڑکوں کو کیا حالت ھے ۔

شری پی مہندر ناتھ :- ھمارے معزز دوست مسٹر امان اللہ خاں صاحب آپ مائینارٹیز کے مسائل پر بات کریئے ۔

شری محمد امان اللہ خان :- میں سارے آندھرا پردیش کی پالیسوں پر کہنا چاھتا ھوں ۔

شری پی مہندر ناتھ :- آپ اقلیتوں کے تعلق سے کہیں تو زیادہ مناسب ھوگا ۔

شری محمد امان اللہ خان :- مسٹر پی مہندر ناتھ اردو سے جامعہ عثمانیہ کے تعلیم یافتہ ھیں میں ۱۹۷۸ ع سے انکو دیکھ رھا ھوں انہوں نے کئی مرتبہ منسٹر رہ چکے ھیں لیکن بات یہ ھے کہ آپ ایک ھریجن طبقہ سے تعلق رکھتے ھیں اور فاروق صاحب مائنارٹیز طبقہ سے تعلق رکھتے ھیں ۔ آپ لوگوں کو منسٹری دینے سے ھمارے مسائل حل نہیں ھوتے ۔ کرسچیڈو کے ھریجن بھائیوں اور بہنوں

سے ہمیں کافی ہمدردی ہیں جس طریقہ سے وہاں قتل و غارتگیری کی گئی ہے۔ اور اس کیس میں جو لوگ ملوث تھے انھیں ہلمت منسٹری دی گئی ہے ۔ وہ ہیں مسٹر وینکٹیشور راؤ جو این ٹی راما راؤ کے داماد ہیں اور اس کیس میں جو لوگ ملوث تھے انھیں بچانے کیلئے شہرحیدرآباد میں ایک پولیس اسٹیشن میں ایک چھوٹے کیس میں بک کیا گیا تھا ۔ اس کیس میں جو سب انسپکٹر تھا اسے بحال کردیا گیا لیکن محمد جانی ایک اے ایس آئی تھا دو سال گذرنے کے باوجود بھی اسے بحال نہیں کیا گیا ۔ سارے ہندوستان میں ہریجنوں اور مسلمانوں پر کیا کیا ظلم نہیں ہورہے ہیں۔

شہر حیدرآباد کیلئے پینے کے پانی کے تعلق سے ہر ایک اپنا اپنا بنیان دے رہے ہیں جیسے ڈاکٹر چنا ریڈی صاحب ، مسٹر وینگل راؤ اور مسٹر این ٹی راما راؤ صاحب ۔ ہمیں ان لوگوں سے کوئی ہمدردی نہیں ہے ہمیں پینے کے پانی کیلئے مستقل حل ہونا چاہئے ۔ ہمیں پانی کہاں سے لیا جائے اسکی ضرورت نہیں ہے آپ چاہے تو پانی کرشنا یا گودوروی ، ناگرجنا ساگر یا مانجرا سے لیں ہمیں صرف پینے کیلئے پانی چاہئے۔ آپ جس پراجکٹ سے چاہیں لائیے۔ مانجرا کا دوسرا فس بنانے کے تعلق سے کہے ہیں ۔ مجھے تو مانجرا پراجکٹ ایسا دیکھتا ہے جیسے ایک کٹورا یا ایک حوض ہے کیونکہ شہر حیدرآباد کی آبادی ۳۲ لاکھ ہوچکی ہے اب یہ پانی ناکافی ہورہا ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ وہ پانی کا کوئی مستقل حل نکالیں ۔ آپ نے تو حسین ساگر پر مورتیوں کی نمائش کیلئے ۹ کروڑ روپیے خرچ کردیئے ہیں ۔ آپ اگر اپنے ذاتی پیسوں سے یہ مورتیاں بٹھاتے تو ہمیں کوئی اعتراض نہیں تھا لیکن آپ نے غریب عوام سے ٹیکس وصول کرکے ان غریب لوگوں کے پیسے کو بے مصرف خرچ کردیا ۔ غریب لوگ جھونپڑیوں اور گندی بستیوں میں رھکر اپنی زندگی گذار رہے ہیں منسٹرصاحب کے کتے کو اگر سلم علاقوں میں لا کر چھوڑ دیں تو انکے کتے بھی ان گندگی اور گندی بو کی وجہ سے مرجائینگے ۔ ہم لوگ ایسی گندی زندگی گذار رہے ہیں ۔ آپ نے ایک بل کے ذریعہ بلدیہ کے سارے اختیارات کو ختم کردیا ۔ میئر کے اختیارات اور کونسلر کے اختیارات کو ختم کردیئے۔ آندھرا پردیش میں کوآپریٹیو ، پنچایت راج اور میونسپل کارپوریشن کے الکشن میں فوٹو مسٹم کو رائج کیا گیا تھا ۔ لیکن بعض مقامات پر فوٹو رکھنے کے باوجود بھی بندوق کی نالی پر اسکو ووٹ ڈالنے سے محروم رکھا ۔ الکشن میں آپکو صرف ۶ . ۴۴۳ فیصد ووٹ ملے ہیں ۔ لوگ کانگریس سے کیوں بیزار ہوگئے تھے وہ آپ کو معلوم ہے آندھرا پردیش میں کانگریس کی حکومت تھی اس وقت دھلی سے ٹیلگرام آتے ہی چیف منسٹروں کو بدل دیا جارہا تھا اسی طریقہ سے کئی چیف منسٹروں کو بدل دیا گیا تھا یہی وجہ تھی یہاں پرکانگریس اپنا اقتدار کھوچکی اور عوام نے آپکو برسر اقتدار لایا ۔ اس وقت یہ کہاجاتا تھا کہ اندرا گاندھی ایک ڈیکٹیٹر ہے لیکن اسکے بعد اب آپ یہ کہہ رہے

ھیں کہ راجیو گاندھی بھی ایک ڈیکٹیٹر بنے ھوئے ھیں میں یہ کہنا چاھتا ھوں کہ آپ بھی ان سے کچھ کم ڈیکٹیٹر نہیں ھے - وجئے واڑہ میں ایم ایل ایز کے الکشن میں عوام نے آپ کے خلاف ووٹ دیا اور وھاں سے کانگریس جیتی - آپ نے ڈاکٹر کے شیوا پرساد راؤ کو ھوم منسٹر بنایا وہ بھی ایک کریمنل حرم میں ملوث ھیں اور میں یہ کہنا چاھتا ھوں کہ آپکے جو ۲۰۱ ایم ایل ایز ھیں اسمیں سے صرف ۱۱۰ یا ۱۵ ایم ایل ایز شریف ھیں اسکے سوا کوئی بھی نہیں -

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— మేము డిస్మిస్డ్ కండక్టర్లము కాదు. మా పార్టీ ఈ దేశాన్ని దోచుకుతినే ఏకారి పార్టీ మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

شری سبھی پال ریڈی :- عالی جناب یہ کہنا چاھتے ھیں کہ میں منسٹر سے الگ ھونے کے بعد مجھے بات کرنا کا حق نہیں ھے یہ آپ کا غلط خیال ھے - آپکو معلوم ھونا چاھئے کہ آدھے سے زیادہ منسٹروں کو نکال دیا گیا ھے کیا ھم بات نہیں کرسکتے - کانگریس سے پوچھئے وھاں پر کیا حال ھے اور آپ خود کیا ھیں یہ تو ایسی بات ھوئی جیسے کانچ کے شیشہ میں رہ کر اس پر پتھر ماریں -

شری محمد امان اللہ خان :- قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے تعلق سے بتاؤں -

شری چیر مین :- میں آپ سے گذارش کرتا ھوں کہ آپ سرکار کے خلاف بات کریں کسی شخص کا نام لیکر نا کریں -

شری محمد امان اللہ خان :- نام میں نہیں لیا ھوں میں نے صرف چیف منسٹر صاحب کہا ھوں - قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی کیلئے جب بھاسکر راؤ صاحب اقتدار پر تھے انھوں نے اس کیلئے ۳۰ کروڑ روپئے دیئے تھے آپ ان کے بعد اقتدار پر آئے - آپ کس طریقہ سے آئے میں تفصیلات میں جانا نہیں چاھتا ابھی میرے دوست مسٹر سی - نرسی ریڈی صاحب نے کہا کہ یہ تو کرناٹک کے چیف منسٹر مسٹر رام کرشنا ھیگڈے صاحب کی بہت مہربانیاں تھیں - آپ پھر جب ۱۹۸۴ ع میں اقتدار میں آنے کے بعد ھر سال ۱۰ کروڑ روپئے اس اتھارٹی کو گرانٹ دیئے ھیں - اس سال تو قلی قطب شاہ اتھارٹی کا ذکر اس بجٹ میں نہیں ھے - آپ نے تو منسٹری میں توسیع کردی - آپ نے شہر حیدر آباد کی سڑکوں پر نظر ثانی نہیں ڈالی - یہاں کی سڑکوں کا یہ حال ھوگیا ھیکہ اگر کسی آدمی کو بی پی نہیں ھے تو اس کو چار مینار سے چندرائن گٹہ کو لے جائیں تو اس آدمی کو بی پی بڑھ جائیگا اور اگر کسی آدمی کو بی پی ھے اس کو لے جائیں تو بی پی بڑھ کر مرجائیگا - اگر یہ بات

غلط ثابت ہوجائے تو میں استعفی دینے کیلئے تیار ہوں ۔ جب بلدیہ کے اسپیشیل آفیسر مسٹر ارجن راؤ صاحب تھے انہوں نے تو سڑکوں کو چوڑی صرف سکندر آباد ہی کی حد تک کیا تھا پرانے شہر کی طرف کوئی توجہ نہیں دی ۔ مسٹر سہندر امرناتھ صاحب نے مجھے ابھی کہا تھا کہ آپ مائنارٹیز کے تعلق سے کہو ۔ میرے کہنے کا مطلب یہ ہیکہ بھاسکر راؤ جب بر سر اقتدار تھے انہوں نے قلی قطب شاہ کو ۳۰ کروڑ روپئے دیئے تھے مجھے ان سے پرسنل مخالفت نہیں اور نہ ہی آپ سے جو بھی ہمارے مسائل ہمارے کمیونٹی کے مسائل ہوتے ہیں جو بھی حل کرتے ہیں ہم ان کی ضرور تائید کرتے ہیں ۔ ہم لوگ تو بر سر اقتدار نہیں آسکتے ۔ یہ ہمیں اچھی طرح معلوم ہے ۔ آندھرا پردیش میں مائنارٹیز کارپوریشن ہے اس کو ۸۰ لاکھ روپئے گرانٹ دیا گیا ہے اور اسکے بعد ۱۰۰ لاکھ روپیئے دیئے گئے ۔ لیکن اس ادارہ کو ایک پوسٹ من کی حیثیت بنا کر رکھ دیا ہے ۔ یہ کارپوریشن صرف ۱۰ فیصد یا ۱۵ فیصد دیتا ہے اور باقی ۸۰ فیصد بنک سے لون لینا پڑتا ہے ۔ آپ جو بھی مائنارٹیز فینانسیشل کاربوریشن کو پیسے دیتے ہیں اس میں سے ۷۰ فیصد تو اسکے اسٹاف کی تنخواہوں اور وقار پاشاہ جو اس کارپوریشن کے چیرمین ہیں ان کے کار کے پٹرول پر خرچ ہو جاتا ہے ۔

اردو اکاڈیمی کے جو چیرمین ہے انکا نام شائد بڈھن خان ہے ایسا معلوم ہوتا ہے کہ کوئی بھی لوگ انکے نام سے واقف ہی نہیں ہے ۔ یہ ہمارے کمیونٹی کے خلاف ہے انکو اردو اکاڈیمی کا چیرمین تو بنادیا گیا ہے انکو اردو ہی نہیں آتی انکو اب۔پ۔ت کیا چیز ہے نہیں معلوم ۔ انکو اردو کتاب ہی پڑھنا نہیں آتا اور نہ ہی اردو لکھنا آتا ہے یہاں تک کہ اردو میں جو بولتا قاعدہ ہے وہ بھی نہیں معلوم ۔ ایسا معلوم ہوتا ہے جیسے ایک بلی دودھ پیتے وقت اپنی آنکھ بند کرکے دودھ پی جاتی اور یہ سمجھتی ہے کہ کوئی نہیں دیکھ رہا ہے ۔ عوام کی نظر آپ پر ضرور رہتی ہے ۔ آپ بھگوان کا روپ ڈھال کر سینما میں کام کرتے تھے اس کا اثر بڑے بڑے شہروں میں رہنے والے لوگوں پر کوئی اثر نہیں ہوتا ۔ ہاں آپ چھوٹے چھوٹے گاؤں اور قصبوں کے لوگوں پر اپنا اثر رکھ سکتے ہیں ۔ لیکن اب آپکا اسیج ختم ہو گیا ہے ۔ مائنارٹیز کارپوریشن سے ہمیں کوئی فائدہ نہیں ہورہا ہے ۔ اسی طریقہ سے اردو اکاڈیمی کو ۴ لاکھ ، ۵ لاکھ روپیے گرانٹ دیتے ہیں یہ تو اردو اکاڈیمی کے چیرمین ہیں انکی موٹر کے پٹرول پر خرچ ہو جاتا ہے ۔ مسٹر سہندر امرناتھ صاحب بخوبی واقف ہے وہ کانگریس کے دور حکومت میں بھی منسٹر رہ چکے ہیں اس زمانے میں گورنمنٹ نے ایک جی او جاری کیا تھا اسکا نمبر ۲۷ تھا جہاں پر بھی اردو بولنے والے ۱۵ فیصد لوگ رہتے ہیں وہاں پر اردو کو دوسری زبان بنادی جائیگی ۔ لیکن ہم لوگ جہاں پر بھی بلا لحاظ مذہب و ملت ۱۰ فیصد اردو بولنے والے لوگ ہیں وہاں پر اردو کو دوسری

سرکاری زبان بنانے کے تعلق سے لڑ رہے تھے ۔ لیکن آپ نے جہاں پر ۳۰ فیصد لوگ اردو بولنے والے ہوتے ہیں وہاں پر اردو کو دوسری سرکاری زبان بنانے کا وعدہ کیا ہے ۔ آپ بتائیے سارے آندھرا پردیش میں کسی بھی مقام پر ۳۰ فیصد اردو بولنے والے نہیں ملینگے اسکا مطلب یہ ہوگا کہ آپ اردو کو دوسری سرکاری زبان بنانا نہیں چاہتے ۔ ہندوستان آزاد ہوکر بھی ۴۰ سال ہوچکے ہیں لیکن یہاں کی تعلیمی حالت ٹھیک نہیں ہوئی ہے ۔ آپ نے تعلیمی کمشنریٹ بنایا اور سارے اختیارات اس کمشنریٹ کو دے دیئے گئے ۔ آندھرا پردیش میں اردو مدارس کا کیا حال ہے ۲ سال قبل اردو مدارس ۷۰۰ تھے جسمیں اپر پرائمری اور پرائمری اور ہائی اسکولس تھے ان سب اسکولوں کو ختم کردیا جارہا ہے اور جو بھی اسکول ہیں ایک ایک اسکول میں ۴۰، ۴۰ اسکول چل رہے ہیں ۔ آپ نے خانگی اسکولوں کیلئے ایک قانون بنایا ۔ جسمیں چند شرائط رکھیں ہیں ۔ خانگی اسکول قائم کرنے کیلئے ۵ ایکڑ زمین اور کھیلنے کیلئے میدان ہونا ضروری ہے۔ گورنمنٹ اسکولوں کا نتیجہ اس سال تو صفر رہا ۔ بتائیے پھر اردو مدارس میں کون اپنے لڑکوں کو شریک کروائیگا ۔ میں بھی اپنے بچوں کو شریک کرنے کیلئے پس و پیش کرونگا ۔ کیونکہ گذشتہ ۴ سال سے نتیجہ صفر نکل رہا ہے آپ کی اردو دشمنی کی وجہ سے اردو کو ختم کیا جارہا ہے ۔ اردو مدارس کیلئے کوئی گورنمنٹ بلڈنگ نہیں ہے ۔ میں نے ہاؤزنگ کارپوریشن کے سامنے کئی تجاویز رکھا لیکن اس پر اب تک کوئی عمل نہیں ہوا ۔ اردو مدارس جتنے بھی چل رہے ہیں وہ سب کرایہ کی بلڈنگ میں چل رہے ہیں کرایہ بھی ۲۰ سال ۲۵ سال سے درف مالک مکان کو ۷۵ روپیے دے رہے ہیں اگر وہی مالک مکان کسی دوسرے صمی کو دے تو اسے ماہانہ ۷۰۰ روپیے کرایہ آسکتا ہے ۔ پرانے اور نئے شہر کے اسکولوں کا کیا حال ہے میرے دوست مسٹر این نرسمہا ریڈی صاحب کے حلقہ میں عثمانیہ یونیورسٹی اور اسکولس ہیں کالجس کو دیکھیں تو آنکھوں سے آنسو ٹپکنے لگتے ہیں ۔ ہندوستان آزاد ہوکر ۴۰ سال ہوچکا لیکن ابھی بھی ہمارے بچے جھاڑوں کے نیچے بیٹھ کر پڑھ رہے ہیں ان لڑکوں کیلئے کرسیاں نہیں ہیں اس جامعہ عثمانیہ میں تلگو میڈیم اور اردو میڈیم کے بچے تعلیم حاصل کررہے ہیں یہاں کا اردو تعلیمی معیار ختم ہوچکا ۔ ۱۹۷۷ ع میں جب جنتا حکومت ہندوستان میں برسراقتدار آئی تھی اس وقت بھی اندرا گاندھی پر کئی کمیشن اور ہر بات پر کمیشن بٹھایا گیا تھا ۔ پھر ہندوستان کی عوام نے جنتا حکومت کو ختم کرکے اندرا گاندھی کو اقتدار میں لایا ۔ اب آپ کو راجیو گاندھی سے ایلرجک ہوگئی ہے ہمیشہ کچھ نہ کچھ راجیو گاندھی کے تعلق سے کہتے ہیں ۔ جس طریقہ سے جنتا حکومت میں آکر اندرا گاندھی سے ایلرجک ہوگئی تھی اب آپ کو راجیو گاندھی سے ایلرجک ہوگئی ہے اب آپ کی حکومت بھی زیادہ چلنے والی نہیں ہے۔

آپکی حکومت بھی ختم ہونیوالی ھے ۔ آج کل میڈیکل سرویسس کا کیا حال ہوگیا ھے کئی ڈاکٹرس استعفی دے رھے ھیں وہ اپنے سرویسس میں ۲۰ ساله اور ۲۲ ساله تجربه رکھتے ھیں انکو زیادہ سے زیادہ اور رھنے کا موقع دینا چاھئیے ۔ کیونکه یه ڈاکٹرس کافی تجربه رکھتے ھیں لیلکن وہ ڈاکٹرس اب اپنی سرویس سے استعفی دے رھے ھیں ۔ آندھرا پردیش میں ڈاکٹروں کے ۶ هزار جائیدادیں ھیں ۔ سرکاری دواخانوں کا کیا حال ھے ۔ شہر حیدر آباد میں سرکاری دواخانوں کا کیا حال ھے ۔ یہاں پر ٹیبل گیم چل رہا ھے ۔ نظامیه میڈیکل انسٹی ٹیوٹ میں ایک مریض علاج کیلئیے گیا دواخانے میں ۱۸ روز رھنے کے بعد اسکو ۱۵ هزار روپیے کا بل دیا گیا ۔ اس بل کو دیکھتے ھی اس مریض کو ھارٹ اٹاک آگیا اور مر گیا ۔ یه تو ھمارے سرکاری دواخانوں کا حال بنا ھوا ھے ۔ نظامیه انسٹی ٹیوٹ کے ڈاکٹرس کو ۵ هزار روپیے تنخواہ دیتے ھیں اور جو ڈاکٹر عثمانیه دواخانے میں کام کرتا ھے اور جسکی سرویس تقریباً ۲۰ سال ھوچکی ھے اس ڈاکٹر کو صرف ۲۷۰۰ روپیے دیئے جاتے ھیں ۔ ایسا نہیں ھونا چاھئیے ۔ نظامیه میڈیکل انسٹی ٹیوٹ میں اپنی ذات یعنی کما ذات کے ڈاکٹروں کو رکھا گیا ھے ۔ اسلئے ڈاکٹرس رضا کارانه طور پر وظیفه لینے کیلئے تیار ھوگئے ھیں تقریباً ایسے ۱۰۰ ڈاکٹرس ھیں جو وظیفه لینے کیلئے تیار ھوگئے ھیں ۔ عثمانیه دواخانے کے ایک سپرنٹنڈینٹ مسٹر ایل این راؤ صاحب ھیں وہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی سے ۲ کروڑ روپیے لیئے تھے دواخانے کو ڈیولپ کرنے کیلئے اور کافی ترقی بھی دی لیکن وہ ایک کانفرنس میں شرکت کیلئے دھلی گئے ھوئے تھے اسی اثناء میں انکا تبادله کردیا گیا جب وہ کانفرنس سے واپس ھوئے دیکھا که انکا ٹرانسفر ھوگیا ھے تو انھوں نے اپنا استعفی دے دیا ۔ آندھرا پردیش میں ۶ نکاتی فارمولہ ھے پوسٹ گریجویشن سیٹس میں اضافه کیا گیا ۔ صرف آندھرا پردیش اور رائلسیما میں اضافه کیا گیا اور تلنگانه کے سیٹس میں اضافه نہیں کیا گیا ۔ تلنگانه کے ساتھ بہت ھی نا انصافیاں ھو رھی ھیں ۔ اگر یہی رویه رھا تو پھر تلنگانه سے آپ کو آندھرا جانا ھی پڑیگا ۔ اسی طریقه سے آپ نے آندھرا میں کئی پراجکٹ تعمیر کرائے ھیں تلنگانه میں کوئی پراجکٹ نہیں ھیں ۔ اگر ۵ ایکڑ زمین آندھرا میں رھے تو وھاں کا آدمی کروڑ پتی ھے اور تلنگانه میں ایک آدمی کے پاس ۱۰۰ ایکڑ زمین بھی رھے تو وہ آدمی فاقه کشی سے مرجاتا ھے ۔ تلنگانه میں ضلع کریمنگر ، محبوب اور نلگنڈہ کو دیکھیں تو معلوم ھوگا یہاں پر کیسی خشک سالی پھیلی ھوئی ھے ۔ اسکے ذمه دار کون ھے اس کی ذمه داری این ٹی راما راؤ پر ھوتی ھے ۔ میڈیکل کے لئے ایک کمشنریٹ قائم کیا گیا لیکن وھاں کے کام کرنے والوں کو تین چار مہینوں سے تنخواھیں نہیں مل رھی ھیں ۔ آپ نے جو ایک مرتبه علاج کے لئے امریکه گئے تھے وھاں پر دیکھا که علاج کے لئے پیسے لیتے ھیں وھی نظام یہاں کے سرکاری دواخانوں

میں رائج کردیا - یہاں کے دواخانوں کا حال یہ ہوگیا ھے کہ ایک غریب آدمی ایکسرے کیلئے جاتا ھے تو ۸ روز لگ جاتے ھیں - غریب عوام کو کافی نقصان ہو رھا ھے - عثمانیہ دواخانے کو جو پرانے شہر کے لوگ بہت زیادہ آتے ھیں آپ کو پرانے شہر والوں سے دشمنی ھے یہ ھمارے ساتھ نا انصافی ھو رھی ھے - آپ خود ریجنلیزم پھیلا رھے ھیں - سارے ھندوستان میں سب سے زیادہ ریجنلیزم پھیلانے والے مسٹر این ٹی راما راؤ صاحب ھی ھیں - آپ تو ھریانہ میں جاکر پانی پت کے مقام سے تقاریر کئے لیکن حیدرآباد میں پانی نہیں ھے - ڈاکٹروں کے تعلق سے گورنمنٹ جلد سے جلد کوئی فیصلہ کرے - میں ڈاکٹروں کی جانب سے نمائندہ بن کر نہیں آیا ھوں - ھاں اگر کسی کو زکام ھوگیا ھے تو اسکی ناک نہیں کاٹ دی جاتی بلکہ علاج کیا جاتا ھے یا نہیں تو آپریشن کیا جاتا ھے - ایسا تو نہیں ھونا چاھئے کہ اس کو سولی پر لٹکا کر اس کو ختم کر دیا جائے - ڈاکٹروں کا کیا حال ھوگیا ھے وہ بھی احتجاج کرتے ھوئے سڑکوں پر آگئے ھیں - میں مسٹر سہندر ناتھ صاحب سے گذارش کرتا ھوں کہ مائیناریٹیز کے تعلق سے کچھ سونچیں اور ان کی ترقی کیلئے کوئی کام کریں - سارے اپوزیشن پارٹیاں اچھے تجاویز رکھے ھیں اس پر غور کریں - مجھے معلوم ھے کہ مسٹر سہندر ناتھ صاحب اپنی طرف سے وہ کچھ بھی نہیں کرسکتے اور ان کی سننے والا کوئی نہیں ھے - میں آپ کے توسط سے این ٹی راما راؤ سے خواھش کرتا ھوں کہ وہ اسٹیٹ کی ترقی کے لئے سونچیں اور آندھرا پردیش کے عوام کے لئے سونچیں - میں آپ کا شکریہ ادا کرتا ھوں جو آپ نے مجھے بجٹ پر بات کرنے کیلئے اتنا وقت دیا -

Mr. Deputy Speaker :— The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

The House adjourned at 1-30 p.m. to meet again at 8-30 a.m. on Friday the 17th July, 1987.

—